RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

కరీంనగర్ | సంపుటి : 17 | సంచిక : 1 | ఎడిటర్ : బి. వెంకటేశం | సోమవారం, ఏప్రిల్, 14, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-

17 వ వసంతంలోకి దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8919586239

## రాజీవ్ యువ వికాసానికి

12లో..

# ఆన్లైన్ తిప్పలు..!?

### గంటల తరబడి నిరీక్షిస్తున్న నిరుద్యోగులు




- ఒక్క దరఖాస్తుకు గంటకి పైగా సమయం - నేటితో ముగియనున్న గడువు - గడువు పెంచాలని కోరుతున్న దరఖాస్తుదారులు
- గడువు పెంచే అంశాన్ని పరిశీలిస్తున్న ప్రభుత్వం - ఒక్కో నియోజకవర్గానికి మూడువేల యువతకు అవకాశం - ఆన్లైన్ తిప్పలు తీరేనా..?

# నేటి నుండి భూభారతి

## భూభారతిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష

### పైలట్ ప్రాజెక్టు కోసం మూడు మండలాలను ఎంపిక చేసినట్లు వెల్లడి

### ప్రజల నుంచి సలహాలు, సూచనలు స్వీకరిస్తామన్న ముఖ్యమంత్రి



**హైదరాబాద్,ఏప్రిల్,13,తెలంగాణ పత్రిక:** ఈనెల 14వ తేదీ నుంచి భూభారతిని పైలట్ ప్రాజెక్టుగా అమలు చేయనున్నట్లు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సచివాలయంలో భూభార తిపైఅధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సమీ క్షలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో పాటు పలువురు ఉ న్నతాధికారులు పాల్గొన్నారు. మొదట పైలట్ ప్రాజెక్టుగా భూభారతిని అమలు చేయనున్నట్లు తెలిపారు. పైలట్ ప్రాజెక్టులో భాగంగా ఇప్పటికే మూడు మండలాలను ఎంపిక చేసినట్లు వెల్లడించారు. ప్రజల సలహా లు, సూచనలను స్వీకరిస్తామని పేర్కొన్నారు. ప్రజలకు సౌకర్యంగా ఉండేలా భూభారతిని రూపొందించినట్లు చెప్పారు. ఈ పోర్టల్పై ప్రతి మండలంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తామని, ఈ బాధ్యతల ను కలెక్టర్లకు అప్పగించనున్నట్లు తెలిపారు.



పశ్చిమ బెంగాల్లో..

# వక్ఫ్ ఆందోళనలు..

### ముగ్గురి మృతి.. 138 మంది అరెస్ట్

- వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా ముర్షీదాబాద్లో ఆందోళన
- ప్రార్థనల అనంతరం మొదలు
- హింసాత్మకంగా మారిన ఆందోళనలు
- రాష్ట్రంలో హిందువులకు రక్షణ లేకుండా పోయిందన్న సువేందు అధికారి

**ముర్షీదాబాద్:** వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా పశ్చిమ బెంగాల్లోని ముర్షీదాబాద్లో జరిగిన ఆందోళనలు హింసాత్మకంగా మారడంతో ముగ్గురు మరణించారు. మరికొందరు గాయపడ్డారు. హింస నేపథ్యంలో పారామిలటరీ బలగాలను మోహరించాలన్న హైకోర్టు ఆదేశాలతో నేడు బలగాలను మోహరించారు. పలు జిల్లాల్లో హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్న నేపథ్యంలో దీనిని తాము చూస్తూ కూర్చోలేమని హైకోర్టు స్పష్టం చేసింది. వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా శుక్రవారం ప్రార్థనల తర్వాత మొదలైన ఆందోళనలు నిన్న కూడా కొనసాగాయి. ఆందోళన కాస్తా హింసాత్మకంగా మారడంతో ముగ్గురు మరణించారు. ఈ ఘటనకు సంబంధించి ఇప్పటి వరకు 138 మందిని అరెస్ట్ చేశారు. ఈ అల్లర్లపై బెంగాల్ ప్రతిపక్ష నేత సువేందు అధికారి మాట్లాడుతూ రాష్ట్రంలో హిందువులకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మాట్లాడుతూ ప్రజలు శాంతియుతంగా ఉండాలని పిలుపునిచ్చారు.

## ఉక్రెయిన్ లోని భారత ఫార్మా గిడ్డంగిపై

# రష్యా క్షిపణి దాడి..!




- టార్గెట్ చేసి మరీ దాడి చేసిందని ఢిల్లీలోని ఉక్రెయిన్ రాయబారి ఆరోపణ

భారత్ తో ప్రత్యేకమైన స్నేహబంధం ఉందంటూనే ఉక్రెయిన్ లోని భారత ఫార్మా గిడ్డంగిపై రష్యా దాడి చేసిందని ఆ దేశ రాయబారి ఆరోపించారు. శనివారం ఉదయం కీవ్ నగరంలోని ప్రముఖ ఫార్మా సంస్థ 'కుసుమ్' గోడౌన్ ను టార్గెట్ చేసి మరీ క్షిపణి దాడి చేసిందన్నారు. ఈ దాడిలో గోడౌన్ మొత్తం నాశనమైందని ఆయన వివరించారు. చిన్న పిల్లలు, వృద్ధులకు అవసరమైన మందులు నిల్వ చేసిన గిడ్డంగి పూర్తిగా ధ్వంసమైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదొక్కటే కాదు.. ఉక్రెయిన్ లోని భారత వ్యా పార సంస్థలను టార్గెట్ చేసి రష్యా దాడులు చేస్తోందని ఆరోపించారు. ఈ దాడికి సంబంధించి ఉక్రె యిన్ లోని బ్రిటన్ రాయబార కార్యాలయం కూడా ఓ ట్వీట్ చేసింది. కీవ్ నగరంలోని ఓ ప్రముఖ ఫార్మా కంపెనీ గిడ్డంగిపై రష్యా దాడి చేసిందని, అయితే అది క్షిపణి దాడి మాత్రం కాదని వివరించిం ది. రష్యా డ్రోన్లు ఫార్మా గోడౌన్ పై దాడి చేశాయని పేర్కొంది.గోడౌన్ లో చిన్నారులకు, వృద్ధులకు అత్యవసరమైన మందులు నిల్వ చేసినట్లు తెలిపింది.

తజికిస్థాన్, మయన్మార్లలో..

# భారీ భూకంపం



తజికిస్థాన్లో ఆదివారం ఉదయం భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేల్పై దీని తీవ్రత 6.4 పాయింట్లుగా నమోదైంది. ఆదివారం ఉదయం 9.54 గంటల ప్రాంతంలో భూమి కంపించడంతో జనం భయాందోళనకు గురయ్యారు. ఇళ్లల్లో నుంచి బయటకు పరుగులు తీశారు. భూకంప కేంద్రాన్ని 10 కిలోమీటర్ల లోతులో ఉ న్నట్లు గుర్తించినట్లు అధికారులు తెలిపారు. కాగా, మయన్మార్లో నేడు మ రోసారి భూకంపం సంభవించింది.

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్లో..


# అంతరాయం..!



**హైదరాబాద్,ఏప్రిల్,13,తెలంగాణ పత్రిక:** సికింద్రాబాద్ రైల్వే స్టేషన్లో త్వరలో జరగనున్న భారీ పునర్నిర్మాణ పనుల దృష్ట్యా.. ప్రయాణికులకు కొంతఅసౌకర్యం కలగనుం ది. స్టేషన్ను అంతర్జాతీయ స్థాయికి అభివృ ద్ధి చేసే క్రమంలో భాగంగా.. భారీ స్కై కాం కోర్స్, ఆధునిక లిఫ్టులు, ఎస్క లేటర్లు, కొత్త ఫుట్ఓవర్ బ్రిడ్జిల నిర్మాణం చేపట్టను న్నారు. ఈ కీలకమైన పనుల కోసం ఏకంగా 115 రోజుల పాటు స్టేషన్లోని సగం ప్లాట్ఫా మ్స్ను దశలవారీగా మూసివేయ నున్నా రు. ఈ నెల 15వ తేదీ నుండి ప్రారంభమ య్యే ఈ మూసివేత కారణంగా సుమారు 120 జతల రైళ్ల రాకపోకల్లో మార్పులు చో టుచేసుకోనున్నాయి. వీటిలో ఎక్కువ శా తం రైళ్లు సికింద్రాబాద్కు బదులుగా చర్లప ల్లి టెర్మినల్ నుండి రాకపోకలు సాగిస్తాయి. మరికొన్ని రైళ్లు నాంపల్లి, కాచిగూడ స్టేషన్ల నుండి నడుస్తా యి. ఈ పునర్నిర్మాణ ప్రాజెక్టులో స్కై కాంకోర్స్ నిర్మాణం అత్యంత కీలక మైనది. ఇది దాదాపు 110 మీటర్ల వెడల్పు మరియు 120 మీటర్ల పొడవుతో రెండు అంతస్తుల్లో నిర్మించబడుతుంది. ప్రయాణికులకు అవసర మైన అన్ని సౌకర్యాలు ఇక్కడే అందుబాటులో ఉ ంటాయి. విశా లమైన వేచి ఉండే ప్రాంతాలతో పాటు.. అనేక రిటైల్ ఔట్లెట్లు, రెస్టారెం ట్లు మరియు కియోస్కలు కూడా ఏర్పాటు చేయ బడతాయి. ఈ స్కై కాంకోర్స్ లిఫ్టులు, ఎస్కలే టర్లు , ఫుట్ఓవర్ బ్రిడ్జిల ద్వారా అన్ని ప్లాట్ఫా మ్లకు అనుసంధానంచేయబడుతుంది. ఈ భారీ నిర్మాణం కోసం పునాదులు , పిల్లర్ల పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి.

# మహిళలకు స్పెషల్ ఆఫర్..

# తక్కువ ధరలకు ఆటోలు..!



**హైదరాబాద్,ఏప్రిల్,13,తెలంగాణ పత్రిక:** ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం గణనీయంగా పెరుగు తోంది. సులభంగా డ్రైవింగ్ చేసే వీలుండడంతో మహిళలు సైతం వీటిని ఎక్కువగా వినియోగి స్తున్నారు. ఎలక్ట్రిక్ ఆటో డ్రైవర్లుగా మహిళలు సైతం పని చేస్తున్నారు. ఈ క్రమంలో ప్రముఖ విద్యుత్ వాహనాల తయారీ సంస్థ ఒమేగా సెకిల మొబిలిటీ కంపెనీ మహిళల కోసం ప్రత్యేక ఆఫర్ తీసుకొచ్చింది. మహిళా డ్రైవర్ల కోసం ప్రత్యేకంగా రూపొందించిన పింక్ ఆటో రిక్షాలను చాలా తక్కువ ధరకే ఇస్తామని ప్రకటిం చింది. మహిళా డ్రైవర్ల కోసం ప్రత్యేకంగా పింక్ ఆటో రిక్షాలను రూపొందిస్తున్నట్లు ఒమేగా సెకీ పేర్కొంది. దేశవ్యాప్తంగా మహిళా డ్రైవర్ల కోసం 2500 ఎలక్ట్రిక్ పింక్ ఆటో రిక్షాలను తక్కువ ధరలకే దశల వారీగా అందించనున్నట్లు తెలిపిం ది. తమ కంపెనీ కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమంలో భాగంగా ఈ పథకాన్ని ఢిల్లీలో ప్రారంభించినట్లు ఒమేగా సెకి తెలిపింది. అలాగే మహిళలకు ప్రభుత్వ బ్యాంకు నుంచి వెహికల్ లోన్ తీసుకుంటే వడ్డీలోనూ 1 శాతం రాయితీ సైతం లభిస్తుందని కంపెనీ తెలిపింది

# దమ్ము, ధైర్యం లేవా కేటీఆర్..?

### కేటీఆర్ పై మంత్రి పొన్నం సంచలన వ్యాఖ్యలు - ఆ బీజేపీ ఎంపీ ఎవరో చెప్పాలని డిమాండ్



**హైదరాబాద్,ఏప్రిల్,13,తెలంగాణ పత్రిక:** కంచ గచ్చిబౌలి భూములకు సంబంధించి ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలపై తాజాగా మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు. బీఆర్ఎస్, బీజేపీ చేస్తున్న విమర్శలను తిప్పికొట్టారు. మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపణలు అర్థరహితమని కొట్టిపారేశారు. కేటీఆర్ మాట్లాడేది ఆయనకే అర్థం కావడం లేదని అన్నారు. రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వస్తామని కేటీఆర్ కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. కంచ గచ్చిబౌలి భూములకు సంబంధించి బీజేపీ ఎంపీ వెనకుండి ప్రభుత్వాన్ని నడిపిస్తున్నాడన్న కేటీఆర్ ఆరోపణలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ ఎంపీ పేరు చెప్పే దమ్ము, ధైర్యం లేదా అని కేటీఆర్ ను ప్రశ్నించారు.

# బత్తుల సిద్దేశ్వర్ చేస్తున్న ఆమరణ దీక్షను విరమింప చేయాలి

**-దేశవ్యాప్తంగా కుల గణనను చేపట్టాలి!-రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీ బిల్లులను ఆమోదించాలి!-13 రోజులుగా బీసీ బిడ్డ స్పందించక పోవడం సిగ్గు చేటు!-వేంటనే కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి డిమాండ్ లను అంగీకరించాలి!-ప్రజా సంఘాల జెంసి కో చైర్మన్ మాదాసి సురేష్!**

వరంగల్ జిల్లా ఏప్రిల్ 13 (తెలంగాణ పత్రిక) తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బీసీ బిల్లులను రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి చట్టబద్ధత కల్పించాలని ఢిల్లీలో గత 13 రోజులుగా బిసి ఆజాది జెఎసి చైర్మన్ బత్తుల సిద్దేశ్వర్ చేస్తున్న ఆమరణ నిరహార దీక్షను కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి విరమింపచేసి డిమాండ్ లకు అంగీకరించాలని ప్రజాసంఘాల జేఏసీ హన్మకొండ జిల్లా కో చైర్మన్ మాదాసి సురేష్ డిమాండ్ చేశారు.ఆదివారం మండలంలోని నాగయ్య పల్లి లో ఆయన మాట్లాడుతూ గత 13 రోజులుగా బత్తుల సిద్దేశ్వర్ ప్రాణ త్యాగానికి సిద్ధపడి ఆమరణ దీక్ష చేయడం వలన ఆయన ఆరోగ్యం క్షీనించిందని,ఆయనకు ఏదైనా జరిగితే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలదే బాధ్యత వహించాలన్నారు. బీసీ నాయకుడు చేస్తున్న దీక్షపై స్పందించకపోవడం సిగ్గుచేటని, వెంటనే కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి దేశవ్యాప్తంగా కులగణను చేపట్టి బీసీ బిల్లులను ఆమోదించాలని మిగతా డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత, బహుజన,ప్రజాసంఘాల నాయకులు



గిన్నారపు ప్రసంగి, మోరే ఐలయ్య,కొమ్మాల బిక్షపతి యాదవ్,మాదాసి బిక్షపతి, మాదాసి సూరయ్య,గిన్నారపు కుమారస్వామి, మాదాసి బక్కయ్య తదితరులు పాల్గోన్నారు.

# బ్రిటిష్ నియంతృత్వాన్ని మరిపిస్తున్న మోడీ పాలన ప్రజా ఉద్యమాలతోనే రాజ్యాంగ పరిరక్షణ

**జలియన్ వాలా బాగ్ అమరవీరులను స్మరిస్తూ నియంతృత్వానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ దినం-ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్**

నర్సంపేట ఏప్రిల్ 13 (తెలంగాణ పత్రిక) కేంద్రంలోని మోడీ ప్రభుత్వం బ్రిటిషు పాలకుల పాలనను మైమరిపిస్తుందని జనరల్ డయ్యర్ తరహాలో నియంత్రత్వాన్ని ప్రదర్శిస్తుందని భారత రాజ్యాంగ ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రజా ఉద్యమాలతోనే కాపాడుకోగలమని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. ఈరోజు కమ్యూనిస్టు కోఆర్డినేషన్ కమిటీ (సిసిసి) పిలుపులో భాగంగా ఎంసీపీఐ(యు) వరంగల్ నగర కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ అండర్ బ్రిడ్జి ప్రాంతంలోని ఓంకార్ భవన్లో జలియన్వాలాబాగ్ అమరవీరులను స్మరించుకుంటూ స్మారక స్తూప చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి భారత రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి పూనుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ 1919 ఏప్రిల్ 13వ తేదీన రౌలత్ చట్టాన్ని వ్యతిరేకిస్తూ దేశ స్వాతంత్రోద్యమ కార్యకర్తలు సైపుద్దీన్ స్విచ్లు సత్యపాల్ అరెస్టును నిరసిస్తూ నాటి బ్రిటిష్ ఇండియా పంజాబ్ లోని అమృత్సర్లో జలియన్వాలాబాగ్ పార్కులో పంజాబు ప్రజల నూతన సంవత్సరం సందర్భంగా అంటే బైషాఖి ఉత్సవాల సందర్భంగా జలియన్ వాలా బాగ్ పార్క్ లో సమావేశమైన ప్రజలపై నాటి బ్రిగేడియర్ జనరల్ డయ్యర్ బ్రిటిష్ ఇండియన్ ఆర్మీకి చెందిన గుర్కా సిక్కు పదాతి దళ రెజిమెంట్లతో ప్రజలను చుట్టుముట్టిన డయ్యర్ సైన్యం నిరాయుదులైన ప్రజలపై విచ్చలవిడిగా తమ దగ్గర ఉన్న మందు గుండు సామాగ్రి పూర్తి అయ్యేంతవరకు కాల్పులు జరిపించాడని పార్క్ లో ఉన్న బావిలో ఆత్మరక్షణకు ప్రజలు దూకి కాల్పుల్లో వందలాది మంది ప్రజలు మరణించినట్టు



దాదాపు 1200 మందికి పైగా గాయపడ్డారని వారి పోరాట స్పూర్తి ఎంతో చిరస్మరణీయమన్నారు. అలాంటి నియంతృత్వ పద్ధతులకు మద్దతుగా నేటి బిజెపి మోడీ పాలకులు అనుసరిస్తున్న ఫాసిస్టు పోకడలను వ్యతిరేకిస్తూ దేశభక్తియుత కార్పోరేట్ వ్యతిరేక నియంతృత్వ వ్యతిరేక ప్రజాస్వామ్య పరిరక్షణ భారత రాజ్యాంగ రక్షణకై స్వేచ్ఛ సమానత్వాన్ని కోరుకునే ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని పిలుపునిచ్చారు. మత విశ్వాసాలు ఆచారాలు ప్రాంతాల పేరుతో రాజకీయాలు చేసి ప్రజల అవసరాలను విస్మరించే మోడీ ప్రభుత్వానికి తగిన విధమైన ప్రజా ఉద్యమాలతో బుద్ధి చెప్పాలని కోరారు. పాలకుల వినాశనకర విధానాల పట్ల ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ నగర నాయకులు ఐతం నాగేష్ అప్పనపురి నర్సయ్య రాయినేని ఐలయ్య శ్రీనివాస్ నలివెల రవి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లపై ధాన్యాన్ని ఆరపోసి మరణాలకు కారణం కావొద్దు

**- రోడ్డు ప్రమాదాలకు ధాన్యం కారణం కావద్దు-చేర్యాల ఎస్ఐ నిరేష్**

చేర్యాల, ఏప్రిల్ 13, (తెలంగాణ పత్రిక):రైతులు రోడ్లపై ధాన్యాన్ని ఆరపోసి ప్రజల మరణాలకు కారణం కావద్దని, రోడ్డు ప్రమాదాలకు ధాన్యం కారణం కావద్దని చేర్యాల పట్టణ ఎస్సై నిరేష్ పేర్కొన్నారు. చేర్యాల పట్టణ ఎస్సై నిరేష్ ఆదివారం మీడియాతో మాట్లాడుతూ రోడ్లపై ధాన్యం పోయడం వల్ల వాహనదారులు రాత్రి సమయాలలో అది గమనించక ప్రమాదం జరిగి చనిపోతున్నారాని అన్నారు. బావి దగ్గర, ఇండ్ల వద్ద లేదా ఇతర ప్రదేశాలలో ధాన్యం పోయడానికి కల్లాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నిర్లక్ష్యంగా రోడ్లపై ధాన్యం పోసి అమాయక ప్రజల ప్రాణాలు పోవడానికి కారణం కావొద్దని, రోడ్లపై ధాన్యం పోసి రాత్రి సమయంలో నల్ల కవర్ కప్పి చుట్టూ రాళ్లు పెట్టడం వల్ల అది గమనించని ప్రయాణికులు ప్రమాదాలకు గురై చనిపోవడం జరుగుతుందని




అన్నారు. రోడ్లపై దాన్యం ఆరపోయడం వలన జరుగుతున్న ప్రమాదాలను దృష్టిలో పెట్టుకొని రైతులు రోడ్లపై ధాన్యం పోయవద్దని సూచించారు.

# లక్షకు తగ్గకుండా వరంగల్ సభకు హాజరవుదాం...బిఆర్ఎస్ సత్తా చాటుదాం..

**- జాకీలు పెట్టి లేపిన కాంగ్రెస్ లేచే పరిస్థితి లేదు- కాంగ్రెస్ పాలనలో ఏ వ్యాపారి సంతోషంగా లేడు- దేవుడిపై ఒట్టు వేసి దేవుణ్ణే మోసం చేసిన వ్యక్తి రేవంత్- పార్టీ ఆవిర్భావ సభను విజయవంతం చేయండి-బిఆర్ఎస్ నాయకులతో మాజీ మంత్రి హరీష్ రావు**

గజ్వేల్ ప్రతినిధి, ఏప్రిల్ 13,(తెలంగాణ పత్రిక):కాంగ్రెస్ పాలనలో ప్రజలు విసిగిపోయారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు అన్నారు. ఆదివారం గజ్వేల్ లో జరిగిన బిఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో పెద్ద మీటింగ్ లు పెట్టలేదని బీఆర్ఎస్ అవతరించి 25 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వరంగల్ లో భారీ బహిరంగ సభ నిర్వహించాలని నిర్ణయం చేసినట్లు ఆయన తెలిపారు. ఎలక్షన్ లలో తప్ప ఇప్పుడు పెట్టే ఈ మీటింగ్ ప్రతిష్టాత్మకం కానుందన్నారు. ప్రతి నియోజకవర్గం నుండి కార్యకర్తలు స్వచ్ఛందంగా వస్తామని అంటున్నారన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా నుండి లక్ష మంది హాజరు కావాలని కేసీఆర్ మనకు టార్గెట్ ఇచ్చారన్నారు. ఎంత స్పీడ్ గా కాంగ్రెస్ పార్టీ గెలిచిందో అంతే స్పీడ్ గా గ్రౌండ్లో కుప్ప కూలిందన్నారు. రేవంత్ రెడ్డి వచ్చాకా ఆస్తులు అమ్ముదామన్న, కుదవ పెడదామన్నా వీలులేకుండా పోయిందని గ్రామాల్లో ఆర్థిక వ్యవస్థను నాశనం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందన్నారు. వ్యాపారాలు పూర్తిగా నడవడం లేదని ఏ వ్యాపారిని అడిగినా వ్యాపారం లేదు అంటున్నారన్నారు. రేవంత్ పాలనపట్ల ప్రజలు విసిగిపోయారని ఇప్పటికి ఇప్పుడు ఎన్నికలు వస్తే బీఆర్ఎస్ ప్రభంజనం సృష్టిస్తుందన్నారు. ఒక మండలం లో చూస్తే 5100 మందికి రుణమాఫీ అయితే 7300 మందికి రుణ మాఫీ కాలేదని దీని మీద అసెంబ్లీలో నిలదీసిన విషయం మీకు తెలుసన్నారు. గజ్వేల్ లో ప్రతి కులానికి ఏదో విధంగా బిఆర్ ఎస్ పాలనలో న్యాయం చేసామని కుల సంఘాల వారికి కమ్యూనిటీ బిల్డింగ్లు, గూళ్ళు, ఇలా ఎన్నో చేశామని చెప్పారు. లోకల్ బాడీ ఎన్నికలలో బిఆర్ఎస్ కు లాభం అవుతుందని కష్టపడి పనిచేస్తే మీ అందరికి అవకాశాలు వస్తాయని మీ అందరికి నా సంపూర్ణ మద్దతు సహకారం ఉంటుందని అన్నారు. నాయకులు సమావేశానికి కార్లలో కాకుండా కార్యకర్తలతో బస్సులో



రావాలని ప్రతి ఒక్కరు కష్టపడి మీటింగ్ సక్సెస్ అయ్యే వరకు ఉండాలని సూచించారు. సభకు వచ్చిన కార్యకర్తలను నాయకులు ఇంటికి చేర్చే వరకు జాగ్రత్త తీసుకోవాలని అందరం ఇందుకోసం శ్రమించలాని చెప్పారు. మహిళా నాయకులకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశాము అని అక్కడ మీటింగ్ జరిగే ప్రాంతాములో మహిళలకు ప్రత్యేక గ్యాలరీ పది వేల మంది కూర్చునేలా ఏర్పాటు చేశారన్నారు. వచ్చిన ప్రతి కార్యకర్త సభకు హాజరుకావాల్సిందేనని కేసీఆర్ ప్రసంగం ఐపోయే వరకు క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. నాయకులు మండలాల వారిగా సమావేశం ఏర్పాటుచేసుకోవాలని నాయకులు పనిచేస్తే లోకల్ బాడీ ఎన్నికల్లో మనమే గెలుస్తామని ధీమా వ్యక్తంచేశారు. గజ్వేల్ నియోజకవర్గం లో రెండు మున్సిపాలిటీలు మనమే గెలుస్తాం అని కేసీఆర్ ప్రభుత్వం పోయాక గజ్వేల్ మళ్ళీ వెనుకబడిన విషయం ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. బిఆర్ ఎస్ పాలనలో ఇండ్లు, షాపులు కిరాయికి దొరికేవి కావని ఇప్పుడు ఎక్కడ చూసినా టూ లెట్ బోర్డులో కనపడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, బిఆర్ఎస్ గజ్వేల్ ఇంచార్జి వంటేరు ప్రతాప రెడ్డి, వివిధ మండలాల బిఆర్ఎస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని రక్షించుకోవాలి

**- మండల కో ఆర్డినేటర్ గాంధారి నరేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకట్ స్వామి గౌడ్**

దుబ్బాక ప్రతినిధి, ఏప్రిల్13(తెలంగాణ పత్రిక):దుబ్బాక నియోజకవర్గం అక్బర్ పేట భూంపల్లి మండలం చిన్న నిజాంపేట, రామేశ్వరం పల్లి, అక్బర్ పేట గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న సంవిధాన్ బచావో పాదయాత్రను దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం మండల కోఆర్డినేటర్ గాంధారి నరేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి, పాతూరి వెంకట్ స్వామి గౌడ్ మాట్లాడుతూ ప్రపంచ మేధావి అయిన భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తనా అనేక హక్కులు అందించిన రాజ్యాంగాన్ని కేంద్రలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాజ్యాంగానికి తూట్లు పొడిచేల వ్యవహరిస్తున్న తీరును తీవ్రంగా ఖండించారు. రాజ్యాంగం ద్వారా ప్రతి ఒక్కరికి అనేక ఫలాలు అందుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్, కూడవెల్లి



రామలింగేశ్వర స్వామి దేవస్థాన చైర్మన్ ఉషయ్య గారి రాజిరెడ్డి, తాజా మాజీ సర్పంచ్ గుండా శంకర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పేద రెడ్డి కుటుంబాలను ఆదుకోవాలి.!

**- రెడ్డి సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న ఎమ్మెల్యే హరీశ్ రావు**



సిద్ధిపేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 13 (తెలంగాణ పత్రిక):అన్ని కులాల్లో పేదవారు ఉన్నట్టుగానే రెడ్డీల్లో కూడా పేదవారు చాలా మంది ఉన్నారని... రెడ్డి సంక్షేమ సంఘం ద్వారా పేద రెడ్డి కుటుంబాలను ఆదుకోవాలని మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. సిద్ధిపేటలోని రెడ్డి సంక్షేమ సంఘ భవనంలో ఆదివారం జరిగిన సిద్దిపేట రెడ్డి సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం, సన్మాన కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదరికంలో ఉన్నవారిని ఆదుకునేందుకు కృషి చేయాలని సూచించారు. పేద రెడ్డి విద్యార్థుల చదువుకు సంఘం సహకారం అందించాలన్నారు. సంఘం అండగా ఉంటుందనే భావన పేదవారికి కల్పించాలని చెప్పారు. చదువు పేదరికాన్ని దూరం చేస్తుందని, పేదలకు సహాయం చేసే పనులకు పూర్తి సహకారం అందిస్తానని తెలిపారు. రాజా బహదూర్ వెంకట రామి రెడ్డి స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. సిద్ధిపేటలో రెడ్డి సంక్షేమ సంఘం భవనాన్ని రూ.4 కోట్లు వెచ్చించి నిర్మించామని అన్నారు. సిద్ధిపేట పట్టణంలో మొట్టమొదటి ఏసీ హాల్ రెడ్డి సంక్షేమ సంఘానిదే అని తెలిపారు. రెడ్డి సంక్షేమ సంఘానికి పూర్తి స్థాయిలో సహకారం అందిస్తానని వివరించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, రెడ్డి సంఘం నాయకులు మాణిక్య రెడ్డి, వంగ నాగిరెడ్డి, ముక్కిస సత్యనారాయణ రెడ్డి, నూతన అధ్యక్షుడు వంగ తిరుమల్ రెడ్డి, నాగరాజు రెడ్డి, నాయిని నరసింహా రెడ్డి, ఎడ్ల వెంకట్ రాంరెడ్డి, పలువురు రెడ్డి సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ఉగాది పురస్కారం అందుకున్న ఎజాస్ అహ్మద్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 13 (తెలంగాణ పత్రిక): విద్యారంగంలో అవిరళ కృషి చేస్తున్న చేతిరాత నిపుణుడు, వ్యాఖ్యాత, న్యూస్ రీడర్ ఎజాస్ అహ్మద్ 2025 ఉగాది పురస్కారం అందుకున్నారు. తెలుగు జర్నలిస్టుల సంఘం ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్ లోని విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో శనివారం జరిగిన వేడుకలో సుప్రీం కోర్టు 48వ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ ఈ ఉగాది పురస్కారాన్ని ఎజాస్ అహ్మద్ కు అందించారు. ఈ పురస్కారం ఆయన సతీసమేతంగా స్వీకరించారు. రూ.5 వేల నగదు రివార్డుతో పాటు రూ.20 లక్షల ప్రమాద భీమా సదుపాయం, ప్రశంసాపత్రం అందించి ఘనంగా సన్మానించారు. అనంతరం డాక్టర్ జస్టిస్ ఎన్వీ రమణ మాట్లాడుతూ అప్పట్లో తాను పాత్రికేయ రంగంలో పనిచేసిన అనుభవాలు జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు. విలువలతో కూడిన పాత్రికేయులకు సమాజంలో ఎప్పుడు గౌరవం ఉంటుందన్నారు. పాత్రికేయ రంగంపై ఉన్న అపోహలను తొలగించాల్సిన అవసరము ఉందన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలలో విలువలతో కూడిన ఉత్తమ పాత్రికేయులను ఉగాది పురస్కారాలతో సత్కరించిన తెలుగు జర్నలిస్టుల సంఘం భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేడవరపు రంగ నాయకులు, ప్రముఖ నిర్మాత కంచర్ల అచ్యుతరావు, సమాజ సేవకులు ఏఏబీఎస్ టీఏ దర్బార్ జంపని వ్యవస్థాపకుడు అత నిజాం బాబా, ఈదా స్పందన ఇంటర్నేషనల్ ఫౌండేషన్ చైర్మన్ శ్యాముల్ రెడ్డి, అఖండ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు విన్నకోట సురేశ్, ఏపీఆర్డీ ఆర్గనైజేషన్ స్టేట్ కోఆర్డినేటర్ శిల్ప ప్రియాంక, జర్నలిస్టుల సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు పాత్రికేయులు పాల్గొన్నారు.

# పేదల కడుపు నింపడం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తుంది

**- బోరుబావిని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి**

గజ్వేల్ టౌన్, ఏప్రిల్ 13, (తెలంగాణ పత్రిక): గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిదిలో ఆదివారం ఆరు, ఏడు వార్డులలో కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్ సహకారంతో వార్డు ప్రజల దాహార్తి తీర్చడం కోసం ఏర్పాటు చేసిన బోరుబావిని మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ వేసవి కాలం దృష్ట్యా ప్రజలకు మంచినీటి సమస్యలు తీర్చడం అభినందనీయమని నక్క రాములు గౌడ్ ను అభినందించారు. మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాలనలో సుజల స్రవంతి పథకం ద్వారా ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించే పథకాన్ని ప్రారంభించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. గత పదేళ్ల అధికారంలో ఉండి నియోజకవర్గ ప్రజల సమస్యలు పట్టించుకోలేదని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక బిఆర్ఎస్, బిజెపి లు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఆయన ఘాటుగా విమర్శలు చేశారు. ఈ



కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, పార్టీ సీనియర్ నాయకులు నక్క రేగొండ గౌడ్, పట్టణ అధ్యక్షుడు మొనగారి రాజు, సుఖేందర్ రెడ్డి, ఊడెం శ్రీనివాస్ రెడ్డి, మైనార్టీ నాయకులు అజ్గర్, గుంటుకు శ్రీనివాస్, శివా రెడ్డి, నంగునూరి సత్యనారాయణ, జగ్గయ్యగారి శేఖర్, రాజు, మహంకాళి చంద్రయ్య, మల్లేశం, అంతోన్ రెడ్డి, అరుణ్ కుమార్, బడే సత్యనారాయణ, జోగిని లక్ష్మణ్, నర్సింలు, బడే రవి, ముత్యాలు, శ్రావణ్ కుమార్, పోచమల్ల ముత్యాలు, లింగం, కనకయ్య, బక్కోళ్ల యాదగిరి, తిరుపతి గౌడ్ పాల్గొన్నారు.

# జాతరలో..నేడు రెండవ రోజు అన్నదానం...

**- ప్రారంభించిన కన్మంత రెడ్డి యుగంధర్ రెడ్డి,రుక్మిణి రెడ్డి ...**

తల్లాడ ఏప్రిల్ 13 (తెలంగాణ పత్రిక)తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామంలో ఆదివారం రెండవ రోజు జాతర కమిటీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమాన్నీ అన్నారుగూడెం గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ కన్మంత రెడ్డి నరసింహారెడ్డి – నీరజాదేవి దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారుడు వరంగల్ జిల్లా సంకేసా గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ కన్మంత రెడ్డి యుగంధర్ – రెడ్డి రుక్మిణి రెడ్డి లు ప్రారంభించారు అనంతరం వారు మాట్లాడుతూ గ్రామ ఇలవేల్పులైన అంకమ్మ, మహాలక్ష్మమ్మ,మద్ది రావమ్మల జాతర సందర్భంగా మా తల్లిదండ్రుల జ్ఞాపకార్థం గ్రామ ప్రజలకు అన్నదానాన్ని అందించే అదృష్టం కల్పించిన జాతర కమిటీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఆయన అన్నారు. భవిష్యత్తులో కూడా గ్రామానికి సేవ చేయడానికి మాకు సాధ్యమైనంత మేర సహకారం అందజేస్తామని, ఇంతటి గొప్ప కార్యాన్ని తలపెట్టిన ఆలయ కమిటీ చైర్మన్ దొడ్డ శ్రీనివాసరావుకు మరియు వారి కమిటీ సభ్యులకు ఈ సందర్భంగా వారు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మరియు తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు,కమిటీ సభ్యులు మారెళ్ళ దేవేందర్,తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు,పేరసాని నరసింహారావు,దిరిశాల వెంకటయ్య,నున్న వెంకటేశ్వర్లు,గోన వేలాద్రి తదితరులు పాల్గొన్నారు..



# సంపాదకీయం

## విశ్వవిద్యాలయాల్లో కుల, మత వివక్ష అభివృద్ధికి ఆటంకం

ఉన్నత విద్యా వ్యవస్థ సామాజిక, సాంస్కృతిక, సాంకేతిక, వైజ్ఞానిక వ్యవస్థలన్నింటిని ప్రభావితం చేస్తూ వెళుతుంది. ఉన్నత విద్య అనేది మానవ జీవన వికాసానికి చైతన్యాన్ని కల్పిస్తుంది. నూతన జీవన వ్యవస్థల్ని ప్రభావితం చేస్తుంది. మానవా భ్యుదయం అంతా కూడా ఉన్నత విద్య మీదే ఆధారపడి ఉంటుంది. ఉన్నత విద్య మీద జి.డి.పి వృద్ధి కూడా ఆధారపడి వున్నది. భారతదేశంలో ఉన్నత విద్యా వ్యవస్థలో అత్యున్నతమైన పరిణామాలు జరుగుతున్నాయి. భారతదేశం విశ్వ విద్యాలయాలకు క్రీ.పూ 6వ శతాబ్దం నుండే పెట్టింది పేరు. ప్రపంచ దేశాల వారంతా ఇక్కడికి వచ్చి అధ్యయనం చేసి వెళ్తుండేవారు. ముఖ్యంగా నలంద విశ్వవిద్యాలయం, నాగార్జునుడు స్థాపించిన విద్యాలయాలకు ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల నుంచి ఎంతో మంది ఓడల మీద, ఒంటెల మీద, గుర్రాల మీద వచ్చి చదువుకు న్నారు.ఈ రోజు శాస్త్రవిజ్ఞానం అనేది ప్రపంచాన్ని నడిపిస్తున్నది. నిజానికి శాస్త్రవిజ్ఞానం వల్ల కలిగే ప్రయోజనం విస్తృతమైనది. ప్రపంచ విజేతలను వారి వ్యక్తిత్వాన్ని మనం తెలుసుకొనే క్రమంలో మనోవిజ్ఞాన శాస్త్రం గురించి కూడా మనం అవగాహన చేసుకోవలసి వుంటుంది. ప్రతి మనిషిలోను ప్రజ్ఞ, స్మృతి, ప్రేరణ, అభ్యసనం, ఉద్వేగం ఉంటాయి. అయితే ఏ ఇద్దరూ వీటిని ఒకే రకంగా అర్థం చేసుకోలేరు. అయితే మనిషి ప్రవర్తనకు కూడా ఒక శాస్త్రం వుంది. నిజానికి ప్రకృతికి, విశ్వానికి వున్న హేతుబద్ధతే మనిషిలో కూడా వుంది. ప్రకృతిలో వస్తున్న తుఫానులు, వరదల్లాగే ఆలోచనల్లో కూడా తీవ్రతలు వస్తాయి. అయితే ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది సామాన్యులుగా జీవిస్తుండగా అసామాన్యులుగా జీవిస్తున్నవారు వందల్లోనే వుంటున్నారు. వారు ప్రపంచాన్ని నడిపించగలుగుతున్నారు. ఒక్కొక్కరు ఒక్కొక్క శాస్త్రంలో నిష్ణాతులవుతున్నారు. ప్రపంచానికి వెలుగులు పంచుతున్నారు. మనోవిజ్ఞాన శాస్త్రాన్ని కూడా కొందరు తత్వవేత్తలు ఎంతో అభివృద్ధి చేశారు. విద్య సామాజిక పరిణామాలకు మూలం. విద్య నూతన సమాజాన్ని సృష్టిస్తుంది. విద్య వ్యక్తిత్వ నైపుణ్యాన్ని తీర్చిదిద్దుతుంది. విద్య మహోజ్వల జీవన మార్గం. ప్రపంచ దేశాలలో అన్ని దేశాలు విద్యకు ప్రాధాన్యం ఇవ్వడానికి కారణం ప్రపంచం దగ్గరవుతున్నకొద్దీ విద్యకు, భాషకు, మానవ సంబంధాల అనుబంధానికి ప్రాధాన్యం పెరగటమే. ఒక్క భారతదేశంలో వున్నారుగానీ%ొ%అనేక దేశాల్లో ఇప్పుడు నిరక్షరాస్యులు లేరు. అక్షరం అనేది ఆహారంతో, ఆహార్యంతో, నివాసంతో సమానంగా అభ్యసించబడుతుంది. అందుకనే భర్తృహరి విద్య గురించి ఇలా అన్నారు. 'హర్తుర్యాతి న గోచరం కిమపిశం పుష్ణాతి యత్సర్వదా వ్యర్థిభ్య ప్రతిపాద్యమానవనిశం ప్రాప్నోతి వృద్ధింపరాం'. విద్యా ధనాన్ని దొంగలు దోచుకోలేరు. ఆ ధనం మనల్ని ఉన్నతుల్ని చేస్తుంది. ఆ ధనం ఎంత ఇచ్చినా తరగని నిధి. మన దేశంలో ఉన్నత విద్యారంగాన్ని పరిశీలిస్తే 1100కి పైగా విశ్వవిద్యాలయాలు, 15,000 కళాశాలలు ఉన్నాయి. అయితే భారతీయ విశ్వవిద్యాలయాల నుంచి మనకు అనుకున్నంత జ్ఞాన సంపద ఉత్పత్తి కావటం లేదు. శాస్త్ర జ్ఞానానికి సంబంధించి ప్రోత్సాహం చాలా బలహీనంగా ఉంది. ముఖ్యంగా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఉన్నత విద్యకు నిధులు బాగా తగ్గిపోయాయి. సాంకేతిక పరిజ్ఞానాభివృద్ధికి బదులుగా మూఢాచారాలు, కథనాత్మక అంశాలను పెంచే వైపు దృష్టి పెడుతున్నారు. శాస్త్ర జ్ఞానం మానవాభివృద్ధికి మూలం. సాంకేతిక విజ్ఞాన అభివృద్ధే మానవాభ్యుదయాన్ని నిర్దేశిస్తుంది. ఎక్కువ మంది అధ్యాపకులు భౌతిక శాస్త్రాన్ని, రసాయన శాస్త్రాన్ని వృక్ష శాస్త్రాన్ని, జంతు శాస్త్రాన్ని అభివృద్ధి చేయడానికి సంబంధించిన వనరులు లేక ఇతర దేశాల మీద ఆధారపడుతున్నారు. మన భౌతిక శాస్త్ర మేధావి సి.వి.రామన్, నవ్య భౌతికవాద విస్తృతి గురించి ఎన్నో విషయాలు చెప్పారు. ఇటీవల భారతదేశంలో మెరుగైన అంశం మహిళా విద్యార్థుల శాతం పెరగటం ఒక ఉత్తేజం. అయితే విద్యార్థినులకు ప్రోత్సాహం రావలసినంత రావడం లేదు. లేకుంటే ఇంకా ద్విగుణీకృతంగా వారు విజృంభిస్తారు. ఈ విషయంగా విద్యా నిపుణులు ఇలా విశ్లేషిస్తున్నారు. పేద, మధ్యతరగతి వర్గాలకు ఉన్నత విద్యను అందించడానికి ఎస్.పి.యు (స్టేట్ పబ్లిక్ యూనివర్సిటీ)లు అంకితమయ్యాయి. 2021-22లో ఎస్.పి.యు లలో చేరిన విద్యార్థుల్లో 48.2 శాతం అమ్మాయిలే. ఇది అన్ని విశ్వవిద్యాలయాలలోని విద్యార్థినుల సంఖ్యకన్నా 5.5 శాతం ఎక్కువ. 2011-12లో ఎస్.పి.యులలో చేరిన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీ విద్యార్థుల సంఖ్య 99.5 లక్షలు కాగా, 2021-22 కల్లా అది సుమారు 2.30 కోట్లకు పెరిగింది. మన దేశ ఉన్నత విద్యా వ్యవస్థకు ఎస్.పి.యు లే వెన్నెముక. 81 శాతం ఉన్నత విద్యాభ్యాసం వీటిలోనే జరుగుతోంది. జాతీయ విద్యా విధానం వీటిలోనే జరుగుతోంది. జాతీయ విద్యా విధానం విజయవంతం కావాలన్నా, 2047 కల్లా వికసిత భారత్‌ను సాధించాలన్నా నిపుణ మానవ వనరులను తయారు చేయడం అవసరం. భారత్‌ను విజ్ఞాన కేంద్రంగా తీర్చిదిద్దడం ముఖ్యం. ఈ లక్ష్య సాధనలో ఎస్.పి.యు లదే ప్రధాన పాత్ర. కానీ ఎస్.పి.యు లలో 40 శాతం అధ్యాపక పోస్టులు ఖాళీగా ఉన్నాయని నీతి ఆయోగ్ విధాన పత్రం వెల్లడిరచింది. ప్రతి 15 మంది విద్యార్థులకు ఒక అధ్యాపకుడు అవసరం కాగా వీటిలో ప్రతి 30 మంది విద్యార్థులకు ఒక అధ్యాపకుడు ఉన్నారు. 60 శాతానికి పైగా ఎస్.పి.యు లకు తగినన్ని హాస్టల్ వసతులు లేవు. దాంతో గ్రామాల నుంచి ఎక్కువ మంది విద్యార్థులు ఎస్.పి.యు లలో చేరి చదువుకోలేకపోతున్నారు. నిజానికి భారతదేశంలో విశ్వవిద్యాలయాలన్నింటిలో కులతత్వం, మతతత్వాన్ని మనం నిర్మూలించగలిగితే విద్య సామాన్యులకు కూడా అందే అవకాశం ఉంటుంది. బోటనీ, జువాలజీలను ఎక్కువగా గిరిజనులు త్వరగా ఒంటపట్టించుకోగలరనే విషయం మనకు తెలిసిందే. నివసించే ప్రాంతాల జీవన ప్రమాణాలు విద్య మీద ప్రతిఫలిస్తాయి. వృత్తికారులైన బి.సి.లు, వ్యవసాయ కూలీలుగా ఉన్న దళితులు సాంకేతిక విద్యలో ముందున్నారు. కాని వారికి అవకాశాలు మృగ్యమవుతున్నాయి. హెన్రిక్ సైంకీవిక్జ్, రుడ్‌యార్డ్ కిప్లింగ్, మారిస్ మేటర్‌లింక్, గెర్హార్ట్ హాప్ట్‌మాన్, అనతోల్ ఫ్రాన్స్, విలియం బట్లర్ ఈట్స్, జార్జి బెర్నార్డ్ షా, గ్రేజియా డెలాడా, థామస్ మాన్, జాన్ గాల్స్‌వరీ, ఇవాన్ బునిస్, లూయిజీ పిరాండెల్లో, పెర్ల్ ఎస్.బక్, పార్ లాయర్ క్విస్ట్, ఎర్నెస్ట్ హెమింగ్వే, ఆల్బర్ట్ కామూ, జాన్ స్టీన్‌బెక్, జాపాల్ సార్త్ర్, మిహైల్ షోలొఖోవ్%ొ%ఇలా అతి చిన్న దేశాల వారు ఎందరో నోబెల్ బహుమతి పొందారు. విద్యకు విద్యోన్నతికి జాతి, భాష, కులం లేదని నిరూపించారు. మన దేశంలో కూడా నోబెల్ బహుమతి స్థాయికి వెళ్ళగల్గిన విద్యార్థులు ఎంతో మంది ఉన్నారు. వారికి మనం తగిన ప్రోత్సాహం ఇవ్వవలసిన అవసరం వుంది. ముఖ్యంగా ఉపకార వేతనాలు పెంచాలి. హాస్టల్ వసతులు పెంచాలి. ల్యాబ్‌లు పెంచి విస్తృతం చేయాల్సి వుంది. జి.డి.పి.లో మనం బడ్జెట్ ఎక్కువ పెంచాలి. అప్పుడే మన విద్యా వ్యవస్థ విస్తృత స్థాయికి వెళుతుంది. ఈ విషయంగా డా।।బి.ఆర్. అంబేద్కర్ ఆనాడే విద్య మానవాభివృద్ధికి, మానవ జీవన వ్యవస్థల ప్రజ్వలనానికి మూల శక్తి అని చెప్పారు. అంటరానితనం నిర్మూలన, కుల నిర్మూలన, ఆర్థిక అసమానతల నిర్మూలన, రాజ్యాంగ ప్రతిఫలనం, సామాజిక సమతుల్యతతో ప్రపంచ దేశాలకు భారత దేశానికి అనుసంధానత పెరుగుతుందని చెప్పారు.

## డా బి ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి






పరకాల ఏప్రిల్ 13 (తెలంగాణ పత్రిక) భారత రాజ్యాంగ నిర్మాత డా బి ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా ఆదివారం గీసుకొండ మండల కేంద్రంలో కీర్తిశేషులు తుప్పరి సూర్యనారాయణ జ్ఞాపకార్థం వారి కుమారుడు తుప్పరి వికాస్ ఏర్పాటుచేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆవిష్కరించారు .అనంతరం గీసుకొండ అంబేద్కర్ సంగం అధ్యక్షులు దౌడు అనిల్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ భారత దేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకమైన రాజ్యాంగాన్ని రూపొందించే స్థాయికి ఎదిగిన బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రాసి పేద ప్రజల బతుకుల్లో వెలుగులు నింపారని అన్నారు. అటువంటి మహానేత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు సహకరించిన దాతలకు, కష్టపడ్డ ప్రతి వ్యక్తికి పేరుపేరునా అభినందిస్తున్నట్లు తెలిపారు.రాజ్యాంగ స్ఫూర్తిని అంబేద్కర్ ఆశయాలను దెబ్బతీసేలా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని వారి కుట్రను తిప్పికొట్టేందుకే జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్ర కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నదని అన్నారు. అణగారిన వర్గాలకి డా బి ఆర్ అంబేద్కర్ ఆశా కిరణం అని బడుగు బలహీనుల జీవితాల్లో వెలుగు నింపిన మహనీయుడు అని తెలియజేసారు

## గుడిసెలు తొలగించి రెవెన్యూ అధికారులకు తప్పుడు సర్వేలు చెప్పి మోసం చేసిన గుర్రపు రమాదేవి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

### బిఆర్పి సంఘం నాయకులు డిమాండ్



నర్సంపేట ఏప్రిల్ 13 (తెలంగాణ పత్రిక):దళిత బహుజనుల రాజ్యాధికారం కోసం పోరాటం డిబిఆర్పి కార్యాలయంలో నర్సంపేట డిబిఆర్పి ముఖ్య కార్యకర్తల సమావేశం గణిపాక అశోక్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి డిబిఆర్పి వ్యవస్థాపక అధ్యక్షులు ఇమ్మడి బాబు ముఖ్య అతిథిగా హాజరై నర్సంపేట పట్టణంలోని ఎన్టీఆర్ నగర్లో 111 ప్రభుత్వ భూమి 2020లో డిబిఆర్పి సంఘము నుండి సుమారు 500 మంది గుడిసెలు వేసుకుంటే ఆ భూమి మాది అంటూ గుర్రపు రమాదేవి కొంతమంది గుండాలచే మా గుడిసెలు తొలగించి ప్రభుత్వ అధికారులను తప్పు తోవ పట్టిస్తూ తప్పుడు సర్వేలు చెప్పి మోసం చేసి మాపై కేసులు పెట్టించిందని1 ఇమ్మడి బాబు 2 గంజి రాజశేఖర్ 3 గండికోట రాములు 4 రాపోలు వెంకన్న5 గండికోట సమ్మక్క 6 మొద్దు కోమల7 అల్లం రాజక్క8 పల్లె పోచమ్మ9 తెప్ప విజయ10 నాగిశెట్టి బిక్షపతి 11 బాదావత్ సక్రు 12 గణిపాక అశోక్ లా పై తప్పుడు సర్వే నంబర్లతో మాపై కేసు పెట్టిన గుర్రపు రమాదేవి బైరు భవానీలపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ ప్రభుత్వ భూమిని కబ్జా చేసినందుకు క్రిమినల్ కేసులు పెట్టాలని మా డిబిఆర్పి సంఘం నుండి డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమములో భాధవత్ సక్రు గణిపాక అశోక్ అల్లం రాజక్క మొద్దు కోమల తెప్ప విజయ గండికోట సమ్మక్క, సామంతుల మౌనిక, తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ ప్రభుత్వం..పేదల ప్రభుత్వం..!

### - ముఖ్యమంత్రి సహాయనిధితో ఎంతోమంది పేదలకు మేలు జరుగుతుంది- సిద్దిపేట జిల్లా గ్రంధాలయ చైర్మన్ కేడం లింగమూర్తి



హుస్నాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 13 (తెలంగాణ పత్రిక):కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల బడుగు బలహీన వర్గాల ప్రభుత్వమని ఇది పూర్తిగా ప్రజల కొరకు ఏర్పడ్డ ప్రజా ప్రభుత్వం అని ప్రజల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్న ఈ ప్రభుత్వం లో ఎంతోమంది పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి వరంగా పనిచేస్తుందని జిల్లా గ్రంధాలయ చైర్మన్ కేడం లింగమూర్తి అన్నారు ఆదివారం రోజున ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు చెక్కులను ఆయన పంపిణీ చేశారుహుస్నాబాద్ పట్టణంలో పలు వార్డులలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వచ్చిన చెక్కులు పంపిణీ కార్యక్రమం చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి హుస్నాబాద్ సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య ఆధ్వర్యంలో ఈ చెక్కులు పంపిణీ చేయడం జరిగినది 19 మంది లబ్ధిదారులకు ఈ చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలోమాజీ కౌన్సిలర్ వల్లపు రాజు పున్న లావణ్య సది మేదరవేణి శ్రీనివాస్ హుస్నాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బిక్య నాయక్ కాశ వేణి సాంబరాజు బూరుగు కృష్ణస్వామి బోనగిరి రజిత దండి లక్ష్మి బోయిన కమల గుర్రాల సంజీవరెడ్డి మైదం శెట్టి వీరన్న కేశవేణి రమేష్ సావుల రాజయ్య శ్రీకాంత్ యాదవ్ సాగర్ యాదవ్ గడిపే బాలు బత్తుల రవీందర్ ముప్పిడి రాజిరెడ్డి రమేష్ గౌడ్ విక్రమ్ పూనావిశ్వతేజ రాకేష్ గౌడ్ సావుల రమేష్ సావుల మధు పూదరి శ్రీనివాస్ దువ్వాడ శ్రీనివాస్ తదితర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆవిర్భావ సభ ఖర్చుల కోసం కూలి పని.....

### - వ్యసాయ క్షేత్రంలో కూలి పని చేసిన బి ఆర్ ఎస్ నాయకులు.. - కూలీ డబ్బులు రూ.10వేలు ఇచ్చిన క్షేత్ర యజమాని అజాం



నంగునూరు ఏప్రిల్ 13(తెలంగాణ పత్రిక):బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ రజతోత్సవ సభ కోసం ఆ పార్టీ నేతలు వినూత్న కార్యక్రమం చేపట్టారు. ఈ నెల 27 న జరుగబోయే బిఆర్ ఎస్ పార్టీ భారీ బహిరంగ సభకు వెళ్లేందుకు ఖర్చుల నిమిత్తం నంగునూరు మండలం ఘనపురం గ్రామంలో బీ ఆర్ ఎస్ నాయకులు ఆదివారం కూలి పని చేశారు. మహమ్మద్ అజాం వ్యవసాయ క్షేత్రంలోని మామిడి తోటలో బీ ఆర్ ఎస్ నాయకులు కరెడ్ల లక్ష్మారెడ్డి, విజయ్ రెడ్డి, మహేశ్ గౌడ్, బాల నర్సయ్య, కిరణ్, మన్నే బాబు, అనిల్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, రవీందర్ రెడ్డి, మహేశ్, రాజిరెడ్డి, భాస్కర్ రెడ్డి, నరేశ్, శ్రీనివాస్ కూలి పనులు చేశారు. మామిడి చెట్లకు పాదులు తవ్వారు. వారి గడ్డి మోపులు మోశారు. కూలి పనులు చేసినందుకు వ్యవసాయ క్షేత్రం యజమాని అజాం రూ.10 వేలను బీ ఆర్ ఎస్ నాయకులకు అందజేశారు.

## రిజర్వేషన్లు ఎత్తి వేయాలనే ఆలోచనలో బీజేపీ...

### - నియోజకవర్గం ఇంచార్జి పూజల హరికృష్ణ



నంగునూరు, ఏప్రిల్ 13(తెలంగాణ పత్రిక)బడుగు బలహీన వర్గాలకు రాజ్యాంగం ప్రసాదించిన రిజర్వేషన్లను ఎత్తివేయాలని బీజేపీ ప్రయత్నిస్తోందని కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ విమర్శించారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్రలో భాగంగా సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని అక్కెనపల్లి, కొండంరాజపల్లి గ్రామాలలో శనివారం పాదయాత్ర నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి హాజరైన పూజల హరికృష్ణ ఆయా గ్రామాలలో అంబేద్కర్, మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలోనే మొదటిసారిగా కులగణన చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని అసెంబ్లీలో బిల్లులను ఆమోదించిందన్నారు. బీసీలను కించపరిచే విధంగా బీ ఆర్ ఎస్ నాయకులు మాట్లాడుతున్నారని విమర్శించారు. ముందు బిఆరెస్ పార్టీకి బీసీని అధ్యక్షుడిగా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పాదయాత్ర ఇంచార్జులు బొమ్మల యాదగిరి, పయ్యావుల ఎల్లం యాదవ్, నాయకులు రాజబహుదూర్ రెడ్డి, తప్పెట శంకర్, ఎం డి ఇమ్రాన్, అచ్చిన సత్తయ్య, గాండ్ల రమేశ్, బాగు శ్రీకాంత్ యాదవ్, రాగుల కృష్ణ, ముస్త్యాల యాదగిరి, తిప్పని రాజేశ్వర్, గడ్డం కరుణాకర్ రెడ్డి, రంగు అశోక్, చెలికాని యాదగిరి, గౌరబోయిన సంపత్ కుమార్, గోనెపల్లి శివ, కరెడ్ల వెంకట్ రెడ్డి, దాసరి కిషన్, పిడిశెట్టి అనిల్, చల్ల శ్రీనివాస్ రెడ్డి, రజినీకాంత్, పంగ శేఖర్ రెడ్డి, బంగారు నర్సింలు, ఇస్కిల్ల అనిల్, సాగర్, చల్ల శ్రీనివాస్ రెడ్డి, ఆరెపల్లి సురేశ్, తుపాకుల శ్రీనివాస్, భాను, పిల్లి నర్సింలు, రవీందర్ రెడ్డి, చింతల నవీన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయున్ని సన్మానించిన సాయి .ప్రభాకర్ బ్రహ్మాచారి



పరకాల ఏప్రిల్ 13 (తెలంగాణ పత్రిక): గీసుకొండ మండలం 100 ఫీట్ల రోడ్డు ఏనుమాముల పుష్ప రాజ్ ఫంక్షన్ హాల్లో ఎంపీ పీ ఎస్ కొమ్మాల స్కూల్ హెడ్మాస్టర్ గీసుగొండ మండలం మొగిలిచర్ల వాస్తవ్యులు రాయపురి.చంద్రమౌళి ఉద్యోగ విరమణ అభినందన సభ కార్యక్రమం లో కొమ్మాల స్థానిక వాస్తవ్యులు జిల్లా కాంగ్రెస్ నాయకుడు సాయిలి. ప్రభాకర్ స్థానిక వాస్తవ్యులు సిపిఎం మండల నాయకుడు తొగిటి. బ్రహ్మాచారి శాలువలతో సన్మానించి అభినందించారు ఈ కార్యక్రమంలో డి టి ఎఫ్ జిల్లా కార్యదర్శి పర్వతగిరి ఎం.ఈ.ఓ. లింగారెడ్డి అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ గాధం. హైమ కొమ్మాల స్కూల్ ఉపాధ్యాయులు స్టాప్ తదితరులు పాల్గొన్నారు

## దమ్మన్నపేట గ్రామంలో ప్రమాదవశాత్తు ఇళ్లు దగ్ధం..



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్,13(తెలంగాణ పత్రిక):లి భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ మండలం దమ్మన్నపేట గ్రామంలో ప్రమాదవశాత్తు బండి అశోక్ గౌడ్ కు చెందిన పెంకుటిల్లు పూర్తిగా దగ్ధమైంది. విషయం తెలుసుకున్న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు. దమ్మన్నపేట గ్రామంలో ఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రమాదం జరగడానికి గల కారణాలను స్థానికులను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. కూలి పని చేసుకుని జీవనం సాగిస్తున్న అశోక్ గౌడ్ కుటుంబం సంపాదించుకున్న నగదు, పండించిన పంట, ఇతర వస్తువులన్నీ అగ్నికి ఆహుతయ్యాయి. ఇది చూసిన ఎమ్మెల్యే విచారం వ్యక్తం చేశారు. అశోక్ గౌడ్ కుటుంబాన్ని ప్రభుత్వం తరపున అన్ని విధాలా ఆదుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఇంటి స్థలంలో ఇందిరమ్మ ఇల్లు కట్టుకునేందుకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయిస్తానని అన్నారు. తక్షణ సాయం కింద అశోక్ గౌడ్ కుటుంబానికి అందాల్సిన సాయాన్ని అందించాలని రేగొండ ఎమ్మార్వోకు ఎమ్మెల్యే సూచించారు. అనంతరం అశోక్ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే బియ్యం, నిత్యవసర సరుకులు, దుస్తులు, దుప్పట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట స్థానిక కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో కవితలు,పద్యాలు రచనా పోటీలలో గెలుపొందిన రామంచ విద్యార్థులు....



చిన్న కోడూర్, ఏప్రిల్,13,( తెలంగాణ పత్రిక):జాతీయ స్థాయిలోతెలుగు పరిరక్షణ సమితి హైదరాబాద్ వారు ఉగాది సందర్భంగా నేటి తెలుగు భాష స్థితిగతులు అనే అంశం పైన సీనియర్,జూనియర్ లకు కవితల పద్యాల రచనాపోటీలు నిర్వహించినందున అందులోబాగంగా జి.ప.ఉ .పా రామంచ విద్యార్థులు బి.సంజన 9వ,తరగతి పద్యరచనలో,బి.బ్లెస్సి 8వ,తరగతి కవిత రచనలో ప్రోత్సాహక బహుమతులు గెలుపొందినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్తవ్వ ,ఉపాధ్యాయులు భాస్కర్, మల్లయ్య, నరేందర్ ,గంగాభవాని,శ్రీనివాస్ సాయి,సంతోషి, జమునరాణి విద్యార్థులను,ప్రోత్సాహించిన ఉపాధ్యాయురాలు జె.నిర్మలను ప్రత్యేకంగా అభినందించి,తెలుగుభాషాభి వృద్ధికి కృషి చేస్తున్న జాతీయ తెలుగు పరిరక్షణ సమితి వారికి ధన్యవాదాలు తెలియజేశారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్

దుబ్బాక ప్రతినిధి, ఏప్రిల్13(తెలంగాణ పత్రిక):దుబ్బాక నియోజకవర్గం ఉమ్మడి మిరుదొడ్డి మండలంలోని మిరుదొడ్డి, కాసులాబాద్, మోతే, భూంపల్లి, చెప్యాల, బేగంపేట్ పలు గ్రామాలలో ఆదివారం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి అవకతవకలు జరగకుండా రైతులకు, ఎలాంటి నష్టం కలగకుండా అధికారులు విధులు నిర్వహించాలన్నారు. గోనెసంచులు, రవాణా సంబందించిన లారీలు, ఇతర సమస్యలు తలెత్తకుండా జిల్లా అధికారులతో మాట్లాడి వసతులు కల్పిస్తానని రైతులకు హామీ ఇచ్చారు. రైతులకు నష్టం జరిగితే కఠిన చర్యలు తప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్, పిఎసిఎస్ చైర్మన్, మాజీ జెడ్పిటిసి, వైస్ ఎంపీపీ, పంచాయతీ కార్యదర్శులు, మాజీ సర్పంచ్లు, ఉప సర్పంచ్ లు ఎంపీటీసీలు, డ్వాక్రా మహిళా సంఘాల సభ్యులు, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# రేగొండ లో జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర

## భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని ప్రతిజ్ఞ చేసిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ..

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్,13(తెలంగాణ పత్రిక): భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ మండల కేంద్రంలో ఉమ్మడి రేగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యిప్పకాయల నర్సయ్య ఆద్వర్యంలో నిర్వహించిన జై భీమ్, జై బాపూ, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ యాత్ర రేగొండ పాత బస్టాండ్ నుండి ఇందిరాగాంధీ సెంటర్ వరకు సాగింది. అక్కడ మహాత్మాగాంధీ, ఇందిరాగాంధీ విగ్రహాలకు ఎమ్మెల్యే పూల మాల వేశారు. అనంతరం బాపూ, అంబేద్కర్, రాజ్యాంగ పీఠిక చిత్రపటాలకు పూల మాల వేశారు. అనంతరం అక్కడున్న వారితో రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం యాత్రనుద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ... మన దేశ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడవే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. నేడు పేద, బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని, ప్రధానికి పేద ప్రజల కంటే బడా బాబులు ముఖ్యమన్నారు. రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదని, అంబేద్కర్, గాంధీ, పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథమన్నారు. పార్లమెంట్



సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు. అమిత్ షా అంబేడ్కర్ ను పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు. గ్రామ, మండల స్థాయిలో ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. గాంధీ అంబెడ్కర్ ఆశయాలను సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు. ఈ యాత్రలో ఎమ్మెల్యే వెంట పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం..!

**- కాంగ్రెస్ ను నమ్మే పరిస్థితిలో జనాలు లేరు..!- అడ్డగోలు హామీలతో అధికారంలో వచ్చిన కాంగ్రెస్ పార్టీ - పార్టీ రజతోత్సవ సభకు ప్రజలు స్వచ్ఛందంగా పనులు చేస్తున్నారు.- రజతోత్సవ సభకు పోలీసుల అనుమతి-ఏర్పాట్లను పరిశీలించిన మాజీ స్పీకర్ మధుసూదనాచారి, హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్.**

హుస్నాబాద్ ప్రతినిధి,ఎల్కతుర్తి ఏప్రిల్ 13 (తెలంగాణ పత్రిక)హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఎల్కతుర్తి మండల పరిధిలో జరిగే బిఆర్ఎస్ రజోత్సవ మహాసభకు ముమ్మర ఏర్పాట్లు జరుగుతున్నాయని శాసనసభ మాజీ స్పీకర్ మధుసూదనా చారి హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ అన్నారు శుక్రవారం సభా ప్రాంగణాన్ని పూర్తిగా పరిశీలించి అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డగోలు హామీలతో అధికారంలో వచ్చి ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేసిందని ఇప్పుడు జనాలు వారిని నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు ఇప్పటికైనా జనాలు ప్రజలు అవగాహనవంతులై కాంగ్రెస్ మోసపూరిత హామీల పట్ల జాగ్రత్త పడాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయాలని వారన్నారు పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో పెద్ద మీటింగ్ లు పెట్టలేదని బీఆర్ఎస్ అవతరించి 25 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వరంగల్ లో భారీ బహిరంగ సభ నిర్వహించాలని నిర్ణయం చేసినట్లు వారుతెలిపారు. ఎలక్షన్ లలో తప్ప ఇప్పుడు పెట్టే ఈ మీటింగ్ ప్రతిష్టాత్మకం కానుందన్నారు. ప్రతి నియోజకవర్గం నుండి కార్యకర్తలు స్వచ్ఛందంగా వస్తామని అంటున్నారన్నారు. అన్నిజిల్లాల నుండి లక్షలాది మంది హాజరు కావాలని



కేసీఆర్ మనకు టార్గెట్ ఇచ్చారన్నారు. ఎంత స్పీడ్ గా కాంగ్రెస్ పార్టీ గెలిచిందో అంతే స్పీడ్ గా గ్రౌండ్లో కుప్ప కూలిందన్నారు. రేవంత్ రెడ్డి వచ్చాకా ఆస్తులు అమ్ముదామన్న, కుదవ పెడదామన్నా వీలులేకుండా పోయిందని గ్రామాల్లో ఆర్థిక వ్యవస్థను నాశనం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందన్నారు. వ్యాపారాలు పూర్తిగా నడవడం లేదని ఏ వ్యాపారిని అడిగినా వ్యాపారం లేదు అంటున్నారన్నారు. రేవంత్ పాలనపట్ల ప్రజలు విసిగిపోయారని ఇప్పటికి ఇప్పుడు ఎన్నికలు వస్తే బీఆర్ఎస్ ప్రభంజనం సృష్టిస్తుందన్నారు.రజోత్సవ సభతో కేసీఆర్ పూరించే సమర శంఖంతో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం కావడం ఖాయమని వారు అన్నారు.

# పేదప్రజల ఆకలి తీర్చేందుకు సన్న బియ్యం పంపిణీ

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డా. సిద్దం ఉజ్వల్ రెడ్డి



జహీరాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 13( తెలంగాణ పత్రిక) గొప్పోడు తినే సన్న బియ్యం పేదోడు కూడా తినాలన్నదే కాంగ్రెస్ సర్కార్ లక్ష్యం దేశ చరిత్రలోనే తెలంగాణ రాష్ట్ర నిర్ణయం గర్వకారణం సన్నబియ్యం లబ్ధిదారుల ఇంట్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డా??సిద్దం ఉజ్వల్ రెడ్డి భోజనం జహీరాబాద్ పట్టణంలోని(గడి విధి)తెల్లరేషన్ కార్డు సన్న బియ్యం లబ్ధిదారురాలు మంగలి అనంతరామ్ వద్ద జగన్ ఇంట్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డా??సిద్దం ఉజ్వల్ రెడ్డి భోజనం చేశారు ఈ సందర్భంగా డా??ఉజ్వల్ రెడ్డి మాట్లాడుతూ సన్న బియ్యం పథకం ద్వారా పేదల కళ్ళల్లో ఆనందం కోసం సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు గతంలో దొడ్డు బియ్యంతో దళారులు రైస్ మిల్లర్లు లాభం పొందారని గుర్తు చేశారు తెల్ల రేషన్ కార్డు ఉన్న పేద ప్రజల ఆకలి గోస తీర్చేందుకు సన్నబియ్యం పంపిణీ అనేది గొప్ప వరమని గొప్పోడు తినే సన్న బియ్యం పేదోడు కూడా తినాలన్నదే కాంగ్రెస్ సర్కార్ లక్ష్యమని అన్నారు దేశ చరిత్రలోనే కాంగ్రెస్ సర్కార్ తీసుకున్న నిర్ణయం పలు రాష్ట్రాలకు దిక్సూచిగా నిలుస్తుందని తెలిపారు సీఎం రేవంత్ రెడ్డి గారు పేదింటి పెద్దకొడుకుగా నిలిచి పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పి.నర్సింహారెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ మంకాల్ సుభాష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీకాంత్ రెడ్డి అరుణ్ అశ్విన్ పాటిల్ నర్సింహా యాదవ్ మరియు గడివిధి యువ నాయకులు పాండు పవన్ విక్రమ్ ప్రదీప్ జగదీష్ వెంకటరెడ్డి మాణిక్ చందుభాను రవి సందీప్ గంటన్నరామన్న తదితరులు పాల్గొన్నారు

# మహర్ సేన ఇండియా ఆధ్వర్యంలో ప్రపంచ మేధావి డా"బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణ మహోత్సవం

**- ఎంపీ. సురేష్ కుమార్ షెట్కార్ - చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి - జహీరాబాద్ ఇంచార్జ్ మాజీ మంత్రివర్యులు డాక్టర్ ఏ చంద్రశేఖర్**

జహీరాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 13(తెలంగాణ పత్రిక)జహీరాబాద్ నియోజకవర్గం న్యాలకల్ మండలంలోని గంగ్వార్ గ్రామంలో శనివారం మెహర్ సేన ఇండియా ఆధ్వర్యంలో ప్రపంచ మేధావి డా బిఆర్ అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణ మహోత్సవ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన పెద్దలు అంబేద్కర్ ఈ దేశం కోసం చేసిన త్యాగాలను వారి సేవలను గుర్తుచేశారు ఈ సందర్భంగా మాజీ మంత్రి చంద్రశేఖర్ మాట్లాడుతూ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అందరు సమానులే అందరం బాగుండాలి అందులో నేను వుండాలి అన్నట్టు గా మానవులకి అంటూ ఒక ప్రత్యేకమైన హక్కులు వుండాలని రాజ్యాంగం అనే మహా గ్రంథము రాసిన మహానుభావుడు పల్లె పల్లెకు ఇప్పుడేం చేయలే పట్టుకుంటే రేపు మన బిడ్డలు బతుకుతారు సమాజంలో బతుకుతారు అని 2016లో గద్దర్ అన్న రాహుల్ గాంధీకి సోనియా గాంధీ గారికి ఒక పుస్తకం అప్పగించారు చెబుతుంది కులాల నడుమ కొండిబెడుతుంది అది మనం గమనించుకోవాలి మన యువతను రానామని నాశనం చేస్తుంది మనమేం చెప్పాలి మన పిల్లలకు భారత రాజ్యాంగాన్ని రక్షించండి ఉద్యమంలో ఐక్యత కావాల్సిందని నీ బిడ్డగా నేను కోరుతున్నాం మనమంతా ఇప్పుడు జరుగుతున్న పరిస్థితుల్లోని పరిగణంలోకి తీసుకొని సత్యాలు తెలుసుకొని మన బిడ్డలకు తెలియజేస్తూ అందరం కలిసికట్టుగా అన్ని వర్గాల వాళ్ళు కులాల వాళ్ళు మతాలు వాళ్ళు కలిసికట్టుగా యుద్ధం మొదలు పెట్టాలని కోరుతున్నాను ధ్యాన ఒక్కటే భారత రాజ్యాంగం ఆ భారత రాజ్యాంగాన్ని రక్షించుకునే పోరు మొదలైంది పల్లె పల్లెకు మన తెలంగాణలో మన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ నాయకులు పోరాటం చేస్తున్నారు చట్టం వుండటం వల్లనే చుట్టం అనేవి ఇంకా బ్రతికే వున్నాయి రాహుల్ గాంధీ చెప్పిన మరుక్షణంలో ఈ రాష్ట్ర



ముఖ్యమంత్రి ఈరోజు రేవంత్ రెడ్డి గారు ప్రత్యేకంగా కులగలను తయారుచేసే రేపు ఎన్నికల్లో అందరికి అవకాశం వచ్చే విధంగా ఈరోజు ఏర్పాటు చేసే పరిస్థితిలో మన గవర్నమెంట్ వచ్చింది అంటు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్పర్సన్ వెన్నెల గద్దర్ మాజీ ఇండస్ట్రియల్ చైర్మన్ తన్వీర్ మరియు మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి మాక్సూద్ కండేం నర్సింలు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆర్షద్ అలీ మాజీ జడ్పీటిసి భాస్కర్ రెడ్డి జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ శుక్లవర్ధన్ రెడ్డి మహిళ అధ్యక్షురాలు అస్మా తబస్సుమ్ పిఎసిఎస్ చైర్మెన్ సిద్దిలింగయ్య గారు మాజీ వైస్ ఎంపీపీ షాకిర్ అలీ గారు మాజీ ఎంపీటీసీ అశోక్ మరియు మహార్ సేన సభ్యులు వివిధ గ్రామాల ప్రజలు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది

# రజతోత్సవ సభ సంబురాలు అంబారాన్ని అంటాలి

## బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేద్దాం:ఎమ్మెల్యే మాణిక్ రావు

జహీరాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 13(తెలంగాణ పత్రిక)బిఆర్ఎస్ రజతోత్సవ మాజి ముఖ్యమంత్రి కేసీఆర్ సభను విజయ వంతం చేయాలని మాజి మంత్రివర్యులు సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు ఆదేశాల మేరకు మొగుడంపల్లి మండల స్థాయి సన్నాహక సమావేశంమండల కేంద్రంలోని కన్వెన్షన్ హల్ లో నిర్వహించడం జరిగిందిఈ సంధర్బంగా శాసనసభ్యులు కోనింటి మాణిక్ రావు మాట్లాడుతూ ఎల్కతుర్తిలో ఈ నెల 27న జరుగనున్న రజతోత్సవ సభలో కేసీఆర్ తెలంగాణ ప్రజలకు భవిష్యత్ గురించి దిశానిర్దేశం చేయనున్నారనిసభకు తరలి వెళ్లేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అన్ని వర్గాల ప్రజలతో భాగస్వామ్యం చేసి వేలాదిగా సభకు తరలి వెళ్ళి విజయవంతం చేద్దాం అని అన్నారుఈ కార్యక్రమంలో మాజి మార్కెట్ చైర్మన్ గుండప్ప మాజి ఆత్మ చైర్మన్ విజయ్ కుమార్ నియోజకవర్గంలోని ఆయా మండలాల అధ్యక్షులు సంజీవ్ రెడ్డి తట్టు నారాయణ వెంకటేశం



పాక్స్ చైర్మన్ మచ్చెందర్మాజి మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు నారాయణ జనరల్ సెక్రటరీ గోపాల్ మాజి సర్పంచ్ లు ఈశ్వర్ రెడ్డి చంద్రశేఖర్ రామ్ శెట్టి సితారం రెడ్డి సంజుమాజి ఎంపీటీసీ లు భరత్ రెడ్డి షకీల్ చందు జాదవ్ కిషన్బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ అడుగుజాడలో పయణించాలి

**- రాజ్యాంగం రాయకపోతే నేటికీ దళితులు దొరల గడిలలో వెట్టి చేస్తూ బ్రతికేవారు.- డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్**



దుబ్బాక ప్రతినిధి, ఏప్రిల్13(తెలంగాణ పత్రిక):కోట్లాది మంది బహుజనల చీకటి బతుకులలో వెలుగులు నింపిన డాక్టర్ బి.అర్. అంబేద్కర్ అడుగుజాడలో పయాణించాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ పిలుపునిచ్చారు.అదివారం దుబ్బాక నియోజకవర్గం దౌల్తాబాద్ మండలం ముబారస్ పూర్ చౌరస్తాలో డాక్టర్ అంబేద్కర్ కూర్చున్న విగ్రహాన్ని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ లు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జరిగిన సభలో పి.శంకర్ మాట్లాడుతూ ఎర్రటి ఎండను లెక్కచేయకుండా నీలీ జెండాలతో, ర్యాలి నిర్వహించడం. అభినందని యమన్నారు.అంబేద్కర్ రాజ్యాంగ రాయకపోతే దళితులు, నేటికి దొరల, గడిలలో వెట్టి బతుకులు బ్రతికెవారన్నారు. కుల, మత, ఆడ, మగ, పేద, ధనిక తేడా లేకుండా మనుషులందరిని సమానత్వంతో చూడలన్నారు. ముబారస్ పూర్ లో నేటికి గుడిసెలలో దళితులు జీవిస్తున్నవారికి పక్కా గృహలు, నిర్మించి ఇవ్వాలని ఎమ్మెల్యేను కొరారు. రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి దశ, దిశను చూపారన్నారు. అంబేద్కర్ లేకపొతే దళితుల బతుకులు అధ్వాన్నంగా వుండేవని అన్నారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్ అండగా నిలుస్తుందన్నారు. దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ దళితుల తలరాతలు మారడం లేదన్నారు. గత ప్రభుత్వం అమలు చేసిన దళితబంధును అమలుచేయలన్నారు.హైదరాబాద్ లో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం, మ్యూజియంను ప్రజలకు అందుబాటులో తీవాలని డిమాండ్ చేశారు. దుబ్బాక నుండి వెళ్ళి గెట్లను బద్దలు కొట్టాల్సివస్తదని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో దళిత నాయకులు స్వామి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి స్థానిక తాపీ మేస్త్రీలకే అవకాశం కల్పించాలి

## ఏ ఏ ఐ టి యు సి జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 13:ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి స్థానిక తాపీ మేస్త్రీలకే అవకాశం కల్పించాలని ఏ ఏ ఐ టి యు సి జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు ప్రభుత్వాన్ని కోరారు. భవన నిర్మాణ కార్మికుల ఆలేరు మండల ముఖ్యుల సమావేశము విరబోయిన స్వామి అధ్యక్షతన ఆదివారం రోజు జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై గోరేటి రాములు మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం స్థానికంగా ఉండే తాపీ కార్మికులకే అవకాశం కల్పించాలని అదేవిధంగా భవన నిర్మాణ కార్మికులకు రేషన్ కార్డులు ఇందిరమ్మ ఆత్మీయ పథకం కింద 25 వందల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.1996లో ప్రవేశపెట్టిన సంక్షేమ బోర్డులో భవన నిర్మాణ కార్మికులు పేర్లు నమోదు చేసుకున్న వారికి క్లెయిమ్స్ అందడం లేదని కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన తమ్ము విధానం వల్ల కార్మికులు నష్టపోతున్నారని,వారు వారి యొక్క బెనిఫిట్స్ కోసం లేబర్ ఆఫీసు చుట్టూ తిరగడం వల్ల వాళ్లు చాలా ఇబ్బంది పడుతున్నారని వెంటనే మీ తమ్ము విధానాన్ని రద్దు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అదే విదంగా ఈ నెల 15న మోటకొండూరు




మండల కేంద్రంలో జరిగే భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా మూడో మహాసభలను విజయవంతం చేయాలని ఆలేరు మండలం నుండి మహాసభకు ప్రతినిధులు హాజరుకావాలని, ఈ మహాసభలో భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పైన చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్ సిపిఐ మండల కార్యదర్శి చౌడబోయిన కనకయ్య భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దాసరి లక్ష్మయ్య ఏఐటియుసి మండల అధ్యక్ష కార్యదర్శులు పొన్నబోయిన రవి గిరబోయిన స్వామి సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి బొడ్డు ఆంజనేయులు మోతే భవాని సంధ్య లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# సన్న బియ్యం లబ్ధిదారుని ఇంట భోజనం చేసిన. జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న

కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 13 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. పాల్వంచ మండల కేంద్రంలోని వికలాంగుల కాలనీ గ్రామంలో. సన్న బియ్యం లబ్ధిదారుని ఇంట్లో భోజనం చేసి అనంతరం మాట్లాడుతూ. ఉచిత బస్సు ప్రయాణం గృహజ్యోతి 200 యూనిట్లు కరెంట్ గ్యాస్ సబ్సిడీ 500 ఇందిరమ్మ ఇల్లు సన్న బియ్యం. లాంటి మహోన్నత సంక్షేమ పథకాలను అందుకుంటున్న లాంటి మహోన్నత సంక్షేమ పథకాలను అందుకుంటున్న ప్రజానీకం. కల్లోజీ.కుమారి పాల్వంచ వికలాంగుల కాలనీ వాస్తవ్యురాలైన నిరుపేద లబ్ధిదారుని ఇంట చేరుకొని.వారింట ప్రభుత్వం అందించిన అందిస్తున్న సన్న బియ్యం తో కూడిన భోజనము చేయడం జరిగింది.భోజనం పెట్టిన లబ్ధిదారురాలు ఆడబిడ్డ కల్లోజి. కుమారి కి మహిళా కాంగ్రెస్ తరపున బట్టలు పెట్టడం జరిగింది.ఈ సందర్భంగా దేవి ప్రసన్న మాట్లాడుతూ. ప్రభుత్వం కొలువుతీరిన అతి తక్కువ కాలంలోనే ప్రజాభివృద్ధి సంక్షేమ పథకాలను అందిస్తూ... ప్రజాధరణ పొందుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంతన్న గారి సారధ్యంలో సన్నబియ్యం పథకము అనేది చారిత్రాత్మకమైనటువంటి ఘట్టం. ఏళ్ల తరబడి దొడ్డు బియ్యాన్ని తిని విసిగివేసారి పోయినటువంటి పేదలు ధనవంతులతో సమానంగా సన్న బియ్యం తినడం అనేది నిజంగా పేదవాడి కంటిలో సంతోషం కనిపిస్తుంది ఆహార భద్రతను కల్పిస్తూ ప్రజా ప్రభుత్వం సామాజిక



సమానత్వం దిశగా అడుగులు వేస్తూ రాష్ట్రం ఆర్థిక సమస్యలతో నీ కొట్టుమిట్టాడు తున్న వాటిని అధిగమిస్తూ పేదవాడి కడుపు నింపే గొప్ప సంకల్పంగా సన్నబియ్యాన్ని పేదవానికి అందిస్తున్నారు ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ ఆర్గనైజేషన్ మహిళా కాంగ్రెస్ సెక్రటరీ బోడ దివ్య, జిల్లా మహిళా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ లో కళ్యాణి, మండల మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు సుశీల, పాల్వంచ టౌన్ మహిళా కాంగ్రెస్ నాయకురాలు అరుణ, లక్ష్మమ్మ అనసూర్య, చుంచుపల్లి మండల మహిళా కాంగ్రెస్ నాయకురాలు భూక్య శ్రీదేవి నాయక్, నాస్మిన్, సుజాత కీర్తి, సౌజన్య, నాగ, శనగ దీక్షిత, కుక్క మల్ల సౌందర్య, రెక్కల బేబీ తదితరులు పాల్గొన్నారు.

# గో మహా హారతి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

సత్తుపల్లి, ఏప్రిల్ 13 (తెలంగాణ పత్రిక)విశ్వ హిందూ మహాసంఘ్ ఆధ్వర్యంలో మే నెల 4వ తేదీన హైదరాబాద్ లోని అసెంబ్లీ పక్కన ఉన్న లలిత కళా తోరణం లో జరగనున్న గో మహా హారతీ ప్రోగ్రామ్ ని విజయవంతం చేయాలని విశ్వ హిందూ మహాసంఘ్ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జ్ మద్దిశెట్టి సామేలు పిలుపునిచ్చారు.విశ్వ హిందూ మహాసంఘ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వైభవ్ సూర్య అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమానికి విశ్వ హిందూ మహాసంఘ్ జాతీయ అధ్యక్షులు,ఉత్తరప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ పీఠం నుండి పలువురు పీఠాధిపతులు హాజరు కానున్నారని, ఈ కార్యక్రమానికి విశ్వ హిందూ మహాసంఘ్ జాతీయ కోఆర్డినేటర్మ హంత్ ముఖేష్ నాథ్ , జాతీయ ఉపాధ్యక్షురాలు లక్ష్మి ఠాకూర్, ప్రముఖులు పాల్గొనున్నారని, ప్రతి ఒకరు పాల్గొని విజయవంతం చేయాలని మద్దిశెట్టి కోరారు.



## శ్రీ చరణ్ సాయి దాస్ కు రవీంద్ర భారతిలో సన్మానం....



నంగునూరు, ఏప్రిల్ 13(తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా నంగునూరుకు చెందిన సరస్వతి వేముల వేమన శ్రీ చరణ్ సాయి దాసును హైదరాబాదులోని రవీంద్ర భారతిలో జరిగిన కవి సమ్మేళనంలో సన్మానించారు. శనివారం రవీంద్ర భారతి మినీ హాలులో పాలడుగు నాగయ్య కళాపీఠం, నవ భారత నిర్మాణ సంఘం ఆధ్వర్యంలో తెలుగు భాష పై కవి సమ్మేళనం జరిగింది. పాట్నా హైకోర్టు పూర్వ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎల్ నరసింహ రెడ్డి, శ్రీనివాస రావు, అమృత కుమార్ జైన్, తుమ్మ సత్యనారాయణ, కరుణాకర్ రెడ్డి, రామకృష్ణ, చంద్రమౌళి, శ్రీనగిరి లక్ష్మీనారాయణ, పారడగు సరోజిని దేవి, సూరెపల్లి రవికుమార్, వడ్డెపల్లి విజయ లక్ష్మి తదితరులు ఈ కవి సమ్మేళనంలో పాల్గొన్నారు. సమ్మేళనంలో శ్రీ చరణ్ సాయి దాస్ పాల్గొని తన కవితలు చదివి వినిపించారు. ఈ సందర్భంగా శ్రీ చరణ్ సాయి దాసును సన్మానించారు.

## కాసాలలో గ్రామంలో ఘనంగా మట్టల ఆదివారం



సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 13.(తెలంగాణ పత్రిక)హత్నూర మండల పరిధిలోని కాసాల, చీకుమద్దూర్, కొన్యాల, దౌల్తాబాద్, ముచ్చర్ల, రెడ్డిపాలెం, హత్నూర, తదితర గ్రామాలలో ఘనంగా మట్టల ఆదివారం నిర్వహించారు. క్రైస్తవులు నిష్టతో ఉపవాస దినాలు పాటిస్తూ ఉదయాన్నే నూతన వస్త్రములు ధరించి ఈత మట్టలు చేత పట్టుకుని ఆలయాల వద్దకు వచ్చి గ్రామాల్లో ప్రధాన విధుల గుండా సంగీత వాయిద్యములతో తిరుగుతూ ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాసాల రెవరెండ్ బి కాంతారావు గురువులు కొన్యాల రెవరెండ్ అమృత రావు గురువులు భక్తుల ఉద్దేశించి వాక్యోపదేశం చేశారు. ప్రతి ఒక్కరూ దైవచింతన అలవర్చుకోవాలని పాప క్షమాపణ ఒకరిపై ఒకరు గౌరవం ఉంచుకోవాలని క్రీస్తు సన్మార్గంలో నడుస్తూ అన్ని మతాలను గౌరవిస్తూ శాంతి సమాధానం ప్రేమ కరుణ దయతో అందరు ముందుకు వెళ్లాలని వారు భక్త కు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాస్టరేట్ కమిటీ మెంబర్లు పాముల భాస్కర్, నాయి కోటిప్రభాకర్, సుభాష్, సామెల్ సాగర్, సంఘ పెద్దలు లక్ష్మణ్, పురుషోత్తం, ఆశయ్య, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సిద్దేశ్వర స్వామి జాతర మహొత్సవంలో పాల్గొన్న టిఎస్ఎస్ సిసిడిసి(ఎస్సి కార్పొరేషన్)మాజీ చెర్మెన్ వై నరోత్తం



ఝురాసంఘం మండలం పోట్ పల్లి గ్రామంలో ని శ్రీ సిద్దేశ్వర స్వామి జాతర మహొత్సవముల సందర్భంగా టిఎస్ఎస్ సిసిడిసి ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం ఈ రోజు శ్రీ సిద్దేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామ పెద్దలు శాలువా పులమాలతో సత్కరించారు స్వామి వారిని దర్శించుకున్న వారిలో సీనియర్ నాయకులు జి నర్సింలు సర్పంచ్ సిద్దన్న పాటిల్ డా నాగరాజ్ పాటిల్ రైతు హక్కుల సాధన సమితి అధ్యక్షులు సి బాల్ రాజ్ చంద్రశేఖర్ మాణిక్యప్ప శివన్న పాటిల్ చెంగల్ జైపాల్ రాములు విరేశం దిలీప్ తదితరులు ఉన్నారు

## గంగదారి సుధీర్ కుమార్ కు జాతీయ సేవా రత్న పురస్కారం..

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 13యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం సాయిగూడెం గ్రామానికి చెందిన సామాజిక సేవా కార్యకర్త గంగదారి సుధీర్ కుమార్ కు జాతీయ సేవ రత్న పురస్కారం లభించింది. సామాజిక సేవలో విశిష్ట సేవలు అందించినందుకు గాను ఆయన ఈ అవార్డు అందుకున్నారు.తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో.. విజన్ నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ వారి ఆధ్వర్యంలో జాతీయ సేవా రత్న అవార్డు – 2025 జాబితాలో తనకు స్థానం దక్కింది.ఆదివారం హైదరాబాదులోని రవీంద్ర భారతి ఆడిటోరియంలో జరిగిన విజన్ నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ జాతీయస్థాయి అవార్డు ప్రధానోత్సవం కార్యక్రమం సందర్భంగా తెలంగాణ శాసనమండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్ గారి చేతుల మీదగా గంగదారి సుధీర్ కుమార్ ని శాలువాతో ఘనంగా సత్కరించి, ప్రశంస పత్రంతో పాటు జాతీయ సేవా రత్న అవార్డును అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ శ్రీనివాస రాజు,స్టేట్ మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి,అనుపమ,వెంకటేశ్వర్లు గారు తదితరులు పాల్గొనడం జరిగింది.



# యువకులు శ్రీరాముడిని స్ఫూర్తిగా తీసుకోవాలి ...

## - మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు



నంగునూరు ఏప్రిల్ 13(తెలంగాణ పత్రిక):యువత శ్రీ రాముడిని స్ఫూర్తిగా తీసుకోవాలని మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు సూచించారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం రాంపూర్ లోని శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం జరిగిన రథోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాంపూర్ గ్రామ శ్రీ సీతా రామచంద్ర స్వామి దేవాలయ రథోత్సవంలో పాల్గొనడం సంతోషంగా ఉందని తెలిపారు. దేవుని దయతో తన శక్తి మేరకు ఈ ప్రాంత అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు. యువత బెట్టింగ్ యాప్ లు, తాగుడుకు బానిస అయ్యి జీవితాలను నాశనం చేసుకోవద్దని కోరారు. డబ్బులు సంపాదించడానికి షార్ట్ కట్ మార్గాలను అనుసరించ వద్దని, కష్టాన్ని నమ్ముకొని ముందుకు సాగాలని యువతకు సూచించారు. బెట్టింగులు ఆడి పోలీసులు ఆత్మహత్యలు చేసుకున్న ఘటనలు బాధిస్తున్నాయని అన్నారు. ఆన్లైన్ గేమ్స్, బెట్టింగ్, తాగుడుకు దూరంగా ఉంటామని శ్రీరాముని మీద ప్రమాణం చేసి తల్లిదండ్రుల కలలు, ఆశయాలను నిజం చేసే విధంగా సన్మార్గంలో నడవాలని యువకులను కోరారు. కష్టపడి కాళేశ్వరం నీళ్లు తెచ్చుకున్నప్పటికీ బంగారమోలే పంట పండింది అనుకునే లోపే రాళ్ల వానతో నోటికాడి బుక్క కింద పడ్డట్టు అయ్యిందని వాపోయారు. కెసిఆర్ చొరవతో నంగునూరు మండలాన్ని అభివృద్ధి చేశామని తెలిపారు. ఒకప్పుడు బోర్ వేస్తే దుబ్బ తప్ప చుక్క నీరు రాణి పరిస్థితి ఉండేదని, కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల ప్రస్తుతం ఏప్రిల్ నెలలో కూడా చెక్ డ్యాంలు మత్తళ్లు పారుతున్నాయని చెప్పారు. ఎండాకాలంలో కూడా చెరువులు నిండుతాయని, కాలువలు పారుతాయని బ్రహ్మం గారు కాలజ్ఞానంలో కూడా చెప్పని మాటలు కూడా చూస్తున్నామని అన్నారు. నంగునూరు మండలంలోని నర్మెట లో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ త్వరలోనే ప్రారంభం అవుతుందని, దీనితో స్థానికంగా యువకులకు ఉపాధి లభిస్తుందని వివరించారు.

# జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పాదయాత్ర



మెదక్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 13.(తెలంగాణ పత్రిక)మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గం చిలిపిచెడ్ మండలంలో ఫైజాబాద్ నుండి బండపోతుగల్ అజ్జమారి వరకు " జై బాపు జై భీమ్ జై సంవిధాన్ " పాదయాత్ర నిర్వహించిన మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నియోజకవర్గ ఇంచార్జి ఆవుల రాజి రెడ్డి,మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ సుహాసిని రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ "రాజ్యాంగ పరిరక్షణ అన్నది కేవలం ఒక నినాదం కాదు, ప్రతి భారత పౌరుడి బాధ్యత. అయితే ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం 'విభజించి పాలించు' తత్వంతో దేశాన్ని ముక్కలు చేస్తోంది. సామాన్యుల హక్కులను కాలరాస్తూ, కార్పొరేట్ ధనవంతులకే మద్దతు ఇస్తోంది. మత విద్వేషాలు రెచ్చగొట్టి, ప్రజాస్వామ్యాన్ని బలహీనపర్చే చర్యలకు పాల్పడుతోంది.ఈ నేపథ్యంలో ప్రతి పౌరుడు రాజ్యాంగ పరిరక్షణ కోసం సంఘటితంగా పోరాటం చేయాలి. సమానత్వం, స్వేచ్ఛ, బంధుత్వం విలువలను కాపాడుకుంటూ, బలమైన ప్రజాస్వామ్యాన్ని నిర్మించేందుకు కృషి చేయాలి" అని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగం అందరికీ అవగాహన ఉండాలని దాని యొక్క ముఖ్య ఉద్దేశం ప్రజలకు సూచించారు.సమావేశం అనంతరం నాయకులు, కార్యకర్తలు "జై బాపు, జై భీమ్, జై సంవిధాన్" ప్రతిజ్ఞ చేసి రాజ్యాంగ పరిరక్షణకు తమ అంకితభావాన్ని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో చిలిపిచెడ్ మండల అధ్యక్షులు నారాయణ రెడ్డి, ఉపాధ్యక్షులు పాండరి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యుత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొనారు.

# వెనుకబడిన వర్గాలకు ఆదర్శంగా బీపీ మండల్ జీవితం..!

## - ఓబీసీల హక్కుల సాధన ఉద్యమాలకు నాంది బీపీ మండల్ పోరాటమే..!!- మార్క అనిల్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి



హుస్నాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 13 (తెలంగాణ పత్రిక):బీహార్ ముఖ్యమంత్రిగా బలహీన వర్గాలకు అండగా నిలబడి అన్ని రంగాల్లో అవకాశాలు కల్పించిన మహనీయుని వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తున్నామని బీపీ మండల్ రెండవ ఓబీసీ కమిషన్ చైర్మన్ గా బీసీలకు రిజర్వేషన్లు కల్పించడానికి అన్ని రాష్ట్రాల్లో తిరిగి వెనుకబడిన కులాలను కలుస్తూ.. వారి ఆర్థిక స్థితిగతులను,విద్య, ఉద్యోగ, వ్యాపార అంశాలను సేకరిస్తూ ప్రతిపాదనలు రూపొందించారని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి మార్క అనిల్ గౌడ్ తెలిపారు ఆదివారం బిపి మండల్ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన మాట్లాడుతూ సుమారు 3700కు పైగా వెనుకబడిన కులాలను గుర్తించి అన్ని రంగాల్లో 27% రిజర్వేషన్లు కల్పించడంలో వారి కృషి మరువలేనిదని మనలో అసమానతలను తొలగించి సమానత్వం వైపు నడవాలంటే కుల వివక్షను తరిమికొట్టాలని అన్నారని బలహీన వర్గాలకు అండగా బీపీ మండల్ చేస్తున్న పోరాటాన్ని అణచివేయడానికి అగ్రవర్ణాలు రాజకీయంగా వారిని సమాధి చేయాలని ఎన్నో కుట్రలు జరగాయని నేడు బలహీన వర్గాల్లో అనేక సంఘాలు ఏర్పడడానికి పోరాటం చేయడానికి ధైర్యంగా ముందుకు రావడానికి నాడు బీపీ మండల్ అనుసరించిన విధానమే మనకు మార్గదర్శకంగా నిలిచిందని ఆయన తెలిపారు.

# ఘనంగా రిజర్వేషన్ పితామహుడు బీపీ మండల్ వర్ధంతి

## నివాళులర్పించిన బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయ నాయుడు



నేరేడుచర్ల తెలంగాణ పత్రిక ఏప్రిల్ 13బీసీల ఆరాధ్య దైవం, రిజర్వేషన్ పితామహుడు బీహార్ మాజీ ముఖ్యమంత్రి బిందేశ్వరి ప్రసాద్ వర్ధంతి కార్యక్రమాన్ని నేరేడుచర్ల ప్రధాన కూడలిలో బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసిన అనంతరం ధూళిపాళ ధనుంజయ నాయుడు మాట్లాడుతూ..... జనాభాలో 80% వారికి పైగా ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ వర్గాల వారి అభ్యున్నతే దేశ అభ్యున్నతి అని భావించి వారికి విద్య ఉద్యోగ ఉపాధి రంగాలలో అలాగే రాజకీయ రంగంలో రిజర్వేషన్ కల్పించాలని దేశవ్యాప్తంగా పర్యటించి ఆయా జాతుల జీవన విధానాన్ని సమగ్రంగా అధ్యయనం చేసి కేంద్ర ఉద్యోగాల్లో 27% రిజర్వేషన్ కల్పించాలని కేంద్ర ప్రభుత్వానికి సూచన చేసి అట్టి రిజర్వేషన్ ని అమలు చేసిన ఘన చరిత్ర బిందేశ్వరి ప్రసాద్ ది అని ఆయన కొనియాడారు. ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో కుల గణన చేపట్టి స్థానిక సంస్థల్లో విద్యా ఉపాధి రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కేటాయించాలని శాసనసభలో బిల్లు ఆమోదించి కేంద్రాన్ని పంపిన రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తూ తక్షణమే కేంద్ర ప్రభుత్వం అట్టి బిల్లును షెడ్యూల్ నైన్ లో చేర్చి బీసీలకు న్యాయం చేయాలని లేని ఎడల బీసీ జేఏసీ ఏర్పాటు చేసి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేపడుతామని ఆయన హెచ్చరించారు కార్యక్రమంలో బిఆర్ఎస్ నియోజకవర్గ నేత రాపోలు నవీన్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఇంజమూరి మల్లయ్య, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, ధర్మసమాజ్ పార్టీ నేత అవిరేండ్ల నాగేందర్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రావుల సత్యం, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు కొమర్రాజు వెంకట్, ఏసు పాదం చిలకరాజు సైదులు...ఏసు పాల్గొన్నారు.

## "పద్మశ్రీ" "వనజీవి" దరిపల్లి రామయ్య కి లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో ఘన నివాళి




నేరేడుచర్ల తెలంగాణ పత్రిక ఏప్రిల్ 13:లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో ప్రకృతిఆరాధకుడు పద్మశ్రీ వనజీవి రామయ్య కి ఘనంగా నివాళులు అర్పించడమైంది.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ జిలకర.రామస్వామి జోన్ చైర్మన్ లయన్ చల్లా ప్రభాకర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ మాట్లాడుతూ %-% "రామయ్య తన జీవితం అంతా ప్రకృతి పరిరక్షణకు అంకితమవుతూ కోటి మొక్కలు నాటి సమాజానికి స్ఫూర్తిగా నిలిచారు. ఆయన మార్గాన్ని అనుసరిస్తూ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలనీ పిలుపునిచ్చారు. నానాటికి పెరుగుతున్న కాలుష్యం మొక్కలు పెంచడం ద్వారానే తగ్గి జన జీవన విధానం మెరుగవుతుందని పేర్కొన్నారు.ఇట్టి కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ చైర్మన్ బట్టు మధు, క్లబ్ కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి, క్లబ్ కోశాధికారి షేక్ యూసుఫ్, యడవల్లి సత్యనారాయణ రెడ్డి, సుంకర క్రాంతి కుమార్, వల్లూరి శ్రీనివాస్ రావు పూర్ణచంద్రారెడ్డి, సుబ్బారావు, జంగయ్య, బాజీ, ఇంజమూరి రాజేష్, తదితరులు పాల్గొన్నారు..

## సర్ధాన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





మెదక్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 13.(తెలంగాణ పత్రిక)మెదక్ జిల్లా హవెలి ఘన్పూర్ మండలం లోనిసర్ధన ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చికిత్స కోసం వచ్చే పేషెంట్లకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశించారు.ఆదివారం హవేలీ ఘన్పూర్ మండల కేంద్రంలోని సర్ధాన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంబంధిత వైద్యాధి కారులతో కలిసి జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు అందిస్తున్న తీరును కలెక్టర్ ఆరా తీశారు.ఆసుపత్రిలో వైద్య సేవలు మెరుగుపడాలని రోగుల సంఖ్య పెరగాలని అన్నారు. పేషెంట్లతో మాట్లాడి ఏ విధంగా వైద్య సేవలు అందిస్తున్నారు...? అన్ని వసతులు సక్రమంగా ఉన్నాయా? ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ఆరోగ్య కేంద్రం పరిధిలో ప్రసవాల సంఖ్య పెంచేలా ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. మందులు అన్నీ అందుబాటులో ఉండేలాచూసుకోవాలని లేబర్ రూమ్ లో సదుపాయాలు కల్పించాలని అన్నారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చిన పేషెంట్లకు మెరుగైన, నాణ్యమైన వైద్య సదుపాయాలు అందించాలని కలెక్టర్ సూచించారు.

## జిల్లాలో బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతిని విజయవంతం చేయండి

– జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్..మెదక్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 13.(తెలంగాణ పత్రిక)భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతిని జిల్లాలో ఘనంగానిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.పిలుపునిచ్చారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని కలెక్టర్ మాట్లాడుతూ ఉదయం 9 గంటలకు మెదక్ పట్టణంలోని రాందాస్ చౌరస్తా యందు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ . అంబేద్కర్ విగ్రహమునకు పూలమాలాంకరణ. మరియు కలెక్టరేట్ మెదక్ కార్యాలయంలో సభనిర్వహించబడును. అని అన్నారు. జిల్లాలోని గౌరవ ప్రజా ప్రతినిధులు కుల సంఘాల నాయకులు మరియు ప్రజాసంఘాలు,విద్యార్థి సంఘాల నాయకులు,కుల సంఘాల నాయకులు, ప్రజా స్వామిక వాధులు,అంబేద్కర్ వాధులు,విద్యార్థులు, మేధావులు, మహిళలు,కార్మికులు, కర్షకులు,అధికారులు సకాలంలో హాజరై అంబేద్కర్ 134 వ జయంతిని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 13తెలంగాణ రాష్ట్ర విపత్తు స్పందన,అగ్నిమాపక సేవల శాఖ ఆధ్వర్యంలో అగ్నిమాపక వారోత్సవాల కు సంబంధించిన పోస్టర్ ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఆవిష్కరిం చారు.విపత్తులు ఏర్పడిన సంధర్భంలో ఏ పద్ధతి లో వాటిని ఎదురుకోవలో,అగ్ని ప్రమాదం జరిగినపుడు వాటిని ఎలా నివారించాలో వాటిపై అవగాహన కార్యక్రమాలను ప్రదర్శనల ద్వారా అవగాహన కల్పించానున్నారు.ఆ కార్యక్రమాలకు సంబంధించిన పోస్టర్ ను ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య రిలీస్ చేశారు.

## పార్థివ దేహానికి నివాళులు అర్పించిన జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడు

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 13ఆలేరు మండలం సాయిగూడెం గ్రామంలో వారాల వజ్రమ్మ పరమపదించినారు.వారి అంత్యక్రియలకు యాదాద్రి భువనగిరి జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడు ఊట్కూరి అశోక్ గౌడ్ వజ్రమ్మ పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించడం జరిగింది.అశోక్ గౌడ్ మాట్లాడుతూ వజ్రమ్మ స్వగ్రామంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు దేవాలయాల పట్ల వారు చేసిన కృషి మరువ లేనిది.అటువంటి మహొన్నత వ్యక్తికి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను.ఈ కార్యక్రమంలో సాయిగూడెం గ్రామంలో బూత్ అధ్యక్షుడు బైరి.మహేందర్ గౌడ్,ఆర్ ఎస్ ఎస్ సీనియర్ నాయకులు బండిరాజుల శంకర్,జిల్లా సీనియర్ నాయకులు కామిటీకారి కృష్ణ,అచ్చున,బడుగు జాంగిర్, బైరి నర్సయ్య గౌడ్,సందీప్, శేషశత్వం అమరేందర్ ఆర్ ఎస్ ఎస్ నాయకులు కుండె. మధు,బీమగాని.సంపత్ తదీతరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి ఆర్థిక చేయూత



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 13యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలం నెమలే గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన గీతా కార్మికుడు పాల సిద్ధులు గౌడ్ ప్రమాదవశాత్తు తాడిచెట్టు పై పడి చనిపోవడం జరిగింది.చనిపోయిన గీతా కార్మికుని ఆదివారం రోజు వారి కుటుంబాని పరామర్శించి గౌడ యూనిఫామ్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆదిలాబాద్ డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ పుల్లెంల రవీందర్ కుమార్ గౌడ్,ఖమ్మం ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ గణేష్ గౌడ్,రంగారెడ్డి జిల్లా ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ చంద్రం గౌడ్,ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు.ఈ సందర్భంగా కమిషనర్ రవీందర్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ...మా డిపార్ట్మెంట్ కాకుండా ఇతర గౌడ సోదరులు కూడా ఆర్థికంగా ఎదిగిన వారు నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సాయం అందించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సర్వాయి పాపన్న మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులు దూడల రమేష్ గౌడ్,ప్రధాన కార్యదర్శి బైరి విశ్వనాథం గౌడ్,మండల అధ్యక్షులు పొతుగంటి సంపత్ కుమార్ గౌడ్,కొలనుపాక గౌడ సంఘం అధ్యక్షులు మాసపేట రాజు గౌడ్,ఎక్సైజ్ ఇన్స్పెక్టర్లు సైదులు,విష్ణు, మలక్ పేట్ ఎక్సైజ్ సీఐ నరేందర్, దీపిక,ఆలేరు ఎక్సైజ్ సిఐ, బోయపల్లి నాగరాజు, దూడల సాగర్ గౌడ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# తెలుగుకు అన్యాయం జరిగితే సహించం

### - తెలుగు భాషాభిమానులు గొంతెత్తి భాషోద్యమం చేయాలి -

### హై కోర్టు సీనియర్ న్యాయవాది,ఆలేరు మాజీ జెడ్పీటీసి, బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు బొట్ల పరమేశ్వర్

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 13 ఇంటర్‌లో సంస్కృతభాషని రెండో భాషగా బోధించడాన్ని ప్రైవేటు జూనియర్ కళాశాలలు ఒక వ్యాపార సూత్రంగా మొదలు పెట్టాయి.బాగా వ్యాప్తి చేసి తెలుగును ఇంటర్‌లో లేకుండా చేయడానికి కారణం అయ్యాయని హై కోర్టు సీనియర్ న్యాయవాది, ఆలేరు మాజీ జెడ్పిటీసి,బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు బొట్ల పరమేశ్వర్ ఆందోళన వ్యక్తం చేశారు.ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడుతూ...సంస్కృత భాషాసాహిత్యాలను ఎప్పుడూ తక్కువచేసి మాట్లాడడం లేదు. మాకు వాటిపైన ఎంతో ప్రేమ ఉంది.సంస్కృత సాహిత్యంలో పురాణ కథలే కాదు శాస్త్రాలు ఉన్నాయి,ఎంతో విజ్ఞానం ఉంది.నాలాంటి సంస్కృతభాషా ప్రేమికులు కూడా ఇంటర్‌లో సంస్కృతం రెండో భాషగా పెట్టడాన్ని వ్యతిరేకిస్తున్నారని పేర్కొన్నారు.ఇప్పుడు ప్రభుత్వ కళాశాలలో కూడా ఈ పరిస్థితిని తీసుకురావడానికి ప్రభుత్వ అధికారులు కంకణం కట్టుకొని పనిచేస్తున్నారు.ఇంటర్‌లో తెలుగును రెండోభాషగా తీసుకోవాలంటే ఒకటినుండి పదో తరగతి వరకు తెలుగు రెండోభాషగా చదివి ఉండాలి.కానీ ఇంటర్‌లో సంస్కృతం రెండో భాషగా తీసుకోవాలంటే అసలు అప్పటిదాకా సంస్కృతం చదివి ఉండవలసిన అవసరం లేదు.అంటే సంస్కృతాన్ని ఒకటో తరగతి స్థాయిలో ఇంటర్ మొదటి సంవత్సరంలో చెబుతారన్నమాట.కాబట్టి ఇంటర్‌లో తెలుగుస్థాయి నేర్చుకోవడానికి 10సంవత్సరాలు అంతకు ముందు చదివి ఉండాలి దానికి ఆస్థాయి ఉంటే సంస్కృతానికి కనీసం ఐదో తరగతి స్థాయికూడా ఉండదు.ఇంటర్‌లో సిలబస్ తెలుగుది సంస్కృతానిది చూడండి తెలుగులో కావ్యపాఠాలు అంటే ప్రాచీన పద్యసాహిత్యం గ్రాంథిక వచనం,వచన సాహిత్యం, వ్యాకరణం,(సంధులు, సమాసాలు,అలంకారాలు వగైరా) ఛందస్సు ఇవన్నీ నేర్చుకొని పరీక్షలురాయాలి.కానీ సంస్కృతం సిలబస్ ఏది ఉన్నా అక్కడ అతి ప్రాథమికమైన శబ్దరత్నావళిలోని శబ్దాలు ధాతువులు బట్టీ పట్టి పరీక్షలో రాసేస్తే 80శాతానికి పైగా వచ్చేలాగా పరీక్షావిధానం ఉంటుంది.మిగతా కావ్యపాఠాలున్నా వాటిని సంస్కృతంలో రాయనవసరంలేదు.ఇంగ్లీషులో కూడా రాసే సౌకర్యం ఉందట.ఇంటర్ వరకు తెలుగు నేర్చుకుంటే ఆ పరిజ్ఞానం జీవితంలో అందరికీ ఉపయోగపడుతుంది. ఇంటర్ విద్యార్థులు తర్వాత ఏ చదువు చదివినా ఉద్యోగాలు చేసినా ఇది వారికి ఉపయోగపడుతుంది.కానీ ఇంటర్‌లో ద్వితీయ భాషగా సంస్కృతం చదివిన విద్యార్థులు తొంబై శాతం మంది ఇంజనీరింగ్ మెడిసిన్ వంటి కోర్సులకువెళతారు.కొద్దిమంది ఆర్ట్సవిద్యార్థులున్నా గ్రూపు పరీక్షలు సివిల్‌సర్వీస్ పరీక్షలకు పోతున్నారు.అక్కడ ఈ సైన్సు విద్యార్థులకు కానీ ఆర్ట్స్ విద్యార్థులకు కానీ ఇంటర్‌లో నేర్చుకున్న సంస్కృతం అసలు సంబంధం ఉండదు.దానితో ఇంటర్‌తర్వాత విద్యార్థులకు సంస్కృతం వల్ల ఏ ఉపయోగం ఉండదు. అక్కడితోనే దానితో సంబంధం పోతుంది. ఇంటర్‌లో కార్పరెట్ కల్చర్‌తో ఉన్న ఈ సంస్కృతం వల్ల విద్యార్థులకు ఏ ఉపయోగం లేదని చెబుతున్నాము.అంతే కానీ సంస్కృతభాషా సాహిత్యాల గొప్పతనాన్ని తగ్గించడం కాని తక్కువచేసి మాట్లాడడం కానీ చేయడంలేదు. సంస్కృతాన్ని ఒక వ్యాపార వస్తువుగా చేసి విద్యార్థుల తల్లిదండ్రులకు ఎక్కువ మార్కులు చూపే యంత్రంగా వాడుకోవడాన్నే వ్యతిరేకిస్తున్నామని ఆయన వివరించారు. తెలంగాణ ప్రభుత్వం ఒకటి నుండి పదవ తరగతి వరకు తెలుగు తప్పనిసరిగా చదువుకోవాలనే నిబంధన పెట్టింది. అంటే తెలంగాణలోని ఏ పాఠశాలలోనైనా తప్పనిసరిగా విద్యార్థులు తెలుగు చదవాలనే నిబంధన ఉంది. ఈ కారణంగా ఇదే విద్యార్థులు ఇంటర్‌లోనికి రాగానే సంస్కృతం తీసుకోవడానికి కారణం అందులో 97,98 శాతం మార్కులు కూడా వేస్తారని తెలుగులో అంత వేయరని ఫస్టుక్లాసు మార్కులో గొప్ప అని ప్రచారం చేసి మీ పిల్లలకు అగ్రిగేటు మార్కులు పెరుగుతాయని కళాశాలలవారు చెబుతున్నారు.అసలు పదో తరగతి వరకు చదవని భాషను ఇంటర్లో విద్యార్థులు తీసుకోవడాన్ని నిషేధించాలి.ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు రెండో భాషగా ఏది ఉంటే అదే భాషని ఇంటర్‌లో విద్యార్థులకు ఉండాలని తప్పనిసరి నియమాన్ని ప్రభుత్వం పెట్టాలి.అప్పుడు ఇంటర్‌లో కూడా తెలుగు తప్పనిసరి అవుతుంది. ఇక సంస్కృతంలో ఉన్నత విద్య అంటే ఎం.ఏ కానీ పిహెచ్‌డి కానీ చేసినవారికి ఉద్యోగావకాశాలు కావాలి కదా అందుకని సంస్కృతాన్ని పెట్టాల్సిందే అనే ప్రభుత్వాధికారులున్నారు.నిజమే తెలుగులో ఉన్నత విద్యను చదువుకొని ఉద్యోగావకాశాలకోసం చూసేవారు నూటికి తొంబై మంది ఉంటే సంస్కృతం చదివినవారు పది మంది ఉంటారు.అంటే తొంబైశాతం ఉద్యోగావకాశాలు



కల్పించడానికి బదులు పది శాతం మందికి కల్పించి ఆకారణంగా సంస్కృతాన్ని పూర్తిస్థాయిలో పెట్టి తొంబై శాతం మంది ఉన్న తెలుగులో ఉన్నతవిద్య చదువుకున్నవారికి ఉద్యోగావకాశాలను ఈ ప్రభుత్వాలు పోగొడతాయా. ఇది న్యాయమా...ఇంటర్‌లో తెలుగు లేకుండా పోతే రెండు మూడు సంవత్సరాలలో డిగ్రీలో కూడా తెలుగు చదివే వారుండరు.కారణం ఇంటర్‌లో రెండోభాష తెలుగులేకుంటే డిగ్రీలో చదివే వీలు లేదు. ఇక డిగ్రీలో తెలుగు చదివే వారు లేకుంటే విశ్వవిద్యాలయాలలో ఉన్న ఎం.ఏ. పిహెచ్.డి కోర్సులకు అసలు విద్యార్థులు లేని పరిస్థితి ఐదు లేకా ఆరు సంవత్సరాలలోనే వస్తుంది. ఇందువల్ల విశ్వవిద్యాలయాలలో తెలుగు శాఖలు మూసి వేసే పరిస్థితి వస్తుంది.ఈ కారణంగానే ఇంటర్‌లో కార్పొరేటు సంస్కృతానికి వ్యతిరేకంగా ఒక ఉద్యమాన్ని తీసుకురావలసిన పరిస్థితి ఉన్నది. ఇంటర్‌లో సంస్కృతాన్ని ఏ రాష్ట్రమైన ఆప్షనల్ గా పెట్టదలచుకుంటే తెలుగు సిలబస్‌తో సమానంగా సంస్కృతం సిలబస్ కూడా ఉండాలి. ఒకటో తరగతినుండి సంస్కృతం చదువుకున్నవారే అర్హులుగా ఉండాలి.పరీక్షలు వేరే భాషలో కాకుండా సంస్కృతంలోనే రాయాలి.కారణం తెలుగు విద్యార్థులు తెలుగులోనే రాస్తారు కాబట్టి. ఇదే సమన్యాయం కనుక.ఇలా కాని పక్షంలో ఇంటర్‌లో సంస్కృతాన్ని ప్రభుత్వాలు ఆపేయవలసి ఉంది.అందుకోసం తెలుగు భాషాభిమానులు అందరూ గొంతెత్తి భాషోద్యమం చేయవలసి ఉంది అని బొట్ల పరమేశ్వర్ పేర్కొన్నారు.

## భారత రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా

# ఉన్న నూతన వక్ఫ్ చట్టాన్ని రద్దు చేయాలి

### - వక్ఫ్ బచావో మార్చ్ లో పాల్గొన్న భువనగిరి మైనార్టీ నాయకులు - లక్షలాదిగా వచ్చిన ఎస్సీ ఎస్టీ, బీసీ లు - మహిళల నినాదాలతో హోరెత్తిన ధర్నాప్రాంగణం



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక ) ఏప్రిల్ 13 ఇటీవల పార్లమెంట్లో అక్రమంగా,బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్ సవరణ బిల్లును వెనక్కి తీసుకో వాలని హైదరాబాద్ లోని ట్యాంక్ బండ్,వద్ద జరిగిన వక్ఫ్ బచావో మార్చ్ మహా ధర్నాలో పాల్గొన్న భువనగిరి ముస్లిం మైనారిటీ నాయకులు,ఈ సందర్భంగా,పలువురు నాయకులు మాట్లాడుతూ..పార్లమెంట్లో అక్రమంగా ప్రవేశపెట్టిన వక్ఫ్ బిల్లును 20 కోట్ల మంది ముస్లిం లు వ్యతిరేకిం చినప్పటికీ,కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకు వచ్చిన,నూతనవక్ఫ్ చట్టం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఉందని దేశంలోని ఏ మత ప్రజలైనా తమ ధార్మిక వ్యవహారాల కోసం తాము సొంతంగా,నిర్వహించుకునే హక్కు రాజ్యాంగంలోని ఆర్టికల్,21 ఇచ్చిందని బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త చట్టం,ఒక మత వ్యవహారాలలో ఇతర మతస్తులు కల్పించుకోవడం రాజ్యం కల్పించుకోవడం,అనేది భారత రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని దీన్ని పూర్తిగా వ్యతిరేకిస్తు న్నామని అన్నారు.దేశంలో ఉన్నటువంటి లక్షలాది ఎకరాల,వక్ఫ్ భూములను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడం కోసమే కొత్త చట్టాన్ని తీసుకు వచ్చారని ఒక చట్టాన్ని చేసే ముందు సంబంధిత సమాజంలో ఉన్నటువంటి మేధావులను,ఇతర వర్గాలను సంప్రదించి వారి అభ్యున్నతి కోసం చట్టం చేయవలసిన కేంద్ర ప్రభుత్వం,ఆర్ఎస్ఎస్ అడుగుజాడల్లో ఒక మతాన్ని అనగదొక్కే,ఉద్దేశంతో ఈ కొత్త చట్టాన్ని తీసుకువచ్చారని వారు అన్నారు. పేద ముస్లిం అభ్యున్నతి కోసం తెచ్చామని చెప్పుకుంటున్న బిజెపి పాలకులు,దేశంలోమైనార్టీల సామాజిక స్థితి అట్టడుగు స్థాయిలో ఉందని దళితులు ఆదివాసీల కంటే ఘోర మైనటువంటి పరిస్థితులలో మైనార్టీలు జీవిస్తున్నారని చెప్పిన జస్టిస్ సచార్ కమిటీ నివేదికను బుట్ట దాఖలు చేసిన,ఈ పాలకులు మైనార్టీల అభ్యున్నతి కోసం కొత్తచట్టం తెచ్చామని చెప్పుకోవడం విడ్డూరమని అన్నారు.దేశ వ్యాప్తంగా బిజెపి పోటీ చేసిన పార్లమెంట్ సీట్లలో ఒక్క ముస్లింకు,కూడా పోటీకి నిల్పని ఈ మత తత్వ పాలకులు ముస్లింల అభివృద్ధి కోసం ఆలోచిస్తున్నామని చెప్పుకోవడం హాస్యాస్పదమని బిజెపి ప్రభుత్వాన్ని,ఘాటుగా విమర్శించారు.అధికారంలోకి వచ్చిన గత,12 సంవత్సరాల నుండి అధికా రంలోకి వచ్చిన నరేంద్ర మోడీ నాయ కత్వంలోని బిజెపి ప్రభుత్వం నిరంతరం ముస్లింలను బూచిగా,చూపి తమ పబ్బం గడుపు కుంటున్నారని మండి పడ్డారు.దేశంలో పరిపాలన పూర్తిగా అస్తవ్యస్తమైందని నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాలుం టాయని నిరుద్యోగం పతాక స్థాయికి చేరిందని ప్రపంచంలోని 124 దేశాలలో ఆకలి సూచిలో భారతదేశం అట్టడుగున104 వ




స్థానంలో నిలిచిందని దేశమంతా కార్మికులు కర్షకులు పేదలు అన్నము రాజమచంద్రా అని అల్లాడుతున్న పరిస్థితులలో తమ వైఫల్యాలు కప్పి పుచ్చుకోవడం కోసం దేశ ప్రజల ఆలోచన బిజెపి పరిపాలన వైఫల్యాలపై పడకుండా ఉండడం కోసం నిరంతరం దేశంలో ఏదో ఒకచోట మతాల మధ్య కులాల మధ్య ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం బిజెపి పాలకులు చేస్తున్నారని ఇది గ్రహించి భవిష్యత్తులో బిజెపికి దేశంలోని ప్రజలు తగిన బుద్ధి చెప్తారని ఆయన అన్నారు.ఈ పరిస్థితులను మరిపించడం కోసం ఆర్టికల్ 370 35%ఖు% త్రిబుల్ తలాక్ లాంటి చట్టాలను చేసి ఇప్పుడు వక్ఫ్ చట్టంపై పడ్డారని కార్పొరేట్ గా తొత్తు నరేంద్ర మోడీ ప్రభుత్వం భూములను చూస్తుందని దేశంలోని ప్రజాతంత్ర వాదులు లౌకికవాదులు ముస్లిం సమాజానికి అండగా నిలిచి ఈ వ్యతిరేక పోరాటంలో భాగస్వాములు కావాలని , కేంద్రంలోని బిజెపిప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.ఎప్పటి వరకు అయితే వక్ఫ్ బిల్లును వెనక్కి తీసుకోరు అప్పటివరకు ఆందోళన కొనసాగుతూనే ఉంటుందనిబిజెపి ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ధర్నాలో పాల్గొన్న వారు ఎండీ ఇంతియాజ్ అహ్మద్,ఎండి నజీర్,సయ్యద్ ఆమెర్, రఫీయొద్దీన్ గౌరీ,ఎండీ సిరాజ్ ఇస్తియాక్ తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## చికోటి ప్రవీణ్ ను కలసిన మండల బి జె పి నాయకులు



మఠంపల్లి, ఏప్రిల్ 13(తెలంగాణ పత్రిక )సూర్యాపేట జిల్లా కోదాడ లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా బి జె పి రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన బి జె పి రాష్ట్ర నాయకులు చికోటి ప్రవీణ్ ను మఠంపల్లి మండల బి జె పి అధ్యక్షులు బి. వెంకట శివ, మండల ఉపాధ్యక్షుడు సంపతి ఆదినారాయణ యాదవ్ మర్యాద పూర్వకంగా కలిశారు. ప్రవీణ్ మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పార్టీ అన్ని విధాలుగా మీకు సహకారం అందిస్తుందని తెలిపినట్లు వారు పేర్కొన్నారు.

## గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం 4వ ఆవిర్భావ మహాసభలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 13యాదగిరిగుట్ట పట్టణంలో గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం 4వ ఆవిర్భావ మహాసభ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.బీసీ పితమహులు దార్శనికులు గౌ: శ్రీ బిందేశ్వరి ప్రసాద్ మండల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి సన్నిధిలో గొర్రెల కాపరుల నాలుగో ఆవిర్భావ మహాసభను నిర్వహించుకోవడం చాలా సంతోషమన్నారు.మీ బిడ్డగా అసెంబ్లీలో మీ సమస్యలను మాట్లాడి పరిష్కరిస్తారని అన్నారు.

## హనుమాన్ విగ్రహ శంకుస్థాపన

గరిడేపల్లి:ఏప్రిల్13(తెలంగాణ పత్రిక) సర్వారం గ్రామం లో హనుమాన్ విగ్రహ శంకుస్థాపన. ఆ యొక్క కార్యక్రమంలో భాగంగా ది అనగా 13-04-2025 అనగా ఆదివారం ఉదయం 8.34 నిమిషములకు భూమి పూజ అనగా శంకుస్థాపన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది ఈ యొక్క కార్యక్రమం గ్రామ పురోహితులు అయినా ద్రోణ శ్రీనివాస శర్మ గారిచే శుభ ముహూర్తం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమంలో భక్త మహాశయులు అధిక సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి యొక్క శంకుస్థాపన కార్యక్రమాన్ని తిలకించి మరియు స్వామివారికి నవధాన్యాలు సమర్పించి స్వామివారి యొక్క ఆశీస్సులు మరియు స్వామివారి యొక్క తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మరియు హనుమాన్ యువత కమిటీ సభ్యులు పాల్గొన్నారు.





# ఘనంగా యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

### - చారిత్రక అవసరంగా టి ఎస్ యుటిఎఫ్ ఆవిర్భావం- ముక్కెర్ల యాదయ్య జిల్లా అధ్యక్షులు

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 13తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భువనగిరి జిల్లా కేంద్రంలోని టీఎస్ యుటిఎఫ్ కార్యాలయం స్థలంలో టీఎస్ యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవము ఘనంగా నిర్వహించారు.టి ఎస్ యుటిఎఫ్ పతాకాన్ని జిల్లా అధ్యక్షులు ముక్కెర్ల యాదయ్య ఆవిష్కరించాడు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ముక్కెర్ల యాదయ్య మాట్లాడుతూ అన్ని ప్రాంతాల,అన్ని మేనేజ్మెంట్ ల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం,ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణ కోసం ఉపాధ్యాయుల యొక్క ఆత్మ గౌరవాన్ని పెంపొందించడం కోసం చారిత్రక అవసరంగా టి ఎస్ యుటిఎఫ్ ఆవిర్భవించిందన్నారు.ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో,ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణలో అగ్రగామి సంఘంగా టిఎస్



యుటిఎఫ్ పనిచేస్తుందని,అందరికీ సమానమైన,గుణాత్మకమైన నాణ్యమైన విద్య అందించుటకై టి ఎస్ యూ టి ఎఫ్ పోరాడుతుందని ఈ సందర్భంగా తెలిపారు.ఈ సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శిలు దొడ్డి స్వామి,కొంతం శ్రీనివాస్,కంచి రవి కుమార్లు,గుజ్జ బాలయ్య, జిల్లా నాయకులు దొడ్డి రవి, కంచిగట్ల వెంకన్న,ఎస్ వెంకటేశ్వర్లు,శివ నారాయణ పాల్గొన్నారు.

## రత్నకుమార్ కు సన్మానం

నేరేడుచర్ల తెలంగాణ పత్రిక ఏప్రిల్ 13 కవి రచయిత నటుడు దర్శకుడుగా సుపరిచితుడై రాష్ట్రస్థాయి కవిత పోటీల్లో తృతీయ బహుమతి సాధించిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు నందిగామ రత్నకుమార్ కు క్రాంతినికేతన్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ప్రజలను చైతన్య పరిచేందుకు 300కు పైగా పాటలు రచించి, తన కవితలతో , సామాజిక అంశాల నేపథ్యంలో చిన్న చిత్రాలు నిర్మిస్తూ ఆదర్శంగా నిలుస్తున్న రత్నకుమార్ను ఆదివారం పెంచికలదిన్నెలో సంస్థ అధ్యక్షుడు సుంకర క్రాంతి కుమార్, న్యాయవాది సుంకర ప్రదీప్తి అరబండి సావిత్రి ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు..



# రాజ్యాంగాన్ని ఎప్పుడు గౌరవించే పార్టీ బిజెపి పార్టీ

### - చలో బస్తీ చలో కార్యక్రమంలో బీజేపీ నేతలు

కల్లూరు, ఏప్రిల్ 13 (తెలంగాణ పత్రిక):కల్లూరు మండలం పేరువంచ గ్రామంలో గాం చలో బస్తీ చలో కార్యక్రమంలో భాగంగా భారతీయ జనతా పార్టీ జాతీయ తమిళనాడు కర్ణాటక సహకో ఇంచార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరావు, కల్లూరు మండల అధ్యక్షులు బొమ్మ రామకృష్ణ , భారతీయ జనతా పార్టీ జిల్లా రాష్ట్ర స్థాయి నాయకులు సన్నె ఉదయ ప్రతాప్, గోంగూర వెంకటేశ్వర్లు, నున్న రవి, జిల్లా మండల నాయకులు, కార్యకర్తలు అందరూ పాల్గొని ఆదివారం స్కూల్ పరిసర ప్రాంతాలను శుభ్రం చేయడంతో పాటు అక్కడున్న స్కూల్ సమస్యలపై వెంటనే స్పందించి 1,00116 (లక్షా నూట పదహారు రూపాయలు ) స్కూల్ కమిటీకి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యకర్తలకి, గ్రామ పెద్దలకి పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని, భారతీయ జనతా పార్టీ అంటేనే ప్రజల కోసం పనిచేసే పార్టీ అని ప్రజలతో నిత్యం అనుబంధాన్ని




కొనసాగించే పార్టీ అని, డాక్టర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తూ వారి ఆశయాలకు అనుగుణంగా భారతీయ జనతా పార్టీ పనిచేస్తుందని రాజ్యాంగాన్ని ఎప్పుడు గౌరవించే పార్టీ అని అన్నారు.

# మహమ్మద్ ముస్తఫా కు గౌరవ డాక్టరేట్



సిరిసిల్ల టౌన్ ఏప్రిల్ 13 తెలంగాణ పత్రిక సిరిసిల్ల పట్టణానికి చెందిన మొహమ్మద్ ముస్తఫా ఢిల్లీకి చెందిన వాషింగ్టన్ డిజిటల్ యూనివర్సిటీ ప్రధానం చేసిన గౌరవ డాక్టరేట్ ను అందుకున్నారు. గత రెండు దశాబ్దాలుగా అనేక సామాజిక సేవలను చేసినందుకుగాను ముస్తఫా కు ఈ గౌరవ డాక్టరేట్ ను యూనివర్సిటీ అందజేసింది. ఈ డాక్టరేట్ పొందిన వారు డాక్టర్ అనే బిరుదును గౌరవార్ధంగా ఉపయోగించుకోచ్చు. గత 20 సంవత్సరాలుగా సిరిసిల్ల పట్టణంలో ముస్తఫా సామాజిక సేవలు చేస్తున్నారు. అనాథ శవాలకు అంత్యక్రియలు, కరోనా టైం లో కుల, మత భేదాలు లేకుండా స్వయంగా దగ్గరుండి దహన సంస్కారాలు చేయించారు. అత్యవసర సమయంలో పేదలకు 24 గంటలు ఒక్క ఫోన్ కాల్ తో వచ్చి వైద్య సేవలు అందించారు. అతని సేవలను గుర్తించిన దేశ రాజధాని ఢిల్లీలోని వాషింగ్టన్ డిజిటల్ యూనివర్సిటీ, ఢిల్లీలో జరిగిన ఇంటర్నేషనల్ సెమినార్లో ఎండి ముస్తఫా గౌరవ డాక్టరేట్ ప్రధానం చేసింది. ముస్తఫా చేసిన సేవలకు గౌరవ డాక్టరేట్ లభించడం పట్ల అతని సన్నిహితులు, మిత్రులు అభినందనలు తెలిపారు.

# పర్యావరణ ప్రేమికుడు వనజీవి రామయ్య కు ఘన నివాళి...



రాయికల్ ఏప్రిల్ 14(తెలంగాణ ప్రతిక):కుమ్మరల ముద్దుబిడ్డ ఖమ్మం జిల్లా గ్రామీణం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన దర్పపల్లి(వనవిజీ)రామయ్య , మృతితో గొప్ప పర్యావరణవేత్తను కోల్పోయామని జగిత్యాల జిల్లా కుమ్మర యూత్ ప్రధాన కార్యదర్శి గంగాధరి సురేష్ రామయ్యకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ వృక్షో రక్షత:రక్షిత అనే పర్యావరణ కోసం వనజీవి రామయ్య తాగ్యం అసామాన్యమైనదని , ఆయన జీవితంలో సుమారు కోటికి పైగా మొక్కలు నాటి తన ఇంటి పేర్తైన దర్పపల్లి తో కాకుండా వనజీవి గా పిలవబడుతూ హరిత హారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఎంతో కృషి చేశారు. కోటి మొక్కలకు పైగా నాటి వనజీవి రామయ్య ట్రీ మ్యాన్ ఆఫ్ ఇండియా గా పేరు గాంచారన్నారు. కేంద్ర ప్రభుత్వం సేవలను గుర్తించి 2017 లో పద్మశ్రీ అవార్డు ప్రధానం చేసిందన్నారు. అంతేకాకుండా 1995లో భారత ప్రభుత్వం నుండి వనసేవా అవార్డు,2005లో సెంటర్ ఫర్ మీడియా సర్విసెస్ సంస్థ నుండి వనమిత్ర అవార్డు రామయ్య లభించిందన్నారు. వనజీవి రామయ్య సేవలను గుర్తించిన మహారాష్ట్ర ప్రభుత్వం 9వ తరగతి తెలుగు వాచకం లో, తెలంగాణ ప్రభుత్వం 6వ తరగతి సాంఘిక శాస్త్రం లో వనజీవి రామయ్య జీవితాన్ని పాఠ్య అంశం గా ప్రవేశపెట్టిందన్నారు. వనజీవి రామయ్య జయంతిని మరియు వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని సురేష్ కోరారు.

# నూతన బోర్ మోటర్ బిగింపు



వెల్గటూర్ ఏప్రిల్ 13(తెలంగాణ పత్రిక ) వెల్గటూర్ మండలం శాఖపూర్ గ్రామంలో ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు శైలందర్ రెడ్డి ఆధ్వర్యంలో గత వారంలో బోర్ వేయడం జరిగింది. దానికి ఈరోజు బోర్ మోటర్ బిగించడం జరిగింది. దీనికి సహకరించిన మండల అధ్యక్షులు శైలందర్ రెడ్డి కి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పుదారి రమేష్ కి ఆ కాలనీ వాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వం లో చాలా సార్లు ఎవరిని అడిగిన కనీసం పట్టించుకొనలేదు. కానీ మా ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దగ్గరికి వెళ్ళగానే వెంటనే స్పందించి వెంటనే బోర్ వేయించి మా నీటి కష్టాలను తీర్చారు. అందుకు మేము వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని ఆ కాలనీ వాసులు అన్నారు. ఈ కార్యక్రమంలో శాఖపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు నేరెళ్ల రమేష్, ఉపాధ్యక్షులు పంజాల తిరుపతి, గర్వాందుల శ్రీనివాస్, మొకెనపెల్లి గోపాల్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# మోదీ బియ్యం వద్దని లేఖ రాసే దమ్ముందా?

- ఇన్నాళ్లు మంచి బియ్యం ఇయ్యకుండా ప్రజలను మోసం చేసింది మీరు కాదా?
- కిలోకు రూ.37లు ఇస్తున్న మోదీ గొప్పా? రూ.10 మాత్రమే ఇస్తున్న రేవంత్ రెడ్డి గొప్పా?
- దేశమంతా మోదీ కోట్లాది ఇండ్లు నిర్మిస్తే...తెలంగాణలో పేదలకు గూడు లేకుండా చేస్తారా?
- ఆరోగ్యశ్రీ బకాయిలివ్వకుండా, ఆయుష్మాన్ భారత్ ను అమలు చేయకుండా పేదలకు వైద్యాన్ని దూరం చేస్తారా?
- గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పైసలన్నీ కేంద్రానివే...
- మోదీ పాలనను మరవొద్దు...బీజేపీ విడవొద్దు
- కరీంనగర్ 'గావ్ చలో' కార్యక్రమంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ హాట్ కామెంట్స్...
- కరీంనగర్ రూరల్ మండలం జూబ్లీనగర్ లో కేంద్ర లబ్దిదారులతో భేటీ
- ఊరంతా తిరుగుతూ కేంద్ర పథకాలను వివరించిన బండి సంజయ్



కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 13:రేషన్ షాపుల ద్వారా పేదలకు బియ్యం మేమే ఇస్తున్నామని కాంగ్రెస్ నేతలు చెప్పడం విడ్డూరమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ "నేను అడుగుతున్నా...మీరు పేదలకు ఇచ్చే బియ్యం విషయంలో కిలోకు రూ.10లు మాత్రమే ఖర్చు చేస్తున్నారు. కానీ మోదీ ప్రభుత్వం కిలోకు రూ.37లు ఖర్చు చేస్తోంది. ఇందులో ఎవరు గొప్ప?"అని ప్రశ్నించారు. నరేంద్ర మోదీ ఇస్తున్న పైసలతో ఇంతకాలం మంచి బియ్యం ఇవ్వకుండా ప్రజలను ఇబ్బంది పెట్టిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు సన్న బియ్యం ఇస్తూ... మొత్తం ఖర్చంతా మాదేనని కాంగ్రెస్ చెప్పడం ఆశ్చర్యం కలిగిస్తోందన్నారు. "మీరు చెబుతున్నదే నిజమైతే రేషన్ బియ్యం కోసం కేంద్రం ఇస్తున్న పైసలు మాకు అక్కర్లేదు. మేమే కిలోకు రూ.50లు ఖర్చు పెట్టి పేదలకు సన్నబియ్యం అందిస్తామని కేంద్రానికి లేఖ రాసే దమ్ముందా?"అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సవాల్ విసిరారు. "మేం అడుగుతున్నదేంది? రేషన్ షాపులవద్ద ప్రధాని ఫోటో పెట్టాలని కోరుతున్నాం. పేదలకు అందిస్తున్న బియ్యంలో కేంద్రం వాటా ఉందని చెప్పమంటున్నాం. ఇదేమైనా తప్పా?"అని ప్రశ్నించారు. బీజేపీ చేపట్టిన 'గావ్ చలో' కార్యక్రమంలో భాగంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఆదివారం ఉదయం కరీంనగర్ రూరల్ మండలంలోని జూబ్లినగర్ లో పర్యటించారు. ఊరంతా తిరిగి కేంద్ర సంక్షేమ పథకాలను వివరించారు. స్థానికులతో సమావేశమై కేంద్ర పథకాల అమలు, గ్రామ సమస్యలపై ఆరా తీశారు. గ్రామంలోని 84వ బూత్ లో స్థానికులను ఉద్దేశించి మాట్లాడారు. పచ్చదనాన్ని కాపాడాలంటూ మొక్కలు నాటారు. అంతకుముందు కేంద్ర సంక్షేమ పథకాల లబ్దిదారులతో సమావేశం నిర్వహించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుల గంగాడి క్రిష్ణారెడ్డి, స్థానిక బీజేపీ నేతలు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా లబ్దిదారులను ఉద్దేశించి బండి సంజయ్ మాట్లాడుతూ ప్రియతమ ప్రధాని నరేంద్రమోదీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది. 80 కోట్ల మంది పేదలకు ఉచిత బియ్యం ఇచ్చినం. 25 కోట్ల మంది ప్రజలను పేదరికం నుండి బయటపడేసినం. 4 కోట్ల పేదలకు ఇండ్లను నిర్మించినం. మరో 3 కోట్ల ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టినం. 30 కోట్ల టాయిలెట్లు నిర్మించినం. 12 కోట్ల ఉజ్వల కనెక్షన్లు ఇచ్చినం.బాధాకరమైన విషయం ఏందంటే నరేంద్రమోదీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా పేదలకు 4 కోట్ల ఇండ్లను నిర్మించింది. మరో 3 కోట్ల ఇండ్లను నిర్మించేందుకు సిద్ధమైంది. కానీ తెలంగాణలో మాత్రం ఇక్కడి పాలకులు 11 ఏళ్లుగా పేదలకు ఇండ్లను ఇవ్వకుండా వాళ్లకు గూడు లేకుండా చేస్తున్నారు. గతంలో కేంద్రం ఇండ్లను మంజూరు చేసినా కేసీఆర్ ప్రభుత్వం ఒక్క ఇల్లు కట్టలే. ఇప్పుడున్న ప్రభుత్వం ఏడాదిన్నరగా పేదలకు ఒక్క ఇల్లు కూడా కట్టియ్యకుండా పేదలకు గూడు లేకుండా చేస్తోంది. కేసీఆర్ పాలనలో కేంద్రం 2.4 లక్షల ఇండ్లను మంజూరు చేస్తే ఒక్క ఇల్లు కట్టలే. అవి పూర్తి చేస్తే మరో 5 లక్షల ఇండ్లను మంజూరు చేయిస్తామని మొత్తుకున్నా పట్టించుకోలే. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఏడాదిన్నరగా ఒక్క ఇల్లు కూడా కట్టకుండా



పేదలకు అన్యాయం చేస్తోంది ఆరోగ్యశ్రీ కార్డుతో తెలంగాణలోని ఆసుపత్రుల్లో మాత్రమే ఉచితంగా చికిత్స చేసుకోవచ్చు. కానీ ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించకపోవడంతో ఆ చికిత్సలు కూడా చేయడానికి ప్రైవేట్ ఆసుపత్రులు ముందుకు రావడం లేదు... కానీ మోదీ ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ కార్డులిచ్చింది. ఈ కార్డు చూపిస్తే దేశంలో ఏ ఆసుపత్రిలోనైనా రూ.5 లక్షల దాకా ఉచితంగా ట్రీట్ మెంట్ చేసుకోవచ్చు. కానీ ఈ పథకాన్ని పూర్తిగా అమలు చేయకుండా పేదలకు వైద్యం అందకుండా చేస్తున్నారు. పాలనలో రేవంత్ రెడ్డి సర్కార్ కేసీఆర్ పాలనను మించిపోతోంది. ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదు. 6 గ్యారంటీల ఊసే లేదు. మహిళలకు రూ.2500లు, తులం బంగారం, స్కూటీ ఇస్తానని మాట తప్పారు. రైతులకు, నిరుద్యోగులు, ఉద్యోగులు, విద్యార్థులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయడం లేదు. ఇదేందని అడిగితే అప్పులైనయ్... ఎవరూ నమ్మడం లేదని బుకాయిస్తున్నడు. అప్పులైన సంగతి ఎన్నికలకు ముందు తెలియదా? తెలిసి కూడా హామీలిచ్చి ప్రజలను మోసం చేశారు. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి అంతా కేంద్ర నిధులతోనే జరుగుతోంది. స్మశాన వాటికలు, రైతు భరోసా కేంద్రాలు, వీధి దీపాలు సహా చివరకు మొక్కలు నాటేందుకు అయ్యే పైసలన్నీ కూడా మోదీ ప్రభుత్వమే ఇస్తోంది. కాబట్టి దయచేసి మోదీని మరువొద్దు అని అన్నారు.

# బీసీ రిజర్వేషన్ బిల్లుల ఆమోధంకై అఖిలపక్షాన్ని డిల్లీకి తీసుక వెల్లెదెప్పుడు ప్రధానిని కలిసేదెప్పుడు


- ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి చేయందే బిల్లుల ఆమోదం - అసాధ్యం! లేని పోని కొరివితో బిల్లులు తిరిగి రాకుండా ప్రభుత్వం జాగ్రత్త వహించాలి.
- అసెంబ్లీ తీర్మానంతో గవర్నర్ ఆమోదంతో కేంద్రానికి పంపిన బిల్లులను మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు తీర్పు హర్షణీయం.
- పొలాస నరేందర్ అధ్యక్షులు ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం.



వేములవాడ, ఏప్రిల్,13, తెలంగాణ పత్రిక.వేములవాడ పట్టణంలో బిసి సాధికరిత సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ఆధ్వర్యంలో ఈరోజు వేములవాడ సంఘం లో ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ బీసీలకు స్థానిక సంస్థలలో,విద్యా,,ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ వేరు వేరుగా ఉభయ సభల్లో ఏకగ్రీవంగా తీర్మానం చేసి, గవర్నర్ గారి ఆమోదంతో కేంద్రానికి పంపిన బిల్లులు పార్లమెంట్లో చట్టపరంగా ,శాస్త్రీయంగా సంపూర్ణంగా ఆమోదం పొందుటకు మరియు రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్లో బిల్లులను చేర్చుటకు గాను రాష్ట్ర ప్రభుత్వం చిత్త శుద్ధితో కృషి చేయాలని ,అందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష నేతలను డిల్లీకి తీసుకువెళ్ళి ప్రధాని గారిని మరియు వివిధ రాజకీయ పార్టీల నేతలను,పార్లమెంట్ సభ్యులను కల్పించి వారిని మెప్పించి పార్లమెంట్లో బీసీ రిజర్వేషన్ బిల్లుల ఆమోదం పొందుటకు కృషి చేయాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.పార్లమెంట్లో బీసీ రిజర్వేషన్ బిల్లుల అమొదంకై రాష్ట్ర ప్రభుత్వం పక్షాన అఖిలపక్ష కమిటీని డిల్లీకి తీసుకవెళ్ళి ప్రధాని గారిని కల్పిస్తామని గౌరవ ముఖ్యమంత్రి గారు నిండు అసెంబ్లీలో ప్రకటించిన విషయాన్ని గుర్తుచేస్తూ, ఇచ్చిన హామీ మేరకు ప్రధానిని కల్పించాలని,పార్లమెంట్లో చట్టబద్ధంగా బీసీ బిల్లులు ఆమోదం పొందే వరకు ఢిల్లీలోనే మకాం వేసి బీసీ రిజర్వేషన్ బిల్లులను చట్టబద్ధంగా సాధించాలని రాష్ట్ర ముఖ్య మంత్రి గారిని నరేందర్ కోరారు. అసెంబ్లీ తీర్మానంతో , రాష్ట్ర గవర్నర్ల ఆమోదంతో కేంద్రానికి పంపిన బిల్లులను మూడు నెలల్లో రాష్ట్రపతి, కేంద్ర ప్రభుత్వం ఏదో ఒక నిర్ణయం తీసుకోవాలని,మూడు నెలల్లో ఏదో ఒక నిర్ణయం తీసుకోవడం సాధ్యం కాకపోతే ,అందుకు కారణాలను రాష్ట్ర ప్రభుత్వాలకు తెలుపాలని,మూడు నెలల కంటే ఎక్కువ రోజులు రాష్ట్రపతి వద్దగాని కేంద్ర ప్రభుత్వం వద్దగాని పెండింగ్లో ఉంచుకోరాధని సుప్రీం కోర్టు తాజాగా తీర్పు నివ్వడం పట్ల పొలాస నరేందర్ హర్షం ప్రకటించారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లులు ఉభయసభల తీర్మానంతో,గవర్నర్ గారి ఆమోదంతో కేంద్రానికి పంపిన బిల్లులు లేని పోని కొరివిలతో రాష్ట్రానికి తిరిగి రాకుండా రాష్ట్రపతి గారిచే, కేంద్ర ప్రభుత్వంచే చట్టబద్ధంగా ఆమోదం పొందేలా రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా కృషి చేయాలని నరేందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.బీసీ రిజర్వేషన్ బిల్లుల ఆమోదం పొందడంలో కొన్ని రాజకీయపార్టీల నేతలు బిన్న అభిప్రాయాలతో ఉన్నారని,బిల్లులు ఆమోదం పొందకుండా కొన్ని కుట్రలు జరుపుటకు ప్రయత్నాలు సాగిస్తున్నట్లు తెలుస్తుందని ,బీసీ రిజర్వేషన్ల అమలులో ఎన్ని ఆటంకాలు ఎదురైనను, ఎన్ని కుట్రలు పన్నినను వాటన్నింటిని ఎదుర్కొంటూ, అందరినీ సమన్వయపరుస్తూ,బీసీలంత ఐక్యంగా ఉండి పార్లమెంట్లో చట్టపరంగా బిల్లులు ఆమోదం పొందునట్లు కృషి చేయాలని,బీసీ రిజర్వేషన్ బిల్లులు లేని పోని కోరివిలతో రాష్ట్రానికి తిరిగి రాకుండా అప్రమత్తంగా ఉండాలని బీసీ సంఘాలకు పొలాస నరేందర్ విజ్ఞప్తి చేశారు.

# వివి రావుపేట్ గల్ఫ్ సంఘం సేవలు అమోఘం

మల్లాపూర్ ఏప్రిల్ 13 2025 (తెలంగాణ పత్రిక) జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం వెంపెల్లి వెంకట్రావుపేట్ గ్రామాలకు చెందిన వివి రావుపేట్ గల్ఫ్ సంఘసభ్యులు,గల్ఫ్ కుటుంబ సభ్యులు,గ్రామ ప్రజలతో ఆదివారం స్థానిక పాఠశాలలో సమావేశం ఏర్పాటు చేసుకున్నారు.రెండు గ్రామాలకు సేవ చేయడానికి వి. వి.రావుపేట్ గల్ఫ్ సంఘం ఏర్పడిందని, గల్ఫ్ కార్మికుల కుటుంబాలకి ప్రమాదవశాత్తు ఏదైనా జరుగుతే కన్నవారి కుటుంబ సభ్యుల కడచారి చూపు చూసుకోవాలనీ గల్ఫ్ కార్మికుల అందరినిర్ణయం ప్రకారం డెడ్ బాడీ ఫ్రీజర్ ను గల్ఫ్ వి. వి. రావుపేట్ సంగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసారు నేటి నుండి బాడీ ఫ్రీజర్ అందుబాటులో ఉంటుందని గల్ఫ్ సంఘ నాయకులు ఈ మీటింగ్ నందు నిర్ణయం తీసుకోన్నారు.అలాగే గతంలో కూడాగల్ఫ్ కార్మికులకు మరియు వారి కుటుంబ సభ్యులకు ఎంతోమందికి సహాయం చేశామని,ముున్ముందు మరిన్ని సేవ కార్యక్రమలు,సహాయాలు చేయడానికి ముందుకు పోవాలని నిర్ణయించుకున్నారు.భవిష్యత్తులో పరాయి దేశములో ఉన్నటువంటి ఒక్క గల్ఫ్ కార్మికుని కూడాఏ ఆపద వచ్చిన కూడా వారి కుటుంబ సభ్యులకు ఈ సంఘం వారికి భరోసాగా ఉంటుందని,గ్రామ అభివృద్ధి మరియు గ్రామంలో ఉన్నటువంటి యువకులకు కావలసినటువంటి ఉపాధి లేక ఏదైనా శిక్షణ ఇచ్చే బాధ్యత కూడా తీసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారుఈ సంఘం పలు సేవలు చేస్తున్నది అంటే కన్న ఊరు మీద ప్రేమ మరియు సేవాభావం ఉన్నవారే ముందుండి కలసి కట్టుగా నడిపిస్తున్నారని సంతోషం వ్యక్తం చేసారు.సంఘం నిర్మాణంకి, బాడీ ఫ్రిజర్కి సహకరించిన దాతలకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో గల్ఫ్ కార్మికులు, వారి కుటుంబ సభ్యులు గ్రామస్తులు, నాయకులు. గల్ఫ్ సంఘ%శీ% అధ్యక్షులు పెనుకుల అశోక్. నిర్వాహకులు. నలిమెల్. ప్రసాద్. అరెల్లి మహేష్. %దీశ్రీ%.నారాయణ గౌడ్. పోతు. రఘు. గుగ్లావత్ శ్రీకాంత్. సీను.మాచర్ల రఘుపతి.. శ్రీమాన్.రవీందర్ చారి. రోడ్డు. రాజశేఖర్. వేల్పుల రాజేందర్.కండేలా వేంకటి. ఆకుల సతీష్. %ఖ%. విశాల్. %+%. శ్రీనివాస్. మల్లేష్. నరేందర్ తిరుపతిబాపు. అన్నపు వెంకటేష్.మల్లేష్ సౌదీ. %వీ%. అది రెడ్డి. %వీు%. హబ్బీ.భూమేశ్వర్.%ు%. చంద్రయ్య. %వీు%. రహేమ్. మేడపట్ల రాజేష్. మెండే ప్రవీణ్.పెనుకుల నరేష్. దబడి



రవి వేల్పుల మహేష్. సంద స్వామి. నాయకులు బిట్ల నరేష్. కొడిమ్యాల రవి. మచర్ల దశ రెడ్డి. రాజేందర్. మీనుగు చందు. బైన ప్రశాంత్. నూనె వంశీ. వేముల నరేష్. %ణతీ%. శేఖర్. %ూచీఎ% కోమల. మానస. సుజాత. సుమ.తదితరులు పాల్గొన్నారు.

# ఎల్బాక, గంగారం గ్రామలలో ఫ్యాక్స్ వద్ల కొనుగోలు కేంద్రాల ప్రారంభం..

### - ఫ్యాక్స్ చైర్మన్ మావురపు విజయభాస్కర్ రెడ్డి

తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, ఏప్రిల్ 13.వీణవంక మండలం ఎల్బాక, గంగారం గ్రామాలలో ఫ్యాక్స్ ఆధ్వర్యంలో ప్రభుత్వ వడ్ల కొనుగోలు కేంద్రాలను ఆదివారం ప్రారంభించారు. వడ్ల కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా వీణవంక ఫ్యాక్స్ చైర్మన్ మావురపు విజయ భాస్కర్ రెడ్డి హాజరై, టెంకాయ కొట్టి, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఫ్యాక్స్ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం జరిగిందని, రైతులు సోదరులు కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యం ఏ గ్రేడ్ క్వింటాలుకు 2,320 రూ.. బి గ్రేడ్ రకం 2300 రూ మద్దతు ధర ఉంటుందని, అత్యాశకు పోయి దళారులకు అమ్మి మోసపోవద్దని మండల రైతులను కోరారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ సతీష్ గౌడ్, ఫ్యాక్స్ డైరెక్టర్లు గెల్లు



మల్లయ్య యాదవ్, కట్కూరి మదుసూదన్ రెడ్డి, ఎల్బాక మాజీ ఉ పసర్పంచ్ వూట్ల దేవయ్య,రైతు సంఘం నాయకులు తిరుపతిరెడ్డి, ఫ్యాక్స్ సీఈవో ప్రకాష్ రెడ్డి, సిబ్బంది రాజ్ కుమార్, సంపత్, రాజ్ కుమార్, కుమార్ గ్రామాల రైతులు, హమాలి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కు కౌంట్ డౌన్ మొదలు.. భవిష్యత్ బిజెపి పార్టీదే... కార్యకర్తలారా సిద్ధం కండి..

### - బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి..

తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, ఏప్రిల్ 13.ఏకాత్మత మానవత వాదం, అంత్యోదయ స్ఫూర్తితో బిజెపి 45 ఏళ్ల ప్రస్తానాన్ని విజయవంతంగా కొనసాగిస్తుందని దేశంలో ఏ పార్టీకి లేని విధానం, సిద్ధాంతం బిజెపికే ఉన్నాయని, ఆ పార్టీ అనుసరించిన విధానాలు మార్గాలతోనే ప్రపంచంలోనే అత్యధిక కార్యకర్తలు కలిగిన నెంబర్ వన్ పార్టీగా భారతీయ జనతా పార్టీ అవతరించిందని బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. బిజెపి ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాల్లో భాగంగా గావ్ చలో /బస్తీ చేలో అభియాన్ ప్రోగ్రాం శనివారం రోజున వీణవంక మండలంలో పోతిరెడ్డిపల్లి గ్రామంలో జరిగింది. ఇట్టి ప్రోగ్రామ్ కు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ..దేశ హితం కోసం పనిచేసే ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ మాత్రమేనన్నారు. ఏకాత్మత మానవతావాదం , అంత్యోదయ భావనతో ప్రేరణ పొందిన బిజెపి, ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో వివిధ రాష్ట్రాల్లోని సంకీర్ణ ప్రభుత్వాలతో కలిసి అంత్యోదయ మార్గంలో నిరంతరం ముందు కొనసాగుతుందన్నారు. చిట్ట చివరి పేదల సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా అంత్యోదయ విధానం తో ఏకత్మత మానవతావాదం ఆచరణగా , జాతీయ వాదమే సిద్ధాంతంగా కొనసాగుతున్న ఏకైక పార్టీ బిజెపి యే అన్నారు. 44 ఏళ్ల కటోర సినిమా పోరాటం త్యాగాలతో పార్టీ స్థాయికి ఎదిగిందని, ఈ స్థాయికి



పార్టీని తీసుకురావడానికి ఎంతోమంది మహానుభావులు విశేష కృషి చేశారని, వారు పార్టీకి చేసిన సేవలు మరువలేనివన్నారు. సబ్ కా సాత్ , సబ్ కా వికాస్ ధ్యేయంగా పనిచేస్తున్న మోడీ ప్రభుత్వ పాలనపై దేశవ్యాప్తంగా ఉన్న ప్రజలందరికీ ఎంతో విశ్వాసం ఉ ందని, అందుకే వరుసగా మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చిందన్నారు. దేశవ్యాప్తంగా 16 రాష్ట్రాల్లో బిజెపి ప్రభుత్వాలు , ఆరు రాష్ట్రాల్లో భాగస్వామ్య పక్షాలతో కలిపి (ఎన్ డి ఏ) ప్రభుత్వాలు కొనసాగుతున్నాయని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. తెలంగాణలో భవిష్యత్తు అంతా బిజెపి దేనిని , రాష్ట్రంలో కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కౌంట్ డౌన్ మొదలైందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

# 30 ఏళ్లకు కలుసుకున్న ఆత్మీయ మిత్రులు..




### - గత స్మృతులను స్మరించుకున్న పూర్వ విద్యార్థులు...
### - జడ్.పి.హెచ్.ఎస్ చల్లూరు 1995-96 ఎస్ఎస్సి పూర్వ విద్యార్థులు..

తెలంగాణ పత్రిక ప్రతినిధి,వీణవంక, ఏప్రిల్ 13. వీణవంక మండలం చల్లూరు గ్రామంలోని జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్లో ఆదివారం 1995-96 సంవత్సరం ఎస్ఎస్సి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని కన్నుల పండుగ వలే జరుపుకున్నారు. ఆత్మీయ సమ్మేళనానికి చదువులు నేర్పిన గురువులను ఆహ్వానించి, శాలువాలతో పూలమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం పూర్వ విద్యార్థులు గురువుల వద్ద ఆశీర్వాదం తీసుకున్నారు. ఆనాటి జ్ఞాపకాలను గుర్తుకు చేసుకొని, పూర్వ విద్యార్థులు సంతోష సంబరాలతో ఆనందంగా గడిపారు. పూర్వ విద్యార్థులు వారి పరిచయం, కుటుంబ జీవనన్ని వివరిస్తూ.. ఆత్మీయ సంబరాలను అపూర్వ సమ్మేళనంగా జరుపుకున్నారు. గత స్మృతులను గుర్తుకు చేస్తూ.. అమ్మ ఫౌండేషన్ అధ్యక్షులు గోనెల సమ్మన్న పాడిన పాటతో గురువులు, పూర్వ విద్యార్థులు తన్మయత్వనికి లోనయ్యారు.అలాగే మామిడాల పల్లి గ్రామానికి చెందిన సింగర్ ఈవెంట్ ఆర్గనైజర్ దరిపెల్లి మురళి పాడిన పాట అందర్నీ ఆకట్టుకుంది. అనంతరం సాంస్కృతి కార్యక్రమాలు కన్నుల పండుగ గా జరుపుకున్నారు. 30 ఏళ్ల తర్వాత కలుసుకున్న ఆత్మీయ మిత్రులు ఇకనుండి సంతోషంలో బాధలో పాలుపంచుకోవడానికి, అందరం కలిసికట్టుగా ఉండాలన్నారు. గురువులను పూర్వ విద్యార్థులు గ్రామాల వారిగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆనాటి గురువులు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ రామాంజనేయ ఆలయ నిర్మాణానికి విరాళాలు అందజేసిన దాతలు..





### - ధన్యవాదాలు తెలిపిన మల్లారెడ్డిపల్లి గ్రామస్తులు..

తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, ఏప్రిల్ 13.వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామం లో నిర్మాణం చేస్తున్న శ్రీ రామాంజనేయ దేవాలయం కొరకు కోటోజు భూశంకరచారి 20,016 రూపాయలు, కనుకం ప్రమీల కుమార్ 5,016 రూపాయలు, లొకిని శ్రీనివాస్ 5,016 రూపాయలు,అర్సం సమ్మక్క 5,016 రూపాయలు, మామిడాలపల్లి గ్రామానికి చెందిన కొమ్మిడి రాంరెడ్డి 50,016 రూపాయలు, ఎడ్ల శేఖర్ రెడ్డి 10,016 రూపాయలు, కోట సుధాకర్ రెడ్డి 10,016 రూపాయల భారీ విరాళాలను అందజేశారు. గ్రామస్తులు మాట్లాడుతూ.. శ్రీరామాంజనేయ ఆలయ నిర్మాణానికి విరాళాలను అందజేస్తున్న దాతలందరికి గ్రామ ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు





### - భాగంగా బిజెపి నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహం శుద్ధి కార్యక్రమం

వేములవాడ,ఏప్రిల్,13, తెలంగాణ పత్రిక. వేములవాడ పట్టణంలో స్థానిక తిప్పాపూర్ అంబేద్కర్ విగ్రహానికి టౌన్ మరియు మండల్ బిజెపి నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహా శుద్ధి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుమ్మరిశంకర్ పాల్గొన్నారు. బీజేపీ పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీదర్, బీజేపీ రాష్ట్ర నాయకులు సంటి అంజిబాబు, మాజీ పట్టణ అధ్యక్షుడు రేగుల సంతోష్ బాబు, సంటి మహేష్, పిన్నింటి హన్మండ్లు,, బిల్లా కృష్ణ,, కట్కం శ్రీను,,రేగుల శ్రీకాంత్,, మామిండ్ల లక్ష్మీరాజ్యం,, సగ్గు రాహుల్, వాసం మల్లేశం, నేరెళ్ళ సాయి,,మరియు,పట్టణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అపర భద్రాద్రి లో నేడే పెద్ద రథోత్సవం...

### - భారీగా హాజరుకానున్న భక్తులు.....
### - ఏర్పాట్లను పరిశీలించిన ఆలయ కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావు...

హుజురాబాద్ ఏప్రిల్ 13 (తెలంగాణ పత్రిక)అపర భద్రాద్రి ఇల్లంతకుంటలో లో ఆదివారం రాత్రి 11గంటలకు చంద్ర రథోత్సవం (పెద్ద రథం) పైకి స్వామివారిని తీసుకొని వచ్చి సోమవారం సాయంత్రం సుమారు 4 గంటలకు ఊరేగింపు కార్యక్రమాన్ని ఆలయ కమిటీ భక్తుల ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహించనున్నారు. అనంతరం పూర్ణాహుతి కార్యక్రమం ఆలయంలో ఆలయ అర్చకులు ఆధ్వర్యంలో నిర్వహిస్తారని భక్తులందరూ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావు తెలిపారు.స్వామి వారి కళ్యాణం తర్వాత జరిగిన కార్యక్రమాల్లో భాగంగా నేడు స్వామివారిని చంద్ర రథం పైకి తీసుకొని వచ్చి ఆలయ పుర వీధుల గుండా స్వామివారి ఉత్సవ విగ్రహాలను ఊరేగింపు చేయడం ఆనవాయితీగా వస్తుంది. నేడు జరగబోయే ఈ పెద్ద రతోత్సవం కార్యక్రమానికి సుమారు 50 వేల మంది వరకు భక్తులు హాజరవుతారని అంచనా వేస్తున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావు ఏర్పాట్లను పర్యవేక్షించారు. స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు క్యూలైన్ మార్గాన్ని, చలువ పందిర్లు, వైట్ టెంట్ పాండా



లు, తాగునీటి ఏర్పాట్లను పరిశీలించారు. నేడు జరగబోయే పెద్ద రథం కార్యక్రమానికి భారీ సంఖ్యలో భక్తులు హాజరవుతారని వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లను చేశామని భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రశాంతంగా తమ గమ్యస్థానాలకు చేరుకునే విధంగా ఏర్పాట్లు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. స్వామి వారి కళ్యాణం తర్వాత జరిగే పెద్ద ఉత్సవం రథోత్సవము అని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమం లో ధర్మ కర్తలు పరమేష్, చిరంజీవి, రామ్ రెడ్డి, రాజేందర్,నారాయణ రెడ్డి,నాగరాజు, రాజు, యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ కాంస్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యండి

### - అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ.

వేములవాడ,ఏప్రిల్,13, తెలంగాణ పత్రిక.వేములవాడ పట్టణ కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా అంబేద్కర్ అభిమాన ప్రజా సంఘాల నాయకులకు ఉత్సవ కమిటీ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ అధ్యక్షతన కుమ్మరి శంకర్ మాట్లాడుతూ వేములవాడ పట్టణంలో 13 లక్షల 50 వేల తో వేములవాడ నియోజకవర్గం శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కృషితో ఏర్పాటు చేయబోతున్న బాబా సాహెబ్ అంబేద్కర్ కాంస్య విగ్రహ కార్యక్రమానికి వేములవాడ డివిజన్ ప్రజలు, అంబేద్కర్ అభిమాన ప్రజాసంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో దుమ్మ ఆనంద్, సంటి అంజిబాబు, పెంట దుర్గాప్రసాద్, పెంట బాబు, బొడ్డు రాములు, ఆవునూరి ప్రభాకర్, గుండా థామస్, గసికంటి ప్రభాకర్, గుడిసె



మనోజ్ కుమార్, కిషోర్ మూలే, జింక శ్రీధర్, సంటి మహేష్, గుండం బాలయ్య, తాళ్లపల్లి ప్రభాకర్, గుర్రం తిరుపతి, నీరేటి ప్రసాద్, జింక శ్రీనివాస్, సామర్ల ప్రతాప్, గుడిసె అరుణ్, జింక శ్రీకాంత్, చంటి బాబు, సంపత్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న ను దర్శించుకున్న దేవాదాయ శాఖ అడిషనల్ కమిషనర్ ఈ.శ్రీనివాస్ రావు



వేములవాడ,ఏప్రిల్,13, తెలంగాణ పత్రిక. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని దేవదాయ శాఖ అడిషనల్ కమిషనర్ ఈ శ్రీనివాస్ రావు దర్శించుకున్నారు. స్వామివారికి కోడె మొక్కు చెల్లించుకొని. స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు



నిర్వహించారు. ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈ ఈ ,రాజేష్,ఏ ఈ ఓ శ్రవణ్, పర్యవేక్షకులు శ్రీకాంత్ లడ్డు ప్రసాదం అందజేశారు.

# లౌకిక రాజ్యాంగ పరిరక్షణే అంబేద్కర్‌కు నివాళి

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14న దేశవ్యాప్తంగా జరుగుతున్న సమయంలోనే రాజ్యాంగ మౌలిక స్వరూప అంశాలైన ఫెడరలిజం, లౌకికవాదం, పార్లమెంటరీ ప్రజాస్వామ్యం, న్యాయశాఖ స్వతంత్రత మొదలైన వాటిని కాపాడుకోవాలనే చర్చ విస్తృత స్థాయిలో జరుగుతున్నది. గవర్నర్ల అధికారాలు, వక్ఫ్ చట్టం, జమిలి ఎన్నికలు, డీలిమిటేషన్ మొదలైన అంశాలపై కూడా అనేక అభిప్రాయాలు వ్యక్తమౌతున్నాయి. దీనికి కారణం కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్‌డిఏ ప్రభుత్వం, ప్రత్యేకించి నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి%%. రాజ్యాంగ మౌలిక అంశాలపై దాడి చేయటమే.1973లో భారత సుప్రీంకోర్టు కేశవనాంద భారతి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ కేసులో చారిత్రాత్మకమైన

# కుక్కల దాడిలో లేగదూడ మృతి



చొప్పదండి, తెలంగాణ పత్రిక, ఏప్రిల్ 13. కుక్కల దాడిలో లేగ దూడ మృతి చెందినట్లు చొప్పదండి మండలంలోని మల్లన్న పల్లె గ్రామానికి చెందిన దుర్గం సర్వయ్య తెలిపాడు.సర్వయ్య అతని రెండు ఆవులు వాటి లేగదూడలను శనివారం సాయంత్రం వేళలో గ్రామానికి పక్కన ఉన్న వ్యవసాయ చేనులో కట్టి వేసి ఉంచాడు. ఆదివారం ఉదయం వెళ్లి చూడగా రెండు లేగదూడలపై కుక్కలు దాడి చేయడంతో ఒకటి మృతి చెందినదని,మరొకదానికి తీవ్ర గాయాలు కాగా పరిస్థితి విషమంగా ఉందని తెలిపాడు.తను పెంచుకున్న లేగదూడ మృతి పట్ల దుర్గం సర్వయ్య ఆవేదన వ్యక్తం చేశాడు.గ్రామంలో కుక్కల బెడద ఎక్కువగా ఉందని అధికారులు చర్యలు తీసుకోవాలని కోరాడు.

# కరెంట్ షాక్ తగిలి గాయాలైన ఆల్ టు వీలర్ కన్సల్టింగ్ యూనియన్ సభ్యుడు కి యూనియన్ తరపున పదివేల రూపాయలు ఆర్థిక సాయం



వేములవాడ,ఏప్రిల్,13, తెలంగాణ పత్రిక. వేములవాడ పట్టణంలో ఆల్ టు వీలర్ యూనియన్ సభ్యుడైన కొమరేష్ కు ఇటీవల జరిగిన కరెంట్ షాక్ తగలడం వలన స్వల్ప గాయాలైనవి గాయాలైన సభ్యునికి యూనియన్ తరపున పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేసిన అధ్యక్షులు ఆడెపు మల్లేశం ప్రధాన కార్యదర్శి కోడం కనకయ్య ఉప అధ్యక్షులు శ్రీనివాస్ కోశాధికారి గూడూరు నరేష్ గౌరవ అధ్యక్షులు కొత్త అనిల్ మాజీ అధ్యక్షులు కోడం శ్రీనివాస్ మరియు యూనియన్ సభ్యులు చిందం భగవాన్ ,అల్లాడి మారుతి, భైరవ గణేష్, తాటికొండ గణేష్, వాసం భూమేష్ , వాసం శ్రీనివాస్ బత్తుల నాగరాజు, మహేష్ , కోడం నెహ్రూ, తాటికొండ అనిల్, బిల్లా కృష్ణ కోడం గాంధీ, తాటికొండ సురేష్ , మరియు సభ్యులందరూ పాల్గొన్నారు.

# జగిత్యాల ప్రెస్ క్లబ్ కొత్త అధ్యక్షులుగా ఎన్నం కిషన్ రెడ్డి

**- మూడోసారి ఏకగ్రీవమైన కార్యవర్గం**

ఏప్రిల్ 13 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం ఆదివారం జగిత్యాలలోని బీఎల్ ఫంక్షన్ హాల్లో జరిగిన ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశంలో రెండేళ్ల కాలం పాటు కొనసాగే నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రెస్ క్లబ్ కొత్త అధ్యక్షులు కిషన్ రెడ్డి తెలిపారు. ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులుగా మెన్నేని రవీందర్ రావు,ప్రధాన కార్యదర్శిగా తిరునగరి శ్రీనివాస్,ఉపాధ్యక్షులుగా ఆముద లింగారెడ్డి, రేణికుంట శ్రీనివాస్, ప్రచార కార్యదర్శిగా రాగం రమేష్, సంయుక్త కార్యదర్శిగా ఆనంతుల కాంతరావు,కార్యవర్గ సభ్యులుగా కొకంటి మహేంద్ర నాథ్, కామని శ్రీనివాస్, వీర్ల కిషన్ రావు, నక్క సతీష్ లు,గౌరవసలహా దారులుగా ధ్యావర





సంజీవరాజులు ఎన్నికైనట్లు కిషన్ రెడ్డి తెలిపారు.నూతన కార్యవర్గం ఎన్నిక పట్ల పలువురు అభినందనలు తెలిపారు.

# వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రిలో మోకీలు మార్పిడి ఆపరేషన్లు

వేములవాడ, ఏప్రిల్, 13, తెలంగాణ పత్రిక. వేములవాడ పట్టణంలో ప్రాంతీయ ఆసుపత్రిలో ఈరోజు ఇద్దరికి మోకీలు మార్పిడి ఆపరేషన్లు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రాంతీయ ఆసుపత్రులలో మోకీలు మార్పిడి ఆపరేషన్లకి వేములవాడ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి ప్రసిద్ధి గాంచింది. ఇప్పటి వరకు రికార్డు స్థాయిలో42 మోకీలు మార్పిడి ఆపరేషన్లు జరిగాయని ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ పెంచలయ్య తెలియజేశారు. ఆపరేషన్లు నిర్వహించిన డాక్టర్లు అనిల్, శశికాంత్ మరియు మత్తు వైద్యులు డా.తిరుపతి మరియు ఇతర సిబ్బంది లను సూపరిండెంట్ డాక్టర్ పెంచలయ్య అభినందించారు.



# సంకీర్తన సంప్రదాయమే సనాతన ధర్మానికి ఊపిరి

**- శ్రీ విజయ శంకర స్వామీజీ**

సిల్ల టౌన్ ఏప్రిల్ 13(తెలంగాణ పత్రిక )ఈరోజు ఉదయం రాజన్న సిరిసిల్ల జిల్లా లో కాకతీయుల కాలం నాటి "శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం 'అన్నమయ్య కళాక్షేత్ర పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ విజయశంకర స్వామి సందర్శించారు.ఆలయ అధికారులు విజయశంకర స్వామి వారికి గౌరవ స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తులను ఉద్దేశించి విజయశంకర స్వామి అనుగ్రహ భాషణం చేసి, మే 7 వ తేదీన హైదరాబాదులోని ఇందిరా పార్కు వద్ద జరగనున్న హైందవ భక్తి కళా సమ్మేళనం ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చి ప్రచార గోడపత్రికలను ఆవిష్కరించారు.ఇట్టి కార్యక్రమంలో సామాజిక సమరసత వేదిక జిల్లా కన్వీనర్ మోర శ్రీనివాస్,ఉపాధ్యక్షులు కోడం రవి, రంగనాయకుల సంతోష బాబు, హిందూస్ ఫర్ ప్లూరాలిటీ అండ్ ఈక్వాలిటీ (%నూజు%) అధికార ప్రతినిధి ఖదిజ్ఞాసి మల్లికావళభ, ప్రముఖ వైద్య నిపుణులు సుర సుర రాధ కృష్ణ వికాస తరంగిణి భక్త




బృందం సభ్యులు పెద్ది శ్రీనివాస్ పత్తిపాక శ్రీనివాస్,రాపెల్లి రాజేందర్, లవంతిక ,రాజ్య లక్ష్మి గురుకులాశ్రమ హనుమాన్ భక్తులు , స్వాధ్యాయ భక్త బృందం సభ్యులు బైరి మల్లేశం , సుమతి ,బీజేపీ నాయకులు గుడ్ల విష్ణు,మోర శ్రీహరి, ఆర్ ఎస్ ఎస్ కార్యకర్తలు రాపెల్లి ముకుందం తదితర భక్తులు వివిధ దేవాలయ భజన బృందాల సభ్యులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శ...

**- వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం**



హుజరాబాద్ ఏప్రిల్ 13 (తెలంగాణ పత్రిక)జమ్మికుంట మండలం నాగారం గ్రామానికి చెందిన దొంతునూరి ఓదెలు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా మృతుని కుటుంబాన్ని జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం ఆదివారం రోజున పరామర్శించి మృతుని కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేసి 50 కిలోలు బియ్యాన్ని అందజేశారు మృతుని కుటుంబానికి తను అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసనిచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాసాడి కిషన్ రావు నాగారం, వావిలాల కాంగ్రెస్ కమిటీ గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర కుమార్ వానరాశి జాన్ నాగారం గ్రామ ఉపసర్పంచ్ ప్రతాప్ నాగారం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బుర్ర సాయిరాం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మర్రి సదానందం, గణేష్, జస్వంత్, విగ్నేష్, రాకేష్, కట్ట శ్రీను, దొంతునూరి కుమార్, దొంతునూరి మహేందర్ తదితరులున్నారు.

# కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం వెంటనే ప్రారంభించాలి...

**- తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము.**



హుజురాబాద్ ఏప్రిల్ 13 (తెలంగాణ పత్రిక)జమ్మికుంట జిల్లా వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలు ప్రభుత్వం వెంటనే ప్రారంభించాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చేల్పూరి రాము ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం రోజు జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ లో రాము మాట్లాడుతూ కోతలు ప్రారంభించి 15 రోజులు కావస్తున్న ఇప్పటివరకు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడం వలన రైతులు వ్యవసాయ మార్కెట్ కు తీసుకువస్తే ఇక్కడ కనీస మౌలిక వసతులు లేక రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని పండించిన పంట ఊర్లలో స్థలాలు లేకపోవడం వలన దళారులు కొనుగోలు చేయడం వలన రైతులు నష్టపోవడం జరుగుతుందని అదేవిధంగా ప్రతి కొనుగోలు సెంటర్లలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటం వలన త్రాగునీరు, టెంట్లు ఏర్పాటు చెయ్యాలి మరియు వర్షాలు పడే అవకాశాలు ఉంటాయి కనుక ముందు జాగ్రత్తగా రైతులకు తార్ పిన్ పరదాలు అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వమే ఏర్పాటు చేయాలని అలాగే ప్రభుత్వం రైతాంగానికి ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం సన్న వడ్లకు, దొడ్డు వడ్లకు 500 రూపాయల బోనస్ ఇవ్వాలని ప్రతి గింజ ప్రభుత్వమే కొనుగోలు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# మనుమయ సంఘ అధ్యక్ష కార్యదర్శులను సన్మానించిన శ్రీ గాయత్రీ విశ్వకర్మ సత్సంగ్

మెట్టుపల్లి, ఏప్రిల్, 13 ( తెలంగాణ పత్రిక )మెట్టుపల్లి మనుమయ సంఘ అధ్యక్షులు కొండా మురళి , కార్యదర్శిగా ఇంద్రాల ఈశ్వర్ లు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఇరువురిని మెట్పల్లి శ్రీ గాయత్రీ విశ్వకర్మ సత్సంగ్ అధ్యక్షులు బెజ్జారం సత్యనారాయణ, కార్యదర్శి అనంతస్వామి, కోశాధికారి నాంపల్లి సంజీవ్ కుమార్, గౌరవాధ్యక్షులు మట్టెల గంగాధర్, సత్సంగ్ సభ్యులు అధ్యక్ష కార్యదర్శులు ఘనంగా సన్మానించారు. అధ్యక్షులు కొండా మురళి మాట్లాడుతూ తన వంతు సహకారం శ్రీ గాయత్రి విశ్వ కర్మ సంఘం కు ఎప్పుడు ఉంటుందని తెలియజేశారు.



# బోర్ మంజురు చేసినందుకు ఎమ్మెల్యే సత్యంకు కృతజ్ఞతలు చెప్పిన గ్రామస్థులు

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మార్చి,13) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం వర్ధవెల్లి గ్రామంలోని శ్రీ దాత్తత్రేయ స్వామి గుట్టపైన నీళ్లకు ఇబ్బంది కావడం తో గుట్టపై బోర్ మరియు బోర్ మోటార్ పంపును మంజూరు చేసినందుకు చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కు అదేవిదంగా రాజన్న సిరిసిల్ల జిల్లా బీసిసెల్ అధ్యక్షుడు కూస రవీందర్, కు ధన్యవాదములు తెలపడం జరిగింది ఈ కార్యక్రమం లో బోయినిపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ నిరటి ప్రదీప్ కుమార్, మరియు మందాల వంశీ, సోషల్ మీడియా కోఆర్డినేటర్ మశం రాజు, కాంగ్రెస్ నాయకులు గోట్ల వెంకటేశం, ఆడేపు రాజు, మరియు గ్రామస్థులు పాల్గొన్నారు



# గాయోనాకాలోజి- అబ్స్ట్రాక్టీస్ లో గోల్డ్ మెడల్ సాధించిన కోనాపూర్ విద్యార్థి

**- అభినదించిన సారంగాపూర్ మండల భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు తేలు రాజు**

సారంగాపూర్ తెలంగాణ దినపత్రిక ఏప్రిల్13సారంగాపూర్ మండలం కోనాపూర్ గ్రామ నాయకులు గోగులోత్ భాస్కర్ నాయక్ ప్రథమ కూతురు మానస మొన్న గురువారం హైదరాబాద్ గాంధీ మెడికల్ కాలేజీలో జరిగిన గ్రాడ్యుయేషన్ వేడుకలలో 2019 బ్యాచ్ గాయోనాకాళోజి %ఆ% అబ్స్ట్రాక్టీస్ లో గోల్డ్ మెడల్ రావడం ఎంతో గర్వకారణం. మాణిశ్వినిని మరియు వారి తల్లిదండ్రులను అభినందించిన సారంగాపూర్ మండల భారత రాష్ట్ర సమితి



# సంకీర్తన సంప్రదాయమే సనాతన ధర్మానికి ఊపిరి





**- అన్నమయ్య కళాక్షేత్ర పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ విజయ శంకర స్వామి**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 13రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేటలోని కాకతీయుల కాలం నాటి "శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం ను ఆదివారం రోజున అన్నమయ్య కళాక్షేత్ర పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ విజయశంకర స్వామి సందర్శించారు ఆలయ అధికారులు విజయశంకర స్వామి వారికి గౌరవ స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు నిర్వహించారు భక్తులను ఉద్దేశించి విజయశంకర స్వామి అనుగ్రహ భాషణం చేసి, మే 7 వ తేదీన హైదరాబాదులోని ఇందిరా పార్కు వద్ద జరగనున్న హైందవ భక్తి కళా సమ్మేళనం ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చి ప్రచార గోడపత్రికలను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో హిందూస్ ఫర్ ప్లూరాలిటీ అండ్ ఈక్వాలిటీ (హెచ్ పిఈ) అధికార ప్రతినిధి ఖదిజ్ఞాసి మల్లికావల్లభ, ఆలయ చైర్మన్ మల్లుగారి నర్సాగౌడ్ శ్రీ రంగనాయకుల సంతోష్ బాబు భజన కళా గురువు శ్రీ భట్టు రాజు జైభారత్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఖదిజ్ఞాసి రాజు గ్రామ పార్థసారథి శర్మ, సుంకోజు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నందిపేట పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన:పోలీస్ కమిషనర్ సాయి చైతన్య



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) ఏప్రిల్ 13 నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఆదివారం నందిపేట పోలీస్ స్టేషన్ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందితో మాట్లాడి,రికార్డులు,కేసుల పురోగతిపై వివరాలు తీసుకున్నారు. నందిపేట,డొంకేశ్వర్ మండలాల్లో పోలీసు సేవలపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని పోలీస్ కమిషనర్ సూచించారు.మండలాల్లో ఉన్న రౌడీ షీటర్లు,సస్పెక్ట్ షీటర్లు,కమ్యూనల్ షీటర్ల కదలికలపై గట్టి నిఘా పెట్టాలని ఎస్ హెచ్ వో చిరంజీవిని ఆదేశించారు. ప్రజలకు భద్రత కల్పించడంలో పోలీసుల పాత్ర కీలకమని, ప్రతి ఘటనపై స్పందన వేగంగా ఉండాలన్నారు. నేరాల నివారణకు అన్ని స్థాయిల పోలీస్ అధికారులు సమర్థవంతంగా పనిచేయాలన్నారు.

## నిజామాబాద్ పోలీస్శాఖ ఆధ్వర్యంలో విద్యార్థినులకు సమ్మర్ క్యాంప్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) ఏప్రిల్ 13నిజామాబాద్ పోలీస్శాఖ ఆధ్వర్యంలో విద్యార్థినులకు వేసవికాల ప్రత్యేక శిక్షణ శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు పోలీస్ కమిషనర్ సాయి చైతన్య పేర్కొన్నారు. ఈ మేరకు ఓ ప్రకటన ఆదివారం విడుదల చేశారు. 9వ తరగతి నుంచి ఇంటర్ విద్యార్థినులకు సెల్ఫ్ డిఫెన్స్ పై ప్రత్యేక శిక్షణ ఉంటుందన్నారు. నగర శివారులోని ఆర్ బీవీఆర్ఆర్ పాఠశాలలో ఈనెల 25వ తేదీ నుంచి మే 5 వరకు శిబిరం నిర్వహిస్తామని వెల్లడించారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు శిక్షణ ఉంటుందని చెప్పారు.అత్యవసర పరిస్థితుల్లో యువతులు తమనుతాము రక్షించుకునేందుకు ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. ఆసక్తి గల విద్యార్థినులు తమ పేర్లను ఈనెల13వ తేదీ నుంచి 24వరకు 90009 94312లో నమోదు చేసుకోవచ్చని సూచించారు.

## కేసీఆర్కు రాజకీయభిక్ష పెట్టిన కుటుంబం నాది



**- ఎంపీ ధర్మపురి అరవింద్**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) ఏప్రిల్ 13కేసీఆర్ కు రాజకీయ భిక్ష పెట్టిన కుటుంబం తనదని ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్నారు.తెలంగాణ వచ్చేది లేదు అంటూ కేటీఆర్ అమెరికాలో కూర్చుని మాట్లాడారని ఆయన విమర్శించారు.నిజామాబాద్ ఆయన విలేకరులతో మాట్లాడారు.కేటీఆర్ చెల్లె కవితలిక్కర్ స్కామ్ లో సంచులు మోశారని,రేవంత్ రెడ్డి సైతం సంచులు మోసి వచ్చారని అన్నారు.వాళ్లుసంచులు మోసే వాళ్లైతే మేము జాతీయ వాదం మోసేటోళ్లమని అన్నారు. ప్రభుత్వం పోయినాబీఆర్ఎస్ వాళ్లకు బుద్ధి రావడం లేదన్నారు.ఎన్నికల్లో నిల్చునే ముఖం వారిది కాదన్నారు.పవన్కళ్యాణ్ కు రాజకీయాల్లోకి రాక ముందే ఎంతో ఫేమ్ ఉందని,ఆయన సంపాదనను కాదనుకుని రాజకీయాల్లోకి వచ్చారన్నారు.

## ఒక్క అడుగుతో పెద్ద మార్పు!

'పక్షులు మానవునికి జీవన గమనం నేర్పుతాయి. వాటిని కాపాడటం మన కర్తవ్యం' అంటారు భారతదేశ పక్షి శాస్త్ర పితామహుడు సలీం అలీ. జీవ పరిణామ క్రమంలో ఉద్భవించిన అద్భుత జంతుజాలమే పక్షులు. ఈ సృష్టిలో పక్షులది ఒక ప్రత్యేకమైన స్థానం. ప్రకృతికి అందాన్ని, మానవాళికి జీవవైవిధ్యంతో పాటు ఆనందాన్ని అందిస్తాయి. 'భూమిపై జీవితం యొక్క గొప్ప ఆనందాలలో పక్షుల గానం ఒకటి' అంటారు ప్రముఖ ప్రకృతి ప్రేమికుడు రాబర్ట్ లిండ్. వీటి జీవన విధానం మనిషికి సహనాన్ని, శ్రమను, స్వేచ్ఛను నేర్పుతాయి. పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో కీలకమైన పాత్ర పోషిస్తాయి.

# అంబేద్కర్ను రాజకీయంగా, మానసికంగా క్షోభకు గురిచేసింది కాంగ్రెస్సే : ఎంపీ ధర్మపురి

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) ఏప్రిల్ 13డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ను రాజకీయంగా,మానసికం గా ఎంతో క్షోభ కు గురి చేసి లోకసభ ఎన్నికల్లో పోటీ చేసిన అంబేద్కర్ ని పనిగట్టుకుని కాంగ్రెస్ పార్టీ ఓడించి.. అంబేద్కర్ చావు కి ప్రధాన కారణం కాంగ్రెస్ పార్టీయేనని ఎంపీ ధర్మపురీ అరవింద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని రాజకీయంగా వాడుకోవడం తప్ప అంబేద్కర్ ను ఏ నాడు గౌరవించింది లేదని మండి పడ్డారు.భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిజామాబాద్ నగరంలోని పూలాంగ్ చౌరస్తా వద్ద గల డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహశుద్ధి కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి, నిజామాబాద్ అర్బన్ శాసన సభ్యులు ధన్ పాల్ సూర్య నారాయణ,ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి లు పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ,ఎమ్మెల్యేలు అంబేద్కర్ విగ్రహాన్ని శుద్ధిచేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా ఎంపీ.ధర్మ పురి అరవింద్ మాట్లాడుతూ.. భారతరత్న బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఒకరోజు ముందు బిజెపి పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహా ల శుద్ధి కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. అందులో భాగం గా నే నిజామాబాద్ నగరం లోని అంబేద్కర్ విగ్రహాన్ని శుద్ధి




చేసినట్లు ఎంపీ తెలిపారు.అంబేద్కర్ ని మానసికంగా కాంగ్రెస్ పార్టీ ఎంతో క్షోభ పెట్టిందని ఆరోపించారు. అంతేకాకుండా అంబేద్కర్ రెండుసార్లు ఎన్నికల్లో పోటీ చేస్తే కాంగ్రెస్ పార్టీ దగ్గరుండి పనిగట్టుకుని అంబేద్కర్ ని ఓడించిందన్నారు. అంతటి మహనీయుడిని కాంగ్రెస్ పార్టీ గుర్తించాలె కానీ ఇబ్బంది పెట్టిందన్నారు.అంబేద్కర్ పేరుతో కాంగ్రెస్ పార్టీ రాజకీయం చేయడం సిగ్గుచేట అన్నారు.అసలు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కి భారతరత్న అవార్డు ఎప్పు డు వచ్చిందండి.. కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పు డు మాత్రమే భారతరత్న అవార్డు వచ్చిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.అసలు కాంగ్రెస్ పార్టీ ఏ ముఖం పెట్టుకుని అంబేద్కర్ పేరు వాడుతూ.. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాపాడుతు న్నామని గొప్పలు చెప్పుకో వడం సిగ్గుచేటు అన్నారు. అంబేద్కర్ పుట్టిన స్థలం, బాల్యం,లండన్ లో విద్యా బ్యాసం చేసిన స్థలం,ఆయన చనిపోయిన స్థలం,దీక్ష చేసిన ప్రాంతా లను పంచ తీర్థాలుగా ప్రధాని మోదీ రూపొందించి ఒక పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దడానికి ప్రధాని మోదీ కృషి చేస్తున్నారని ఎంపీ తెలిపారు.కాంగ్రెస్ పార్టీ చేస్తున్నటువంటి హీనమైన రాజకీయాలకు%రా% వ్యతిరేకంగా బిజెపి పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహా శుద్ధి కార్యక్రమాన్ని చేపట్టి నట్లు ఎంపీ తెలిపారు.అంబేద్కర్ ను అడుగడుగున అవమానించింది %-% కాంగ్రెస్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్కాంగ్రెస్ పార్టీ పెద్దలు తమ కు తాము భారతరత్నాలు ప్రకటించుకున్నారు.. తప్పితే తన జీవితాన్నే ఈ దేశా నికి అంకితం చేసిన అంబే ద్కర్ కి భారతరత్న ఇవ్వ కపోగా అడుగడుగున అవమానించారని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకు రాజకీయాల కోసం అంబే ద్కర్ ని, బడుగు బల హీన వర్గాలను పావులుగా వాడుకుంటుందని అసలు అంబేద్కర్ ని ఓడగొట్టిందే కాంగ్రెస్ పార్టీ అని ఎమ్మెల్యే ఆరోపించారు.బిజెపి పార్టీ చొరవతోనే అంబేద్కర్ కి భారతరత్న లభించిందని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# అంబేద్కర్ ను అడుగడుగున అవమానించింది - కాంగ్రెస్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) ఏప్రిల్ 13భారతీయ జనతా పార్టీ గావ్ చలో- బస్తీ చలో కార్యక్రమంలో భాగంగా పూలాంగ్ చౌరస్తాలో ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహశుద్ధి కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి,ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతు స్వేచ్ఛ, సమానత్వం కోసం బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం, నిరంతరం ఎన్నో సంఘర్షణాలు ఎదుర్కొంటూ తన జీవితాన్నే పణంగా పెట్టి బలహీన వర్గాల్లో వెలుగులు నింపిన మహనీయులు డా.బి ఆర్ అంబేద్కర్ అన్నారు.ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగాన్ని రచించి భారత రాజ్యాంగ పితామహుడుగా ప్రపంచం గర్వించదగ్గ నాయకుడిగా ఎదిగిన అంబేద్కర్ ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు.కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకు రాజకీయాల కోసం అంబేద్కర్ గారిని, బడుగు బలహీన వర్గాలను పావులుగా వాడుకుంటుందని అసలు అంబేద్కర్ గారిని ఓడగొట్టిందే కాంగ్రెస్ పార్టీ అన్నారు.కాంగ్రెస్ పార్టీ పెద్దలు తమకు తాము భారతరత్నాలు ప్రకటించుకున్నారు తప్పితే తన జీవితాన్నే ఈ దేశానికి అంకితం చేసిన అంబేద్కర్ గారికి భారతరత్న ఇవ్వకపోగా అడుగడుగున అవమానించారని మండిపడ్డారు.బిజెపి పార్టీ చొరవతోనే అంబేద్కర్ గారికి భారతరత్న లభించిందని అంతే కాకుండా అంబేద్కర్ గారి పుట్టుక నుండి మరణం వారు వారు జీవించిన ఐదు ప్రదేశాలను పంచతీర్థాల పేరుతో టూరిజం స్పర్ట్ గా అభివృద్ధి చేస్తున్న ఘనత బిజెపిది అన్నారు.ఈ కార్యక్రమంలో జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి,బిజెపి జిల్లా



నాయకులు,మండల అధ్యక్షులు,మాజీ కార్పొరేటర్లు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం...

కామారెడ్డి, ఏప్రిల్ 13,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండల కేంద్రంలో ఘనంగా ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జేఎస్ఆర్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం నిర్వహించారు. 30 ఏళ్ల తర్వాత కలిసిన మిత్రులు విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు ఘనంగా సన్మానించి, ఆత్మీయ పలకరింపులు భావోద్వేగాల మధ్య సమ్మేళనం చిన్ననాటి జ్ఞాపకాలతో స్నేహితులు మునిగితేలారు. ప్రతి మనిషి జీవితంలో చిన్ననాటి మధుర జ్ఞాపకాలు ఎన్నో ఉంటాయి. చిన్ననాటి గిల్లి గజ్జాలు. బుజ్జగింపులు, చిలిపి పనులు గుర్తుకు వచ్చినప్పుడల్లా ప్రతి మనిషిలో కలిగి ఆనందం అంతా ఇంత ఉండదు. చిన్ననాటి స్నేహితులను కలిసి పాత రోజులు గుర్తు చేసుకోవడంలో భాగంగా ఈ మధ్యకాలంలో చాలా మంది పూర్వ విద్యార్థుల సమ్మేళనాల పేర్లతో అందరూ ఒకచోట కలిసి తమ మిత్రులను స్మరించుకుంటున్నారు. ఎల్లారెడ్డి పట్టణ పరిధిలో గత 30 సంవత్సరాల క్రితం ప్రభుత్వ పాఠశాలలో 1995 సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు ఆదివారం ఎల్లారెడ్డిలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. కమ్యూనికేషన్ రంగం అభివృద్ధి చెందడంతో పాత స్నేహితుల సెల్ నెంబర్లు సేకరించిన స్థానిక మిత్రులు ఈ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేశారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సైతం ఈ సంబంధానికి ప్రత్యేక అతిథులుగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో తమ గురువులకు శాలువ కప్పి పుష్ప గుచ్చాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ తమ కళ్ళ ముందు చిన్నపిల్లలుగా విద్య బుద్ధులు నేర్చుకున్న విద్యార్థులు ప్రయోజకులుగా ఎదగడం చాలా సంతోషంగా ఉందన్నారు. విద్య నేర్పిన గురువులను సైతం గుర్తుంచుకొని వారిని వెతికి ఈ సమయానికి ఆహ్వానించడం చాలా సంతోషం కలిగించిందన్నారు. మీ అందరిని చూస్తుంటే మీతో తరగతి గదిలో పాఠం చెబుతూ గడిచిన పాత రోజులే గుర్తొస్తున్నాయన్నారు. మీరు చేస్తున్న ఉద్యోగాల్లో వ్యాపారాల్లో మరింత ఉన్నతి సాధించాలని జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదిస్తున్నట్లు తెలిపారు. ఈ ఆత్మీయ సమయంలో పాల్గొన్న గురువులు షర్ఫులక్,కిషన్ ,జగదీశ్వర్ , కిష్టయ్య, ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన పూర్వ విద్యార్థులు ఒక్కొక్కరిగా తమ చిన్ననాటి మధుర స్మృతులను జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. చిన్నప్పుడు తరగతి గదిలో చేసిన



అల్లరిని ఆడిన ఆటలను గుర్తు చేసుకున్నారు. తమ ఆత్మీయ మిత్రుల వద్ద 30 సంవత్సరాలలో జరిగిన సంఘటనను కలిగిన బాధలను పంచుకున్నారు. ఈ సమ్మేళనానికి విచ్చేసిన మిత్రులందరికీ నిర్వాహ కమిటీ సభ్యులు జ్ఞాపికాలను అందజేశారు. చివరకు తమ పాత స్నేహితులను వదిలి పోలేక మళ్ళీ వచ్చే సంవత్సరం తప్పక కలుద్దామని చిన్న ఆశతో బరువైన హృదయాలతో ఒక్కొక్కరుగా సమ్మేళన ప్రాంగణం నుండి తరలి వెళ్ళిపోయారు.

# హక్కుల సాధనతోపాటు బాధ్యతలు నెరవేర్చాలి...

**- మానవ మేధస్సుకు పదును పెట్టాలి**
**- విద్యార్థులకు చదువే ఆయుధం**
**- సెమినార్ లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్ తెలంగాణ పత్రిక : హక్కుల సాధనతో పాటు దేశ పౌరులుగా బాధ్యతను కూడా నెరవేర్చాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మహనీయుల జయంతి ఉత్సవాల సందర్భంగా శాతవాహన యూనివర్సిటీలో సమగ్రాభివృద్ధికి సంక్షేమ పథకాలు అనే అంశం పై సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ దేశం కోసం జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుల స్ఫూర్తిని కొనసాగించాలని అన్నారు. అందుకు చదువు అననే ఆయుధాన్ని స్వీకరించాలని తెలిపారు. దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన మహనీయులంతా ఉన్నత విద్య అభ్యసించిన వారేనని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరికి హక్కులు గుర్తుంటాయని, ఆ హక్కుల సాధనకు పోరాడుతారని తెలిపారు. అదేవిధంగా దేశ పౌరుడుగా ప్రతి ఒక్కరూ తన బాధ్యతను కూడా నెరవేర్చాలని సూచించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్, మహాత్మ జ్యోతిబాపూలే ఉన్నత చదువులు అభ్యసించి దేశ అభివృద్ధికి పునాదులు వేశారని తెలిపారు. దేశంలో నాటుకు పోయిన తరతరాల మూఢాచారాలను తొలగించారని అన్నారు. యువత వారిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని తెలిపారు ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. టెక్నాలజీని వినియోగించుకుంటూనే మానవమేధస్సుకు పదును పెట్టాలని సూచించారు. సమాజ సేవలో నేటి యువత తమ వంతు బాధ్యత నెరవేర్చాలన్నారు.




నిత్యం పుస్తక పఠనం చేస్తూనే, వివిధ రంగాలలో నైపుణ్యాన్ని మెరుగుపరచుకోవాలని సూచించారు.శాతవాహన యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులంతా మహనీయుల చరిత్రను తప్పక తెలుసుకోవాలన్నారు. విద్యార్థులు మార్గాలను భవిష్యత్తు తరాలు అనుసరిస్తాయని విషయం గుర్తుంచుకోవాలని తెలిపారు. విశ్వవిద్యాలయంలో మహనీయుల జయంతిని ఒక ఉద్యమంలా చేస్తున్నామని, ఈ కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు గత చరిత్ర తెలుస్తుందని అన్నారు. మహనీయులు అందించిన ఫలాలను సద్వినియోగం చేసుకొని విద్యా ఉపాధి రంగాల్లో మంచి ఫలితాలు సాధించాలని తెలిపారు. గంగాధర ఎంపీడీవో దాముని రాము మాట్లాడుతూ దేశంలోని అసమానతలను,రుగ్మతలను రూపుమాపేందుకు, భావి భారత నిర్మాణానికి ప్రణాళికలు రచించిన సమతామూర్తులని ఎప్పటికీ మరువరాదని అన్నారు. మహిళ సాధికారతే దేశ అభివృద్ధిగా చెప్పిన మహనీయుల బాటలో నడవాలని సూచించారు.ఎస్ ఆర్ ఆర్ కళాశాల రిటైర్డ్



ప్రిన్సిపల్ బుర్ర మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రగతి మార్గానికి దోహదపడే పథకాలు చాలా ఉ న్నాయని వాటిని అమలు చేయడమే మహనీయులకు మనమిచ్చే గౌరవమని అన్నారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయి సెమినార్ కు సంబంధించిన పుస్తకాలను ఆవిష్కరించారు. సెమినార్ లో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య రవికుమార్ జాస్తి, ఓ.ఎస్.డి డా. హరికాంత్, కన్వీనర్ డా.మనోహర్, ఎస్సీ ఎస్టీ సెల్ డైరెక్టర్ డాక్టర్ పద్మావతి, మైనారిటీ సెల్ సంచాలకులు డా.ఉమేరా తస్లీమ్, బీసీ సెల్ సంచాలకులు డాక్టర్ సరసిజా, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సూరేపల్లి సుజాత, సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ డా. జయంతి, పరీక్షల నియంత్రణ అధికారి అబ్రరూల్ బకి, ఆచార్య వరప్రసాద్, డా. రంగప్రసాద్, డా. శ్రీవాణి, డా. మునావర్, అధ్యాపకులు డా. జోసఫ్ డా. తిరుపతి, డా. విజయకుమార్, డా. రవికుమార్, డా. రాజు, డా. యశ్వంతరావు, డా. ప్రసాద్, హరికృష్ణ, నరసింహ చారి పాల్గొన్నారు.

## డా.బి.ఆర్. అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా ఆయనే ఒకవేళ రెండు మాటలు మాట్లాడితే....



నేను ఏరోజు
అనుకోలేదు ....
నేను ఎంతలా
అవమానించబడ్డానో...
నేను ఎంతలా
చీత్కారించబడ్డానో...
నా మనసుకి ఎన్ని
గాయలో..
నా బ్రతుకుకెన్ని
కష్టాలో...
కానీ మీరెవరు
ఎరుగలేకున్నారు...
ఏనాడు నేను
అనుకోలేదు ఇలాంటి
సమాజం ఏర్పడుతుందని ఏరోజు నేను తలచనులేదు ఇంతటి
భేదాభిప్రాయాలు సృష్టించుకుంటారని...
నేను రాసిన పుస్తకాలు ముందు చదవండి. అందులో ఉన్న
నిజాన్ని తెలుసుకోండి.. ఎవరో చెప్పారని ఎగరకండి.. ముందు
మిమ్మల్ని మీరు చదివి నా పుస్తకాలు చదవండి.
అప్పుడే మీ చదువుకి సరైన న్యాయం చేయగలరు..
కొందరు వాళ్ళ రాజకీయ భవిష్యత్ కోసం మిమ్మల్ని
పావులుగా వాడుకుంటారు..
మీతో జై కొట్టిస్తారు
మీరు నమ్మిన దైవాన్ని అడ్డుపెట్టుకుని
మీతో అరాచకాలు సృష్టిస్తారు..
తమకి ఎదురు తిరిగి ఇదేంటని ప్రశ్నించినవాడిని
వాళ్ళ చేతులకి రక్తపు చుక్క అంటనీయకుండా మీతో ఆ
మనిషిని చంపిస్తారు..
ఒకానొక సమయంలో లేని దేవునికోసం ఉన్న మనిషిని చంపే
స్థితికి తీసుకొస్తారు.. ఎదుటి వ్యక్తిలో దైవత్వాన్ని వెతుక్కునే
నిన్ను..
ఆ ఆలోచనలనుండి దూరం చేసేస్తారు.
వాళ్ళ పదవులు ఊడకుండా ఉండడానికి మీతో ఊడిగం
చేయించుకుంటారు...
ఇవన్నీ జరిగాక తిన్నగా మిమ్మల్ని అధఃపాతాలనికి తొక్కేస్తారు...
నేను కోరుకుంది ఇది కాదు...
ప్రజాస్వామ్య దేశంలో మీరందరు సోదరభవంతో మెలగాలని..
భారతదేశంలో బంధం అనే విలువలను కాపాడతారని..
మృగంలా కాకుండా మనుషులుగా బ్రతుకుతారని ..
కానీ మీరేం చేస్తున్నారు...
మీ గుండెలపై చేయి
పెట్టుకుని ప్రశ్నించుకోండి
మీరు చేసేది నిజమేనా
అని...



**గైని నాని భోజన్న**
**నిర్మల్ (రచయిత)**

# అంబేద్కర్ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి

**- దళిత సంఘాల ఐక్యవేదిక నిర్మల్ జిల్లా**

నిర్మల్ జిల్లా (ప్రతినిధి) తెలంగాణ పత్రిక ఏప్రిల్ 13:- ఆదివారం రోజు నిర్మల్ జిల్లా కేంద్రంలోని డిఎన్జీవో సంఘ భవనంలో దళిత సంఘాల ఐక్యవేదిక జిల్లా సమావేశము జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి పలువురు దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ సోమవారం రోజు జరగబోయే ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ భీమ్రావ్ రాంజీ అంబేద్కర్ 134 వ జయంతి ఉత్సవాలను ఘనంగా జయప్రదం చేయాలని జిల్లా ప్రజలందరికీ తెలియజేశారు. ఈ కార్యక్రమము ఉదయము 8 గంటలకు నిర్మల్ జిల్లా కేంద్రంలోని సోఫి నగర్ లో గల నిర్మల్ బుద్ధ విహార్ నుండి బైక్ ర్యాలీ నీ డిజె సౌండ్ సిస్టంతో పంచశీల నీలి జెండాలను ఊపి ప్రారంభించబడును అక్కడి నుండి మంచిర్యాల్ చౌరస్తా ప్రొఫెసర్ జయశంకర్ చౌరస్తా మయూరి హెూటల్ బుధవార్ పేట్ పింజరిగుట్ట మీదుగా అంబేద్కర్ చౌక్ మినీ ట్యాంక్బండ్ వరకు 9 గంటలకు చేరుకుంటుంది అంబేద్కర్ చౌక్ వద్ద అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి జ్యోతి ప్రజ్వలన చేసి పంచశీల నీలి జెండాలను ఎగురవేసి పంచశీల ప్రార్థన జీవితాన్ని ఆలపించి తిరిగి కార్యక్రమం అనంతరం అంబేద్కర్ చౌక్ నుంచి 11 గంటలకు ర్యాలీ ప్రారంభమై పాత నేషనల్ హైవే రోడ్డు గుండా బయలుదేరి అంబేద్కర్ భవనం వరకు మధ్యాహ్నం 12 గంటలకు చేరుకుంటుంది అంబేద్కర్ భవన్లో అంబేద్కర్ జయంతి మహాసభ జరుగుతుంది వివిధ వక్తలచే ప్రసంగాలు జరుగుతాయి సభ అనంతరము సమాచార శాఖ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయి. భోజన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమాలలో ముఖ్య అతిథులుగా ప్రజా ప్రతినిధులు జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్ లు దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులు వివిధ ప్రజా సంఘాల నాయకులు వివిధ రాజకీయ పక్షాల నాయకులు పెద్ద ఎత్తున హాజరగుచున్నారు. కావున నిర్మల్ జిల్లాలోని దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులు కార్యవర్గ సభ్యులు వివిధ ప్రజా సంఘాల నాయకులు అత్యధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ పడిగెల రాజేశ్వర్, అంబేద్కర్ విగ్రహ భవన కమిటీ అధ్యక్షులు, ముడుసు సత్యనారాయణ, తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం



రాష్ట్ర ఉపాధ్యక్షులు కుంటోల్ల వెంకటస్వామి, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు వెలుమల ప్రభాకర్, ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ సంఘం జిల్లా అధ్యక్షులు డి రాములు, మాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఎలుమాల రాజేశ్వర్, ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ సంఘం సెంట్రల్ కమిటీ నాయకులు మైపాల్ ప్రభుదాస్, కార్యవర్గ సభ్యులు కే వసంత్, అనంతరావు దుర్గే లు తదితరులు పాల్గొన్నారు. హాజరయ్యే వారికి ముఖ్య గమనిక సమయపాలన పాటించి తొందరగా సమయానికి రాగలరని కోరారు.

# రాత్రులలో తవ్వకాలు పగలు ఏమీ తెలియనట్లు.. యదేచ్చగా అక్రమ మొరం తరలింపులు

**- రోడ్ల వ్యవస్థ బాగా లేక బస్సు సౌకర్యం అంతంత మాత్రమే..**
**- బాసర మండలంలో ఈ గ్రామాలు ఉన్నాయని అధికారులకైనా తెలుసా-ప్రజలు**

నిర్మల్ జిల్లా (ప్రతినిధి) తెలంగాణ పత్రిక (బాసర) ఏప్రిల్ -13:- అదొాక గ్రామం రాత్రిళ్ళు అక్రమంగా జెసిబిల సహాయంతో మొరం తవ్వకాలు జరుపుతూ జతేగా ఇంటి అవసరాల కోసం మరి కొంతమంది వేరే వారికి విక్రయిస్తూ పదుల మీటర్ల లోతు వరకు భూమాత కడుపు చీల్చి రాత్రి దొంగలు ఆక్రమ మనం తవ్వకాలను కొనసాగిస్తున్నారు. కానీ ఇప్పుడు ఆ గ్రామం పాతది అక్కడ ఎవరు ఉండరు ఎందుకంటే ఎస్సారెస్పీ పునరావాస గ్రామంగా అక్కడినుండి వేరేచోట ఆ గ్రామం ఏర్పాటయింది అలా దశాబ్దాలు గడిచిపోయాయి కూడా.. అదే బాసర మండలంలోని కౌట. కౌట గ్రామం నుండి మరో మూడు ఊర్లకు వెళ్లాలంటే నిత్యం మనం తవ్వకాలతో నడిచే డాక్టర్ల ద్వారా రోడ్డు ధ్వంసమై కనీసం ద్విచక్ర వాహనం సైతం సరిగ్గా వెళ్ళలేని పరిస్థితుల్లో ఆ మూడు గ్రామాలకి నరకంగా మారిన దారిగా పేరుంది. పగటిపూట మరింత వకలను చేయడం మానేస్తారు రాత్రి అయ్యిందంటే చాలు జెసిబిల సహాయంతో కొన్ని మీటర్ల లోతు వరకు దాదాపు 100 నుండి 200 మీటర్ల పొడవు వరకు అక్కడ మొరం తవ్వకాలు చేస్తూ రాత్రికి రాత్రి భూమాత గుండెల్ని చీల్చుతూ పాత గౌట గ్రామంలో నుండి మొరం తరలిపోతోంది. ఇలా ఎందుకని అడిగితే కొత్తగా కట్టుకునే ఇండ్ల కోసమని కొంతమంది మరి కొంతమంది తమ అవసరాల కోసమని చెబుతున్నారు కానీ అంత లోతు ఏర్పడ్డ ఆ తవ్వకం పక్కనుండే మరో మూడు గ్రామాలకి వెళ్లే రహదారి ఉంది కాదని ఏమాత్రం ఆడమర్చి వాహనం నడిపిన దాదాపు 50 ఫీట్ల కిందకి పడిపోవాల్సి వస్తుంది. ఇక వర్షాకాలం



వస్తే అదొాక చెరువు లాగా మారిపోతుంది అందులో ఎవరైనా పడితే ఇక అంతే సంగతులు. అలా గోదావరి నది పరివాహక ప్రాంతాలలో ఉండే గ్రామాలలో ఏం జరుగుతుందో అధికారులకి తెలియదా అంటే అసలు ఏమి పట్టనట్లే ఉంటున్నారు. కనీసం రోడ్డు సౌకర్యం సైతం సరిగ్గా లేకపోవడంతో చాలా గ్రామాలకి బస్సు సమయానికి రాలేక ఆ గ్రామాల నుండి వేరే గ్రామాలకి వెళ్లాలంటే జనాలు నరకయాతన అనుభవిస్తున్నారు. అటువైపుగా అధికారులు ఒక్కసారైనా వెళ్తారా అంటే ఎవరు అవును అనే సమాధానం చెప్పలేకపోతున్నారు. బాసర మండలం కిర్గుల్ (కె) గ్రామం నుండి ఓని, కౌట, సాలాపూర్, సావర్గం, సూరెల్లి. ఈ గ్రామాలకి రెండు దశాబ్దాలు మళ్లీ వెనక్కి వెళ్ళిపోయామా అనేలా రహదారుల పరిస్థితి ఏర్పడింది. ఇలా



అక్రమంగా ఇష్టారీతిన భారీ వాహనాలను నడిపిస్తూ రోడ్లను ధ్వంసం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవడంతో పాటు అక్రమంగా మొరం తరలిస్తున్న వారిపై చట్టారీత్యా చర్యలతో పాటు అధికారులు అక్రమ మొరం తవ్వకాలను ఆపివేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. కిర్గుల్ (కె) నుండి బాసర మండలం చివరి గ్రామమైన సూరెల్లి వరకు ఒక వైపు నుండి ఒక వాహనం వస్తే ఎదురుగా వస్తున్న మరో వాహనం కనీసం పక్కకి తీసుకునేంత స్థలం లేదనేలాగా పిచ్చి మొక్కలతో నిండిపోయి కనిపిస్తోంది. కనీసం అధికారులు అటువైపుగా ఆలోచించి రోడ్డుకి ఇరువైపులా పెరిగిపోయిన ముళ్ళపదలను తొలగించి బస్సు రవాణాను పునరుద్ధరించాలని ఆ ఐదు గ్రామాల ప్రజలు కోరుకుంటున్నారు.

## ఐకెపి కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవం



**- దళారులకు ధాన్యాన్ని అమ్మవద్దు-ఎమ్మెల్యే**

నిర్మల్ జిల్లా (ప్రతినిధి) తెలంగాణ పత్రిక ఏప్రిల్ 13:- ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్న నేపథ్యంలో దళారులను చూసి ఎవరు నమ్మవద్దని ఎట్టి పరిస్థితుల్లోనూ తమ ధాన్యాన్ని దళారులకు అమ్ముకోవద్దని మార్కెట్ కమిటీ చైర్మన్ సిందే ఆనందరావు పాటిల్ లతోపాటు ఎమ్మెల్యే రామారావు పాటిల్ లు అన్నారు. ఆదివారం లోకేశ్వరం మండలంలోని కనకాపూర్ గ్రామంలో ఐకెపి కేంద్రం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఐకెపి కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించుకుని లబ్ధి పొందాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో బైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనందరావు పటేల్. లోకేశ్వరం మండల బిజెపి అధ్యక్షులు సాయన్న, గిర్మాయి చిన్న దేవన్న, ఓరగంటి గోపి, మహిళా అధ్యక్షురాలు నీరడి సాగర, భాదేవ్ ప్రేమల, గ్రామ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చి కొత్త వక్ఫ్ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలి....

**- సీపీఐ జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్ రెడ్డి డిమాండ్...**

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-ఏప్రిల్ 13:- ఆదిలాబాద్ కలెక్టర్ ఎదుట ఆదివారం రోజు నా ఆందోళన చేపట్టారు బిల్లును వెంటనే రద్దు చేయాలని కేంద్రానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మైనార్టీల హక్కుల పరిరక్షణను కాలరాసేల వక్ఫ్ బిల్లు సవరణ చట్టం ఉందని అన్నారు. బ్రిటిష్, స్వతంత్యం వచ్చిన తరువాత వచ్చిన వక్ఫ్ బిల్లుకు తుట్లు పొడిచాలే వ్యవహరిస్తుందన్నారు. మైనార్టీల భూములను లాక్కుని పెత్తందారులకు అప్పగించాలే బిల్లులో సవరణ చేసిందన్నారు. నేడు మసీదు, చర్చిల భూములను తీసుకుంటారని, వచ్చే రోజుల్లో ఆలయాల భూములు కూడా తీసుకుంటారన్నారు. బిల్లుకు మద్దతు తెలిపిన ఏపీ, బీహార్ సీఎంలు చంద్రబాబు నాయుడు, నితీష్ కుమార్ లపై ప్రజలు తిరగబడి అవకాశాలున్నాయన్నారు.




## ప్రజాస్వామ్య రక్షణే జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ లక్ష్యం




**- ఆత్రం సుగుణక్క**

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-ఏప్రిల్ 13:-రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యమని, ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదానికి పిలుపునిచ్చినట్లు కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క అన్నారు.ఆదివారం ఇచ్చోడ మండలంలోని కేశవపట్నం, గుండాల, నర్సాపూర్, సిరిచల్మ గ్రామాల్లో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్రలో సుగుణక్క తో పాటు మాజీ ఎంపీ సోయాం బాపూరావు,బోథ్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆడే గజేందర్ లు పాల్గొన్నారు..ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ..రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదని, అంబేద్కర్, గాంధీ, పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథమన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొాక్కాలని చూస్తుందన్నారు. అమిత్ షా అంబెడ్కర్ ను పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు. గ్రామ, మండల స్థాయిలో ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు.

## ఛలో వరంగల్ బిఆర్ఎస్ రజతోత్సవ పోస్టర్ ఆవిష్కరణ

మందమర్రి టౌన్ ఏప్రిల్ 13 (తెలంగాణ పత్రిక)పెద్దపల్లి మాజీ ఎంపీ చెన్నూరు నియోజకవర్గ విప్ %ఽ% మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ అన్న ఆదేశానుసారం ఈ రోజు ఉదయం మందమర్రి పట్టణ మార్కెట్ ఏరియాలోని టీబీజీకేఎస్ యూనియన్ ఆఫీస్ లో ఏప్రిల్ 27 వ తేదీన బిఆర్ఎస్ రజతోత్సవ సభ చోలో వరంగల్ పోస్టర్ ఆవిష్కరణ చేసిన చెన్నూరు నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ రాజా రమేష్ గారు,మందమర్రి ఏరియా టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ మేడిపల్లి సంపత్ మందమర్రి పట్టణ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు టీబిజికేస్ యూనియన్ నాయకులు,వార్డు అధ్యక్షులు,యూత్ విద్యార్థి సోషల్ మీడియా నాయకులు,మహిళ నాయకురాలు, పాల్గొన్నారు

## ఇలా ఇంకెన్ని చావులో...

మందమర్రి టౌన్ ఏప్రిల్ 13 (తెలంగాణ పత్రిక)తేది: 13-04-2025, ఆదివారం, రోజుమంచిర్యాల జిల్లా, మందమర్రి యాపల్ ఏరియా, ఎన్ హెచ్, 363, రోడ్ దాటుతూ కార్ ఢీ కొని యాపల్ దగ్గర మరో మహిళ మృతి, మందమర్రి యాపల్ గత 80సంవత్సరాల నుండి వున్నా ఊరు, ఈ ప్రాంతంలో ఎన్ హెచ్, 363, అండర్ బ్రిడ్జి లేని కారణంగా ఇప్పటివరకు ఆరుగురు వ్యక్తులు చనిపోవడం జరిగినది. ప్రజల నిత్యవసర సరుకుల నిమిత్తం మరియు ప్రయాణం నిమిత్తం, మంచిర్యాల వైపు వెళ్లాలన్న, బెల్లంపల్లి వైపు వెళ్లాలన్న, ఇటు ఉన్న ప్రజలు అటు, అటు ఉన్న ప్రజలు ఇటు దాటడం జరుగుతుంది, ఆ సమయంలో ఇలాంటి ఆక్సిడెంట్లు ఎన్నో జరుగుతున్నవి, వికలాంగులు అయిన వారు చాలామంది ఉన్నారు, కనీసం యాపల్ ఏరియా, అంగడి



బజార్, ప్రాంతం లో నివసించే పశువులు, మేతకు వెళ్లాలన్నా రోడ్డు దాటే పరిస్థితి లేదు, దయచేసి మందమర్రి యాపల్ ప్రాంతంలో కనీసం 8ఫీట్ ఎత్తు గల అండర్ బ్రిడ్జిని నిర్మించగలరని అధికారులకు చేతులెత్తి దండం పెడుతు కోరుకుంటున్నారు.

# రాజీవ్ యువ వికాసానికి ఆన్లైన్ తిప్పలు..!?

## - గంటల తరబడి నిరీక్షిస్తున్న నిరుద్యోగులు..!




**ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 13, (తెలంగాణ పత్రిక): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతను దృష్టిలో పెట్టుకొని ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాస పథకానికి ఆన్లైన్ తిప్పలు తప్పడం లేదు. నిరుద్యోగ యువత మీసేవ కేంద్రాల వద్ద గంటల తరబడి నిరీక్షిస్తున్నారు. ఒక దరఖాస్తు పూర్తి చేయడానికి గంటకి పైగా సమయం పడుతుంది. దరఖాస్తు చేసుకోవడానికి సోమవా రంతో గడువు ముగుస్తుంది. ప్రభుత్వం గడువు పెంచాలని దరఖాస్తుదారులు కోరుతున్నారు. గడువు పెంచే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు సమాచారం. రాష్ట్రవ్యాప్తంగా ఒక్కో నియోజకవర్గానికి మూడు వేల నిరుద్యోగ యువతకు అవ కాశం కల్పించనున్నారు. ఆన్లైన్ తిప్పలు తీరి గమ్యానికి చేరుకుంటామా లేదా అని నిరుద్యోగ యువత ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలనలో భాగంగా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన రాజీవ్ యువ వికాసం పథకం సాంకేతిక ఇబ్బందులను ఎదుర్కొంటూ నత్త నడకగా కొనసాగుతుంది. నిరుద్యోగ యువత ఎన్నో ఆశలతో దరఖాస్తు చేసుకునేందుకు ముందుకు వస్తున్న సమయంలో వారు నిరాశ నిస్పృహలకు లోనవుతున్నారు. రాజీవ్ యువ వికాస పథకానికి దరఖాస్తులు చేసుకోవడానికి ఏప్రిల్ 14 తో గడువు ముగిసిపోవడంతో నిరుద్యోగ యువతీ యువకులు ఆందోళన చెందుతున్నారు. రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల స్వీకరణలో తీవ్ర గందరగోళం ఏర్పడిందని వారు వాపోతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా చాలాచోట్ల వెబ్సైట్ పనితీరులో ఏర్పడుతున్న సాంకేతిక సమస్యలు దరఖాస్తుదారులకు ఇబ్బందికరంగా మారాయి. ఇటీవల జరిగిన శాసనసభ బడ్జెట్ సమావేశాలలోనే ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్కల నేతృత్వంలో రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రభుత్వం ప్రకటించింది. ఈనెల 4 వరకు గడువును ప్రకటించి నిరుద్యోగ యువతీ యువకులు నిర్ణీత గడువులోగా దరఖాస్తులను చేసుకోవాలని సూచించింది. అనంతరం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఈనెల 14వ తేదీ వరకు గడువును పొడిగించారు. ఈ పథకం ద్వారా వేలాదిమంది నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతోసబ్సిడీ కిందరుణ సదుపాయం కల్పించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందుకోసం బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఎంబీసీ, మైనారిటీ, క్రిస్టియన్, ఈబీసీ కార్పొరేషన్ల ద్వారా వేర్వేరుగా దరఖాస్తులు స్వీకరిస్తున్నారు.రేషన్ కార్డుదారులకు ఆదాయ ధ్రువీకరణ పత్రం లేనప్పటికీ నిరుద్యోగ యువత దరఖాస్తు చేసుకోవచ్చని ప్రభుత్వం ప్రకటించింది. ఎన్నో ఆశలతో ఉపాధి అవకాశాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువతీ యువకులకు రాజీవ్ యువ వికాసం పేరిట ప్రభుత్వం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నిర్ణయించిన విషయం రాష్ట్రవ్యాప్తంగా ప్రజలందరికి తెలిసిందే.

**నియోజకవర్గానికి మూడువేల యువతీ యువకులకు అవకాశం...**

రాష్ట్రవ్యాప్తంగా ఒక్కొక్క నియోజకవర్గానికి మూడువేల మంది నిరుద్యోగ యువతీ యువకులకు రుణాలు అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. రుణాలు ఇచ్చే తీరును ఐదు కేటగిరీలుగా విభజించారు. యూనిట్ల విలువ ఆధారంగా ఒకటో కేటగిరి కింద యాభైవేల రూపాయల వరకు పూర్తిగా సబ్సిడీతో రుణం అందజేస్తారు. రెండో కేటగిరి కింద ఒకలక్ష రూపాయల వరకు రుణ సదుపాయం ఉంటుంది. అందులో 80 శాతం సబ్సిడీ సౌకర్యం ప్రభుత్వం ప్రకటించింది. మూడో కేటగిరీ కింద లక్ష నుంచి రెండు లక్షల వరకు రుణ సదుపాయం అందివ్వాల్సి ఉండగా అందులో 70 శాతం సబ్సిడీ లభిస్తుంది. నాలుగో కేటగిరి కింద రెండులక్షల నుంచి మూడులక్షల వరకు రుణ సదుపాయం ఉండగా అందులో 60 శాతం సబ్సిడీ సౌకర్యం ప్రభుత్వం కల్పించింది. ఐదవ కేటగిరి కింద కూడా మూడు లక్షల నుండి నాలుగు లక్షల వరకు ప్రభుత్వంరుణ రుణ సదుపాయం కల్పించింది. అందులో 60 శాతం సబ్సిడీని అందజేస్తున్నట్లు పేర్కొంది.

నిరుద్యోగ యువతకు సబ్సిడీతో కూడిన రుణాలు మంజూరు అవుతాయని ఆశించిన యువతలో ఉత్సాహాన్ని కలిగించింది. దాంతో చదువుకున్న నిరుద్యోగ యువతీ యువకులు రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు ఉత్సాహంగా కదిలి దరఖాస్తులు చేసుకునేందుకు బారులు తీరుతున్నారు.

**ఆన్లైన్ తిప్పలు తీరేనా..?**

రాజీవ్ యువ వికాసం దరఖాస్తుదారులకు ఎదురయ్యే వెబ్సైట్, ఆన్లైన్ సమస్యలు తీవ్ర ఇబ్బందికరంగా మారాయి. ఆన్లైన్లో ఆదాయం సర్టిఫికెట్ తప్పనిసరిగా నమోదు చేస్తేనే దరఖాస్తుదారులను వెబ్సైటు తీసుకుంటుందని దరఖాస్తుదారులు పేర్కొంటున్నారు. ఒక్కో దరఖాస్తు పూర్తి చేయడానికి సాంకేతిక సమస్యల వలన గంటన్నర సమయం వరకు పడుతుందని వారు చెబుతున్నారు.

మండల జిల్లా కేంద్రాలలో నేరుగా రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తుల స్వీకరణ కూడా ఏమాత్రం ఆశాజనకంగా లేదని దరఖాస్తుదారులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.


నేటితో గడువు ముగియనున్నందున ఉపాధి అవకాశాలు పొందేందుకు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలనుకుంటున్న నిరుద్యోగ యువతీ యువకులు దరఖాస్తు గడువును పొడిగించాలని కోరుతున్నారు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా దరఖాస్తు చేసుకునే గడువును పెంచే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు తెలిసింది. ప్రభుత్వం మరోసారి గడువును పొడిగించిన పక్షంలో ఎంతోమంది నిరుద్యోగ యువతీ యువకులకు మేలు చేసిన ప్రభుత్వంగా మారుతుంది.

### ఫ్రూట్ జ్యూస్ తరహాలో

# టెట్రా ప్యాకెట్లలో మద్యం

**60, 90, 180 ఎంఎల్ ప్యాకెట్లుగా విక్రయించాలని నిర్ణయం**

**ఇప్పటికే కర్ణాటకలో అమలు - తొలుత మహబూబ్నగర్ జిల్లాలో విక్రయాలు - ప్రభుత్వంతో మెక్డొవెల్స్ కంపెనీ మంతనాలు**




**తెలంగాణ పత్రిక బ్యూరో, ఏప్రిల్13:** తెలంగాణలో త్వరలో టెట్రా ప్యాకెట్లలో మద్యం అందుబాటులోకి రాబోతోంది. ఇప్పటికే కర్ణాటకలో ఈ తరహాలో మద్యం విక్రయిస్తున్నారు. ఫ్రూట్ జ్యూస్ తరహాలో మద్యం ప్యాకెట్లను 60 ఎంఎల్, 90 ఎంఎల్, 180 ఎంఎల్ ప్యాకెట్లను అమ్మేందుకు రెడీ అవుతున్నారు.సీసాల్లో దొరుకుతున్న మద్యం కంటే టెట్రా ప్యాకెట్ల ధర తక్కువగా ఉండనుంది. ప్రస్తుతం క్వార్టర్ చీప్ లిక్కర్ ధర రూ.120గా ఉండగా, టెట్రా ప్యాకెట్లలో అది రూ.100కే లభించే అవకాశం ఉంది. ప్రభుత్వం ఆమోదం తెలిపిన వెంటనే టెట్రా ప్యాకెట్లలో మద్యం అందుబాటులోకి రానుంది. కర్ణాటకలో మెక్ డొవెల్స్ నంబర్ వన్ కంపెనీ 90 శాతం టెట్రా ప్యాకెట్లలోనే మద్యం విక్రయాలు జరుపుతోంది. రాష్ట్రంలోనూ అదే తరహాలో విక్రయానికి ముందుకొచ్చింది. ఇందుకోసం ఆ కంపెనీ ప్రతినిధులు రెండుసార్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులను కలిసి టెట్రా ప్యాకెట్ల వల్ల ఖర్చు తగ్గడంతోపాటు ప్రభుత్వానికి, వినియోగదారుడు,కంపెనీకి కలిగే ప్రయోజనాలను వివరించారు.టెట్రా ప్యాకెట్లపై ప్రజల్లో స్పందన ఎలా ఉందో తెలుసుకునేందుకు తొలుత మహబూబ్నగర్ జిల్లాలో ప్రయోగాత్మకంగా ఈ టెట్రా ప్యాకెట్లను విక్రయించాలన్న చర్చ కూడా తెరపైకి వచ్చినట్టు తెలిసింది. కాగా, తెలంగాణలో మొత్తం 2,620 వైన్ షాపులు, 1,117 వరకు బార్లు ఉన్నాయి. వీటికి దేశ విదేశాలకు చెందిన 55 కంపెనీల ద్వారా మద్యం సరఫరా అవుతోంది.

# బైస సంగీతకు "ఉత్తమ జర్నలిస్ట్ అవార్డు"



**విజయవాడ,ఏప్రిల్,13,తెలంగాణ పత్రిక:** విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో తెలంగాణ, ఆంధ్ర ఉత్తమ జర్నలిస్ట్ ల అవార్డుల కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమంలో ముఖ్య అతిధి గా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి కే వీ.రమణ,సమాచార శాఖ మంత్రి వర్యులు కొలుసు పార్థసారథి విశిష్ట అతిథిగా.సమాజానికి మన వంతు ఏదైనా చేయాలని నిత్యం పలు రకాల సేవా కార్యక్రమాలతో కలియుగ దానకర్ణుడుగా కీర్తి పొందిన, ముఖ్యంగా జీతాలు లేని జర్నలిస్టుల గాధలు తెలిసిన ప్రముఖ నిర్మాత కంచర్ల అచ్యుత రావు గౌరవ అతిథిగా.., ప్రపంచంలో ఆకలితో ఏ ఒక్కరూ బా ధపడకూడదు అని కొన్ని దశాబ్దాలుగా నిత్యాన్నదానం చేస్తున్న సమాజ సేవ కులు ఏఏబిఏస్ టిఏ దర్బార్ జంపని వ్యవస్థాపకులు అతాముహమ్మద్ నిజా ముద్దీన్ నిజామిషా తాజ్ ఖాదరీ (అతా నిజాం బాబా),ఆత్మహత్యలు లేని ప్రపం చాన్ని చూడాలనుకునే మహోన్నత లక్ష్యంతో నిత్యం సమాజాన్ని చైతన్యపరిచే ఈదా స్పందన ఇంటర్నేషనల్ ఫౌండేష న్ చైర్మన్ శామ్యూల్ రెడ్డి , సేవే లక్ష్యం-సేవేమార్గం అనే మదర్ థెరిస్సా అడుగు జాడల్లో ..మెగాస్టార్ చిరంజీవి ఆశయ సాధనలో నిత్యం సేవా కార్యక్ర మాలుని ర్వహించే అఖండ ఫౌండేషన్ వ్యవస్థాపకులు సురేష్, గిరిజన ప్రాంతాల్లో వారి విద్యకు, ఆరోగ్యానికి ఆర్థిక చేయూ తనందిస్తున్న ఏపీఆర్డి ఆర్గనైజేషన్ స్టేట్ కోఆర్డినేటర్ కుమారి సగం శిల్పా ప్రి యాంక ఆత్మీయ అతిథు లుగా హాజరైనారు.ఈ విశిష్ట ముఖ్య అతి థులు చేతుల మీదుగా అవార్డుల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధి గా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి కే వీ.రమణ. చేతుల మీదుగా ఉత్తమ జర్నలిస్ట్ అవార్డు అది సామాజిక భద్రత -చైతన్యం విభాగంలో నిజామాబా దు సీనియర్ జర్నలిస్ట్ బైస సంగీత కి ఇవ్వడం ఎంతో గర్వించదగ్గ విషయం. మొత్తం10,869 మంది జర్నలిస్ట్ లుఅప్లై చేయగా వారివారి కార్యాచరణ సమాజంలో వారికి గలగుర్తింపుతో సమాజం పట్ల బాధ్యతతో ప్రజలకు ప్రభ్ త్వానికి వారధి గా నిలువడమే కాకుండా ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని ప్రశ్నించే సారధి గా నిలుస్తున్న కొందరిని మాత్రమే ఎన్నుకున్నారు.అందులో మన నిజామాబాదు కి చెందినా సీనియర్ జర్నలిస్ట్ బైస సంగీత ఉండడం సంతోషించ తగ్గ విషయం. జర్నలిస్ట్ ల పక్షాన నిలబడే పాలకులు ఎవరైనా జర్నలిస్ట్లను బెదిరిస్తే బాధిత జర్నలిస్ట్ ల పక్షాన నిలబడే తత్వం ముక్కుసూటి తనం ఈమె సొంతం. 1998సంవత్సరం లో జర్నలిజం మీద మక్కువతో పొద్దు తెలుగు డైలీలో రిపోర్టర్ గా అడు గు పెట్టింది.ఆ సమయంలో ఫోన్లు లేని సమాజం వార్త సేకరణకు ఎంతో దూరం ప్రయాణించవలసి వచ్చేది.కానీ ఇవేవీ తన ఆశయాన్ని అడ్డుకోలేదు. అంతే కాదు పురుషాధిక్య సమాజాల్లో రి పోర్టింగ్ఫీల్డ్ లో నిజామాబాదు లాంటి నగరం లో మహిళా రిపోర్టర్ లు లేని సమయం మహిళా రిపోర్టర్ గా ప్రస్థానం మొదులు పెట్టి అంచలంచలుగా కష్టే,శ్రమే,ఫలితే అనే విషయాన్నీ నమ్ముతూ ప్రతి అక్షరం ప్రజలపక్షంగా పనిచేసిన జర్నలిస్ట్ ఆమె.పొద్దు లో నే సీనియర్ టి సంపాదించి స్టాఫ్ రిపోర్టర్గా ఎదిగారు ఆ తరువాత మెట్రోలో స్టాఫ్ రిపోర్టర్గా, వాయిస్ ఆఫ్వర్డ్స్ ఇంగ్లీష్ పేపర్ లో స్టాఫ్ రిపోర్టర్గా,అమ్మ న్యూస్ ఛానల్ లోస్టాఫ్ రిపోర్టర్గా, వివిధ వేరు వేరు పేపర్ లలో పనిచేసారు.నిజామాబాదు ప్రెస్ క్లబ్ కమిటీ లో వైస్ ప్రెసిడెంట్ గా బాధ్యతలు చేపట్టారు.తన సన్నిహితులు కుటుంబ సభ్యుల సహకారంతో 2020లో న్యూస్ ఏజెన్సీ ప్రారంభించారు, 2024లో ఒక దిన పత్రిక ఎడిటర్ గా సొంత పత్రికను ప్రారంభించారు ,ఇక ఇది ఇలా ఉంటే ఎంతో మంది చిన్న చిన్న గొడవలకి కుటుంబాలు విడిపోతుంటాయి అలాంటి వ్యవహారాళ్ళల్లో ఇరు పక్షాలకు కౌన్సిలింగ్ ఇచ్చి ఏకుటుంభం విడిపోకూడదు అని కుటుంభం విడిపోతే పిల్లలు అధోగతి అవుతారనే వారి భవిష్యత్తు గురించి ఆలోచించి ఇరు పక్షాలకు రాజి కుదిరిచే మాట తీరు ఆ నేర్పరి మెచ్చుకోతగ్గది.సమాజ మేలు కోసం అహర్నిశలు ఆలోచించే ఈమె మహిళా జర్నలిస్ట్ లు ఎదుర్కొంటున్న సమస్యలకై మహిళా జర్నలిస్ట్ ల కోసం మహిళా జర్నలిస్ట్ అసోసియేషన్ ను స్థాపించారు. ఎన్ని మంచి కార్యక్రమాలు చేస్తున్నారు కాబట్టే రెండు రాష్ట్రాల స్థాయిలో ఉత్తమజర్నలిస్ట్ అవార్డును పొందారు. జర్నలిజంలో మకుటం లేని మాణిక్యంలా వెలుగుతున్నారు.

# క్రైస్తవ ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ లక్ష్మణ్, ఎమ్మెల్యే సత్యనారాయణ

## ఘనంగా సత్కరించిన పాస్టర్స్, నాయకులు - సమస్యల పరిష్కరా కృషిపై హర్షం



**హైదరాబాద్, ఏప్రిల్ 13 (తెలంగాణ పత్రిక):** హైదరాబాద్ బాప్టిస్ట్ చర్చి, వెస్లీ చర్చి రాంకోట్, సెంటెనరీ బాప్టిస్ట్ చర్చిలలో ఆదివారం తెలంగాణ యునైటెడ్ క్రిస్టియన్ పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవంపలల్లి సత్యనారాయణ లకు ప్రత్యేక ప్రార్థనలు చేసి ఘనం గా సత్కరిచడం జరిగింది అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో క్రైస్తవ సమాజ సమస్యలను లేవనెత్తినందుకు రెవరెండ్ డాక్టర్ జి. సామ్యూల్, రెవరెండ్ టి. భాస్కర్, రెవరెండ్ డాక్టర్ ఎం. పురుషోత్తం ఆశీస్సులు అందించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలవడానికి క్రైస్తవ ప్రతినిధి బృందం (టియూసిపిఏ)కి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యే డాక్టర్ కవంపల్లె సత్యనారాయణ సహాయసహకారాలు అందించారాని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ సమాజ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోనే సోలమన్ రాజ్, ఎస్.కె. కెన్నెడీ, భరత్, అనిల్ కోట తదితరులు పాల్గొన్నారు.

### వేములవాడలో

# మర్డర్...!



## భయాందోళనలో ప్రజలు



శెట్టిపల్లి పర్శరాం (ఫైల్ ఫొటో)

**వేములవాడ, ఏప్రిల్,13, తెలంగాణ పత్రిక:** వేములవాడ లోని బింగి మహేష్ ఫంక్షన్ హల్లో శెట్టిపల్లి పర్శరాం అనే వ్యక్తిని గొడ్డలతో నరికి హత్య చేసిన బైరెడ్డి, మరో ఇద్దరు గొడ్డలతో నరికి నేను బైరెడ్డిని రక్తం గొడ్డలు చూసిండ్రా అంటూ సోషల్ మీడీ యాలో.పాత కక్షలే ఈ హత్యకు కారణమని తెలుస్తుంది. ముగ్గురు కలసి రెండు గొడ్డళ్ళు, ఒక్క కత్తితో హత్య చేసినట్లు తెలుస్తుంది. శవాన్ని పోస్టు మార్టం నిమ్తిం పోలీసులు ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# పీసీసీ చీఫ్ ను కలిసిన ఎమ్మెల్యే సంజయ్

## నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరిన ఎమ్మెల్యే



హైదరాబాద్, ఏప్రిల్ 13 (తెలంగాణ పత్రిక): తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ని హైదరాబాద్ లోని వారి నివాసంలో కలిసి జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధికి రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వం ద్వారా అత్యధిక నిధులు కేటాయించాలని కోరిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్.

ఈ కార్యక్రమంలో జగిత్యాల, రాయికల్ మాజీ మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు, జగిత్యాల నియోజకవర్గ సర్పంచులు, ఎంపీటీసీలు, మండల నాయకులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8341110 143

## నేడు గుండ్లపల్లి గ్రామంలో ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట

మఠంపల్లి, ఏప్రిల్ 13(తెలంగాణ పత్రిక )సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలంలోని గుండ్లపల్లి గ్రామంలో సోమవారం శ్రీ ఆంజనేయస్వామి నూతన దేవాలయం, స్వామి వారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవకార్యక్రమం ఘనంగా అంగరంగ వైభవంగా నిర్వహించబడునని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుండా బ్రహ్మ రెడ్డి ఆదివారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ వేద బ్రాహ్మణులచే మహాయజ్ఞం,నగర సంకీర్తన మంగళ వాయిద్యాయలతో నిర్వహించడం జరుగుతుందని కావున స్వామి వారి భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## రాష్ట్ర సాంస్కృతిక సారధి చైర్మన్ వెన్నెల గద్దర్ ను కలిసిన సీనియర్ జర్నలిస్ట్ సాగర్



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 13 తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారధి చైర్మన్ డాక్టర్ వెన్నెల గద్దర్ ను ఆలేరుకు చెందిన సీనియర్ జర్నలిస్టు దూడల సాగర్ ఆదివారం హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ ప్రాంతంలో కలలకు నిలయమైన ఆలేరు నియోజకవర్గ కళాకారులకు, గాయకులు, రచయితలకు ప్రభుత్వపరంగా తగిన అవకాశాలను కల్పించాలని ఆయన ఈ సందర్భంగా ఆమెకు విజ్ఞప్తి చేశారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన నా భార్య ప్రాణాలను ఇద్దరు తహాశిల్దార్లు రక్షించారు



పినపాక,, ఏప్రిల్ 13(తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం,పినపాక మండలం తాసిశిల్దార్ కార్యాలయంలో రికార్డు అసిస్టెంట్ గా పని చేసే నాగరాణి విధులు ముగించుకొని ఇంటికొస్తున్న సమయంలో రోడ్డు ప్రమాదానికి గురైంది.. తలకు బలమైన గాయమై పరిస్థితి విషమంగా మారింది. దీంతో తక్షణమే స్పందించిన మణుగూరు తాసిల్దార్ రాఘవరెడ్డి, పినపాక తాసిల్దార్ నరేష్ హైదరాబాద్ కిమ్స్ హాస్పిటల్ తరలించారు. వైద్యం చేయించుకోవడంలో ఆర్థికపరమైనటువంటి ఇబ్బందులు గురవుతున్న నేపథ్యంలో నాగరాణి అండగా ఉండి మెరుగైన వైద్యం అందించి ఆమె ప్రాణాలు రక్షించారు.. దీంతో ఆమె భర్త ఈ ఇద్దరు అధికారులైనా మణుగూరు తహశీల్దార్ రాఘవరెడ్డి ,పినపాక తహసిల్దార్ అద్దంకి నరేష్ గారికి రుణపడి ఉంటానని నాగరాణి భర్త, పిల్లలు ,కృతజ్ఞత తెలిపారు.

## నిశ్చితార్థం వేడుకకు హాజరైన వనమా రాఘవ



కొత్తగూడెం టౌన్ ఏప్రిల్ 13 ( తెలంగాణ పత్రిక)కొత్తగూడెం ప్రముఖ పిల్లల వైద్యులు శ్రీ విజయ్ కుమార్ కుమార్తె నిశ్చితార్థం కార్యక్రమానికి హాజరై నవ దంపతులను అక్షింతలు వేసి ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేసిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీ వనమా రాఘవేందర్ గారు.వనమా రాఘవ వెంట మాజీ ఉర్దూగర్ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా, బిఆర్ఎస్ నాయకులు కరాటే శ్రీనివాస్, బొమ్మిడి రమాకాంత్, బంధుగుల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీశ్రీశ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి కళ్యాణ మహోత్సవం

వేంసూరు, ఏప్రిల్ 13 (తెలంగాణ పత్రిక)మండల కేంద్రమైన వేంసూరులోని శ్రీ శ్రీ శ్రీ రుక్మిణి సత్యభామసమేత వేణుగోపాల స్వామి వారి కళ్యాణం స్వస్తి శ్రీ చంద్రయాన శ్రీ విశ్వాస నామ సంవత్సరం చైత్ర శుద్ధ పౌర్ణమి ఆదివారం ఉదయం ఎనిమిది గంటల సమయంలో వైభవంగా జరిగింది. చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని స్వామివారి కళ్యాణాన్ని తిలకించి, స్వామివారిని మొక్కుకొని తీర్థ ప్రసాదములు స్వీకరించారు. కార్యనిర్వహణ అధికారి పి నారాయణ చార్యులు ఆధ్వర్యంలో ఈ కళ్యాణ వేడుకలు జరిగాయి. చరిత్ర కలిగిన ఈ వేణుగోపాల స్వామివారి ఆలయం నకు భక్తులు ప్రతిరోజు స్వామివాని దర్శించుకుని వెళ్తుంటారు.



# కార్మిక హక్కుల పరిరక్షణ ఏ ఐ టి యుసి ధ్యేయం

### గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలి......

### - సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాడాలి- మల్టీ పర్పస్ విధానం రద్దు చేయాలి- ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ సింగు నరసింహారావు

కల్లూరు ఏప్రిల్ 13 (తెలంగాణ పత్రిక)కార్మిక హక్కుల కోసం కార్మిక చట్టాల రక్షణ కోసం నిరంతరం పోరాడేది ఏఐటియుసి మాత్రమే అని ఏఐటియ సి ని బలోపేతం ద్వారా కార్మిక హక్కులు కాపాడుకోవాలని తెలంగాణ ఏఐటి యుసి రాష్ట్ర కార్యదర్శి సింగు నరసింహారావు పిలుపునిచ్చారు గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ సత్తుపల్లి నియోజకవర్గస్థాయి సమావేశం మాగంటి రాజశేఖర్ అధ్యక్షతన కల్లూరు రైతు వేదికలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కామ్రేడ్ సింగు నరసింహారావు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులు వెట్టి చాకిరిచేస్తున్నారని వారికి వేతనాలు రాక ఇబ్బందులు పడుతున్న వారిని పాలకులు పట్టించుకోవడం లేదని విమర్శించారు నిరంతరం పెరుగుతున్న నిత్యవసర సరుకులు ధరలతో వారికి వచ్చే జీతం అరాకొరగా ఉందని కనీస వేతనం 26 వేల రూపాయలు ఇచ్చి వారికి న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం ఆందోళన పోరాటాలకు సిద్ధం కావాలని నరేంద్ర మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు పోరాడాలని కార్మిక హక్కులు కార్మిక చట్టాలను ఉల్లంఘిస్తున్న మోడీ కార్మికుల పట్ల మొండిగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు గ్రామపంచాయతీ కార్మికులు ఐక్యంగా ఉండి పాల్గొన్న కాలంలో సమస్యల పోరాటానికి సిద్ధం కావాలని కార్మికులకు ఏఐటి యూసి అండగా ఉంటుందని ఏ ఐ టి యు సి జిల్లా



కార్యదర్శి రామాంజనేయులు అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల మల్లయ్య మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన సమస్యల పరిష్కారానికి పోరాడు తెమ్మన్నారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రావి శివరామకృష్ణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదినారాయణ ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు సహాయ కార్యదర్శి నిమ్మటూరి రామకృష్ణ సిపిఐ మండల కార్యదర్శి దామాల దయాకర్ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు మాగంటి రాజశేఖర్, మట్టూరు శేషయ్య, మల్లేష్ నాగ, నాగ శేషు, వెంకటేశ్వరావు, చెవుల నరేష్, పరిగడుపు రమేష్, అశోక్ ధనరాజ్, పరిగెల బసవయ్య, సులేమాన్ సుధాకర్, తదితరులు పాల్గొన్నారు

# అశ్వరావుపేట దమ్మపేట మండలాల్లో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే మెచ్చ



దమ్మపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 13 – లింగాలపల్లి(గ్రామం)లో వాడే పోతురాజు – రాధ దంపతుల కుమార్తె సాయి లక్ష్మీ వివాహ వేడుకలో పాల్గొని ఆశీర్వదించారు. గోపాలపురం(గ్రామం)లో శ్రీ సీతారామలక్ష్మణ హనుమత్ సమేత శ్రీ ముత్యాలమ్మ తల్లి,బొడ్రాయి,పోతురాజు స్వామి వార్ల విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా మెచ్చా నీ ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామస్థులు శాలువాతో సత్కరించారు. మల్కారం(గ్రామం)లో తోట ఉమా మహేశ్వరరావు – పద్మ దంపతుల కుమార్తె సాయి స్ఫూర్తి వివాహ వేడుకలో పాల్గొని ఆశీర్వదించారు. దమ్మపేట పట్టణంలో వనపర్తి అజయ్ కుమార్ వివాహ రిసెప్షన్ వేడుకలో పాల్గొని నవ దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసారు. దమ్మపేట బంజారా కాలనీలో ప్రముఖ కూచిపూడి నాట్యాచారుడు రాయల సర్వింధ్ నానమ్మ ఇటీవలే మృతి చెందగా ఈరోజు వారి నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ కార్యక్రమంలో వారి వెంట దారా యుగంధర్, మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లికార్జున రావు,అంకత ఉమా మహేశ్వరరావు,నాగబాబు,అబ్దుల్ జిన్నా,పాకనాటి శ్రీను,కాశీని శ్రీను,పాశం ప్రసాద్,యార్లగడ్డ శ్రీను,బెక్కం వెంకటేశ్వరరావు,పిట్టల లాలు, భూక్య రాజు,తదితరులు ఉన్నారు.

# కల్లూరు పట్టణ పురవీధులలో మారు మ్రోగిన హొసన్న నినాదాలు..

కల్లూరు ఏప్రిల్ 13 (తెలంగాణ పత్రిక)శాంతి, ప్రేమ, దాన ధర్మాలకు ,త్యాగాలకు నిలయం – తపస్ కాల ఉపవాస దీక్షలు–కల్లూరు విచారణ గురువులు సురేష్ జోషి..కల్లూరు పట్టణ పరిధిలోని క్రీస్తు రాజు మందిరం నుండి అంబేద్కర్ నగర్ మీదుగా కల్లూరు జాతీయ రహదారిపై ఉన్న లిటిల్ ఫ్లవర్ చర్చి వరకు పురవీధులలో హొసన్న నినాదాలతో మారు మ్రోగాయి శాంతి ప్రేమ దానధర్మాలకు త్యాగాలుకు నిలయం తపస్ కాల ఉపవాస దీక్షలు అని కల్లూరు విచారణ గురువులు రెవరెండ్ ఫాదర్ సురేష్ జోషి అన్నారు. ఆదివారం కల్లూరు పట్టణంలోని పునీత చిన్న తేజమ్మ దేవాలయంలో మ్రాని కొమ్మల ఆదివార%శీ% ఆనాడు యేసయ్యను గాడిద పిల్లపై వీధి వీధులలో ఊరేగించి జై హొసన్న అనే నినాదంతో పులకించే నాట్యాలతో ఆనందాలతో యేసయ్యను పురవీధులలో ఊరేగించిన విధానాన్ని నేడు మన వీధులలో ఎంతో గొప్పగా యేసయ్య మన మధ్యన ఉన్నాడని భావించి హొసన్న నినాదాలతో జయ జయ గీతాలతో ఆలపిస్తూ భారీ ర్యాలీని నిర్వహించుకోవటం వందలాదిక ఈ కార్యక్రమంలో పాల్గొనడం యేసుని యొక్క ప్రేమ ప్రతి ఒక్కరు నిలకడగా నిలిచి ఉన్నదని అందుకు నిదర్శనమే ఈ ర్యాలీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఆదర్శమని కల్లూరు విచారణ గురువులు సురేష్ జోషి అన్నారు అనంతరం పూజా బలిని నిర్వహించి వారం రోజులపాటు జరిగే ఉపవాస కాలంలోని ఆఖరు ఘట్టాలు మొదలయ్యాయని యేసయ్య చిందించిన రక్తము, ఆయన పడిన శ్రమ, అనుభవించిన కష్టము, రాళ్లతో కొట్టబడి బాధించబడి, ఉమ్మి వేయబడి ,యేసయ్య సిలువ వేసిన ఘడియలు ఆసన్నమయాయని



తపస్ కాల ఉపవాస దీక్షలు పురస్కరించుకొని ,ప్రతి ఒక్కరు భక్తి విశ్వాసంతో మెలగాలని, దానధర్మాలతో ఉపవాస దీక్షలో పాల్గొనాలని కల్లూరు విచారణ పరిధిలో ఉన్న పది గ్రామాల ప్రజలకు పిలుపునిచ్చారు పవిత్ర గురువారము రాత్రి శిశువుల పాదాలు కడుగుట, కడరాత్రి భోజనంతో మొదలుకొని పవిత్ర శుక్రవారం ( గుడ్ ఫ్రైడే ) కల్లూరు పట్టణంలోని అన్ని వీధులలో సజీవ సిలువ మార్గము లో పాల్గొని యేసు యొక్క మహిమలను తెలుసుకొని పాప విమోచనానికి నివారణ మార్గంగా ఆయన కృపకు పాత్రులు కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో విచారణ కన్య స్త్రీలు, కల్లూరు ప్యారిస్ కమిటీ, మర్యాదలం సభ్యులు, ఉపదేశకులు, యువకులు సంఘస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కేసిఆర్‌నే తెలంగాణకు శ్రీరామరక్ష

### సత్తుపల్లి సత్తా చాటుదాం.....ఎన్నికలు పెట్టే దమ్ము ప్రభుత్వానికి లేదు....అబద్ధాలు అంటేనే కాంగ్రెస్ అడ్డా..రజతోత్సవ సభను విజయవంతం చేయండి...సన్నహక సమావేశంలో బీఆర్ఎస్ ముఖ్య నాయకులకు పిలుపునిచ్చిన సండ్ర వెంకట వీరయ్య

పెనుబల్లి, ఏప్రిల్ 13 (తెలంగాణ పత్రిక):కేసిఆర్ నే తెలంగాణకు శ్రీరామరక్ష అని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. ఆదివారం పెనుబల్లి మండలం ముత్తగూడెం గ్రామంలో కర్నాటి భూమారెడ్డి మామిడి తోటలో మండల పార్టీ అధ్యక్షులు కనగాల వెంకట్రావు అధ్యక్షతన జరిగిన ముఖ్య నాయకులు, కార్యకర్తల సన్నాహక సమావేశంలో సండ్ర పాల్గొన్నారు. ముందుగా ప్రకృతి ప్రేమికుడు, హరిత స్వాప్నికుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి దరిపెల్లి రామయ్య మృతి పట్ల సంతాపాన్ని వ్యక్తం చేస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని సంతాపాన్ని వ్యక్తం చేశారు. తదనంతరం సండ్ర మాట్లాడుతూ ఈ నెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ సభను పండుగలా నిర్వహించబోతున్నామని, ఈ కార్యక్రమానికి ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని సండ్ర పిలుపునిచ్చారు. 27న జరిగే బీఆర్ఎస్ భారీ బహిరంగ సభకు ముఖ్య కార్యకర్తలు తరలించాలని, ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. నేడు రాష్ట్ర ప్రభుత్వం పాలన ఎలా ఉందో ప్రజల్లో చర్చ నడుస్తుందని తెలిపారు.. పల్లె ప్రకృతి వనాలు నరికేసిన పట్టించుకునే నాథుడు లేదని, హెచ్సీయూలో పర్యావరణం ప్రమాదం లో పడిందని తెలిపారు. కళ్యాణ లక్ష్మి పథకం కింద మనం చీరతో పాటు లక్ష చెక్కు ఇచ్చే వాళ్ళమని, ఇప్పుడు కళ్యాణ లక్ష్మీ లేదు, షాది ముబారక్ లేదని తెలిపారు. అధికారం లోకి రావడం కోసం దళితులకు, రైతులకు మాయమాటలు చెప్పారని, పట్టణ ప్రాంతాల్లో అభివృద్ధి మీద ప్రణాళిక లేదని, పారిశుద్ధ్యం మీద శ్రద్ధ లేదని తెలిపారు. కేసిఆర్ ఆనవాళు



చెరుపుదాం అనే ఆరాటమే తప్పితే అభివృద్ధి మీద దృష్టి లేదని, రైతు బంధు లేదు, రుణమాఫి లేదు పూర్తిగా అమలు కాలేదని ఒకప్పుడు సక్రమంగా వచ్చిన రైతుబంధు ఇప్పుడు ఎందుకు రావడం లేదని, ఇది వాయిదాల ప్రభుత్వం తప్ప అభివృద్ధి చేసే ప్రభుత్వం కాదని తెలిపారు. ( తదనంతరం రజోత్సవ సభ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్య క్రమంలో మాజీ ఎంపిపి లక్కినేని అలేఖ్య, మండల పార్టీ అధ్యక్షులు కనగాల వెంకటరావు, లక్కినేని వినీల్, మండడవు అశోక్ కుమార్, పసుమర్తి వెంకటేశ్వరరావు, తిరుమలశెట్టి నాగరాజు, కనగాల సురేష్, చెక్కిలాల లక్ష్మణరావు, చెక్కిలాల మోహన్ రావు, బివి. రామారావు, మండల ముఖ్య నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాత్రికేయుడిని పరామర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా



సత్తుపల్లి, ఏప్రిల్ 13 (తెలంగాణ పత్రిక)సత్తుపల్లి సీనియర్ పాత్రికేయుడు సుధాకర్ ఇటీవల కంటి ఆపరేషన్ చేయించుకొనగా సత్తుపల్లి నియోజకవర్గ శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ వారి నివాసగృహానికి వెళ్ళి పరామర్శించి, వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలోసత్తుపల్లి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## వనజీవి రామయ్య సేవలు చిరస్మరణీయం

### శ్రీ విద్యాభ్యాస పాఠశాలలో వనజీవి రామయ్య సంతాప సభ



పినపాక,, ఏప్రిల్ 13(తెలంగాణ పత్రిక)పర్యావరణ పోషకులు కోటి మొక్కలు నాటిన గొప్ప వ్యక్తి పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామయ్య ప్రకృతి మాతకు చేసిన సేవలు చరస్మరణీయమని బౌద్ధం అభిమాని అంగోత్ మంగీలాల్ అన్నారు, ఆదివారం మధ్యాహ్నం మణుగూరు సంతోష్ నగర్ లోని శ్రీ విద్యాభ్యాస పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు సిబ్బందితో కలిసి పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. వనజీవి రామయ్య మృతి వార్త పర్యావరణ ప్రేమికులను ఎంతగానో ఆవేదనకు గురిచేసిందన్నారు ఆయన లేని లోటు ఎవరు తీర్చలేనిది అన్నారు మొక్కలపై ఆయనకున్న అమితమైన ప్రేమ ఇంటిపేరు వన జీవి రామయ్య గా గుర్తింపు పొందారని ఆరవ తరగతి పాఠ్యాంశం లో కూడా ఆయన జీవిత చరిత్రను చేర్చారని పచ్చదనం కోసం పాటుపడిన వట వృక్షం నేడు నేలకొరిగిందని మొక్కలు నాటి వాటి పరిరక్షణకు పాటుపడడమే రామయ్య కి మనవిచ్చే ఘనమైన నివాళి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం సుహాసిని దేవి,స్వాతి , లింగంపల్లి రాధా, భూమి, గణేష్, పావని, అమిత, కోశయ్య, రామయ్య, అంజలి, శ్రీదేవి, రాకేష్, భీమ తదితరులు పాల్గొన్నారు

## అక్రమ ఇసుక తోలకాలకు పాల్పడితే ఎంతటి వారైన చర్యలు తప్పవు

### - ఏడూళ్ళ బయ్యారం సీఐ వెంకటేశ్వరరావు



పినపాక,, ఏప్రిల్ 13(తెలంగాణ పత్రిక) రాత్రి సమయంలో ప్రజలకు ఇబ్బందులు కల్పించే విదంగా ఎటువంటి కార్యకలాపాలు నిర్వహించిన.. సమయంలో వాహనాల ద్వారా ఇబ్బందులు కల్పించిన చర్యలు తప్పవని ఏడూళ్ళ బయ్యారం సీఐ వెంకటేశ్వరరావు హెచ్చరించారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. రాత్రి సమయంలో అక్రమంగా ట్రాక్టర్లతో ఇసుకను పెద్దవాగు నుంచి తోలకాలు తోలుతున్న విషయం మా దృష్టికి వచ్చిందని. అక్రమంగా ఇసుక తోలకాలకు పాల్పడితే ట్రాక్టర్లతో పాటు, డ్రైవర్, ఓనర్ లపై కేసు నమోదు తప్పదని హెచ్చరించారు. రాత్రి సమయంలో కొందరు ట్రాక్టర్ యజమానులు మైనర్ పిల్లలకు మద్యం తాపించి అక్రమంగా ఇసుక తోలకాలు తోలిస్తున్నట్లు సమాచారం వస్తుంది.. అటువంటి వాటిని వహించేది లేదని తెలిపారు. రాత్రి సమయంలో అక్రమంగా ఇసుక తోలకాలు తోలితే పోలిసులకు సమాచారం అందించాలని తెలిపారు.

## సంజయ్ నగర్ లో దశ దిశ కర్మల్లో పాల్గొన్న బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు వనమా రాఘవ

కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 13 (తెలంగాణ పత్రిక )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని సంజయ్ నగర్ వద్ద కొంపెల్లి వెంకటేశ్వర్లు(యాష్ వెంకన్న) ఇటీవల ప్రమాదవశాత్తు మరణించారు.. వారి దశదిశ కర్మల్లో పాల్గొని,, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, మనోధైర్యాన్ని ఇవ్వడం జరిగింది..ఈ యొక్క కార్యక్రమంలో కమలాకర్, గ్యాస్ రాము, భూపతి, సమ్మయ్య,నారా చలపతి, వెంకటకృష్ణ,గుగులోతు రాంబాబు, భూక్య విరన్న,దాబా శంకర్, వీరన్న మరియు నవభారత్ ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీ సీతా రామా చంద్రస్వామి రథోత్సవం

ఎగంగాధర ఏప్రిల్ 13 (తెలంగాణ పత్రిక) : గంగాధర మండలం గట్టు భూత్కూర్ గ్రామంలో శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా చివరి ఘట్టమైన శ్రీ సీతారామ చంద్రస్వామి రథోత్సవం ఆదివారం కనుల పండుగగా సాగింది. ఉత్సవ మూర్తులను రథంపైకి తెచ్చి శ్రీ సీతారామ స్వామి గోవింద గోవింద అనే నినాదాలతో మార్మోగిపోయింది. అనంతరం శ్రీ సీతారాముల రతాన్ని స్వయంభుగా గుట్టపై వెలిసిన రాముల వారి దగ్గరికి తీసుకువచ్చి స్వామి దర్శనం చేసుకుని మరల రతాన్ని గుడి వైపుకు తీసుకువచ్చారు మార్గమధ్యంలో కోలాటాలు మరియు నృత్యాలు చేస్తూ భక్తులు కొబ్బరికాయలు కొడుతూ మొక్కులు తీర్చుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ కంకణాల విజేందర్ రెడ్డి, మాజీ ఉపాధ్యక్షులు కంకణాల రాజగోపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ రోమాల రమేష్,శాఖ జిల్లా మచ్చ



శాఖ అధ్యక్షులు గంగాధర కనకయ్య, రెడ్డి సంఘం అధ్యక్షులు కంకణాల మల్లారెడ్డి, కంకణాల సత్యనారాయణ రెడ్డి,మల్కాపురం రాజేశం గౌడ్, యువకుడు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదంలో ఇల్లు దగ్ధం

కథలాపూర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 13 జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం సిరికొండ గ్రామంలో లంక దాసరి రాజు అనే మహిళకు చెందిన ఇంటికి శనివారం ప్రమాదవశాత్తు నిప్పంటుకోవడంతో కాలిపోయినట్లు గ్రామస్తులు తెలిపారు ఇంటికి ప్రమాదమశాత్తుగా అంటుకోవడం వల్ల ఇల్లంతా పొగ వ్యాపించడంతో ఇంట్లో ఉన్న సిలిండర్ పేలి ఇల్లు పైకప్పు కూలింది ఇంట్లోని వస్తువులన్నీ కాలిపోయినట్లు రాజు కన్నీటి పర్యంతమయ్యారు గ్రామస్తులు లంక దాసరి రాజు ప్రభుత్వ ఆదుకోవాలని కోరుతున్నారు



# గంభీరావుపేట నూతన ఎస్సైగా ఎస్ ప్రేమానందం

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 13 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట నూతన ఎస్సైగా ఎస్ ప్రేమానందం ఆదివారం రోజున బాధ్యతలు చేపట్టారు ప్రేమానందం గతంలో వేములవాడ టౌన్ తో పాటు డిసిఆర్ బి లో పనిచేశారు బాధ్యతలు చేపట్టిన ఎస్సై మాట్లాడుతూ మండల ప్రజలు గతంలో అందించిన విధంగా శాంతి భద్రతల విషయంలో తనకు సహాయ సహకారాలు అందించాలని మండల ప్రజలను కోరారు



# రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు గడువు పొడిగించాలి

**-టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి**



జగిత్యాల జిల్లా, ఏప్రిల్ 13 (తెలంగాణ పత్రిక) :రాష్ట్రంలోని నిరుద్యోగ యువత సంక్షేమం కోసం సిఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తుల గడువుని ఈ నెలాఖరు వరకు పొడగించాలని టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి, లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని లక్షలాది నిరుద్యోగ యువతకు నైపుణ్య అభివృద్ధి, ఉపాధి అవకాశాల ద్వారా సాధికారత కల్పించేందుకు రూపుదిద్దిన ఈ పథకం యువజన సంక్షేమానికి మార్గదర్శకంగా ఉందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ యువతకు స్వయం ఉపాధి కోసం రూ. 8 వేల కోట్లతో చేపట్టిన ఈ పథకం యొక్క దరఖాస్తు గడువు ఈ నెల 14తో ముగియనుందనీ, దరఖాస్తుల కోసం ఏర్పాటు చేసిన సర్వర్ సాంకేతిక సమస్యలతో మొరాయించడం కారణంగా లక్షల సంఖ్యలో ధ్రువీకరణ పత్రాలు సకాలంలో అందకుండా తహసీల్దార్ కార్యాలయాల్లో పెండింగ్లో ఉన్నాయనీ, ఈకారణంగా దరఖాస్తులను నిరుద్యోగ యువత సకాలంలో చేసుకోలేక పోయిందని తెలిపారు. కావున రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువత భవిష్యత్తు, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తుల గడువును ఈ నెలాఖరు వరకు పొడగించాలని టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి, లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# గంభీరావుపేటలో గరుడ వాహనంపై శ్రీరామచంద్ర స్వామి

**- అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు**
**- కన్నుల పండగగా గరుడ సేవ**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 13రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కన్నుల పండుగ గా జరుగుతున్నాయి. ఆదివారం ఉదయం నుండే రామాలయానికి భక్తులు పెద్ద ఎత్తున బారులు తీరారు సీతారామచంద్ర స్వామి గరుడ వాహనంపై కొలువుతీరి పురవీధుల గుండా భక్తులకు దర్శనమిచ్చారు భక్తులు స్వామివారిని దర్శించుకుని స్వామిసేవలో పాల్గొన్నారు భక్తులు పెద్ద ఎత్తున



పాల్గొని ఈ గరుడ సేవలో మంగళ హారతులు ఇచ్చి కట్న కానుకలు సమర్పించుకున్నారు

# ముగిసిన చిన్న జయంతి ఉత్సవాలు...



**- కొండగట్టులో ఆర్ధరాత్రి వరకు పోటెత్తిన దీక్షపరులు..**
**- వేలాదిగా తరలివస్తున్న అంజన్న భక్తులు...**

మల్యాల, ఏప్రిల్ 13 తెలంగాణ పత్రికప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయం లో ఆదివారం చిన్న హనుమాన్ జయంతి వేడుకలు ముగిశాయి. అర్థ రాత్రి వరకు దీక్ష స్వాములతో రామనామ స్మరణతో మారుమోగింది. క్యూలైన్లో కిక్కిరిసిపోయింది. మూడు రోజులపాటు జరిగిన వేడుకలకు రాష్ట్ర నలుమూలల నుండి సుమారు 3 లక్షల మందికి పైగా దీక్షస్వాములు స్వామివారిని దర్శించుకున్నారు. మూడు రోజుల పాటు జరిగిన



జయంతి ఉత్సవాలు ఘనంగా ముగిసిన సందర్భంగా ఉత్సవ కమిటీ చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి విలేకరు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా అందరి సహకారంతో దిగ్విజయంగా వేడుకలు ముగియడం లో కీలక పాత్ర పోషించిన పోలీస్ సిబ్బందికి, ఆలయ సిబ్బంది, అధికారులకు, పాత్రికేయులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు వెల్మ లక్ష్మారెడ్డి లక్ష్మి చారి సంత ప్రకాష్ రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, ముత్యం శంకర్, నేరెళ్ల సతీష్ రెడ్డి శనిగారపు తిరుపతి, కోరేపు వెంకటేష్ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా మొగిలిపేట భీమన్న జాతర

మల్లాపూర్ ఏప్రిల్ 13 2025 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండలం లోని మొగిలిపేట గ్రామంలో శ్రీ భీమన్న జాతర ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి.చిన్న పెద్ద తేడా లేకుండా అందరు కూడా స్వామి వారిని దర్శించుకున్నారు.ప్రతి సంవత్సరం ఎక్కడ ఏప్రిల్ లో వచ్చిన పౌర్ణమి రోజున ఎక్కడ స్వామి వారి కళ్యాణం మరియు రథోత్సవం నిర్వహిస్తారు. వివిధ గ్రామ నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచి మొక్కలు చెల్లిస్తారు.డప్పులతో ఆటలు ఆడుతూ ఆలయం చుట్టూ ప్రదిక్షణలు చేయడం మరియు పోతరాజుల ఆటలు ప్రత్యేకతను సంతరించుకున్నాయి..కోరిన కోరికలు తీర్చే భీమన్న జాతర భక్తులను అలరించింది.ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు మరియు ఆలయ



కమిట్ సభ్యులు ప్రజా ప్రతినిధులు మహిళా సంఘాల సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# ఆజాద్ సమాజ్ పార్టీ సమావేశం

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- ఏప్రిల్ 13 :- తాంసి మండలం గోట్కూరి గ్రామంలో ఆదివారం భీం ఆర్మీ ఆజాద్ సమాజ్ పార్టీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ షకీల్ పాల్గొని మాట్లాడారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమంతో పాటు వారి సమస్యల పరిష్కారానికి పార్టీ చేస్తుందన్నారు. నేటి ప్రభుత్వాలు రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తున్నాయని ఆరోపించారు. పార్టీ నాయకులు ప్రకాష్, షారుక్, పటాన్, అశ్వక్, గ్రామస్థులు పాల్గొన్నారు.



# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం శుద్ధి కార్యక్రమం

బోథ్, ఏప్రిల్ 13,తెలంగాణ పత్రిక బోథ్ మండల కేంద్రంలో బీజేపీ నాయకులు సోమవారం ఉదయం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ని పురస్కరించుకొని రాష్ట్ర పార్టీ ఆదేశాలు, జిల్లా అధ్యక్షుని ఆదేశాల మేరకు బోథ్ మండలంలోని అంబేద్కర్ విగ్రహాశుద్ధి కార్యక్రమం ఆదివారం చేసి పరిసరాలని శుభ్రం చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బోరే రవీందర్, ప్రధాన కార్యదర్శి లాడెవర్ తూకారం ,మరియు మాజీ మండల అధ్యక్షులు శుభాష్ సూర్య కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పిడుగు అశోక్ రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు జక్కుల వెంకటేష్ మరియు గంగాధర్ పాల్గొన్నారు.



# ఇంటి సోదలో గంజాయి పట్టివేత

బోథ్, ఏప్రిల్ 13,తెలంగాణ పత్రిక బోథ్ మండలంలోని కంటేగాం గ్రామానికి చెందిన ప్రభు పెందూర్ అనే వ్యక్తి ఇంటి వద్ద శనివారం గంజాయిని పట్టుకున్నట్లు బోథ్ సి.ఐ ఏ. వెంకటేశ్వర రావు తెలిపారు. సి.ఐ తెలిపిన వివరాల ప్రకారం, తమకు వచ్చిన సమాచారం మేరకు కంటేగాం గ్రామానికి చెందిన ప్రభు పెందూర్ ఇంట్లో సోదాలు నిర్వహించగా 1 కిలో 450 గ్రాముల గంజాయి లభ్యమైనట్లు సి.ఐ తెలిపారు. దీని విలువ రూ. 36,250/-₹ ఉంటుందని అన్నారు. కాగా ఆయనపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఎవరైనా గంజాయిని సాగుచేసిన, నిల్వ ఉంచిన, విక్రయించినా, గంజాయిని సేవించిన కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.



# ఐకెపి కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవం

**- దళారులకు ధాన్యాన్ని అమ్మవద్దు-ఎమ్మెల్యే**

నిర్మల్ జిల్లా (ప్రతినిధి) తెలంగాణ పత్రిక ఏప్రిల్ 13:- ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్న నేపథ్యంలో దళారులను చూసి ఎవరు నమ్మవద్దని ఎట్టి పరిస్థితుల్లోనూ తమ ధాన్యాన్ని దళారులకు అమ్ముకోవద్దని మార్కెట్ కమిటీ చైర్మన్ సిందే ఆనందరావు పాటిల్ లతోపాటు ఎమ్మెల్యే రామారావు పాటిల్ లు అన్నారు. ఆదివారం లోకేశ్వరం మండలంలోని కనకాపూర్ గ్రామంలో ఐకెపి కేంద్రం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఐకెపి కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించుకుని లబ్ధి పొందాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో బైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనందరావు పటేల్. లోకేశ్వరం మండల బిజెపి అధ్యక్షులు సాయన్న, గిర్మాయి చిన్న దేవన్న, ఓరగంటి గోపి, మహిళా అధ్యక్షురాలు నీరడి



సాగర, భాదేవ్ ప్రేమల, గ్రామ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల గడువు పెంచండి

**- సర్వర్ ప్రాబ్లం వల్ల ఇంకా చాలామంది మిగిలి ఉన్నారు -నిమ్మ గణేష్**

నిర్మల్ జిల్లా (ప్రతినిధి) తెలంగాణ పత్రిక ఏప్రిల్ 13:- రాజీవ్ యువ వికాసానికి పెద్ద ఎత్తున దరఖాస్తులు వస్తున్న నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందేందుకు చాలా మంది ఆసక్తి చూపుతున్నారు. దానివల్ల అంతర్జాలంలో సాంకేతిక కారణాలవల్ల సమస్యలు రావడంతో చాలామంది వెనుతిరిగిపోతున్నారని అందుకు ప్రభుత్వం వెంటనే స్పందించి జిల్లా వ్యాప్తంగా అనేకమంది రాష్ట్ర ప్రభుత్వం అందించే రాజీవ్ యువ వికాసం ద్వారా లబ్ధిని పొందేందుకు సిద్ధంగా ఉన్నారని.... అందుకు దరఖాస్తు చేసుకునేలా మరి కొన్ని రోజులు గడువు పెంచేలా చర్యలు తీసుకుంటే ఒక్క నిర్మల్ జిల్లాలోనే దాదాపు మరో మూడు వేల వరకు దరఖాస్తులు



వచ్చే అవకాశం ఉన్నట్లు నిర్మల్ జిల్లా బిసి ఐక్యవేదిక సంఘం అధ్యక్షులు నిమ్మ గణేష్ ఒక ప్రకటనలో అధికారులను కోరారు.

# పన్నులపై ఒకడుగు వెనక్కు తగ్గిన ట్రంప్...

డోనాల్డ్ ట్రంప్‌కు తత్వం తలకెక్కుతోందా! ప్రపంచ దేశాలతో రాజీకి వస్తున్నాడా!! మూడు నెలల పాటు తాను ప్రకటించిన పన్నుల యుద్ధాన్ని వాయిదా వేస్తున్నట్లు చేసిన ప్రకటన దేనికి సూచిక గతంలో మాదిరి ఈసారి కూడా చైనా మీద ఏదో ఒక సాకుతో వాయిదా లేదా సుంకాల తగ్గింపు చర్యలకు పాల్పడే అవకాశాలు లేకపోలేదు. ప్రపంచ మార్కెట్ల మీద చైనా ఎలాంటి గౌరవం ప్రదర్శించని కారణంగా 125 శాతం విధిస్తున్నట్లు, దాని మీద ఎలాంటి సంప్రదింపులు ఉండవని ట్రంప్ చెప్పటం మేకపోతు గాంభీర్యం తప్ప మరొకటి కాదు. యావత్ ప్రపంచం మీద పన్ను పోరు ప్రకటించిన అతగాడి నిర్వాకం కారణంగా స్టాక్‌మార్కెట్లు పతనమయ్యాయన్నది తెలిసిందే. మూడు నెలల వాయిదా గురించి కొద్ది రోజుల క్రితమే సామాజిక మాధ్యమంలో వచ్చిన వార్తలను ట్రంప్ యంత్రాంగం తోసి పుచ్చింది. మూడు నెలల వాయిదా ప్రకటనతో ప్రపంచ వ్యాపితంగా స్టాక్‌మార్కెట్లు కోలుకున్నాయి.

# ఇది కల్లు కాదు .. కాటికి పంపే యమపాశం

**- అనుమతులు లేని కల్లు దుకాణాల ద్వారానే కల్తీకల్లు అమ్మకాల జోరు పట్టించుకోని అధికారులు**

**- కల్తీ కల్లు మాఫీయా దాహానికి అనాధలవుతున్న పిల్లలు**





కామారెడ్డి ఏప్రిల్ 13,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) - కామారెడ్డి జిల్లాలో అక్రమ కల్లు దుకాణాల ద్వారా విరివిగా దొరికే కల్తీ కల్లు ప్రజల భవిష్యత్తుకు చీడల తయారైంది- 21 సంవత్సరాలు లోపు వ్యక్తులకు అక్రమ కల్లు దుకాణాల ద్వారా విక్రయాలు- కామారెడ్డి,దోమకొండ, మాచారెడ్డి, బిక్కనుర్ , బాన్స్వాడ డివిజన్ లోన్ మండలాల్లో కొనసాగుతున్న అక్రమ విక్రయాల- చాటు మాటున అక్రమ దుకాణాల ద్వారా ఆడవాళ్లకు కల్తీ కల్లు విక్రయిస్తున్న కల్లు మాఫియాచాప కింద నీరుల వ్యవహరిస్తున్న అధికారుల తీరు....కామారెడ్డి జిల్లా లోని పలు మండలాల్లో కల్తీ కల్లు మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుంది.నూతనంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన అనంతరం ఇలాంటి ఆగడాలా ఆశలు కూడా గాల్లో కలిసి పోతాయేమో తెలియదు గాని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కల్తీ కల్లు తొలగించాలని చాలా సందర్భాల్లో తెలియజేశారు. కానీ రాష్ట్రంలో కామారెడ్డి జిల్లా మొదటి స్థానంలో కల్తీకల్లు విక్రయాల్లో ఉన్నట్లు తెలుస్తుంది. రాష్ట్రంలోనే అత్యధికంగా కల్లు డిపోలు అక్రమ కల్లు దుకాణాలు కామారెడ్డి జిల్లా లోనే ఉండడం గమనార్హం

### బడా బాబులు రాజకీయ నాయకుల అండదండలే కారణం...

ఆయా మండలాల్లో కొందరు బడాబాబులు సిండికేట్ గా ఏర్పడి ప్రాంతంగా ప్రాంతాన్ని బట్టి మధ్యతరగతి కుటుంబం జేబులు కాజేస్తున్నారు. గత ప్రభుత్వం లో అధికారుల నిర్లక్ష్యంతో పాటు కొందరు రాజకీయ నాయకుల అండదండలతో సాఫీగా సాగిన అక్రమ కల్లు మాఫియా వ్యవస్థ ప్రస్తుతం లో కూడా కొత్త రూపు దాల్చింది. ఇంకేముంది ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు ఆయా మండలాల్లో యదేచ్ఛగా కల్తీ కల్లు విక్రయాల షాపుల సంఖ్య మరింతగా పెరిగింది. తప్ప మార్పు ఏమి కనిపించడం లేదు. ఈ సిండికేట్ ముఠా టార్గెట్ చేసుకొని చిన్న పిల్లలు సైతం ,ఆడవారికి సైతం విచ్చలవిడిగా అమ్మకాలు జరుగుతున్నారు 21 సంవత్సరాలు లోపు వ్యక్తులకు కల్లు విక్రయించబడదంటూనే అక్రమ కల్తీకల్లు షాపుల ద్వారా అక్రమ అమ్మకాలు జరుగుతుండడం విశేషం.

### విరివిగా కల్తీ కల్లు అమ్మకాలు....

కామారెడ్డి జిల్లా లోని మండల కేంద్రాల తో పాటు గ్రామాలలో కూడా కనీసం కూరగాయల దుకాణం మొదలుకొని బట్టల షాపుల వరకు నిత్యవసర సరుకులు అమ్మినట్లు ఆయా గ్రామాలు, మండలాల్లో ఈ కల్తీకల్లుని అమ్ముతుంటారు. విరివిగా లభించే ఈ అక్రమ కల్తీ కల్లు షాపుల ద్వారా ఈ కల్తీ కల్లు ద్వారానే ముఖం కడుక్కోవడం, పని పాటలు మాని అనేక కుటుంబాలు ఆర్థిక భారంతో రోడ్డున పడుతున్న సంఘటనలు ఆయా మండలాల్లో మనకు కనిపిస్తూనే ఉంటాయి. కల్తీ కల్లుకు బానిసై విద్య మానేసి, తమ ఆరోగ్యాలను చక్కటి భవిష్యత్తును తెలిసి తెలియక చిద్రం చేసుకుంటున్నారు.

### అధికారుల పట్టింపేది....

నేటి బాలలే రేపటి పౌరులు అనే కంటే నేటి బాలలే రేపటి కల్తీ కల్లు ప్రియులు అన్న విధంగా మన తెలంగాణ రాష్ట్రం మారక ముందే చోద్యం చూస్తున్న అధికారులకు తమ విధులు బాధ్యతను విధిగా గుర్తుచేసే చేస్తే సరి అధికారులు రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు బలహీనపడి పైన సందర్భాల్లో గత ప్రభుత్వ కాలంలో చూశాం కానీ ఇప్పటి ప్రభుత్వ కాలంలో ఇలాంటి విధానాలకు తావియ్యకుండా అధికారులను మేల్కొల్పడమే తమ బాధ్యతలను గుర్తు చేయడమే చేస్తే బాగుంటుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. పట్టింపు లేని అధికారుల కారణంగా కల్తీకల్లు ప్రియుల జేబులు ఖాళీ కావడమే గాక వారి కుటుంబాలు రోడ్డున పడవడమే కాక చిన్నపిల్లలు ఆడవాళ్లు అని తేడా లేకుండా ఆయా మండలాల్లోనే ప్రజలు వారు బ్రతుకులు చిద్రమవుతున్నాయి. ఎక్కడపడితే అక్కడ అక్రమ కల్తీకల్లు షాపుల ద్వారా విరివిగా లభించే ఈ కల్తీ కల్లు మాఫియా దాహానికి చాటుమాటున ఆడవాళ్లు కూడా కల్తీకల్లుకు బానిసలు ఐ సంసారాలు వీడి బాధ్యతలు మరుస్తున్న సందర్భాలు మనకు కళ్ళముందు ఎన్నో ఎదురవుతూనే ఉన్నాయి. కామారెడ్డి జిల్లాలో బాన్సువాడ బిచ్కుంద ఎల్లారెడ్డి కామారెడ్డి నియోజకవర్గాలలో నీ పలు మండలాల్లో ఈ విధమైన కల్తీ కల్లు మాఫియా దాహానికి ఎన్నో జీవితాలు బలైపోతున్నాయి. బాన్స్వాడ డివిజన్లో కల్తీ కల్లు సేవించి 60 మంది పైగా ఆస్పత్రిలో చేరి ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడ్డ విషయం అందరికీ తెలిసిందే కామారెడ్డి జిల్లాలో వంద మందికి పైగా కల్తీకల్లుతో అస్వస్థతకు గురై ఆస్పత్రుల్లో చేరిన విషయం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం కలిగిస్తుంది ఈ విషయమై సీఎం రేవంత్ రెడ్డి సైతం కామారెడ్డి జిల్లా కల్తీకల్లు పై సమీక్ష నిర్వహించడం విధితమే సీఎం కల్తీకల్లు విషయంపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచినప్పటికీ కల్తీ కళు ్ళ మాఫియా లో మాత్రం ఎలాంటి మార్పు చేర్పులు కనబడడం లేదు గ్రామాల్లో పాడుతోంది కల్తీ కల్లు అనుమతులు లేని షాపుల ద్వారా ఉదయం అమ్మకుండా సాయంత్రం అధికారుల అండదండతో అమ్మకాలు కొనసాగిస్తున్నారు లైసెన్సు గల షాపులలో ఉదయం నుండి సాయంత్రం వరకు అమ్మకాలు కొనసాగిస్తున్నారు లేని షాపుల ద్వారా కల్తీకలను సాయంత్రం సూర్యాస్తమయం తర్వాత కొనసాగుతున్నారు లైసెన్స్ లేని దుకాణాల ద్వారా కల్తీకల్లు అమ్మకాలు కొనసాగిస్తూ సామాన్య కుటుంబాల బజారుపాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు లైసెన్స్ లేని దుకాణాల ద్వారా కల్తీకల్లు విక్రయించడం ద్వారా ప్రభుత్వానికి వచ్చే ఆదాయానికి గండి ప్రభుత్వం నష్టపోతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అధికారులు వెంటనే లైసెన్స్ లేని దుకాణాలన్నింటిపై చర్యలు తీసుకొని మూసివేయాలని స్వచ్ఛమైన చెట్టు కల్లునై అమ్మే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు

### ప్రభుత్వమైనా పట్టించుకోవాలి....

ప్రభుత్వము రాష్ట్రానికి నూతన రూపు కల్తీ కల్లు మాఫియా అక్రమ ఆగడాలను అంతమందిస్తేనే ఈ మండలంలోని ప్రజలు బ్రతుకులు బాగుంటాయని కొందరు మేధావులు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## డా.బి.ఆర్. అంబేద్కర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించాలి

**- మండల మాల సంఘం అధ్యక్షులు దండు భూమేష్.**



కోటగిరి తెలంగాణ పత్రిక ఏప్రిల్ 13.కోటగిరి మండలంలోని పలు గ్రామాలలో అంబేద్కర్ భవనాల వద్ద బాబాసాహెబ్ డాక్టర్ బి ఆర్. అంబేద్కర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించాలని మండల మాల సంఘం అధ్యక్షులు దండు భూమేష్ అంబేద్కర్ సంఘాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులకు పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ.... భారత రాజ్యాంగ రచించిన నిర్మాత గొప్ప మేధావి అని కొనియాడారు. భారత రాజ్యంగం ద్వారా కల్పించిన హక్కులను పొందుతున్న ప్రతి ఒక్కరు డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ జన్మదిన వేడుకలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అంబేద్కర్ కొందరు వాడు కాడు అందరి వాడు అని పేర్కొన్నారు. గ్రామాలలోని ప్రజా ప్రతినిధులు యువకులు అంబేద్కర్ సంఘం, మాల సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జన్మదిన వేడుకలో పాల్గొని జన్మదిన వేడుకలను, జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించిన సిపి..



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-13 అగ్నిప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్లను సీపీ సాయి చైతన్య ఆవిష్కరించారు.అగ్నిమాపక వారోత్సవాలు ఈ నెల 14 నుంచి 20 వరకు జరుగుతాయని ఆయన పేర్కొన్నారు. అగ్ని ప్రమాదాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారుఈ కార్యక్రమంలో ఫైర్ స్టేషన్ సూపరింటెండెంట్ నవాజ్ ఖాన్, అగ్నిమాపకశాఖ అధికారి నర్సింగ్ రావు,సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు తాడువాయిలో మెగా రక్తదాన శిబిరం



**- రక్తదాన శిబిరానికి రక్తదాతలు తరలిరావాలి**

కామారెడ్డి ఏప్రిల్ 13,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని రక్తదాతలు పెద్ద సంఖ్యలో విచ్చేసి రక్తదానం చేసి చిన్నారుల ప్రాణాలను కాపాడాలని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు,కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షుడు జమీల్ హైమాద్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ బాలు, జమీల్ హైమాద్ లో మాట్లాడుతూ రక్తదానం చేసి చిన్నారుల ప్రాణాలను కాపాడి అంబేద్కర్ మహాశయునికి నివాళు లు అర్పించాలని అన్నారు.రక్తదానం చేసిన రక్తదాతలకు ప్రశంస పత్రాలను అందజేయడం జరుగుతుందని అన్నారు.తాడ్వాయి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉదయం తొమ్మిది నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఈ రక్త దాన శిబిరం కొనసాగుతుందని రక్తదానం చేయాలనుకున్నవారు 9492874006 నంబర్ కి సంప్రదించాలని అన్నారు.ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి డాక్టర్ పుట్ల అనిల్,ఉపాధ్యక్షులు వెంకటరమణ,ఎర్రం చంద్రశేఖర్, గంప ప్రసాద్ లు పాల్గొన్నారు

## పెంచిన వంట గ్యాస్పెట్రోల్ డీజిల్ధరలు వెంటనే తగ్గించాలి

**- సిపిఎం డిమాండ**



కామారెడ్డి ఏప్రిల్ 13,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వంట గ్యాస్. సిలిండర్ పై 50 రూపాయల పెంచడం దారుణం అని సిపిఎం పార్టీ కామారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు సురేష్ గొండ విమర్శించారు. దీనివల్ల ఉజ్వల పథకం లబ్ధిదారులు సాధారణ వినియోగదారులతోపాటు మహాలక్ష్మి పథకం అమలు చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వంపై కూడా పెద్ద భారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వం పెంచిన సిలిండర్ ధరలు ఉపసంహరించుకునే విధంగా కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలని సురేష్ గొండ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిత్యవసర సరుకుల ధరలపై నియంత్రణ చేస్తామని చెప్పిన బిజెపి ప్రభుత్వం అన్ని రకాల. సరుకులు. వస్తువుల ధరలను విపరీతంగా పెంచిందని విమర్శించారు. అధికారంలో వచ్చినప్పటి నుండి గ్యాస్ సిలిండర్ ధర. పెట్రోల్ డీజిల్ ధరలు. విపరీతంగా పెంచినది అని అన్నారు. 2014 బిజెపి అధికారంలోకి రాకముందు గ్యాస్ సిలిండర్ ధర 450 రూపాయలు ఉండేదని ఇప్పుడు బిజెపి వచ్చిన తర్వాత వేయి రూపాయల కి గ్యాస్ సిలిండర్ ధర పెంచడం చాలా దారుణమైన విషయం అని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం. గ్యాస్ సిలిండర్. పెట్రోల్. డీజిల్. ధరలతో పాటు. నిత్యవసర సరుకుల ధరలు తగ్గించాలని విజ్ఞప్తి చేశారు. లేకుంటే ప్రజలు పెద్ద ఎత్తున మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగ పోరాటాలు చేయవలసిన అవసరం వస్తుందని సురేష్ గొండ. కేంద్ర ప్రభుత్వానికి హెచ్చరించారు

## కేంద్ర్ర ప్రభుత్వం వంట గ్యాస్ డీజిల్ పెట్రోల్ ధరలను వెంటనే తగ్గించాలి

**- ఏం సిపిఐయు పార్టీ జిల్లా కార్యదర్శి జబ్బర్ డిమాండ్.**



కామారెడ్డి ఏప్రిల్ 13,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కేంద్ర ప్రభుత్వము పెంచిన వంట గ్యాస్ ధరలను మరియు పెట్రోల్ డీజిల్ పై పెంచిన రెండు రూపాయల ఛార్జీలను వెంటనే తగ్గించాలని భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య) ఎం సి పి ఐ యు) కార్యదర్శి జబ్బర్ డిమాండ్ చేశారు కామారెడ్డి జిల్లా కేంద్రంలో అయన మాట్లాడుతూ కేంద్రములోని బిజెపి ప్రభుత్వం ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకు మేము అధికారంలోకి వస్తే గ్యాస్ ధరలు పెంచము నిత్యవసర వస్తువుల ధరలు తగ్గిస్తాము అని వాగ్దానము చేసినారని అంతేకాకుండా కరెంటు చార్జీలు పెంచము కానీ ఈనాడు కరెంటు చార్జీలు పెంచి స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారని ఇచ్చిన వాగ్దానాలను తప్పినారని అన్నారు అంతే కాకుండా కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు ద్రోహం చేస్తూ వర్క బోర్డు బిల్ ను సవరణ చేసి ముస్లిం ప్రజానీకానికి ద్రోహం చేసిందని దానికి రాష్ట్రంలో ప్రభుత్వం బిల్లు పాస్ కావడానికి మద్దతు పలికిందని ఇది ద్రోహం చేయడమేనని అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే గ్యాస్ పై పెంచిన 50 రూపాయలను తగ్గించాలని కరెంటు చార్జీలను తగ్గించాలని డీజిల్ పెట్రోల్ పై పెంచిన రెండు రూపాయల ఛార్జీలను కూడా రద్దు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కార్యకర్తలు పాల్గొన్నారు

## గురుద్వారా ను సందర్శించిన పోలీస్ కమీషనర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-13నిజామాబాదు లో గల గురుద్వారా లో నిర్వహిస్తున్న వైశాఖీ సందర్భంగా నిజామాబాదు పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య, ఐపీఎస్. సందర్శించడం జరిగింది.అనంతరం ఊరేగింపు జరిగే మార్గాన్ని క్షుణ్ణంగా పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో గురుద్వారా కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## రానున్న రోజుల్లో రాష్ట్రంలో కాషాయ జెండా ఎగరడం కాయం



కామారెడ్డి ఏప్రిల్ 13,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) బిజెపి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గావ్ చలో బస్తీ చలో కార్యక్రమంలో భాగంగా కామారెడ్డి జిల్లా టెక్రియాల్ గ్రామం లో ఆదివారం కార్యక్రమం ఏర్పాటు చెయ్యడం జరిగింది. 191 బూత్ అధ్యక్షులు ముద్దాము హరీష్చే జెండా ఆవిష్కరణ చేయటం జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బీజేపీ రాష్ట్ర నాయకులు ఉప్పునూతల మురలీధర్ గౌడ్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన మురలీధర్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఇంటికి కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను తీసుకువెళ్లేందుకు విస్తత ప్రచారాలు చేపడుతున్నామన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణలో కాషాయ జెండా ఎగరవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. తర్వాత పెద్దమ్మ గుడి ఆవరణలో స్వచ్ఛత కార్యక్రమం చెప్పట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో 192 బూత్ అధ్యక్షులు ఒడెం నరేష్,కామారెడ్ బీజేవైఎం ఉపాధ్యక్షులు గడ్డమీధి నరేష్, కిసాన్ మోర్చ జిల్లా కార్యవర్గ సభ్యులు సుధాకర్ రావు, కిసాన్ మోర్చ పట్టణ అధ్యక్షులు గడ్డమీధి రాజు, ఓబీసీ మోర్చ పట్టణ ఉపాధ్యక్షులు మల్లుపేట రమేష పట్టణ ఉపాధ్యక్షులు ప్రదీప్, బీజేవైఎం పట్టణ కార్యవర్గ సభ్యులు సతీష్, వేణు,సీనియర్ నాయకులు, ఒడ్డెం రమేష్, దూలం సంజీవులు, గడ్డమీధి సత్యనారాయణ, గడ్డమీది స్వామి,సాయి చరణ్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు

## హనుమాన్ విజయోత్సవ ర్యాలీలో ఏనుగు సుదర్శన్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 13 ( తెలంగాణ పత్రిక )విజయ ప్రదాత,రక్షణ ఇచ్చే దైవంగా భక్తులతో పూజలను అందుకునే దేవుడు ఆంజనేయుడు అని ఆయన స్ఫూర్తితో సమాజం ముందుకు వెళితే తప్పక విజయం సిద్ధిస్తుంది అని పేర్కొన్న బిజెపి మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి,శనివారం మేడ్చల్ నియోజకవర్గంలోని పోచారం మున్సిపాలిటీ యమ్నంపేట, పీర్జాదిగూడ లోని బుద్ద నగర్, ఘట్కేసర్ మండలంలోని కొర్రెముల పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లోని హనుమాన్ విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్న సుదర్శన్ రెడ్డిఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక సమాజం లోని అనేక ధోరణులకు ఆంజనేయుడి జీవితం ఆదర్శం. సీతమ్మ తల్లి జాడ కనుగొనే సందర్భంలో ఆంజనేయుడికి నిరాశ,నిస్పృహ కలిగినప్పటికీ వివేకవంతుడైన ఆంజనేయుడు తన లక్ష్యాన్ని విడువలేదు, ఆయనను ఆదర్శంగా తీసుకొని నేడు యువత చదువు,ఉద్యోగ ఉపాధి జీవితంలో అదే ఆదర్శాన్ని పుణికిపుచ్చుకుని ముందుకు సాగాలని ఆయన అభిలషించారు.

## మేడ్చల్ బిజెపి" బస్తీ బాట"లో ఏనుగు సుదర్శన్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 13 ( తెలంగాణ పత్రిక )చర్లపల్లి డివిజన్ పరిధిలోని సూరన సర్కిల్ చర్లపల్లి ఫేస్ 2 లో నూతనంగా ఏర్పాటు చేసిన వాసు ఇండస్ట్రీస్ నీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ సందర్భంగా నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు వ్యాపార రంగంలో రాణించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు నీలం రెడ్డి, మహిపాల్ రెడ్డి , వెంకట్ రెడ్డి, మహేష్ గౌడ్ యాజమాన్యం పబ్బ విష్వస్ గుప్త ఉపేందర్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

## బాటసారులకు బాసటగా చలివేంద్రాలు,ఏనుగు సుదర్శన్ రెడ్డి




మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 13 ( తెలంగాణ పత్రిక )నారపల్లి వాజ్పేయి చౌరస్తా (కొర్రముల నారపల్లి చౌరస్తా) లో వేసవికాలన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజల సౌకర్యార్థం టీం పీజే జగదీష్ గౌడ్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏనుగు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూవేసవి కాలంలో ప్రయాణాలు చేసే వారి శరీరంలో నీరు త్వరితగతిన ఆవిరవుతుంది. శరీరంలో ప్రతి అవయవం సక్రమంగా పనిచేయాలి అంటే నీరు అవసరం ప్రజల దాహార్తిని తీర్చడానికి జగదీష్ గౌడ్ వారి బృందము సభ్యులు చేస్తున్న కృషి అభినందనీయం ఈ కార్యక్రమంలో రాములు గౌడ్, మన్యంసత్యనారాయణ, హరినాథ్, ప్రవీణ్, బంటి, నరేందర్,కట్ట రాజు, కుమార్, నవీన్,కొప్పుల నర్సింగ్, రవు,చందు,లక్ష్మణ్,అరుణ్, నరేందర్,శివ,వెంకన్న, జానకిరామ్, వికాస్,వెంకట్,సోను,నవీన్, ధనుష్,శివ,సంపత్, ప్రశాంత్,మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## నూతన గృహప్రవేశానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి, బిజెపి నాయకులు శైలేష్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 13 ( తెలంగాణ పత్రిక ) మల్లాపూర్ డివిజన్ నెహ్రూనగర్ లో టిఆర్ఎస్ పార్టీ కార్యకర్త నందు గృహ ప్రవేశం కి హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి , శ్రీ కాటర్ల భాస్కర్ , బోదాసు లక్ష్మి నారాయణ బీజేపీ డివిజన్ అధ్యక్షుడు గూడూరు శైలేష్ రెడ్డి.

## వేములవాడ లో మర్డర్ భయభ్రాంతులో ప్రజలు



వేములవాడ, ఏప్రిల్,13, తెలంగాణ పత్రిక.వేములవాడ లోని బింగి మహేష్ ఫంక్షన్ హాల్ లో చెక్కపల్లి పర్శరాం అనే వ్యక్తిని గొడ్డలతో నరికి హత్య చేసిన బైరెడ్డి, మరో ఇద్దరు గొడ్డేలుతో నరికి నేను బైరెడ్డిని రక్తం గొడ్డలు చూసింద్రా అంటూ ఇంస్టాగ్రామ్ లో పెట్టిండు.పాత కక్షల ఈ హత్యకు కారణమని తెలుస్తుంది.ముగ్గురు కలసి రెండు గొడ్డలిలు, ఒక్క కత్తి తో హత్య చేసినట్లు తెలుస్తుంది.శవముని పోస్టు మార్టం కోసం ఆసుపత్రికి తరలించిన పోలీసులు.కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న పోలీసులు.

# తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు

- భద్రతలేని పనుల్లో నిర్మాణ కార్మికుల బతుకులు అసురక్షితం: పానుగంటి పర్వతాలు
- వలస కార్మికుల దోపిడీపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి: ఏఐటీయూసీ డిమాండ్
- శంషాబాద్ మహాసభలను విజయవంతం చేయండి: ఆహ్వాన సంఘం పిలుపు
- రాష్ట్రవ్యాప్తంగా భవన కార్మికుల కోసం ఉద్యమానికి సన్నాహాలు
- నిర్మాణ రంగ కార్మికుల హక్కుల కోసం ఏఐటీయూసీ పోరాటానికి సిద్ధం
- షాద్ నగర్ లో మహాసభల పోస్టర్ విడుదల, కార్మిక సమస్యలపై నేతల ఆందోళన

షాద్ నగర్, ఏప్రిల్ 13(తెలంగాణ పత్రిక)తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు ఈ నెల 21, 22 తేదీలలో శంషాబాద్ పట్టణంలోని ఎలైట్ హోటల్‌లో జరుగనున్న నేపథ్యంలో, ఆ మహాసభలను ఘనవంతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు మహాసభల ఆహ్వాన సంఘం రాష్ట్ర అధ్యక్షులు పానుగంటి పర్వతాలు పేర్కొన్నారు.ఆదివారం షాద్ నగర్ పట్టణంలో, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎం. శ్రీను ఆధ్వర్యంలో మహాసభల వాల్ పోస్టర్లను విడుదల చేసిన అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో పర్వతాలు మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "భవన నిర్మాణ రంగంలో పని చేస్తున్న లక్షలాది మంది కార్మికులకు శ్రమ భద్రత లేకుండా పోయింది. ప్రమాదవశాత్తు జరిగిన మరణాలకి, అంగవైకల్యాలకు బాధ్యత వహించేవారు లేకుండా పోతున్నారు. వలస కార్మికులు అత్యల్ప వేతనాలకు, రక్షణ పరికరాలు లేకుండా బహుళ అంతస్తుల్లో పని చేయాల్సి వస్తోంది," అని ఆవేదన వ్యక్తం చేశారు.శ్రమదోపిడీ చేస్తున్న కార్పొరేట్ నిర్మాణ కంపెనీలపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసిన ఆయన, "ప్రమాదాల్లో మరణించిన కార్మికుల మృతదేహాలను రాత్రికి రాత్రే స్వస్థలాలకు తరలించి ఎక్స్ గ్రేషియా ఇవ్వకుండా తప్పించుకుంటున్న కంపెనీలపై కఠిన పోరాటాలు నిర్వహిస్తాం," అని హెచ్చరించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఎం. శ్రీను మాట్లాడుతూ, "షాద్ నగర్ నియోజకవర్గ పరిధిలో నిర్మాణ కార్మికుల హక్కుల కోసం గతంలో ఎన్నో పోరాటాలు చేశాం. పలుచోట్ల కార్మికులకు ఎక్స్ గ్రేషియా ఇప్పించడంలో విజయం సాధించాం," అని గుర్తు చేశారు. ఈ మహాసభల్లో భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై విశ్లేషణ చేసి, భవిష్యత్తు కార్యాచరణపై నిర్ణయం తీసుకుంటామని ప్రవీణ్ గౌడ్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా సమష్టిగా పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.పోస్టర్ విడుదల కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు ఎం. శ్రీను నాయక్, జిల్లా కార్యవర్గ సభ్యుడు చంద్రబాబు, సిపిఐ మండల కార్యదర్శి లింగం నాయక్, గోవింద నాయక్, గడ్డం జంగయ్య, రమేష్, రాజు నాయక్, శంకర్, విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు పవన్ చౌహాన్, జిల్లా కార్యదర్శి ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

- ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి,
- అన్ని వర్గాల ప్రజలు వేలాదిగా తరలిరావాలి.
- మన ఇంటి పార్టీ పండుగకు స్వచ్ఛందంగా తరలివద్దాం విజయవంతం చేద్దాం.
- ఉద్యమ పార్టీ నాయకుడే ముఖ్యమంత్రిగా తెలంగాణను దేశానికి రోల్ మోడల్ చేసిన కెసిఆర్
- ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమ కార్య చరణకు దిశా నిర్దేశం చేయనున్న అధినేత





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 13 ( తెలంగాణ పత్రిక )శనివారం మల్లాపూర్ విఎన్ఆర్ గార్డెన్ లో టిఆర్ఎస్ రజితోత్సవ సభకు పార్టీ అన్ని డివిజన్ల కార్యకర్తలతో నాయకులతో ఏర్పాటుచేసిన సన్నాహక సభలో ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ భారత రాష్ట్ర సమితి పార్టీ ఏర్పడి 24 సంవత్సరాలు పూర్తి చేసుకుని 25వ సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా రజతోత్సవ వేడుకల్లో భాగంగా ఈనెల 27న వరంగల్లో నిర్వహించే భారీ బహిరంగ సభకు అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. చలో వరంగల్ బి ఆర్ ఎస్ రజతోత్సవ సభ పోస్టర్ ను ఆవిష్కరించిన ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి,ఈ సభలో పార్టీ అధినేత కెసిఆర్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లు ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమ కార్యచరణకు దిశ నిర్దేశం చేస్తారని తెలిపారు. ప్రతి డివిజన్ నుంచి బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు భాగస్వామ్యమై సభలో పాల్గొనేలా నాయకులు కృషి చేయాలన్నారు. గతంలో ఏ ప్రాంతీయ పార్టీకి లేని చరిత్ర బి ఆర్ ఎస్ కు ఉందని 14ఏళ్లు ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడి రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమ నాయకుడే ముఖ్యమంత్రిగా కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి దేశానికి రోల్ మోడల్ చేశాడన్నారు సబ్బండ వర్గాలకు సంక్షేమ పథకాలు అందించడంతో పాటు , ఉచిత విద్యుత్తు, రైతుబంధు, రైతు బీమా, పెన్షన్ల పెంపు, బాలింతలకు కెసిఆర్ కిట్స్, కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, మన ఊరు- మన బడి ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య, ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పేద విద్యార్థులకు పోషక ఆహారం బీసీ బంధు, దళిత బంధుతో పాటు మత్స్యకారులకు చాపల పంపిణీ, యాదవులకు గొర్రెల పంపిణీ చేసి అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహానాయకుడు కేసిఆర్ అని అన్నారు. ప్రజలంతా మళ్లీ ముఖ్యమంత్రిగా కేసీఆర్ రావాలని బలమైన ఆకాంక్షతో ఉన్నారని కెసిఆర్ వల్లనే మాకు మేలు జరిగిందని చెప్పుకొస్తున్నారని అన్నారు. ఈ నెల 27న జరిగే బిఆర్ఎస్ బహిరంగ సభకు ఉప్పల్ నియోజకవర్గం నుంచి వేలాదిగా తరలివచ్చే టిఆర్ఎస్ అభిమానులకు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేస్తామన్నారు. సాయంత్రం నాలుగు గంటలకు జరిగే సభకు అన్ని వర్గాల ప్రజలు, కార్మికులు, బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీ మల్కాజ్ గిరి పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు శిరీష సోమశేఖర్ రెడ్డి, జెర్రిపోతుల ప్రభుదాస్, పన్నాల దేవేందర్ రెడ్డి, శాంతి సాయి జన్ శేఖర్, గీత ప్రవీణ్ ముదిరాజ్, మాజీ కార్పొరేటర్లు ఉద్యమకారులు, మాజీ డివిజన్ అధ్యక్షులు, మాజీ ప్రధాన కార్యదర్శులు మాజీ అనుబంధ సంఘ నేతలు, యువత, మహిళా సోదరీమణులు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# జోషి విద్యానికేతన్ చిల్డ్రన్స్ గ్రౌండ్ ని లాంఛనంగా ప్రారంభించిన ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి...






మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఏప్రిల్ 13 ( తెలంగాణ పత్రిక )చిల్కానగర్ డివిజన్లోని మర్రిచెట్టు ప్రాంతంలోని స్విమ్మింగ్ పూల్ ఎదురుగా జోషి విద్యానికేతన్ స్కూల్ వారు ఏర్పాటు చేసిన నూతన చిల్డ్రన్ గ్రౌండ్, స్పోర్ట్స్ అరేనా ఇనాగ్రేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ ఫార్మర్ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి లాంఛనంగా ప్రారంభించడం జరిగింది. అనంతరం ఉప్పల్ శాసనసభ్యులు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ జోషి విద్యానికేతన్ స్కూల్ వారికి పిల్లలకు ఆట స్థలం ఏర్పాటు చేయడం ఎంతో గొప్ప విషయమని పిల్లలకు చదువుతోపాటు ఆటలకు కూడా ప్రాధాన్యత కల్పించాలని, జోషి విద్యానికేతన్ వారికి సీ బి ఎస్ సి పర్మిషన్ రావడానికి అభినందిస్తున్నానని తెలుపుతూ, పేద ప్రజలకు మంచి చదువుని తక్కువ ఫీజులతో అందించాలని వారి సంస్థకు ఎటువంటి సహాయ సహకారాలు అవసరం ఉన్న తమని కార్పొరేటర్ ని సంప్రదించాల్సిందిగా ముఖ్యంగా పేద ప్రజలకు చాలా తక్కువ ఫీజులతో చదివించాలని అన్నారు. కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ మాట్లాడుతూ జోషి విద్యానికేతన్ జగదీష్ జోషి అరవింద్ జోషి కి సి బి ఎస్ సీ స్కూల్ పర్మిషన్ రావడం చిల్కానగర్ ప్రాంతంలో ఉన్న పిల్లలకు చాలా శుభవార్త అని ఇప్పటికే ఎంతోమంది పేద ప్రజలకు తక్కువ ఫీజులతో చదువులు చెబుతూ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఉప్పల్ మండలంలోనే నంబర్ వన్ (1) స్కూల్ గా పేరుగాంచిన జోషి విద్యానికేతన్ కి మరొకసారి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో హెచ్ వి జోషి, ప్రెసిడెంట్ జోషి ఎడ్యుకేషనల్ సొసైటీ, జగదీష్ జోషి, డ్రెస్ మా మేడ్చల్ మల్కాజ్గిరి డిస్టిక్ ప్రెసిడెంట్ చైర్మన్ జ్యోతి ఎడ్యుకేషనల్ సొసైటీ అరవింద్ జోషి డైరెక్టర్ జోషి ఎడ్యుకేషన్ సొసైటీ, జోషి విద్యానికేతన్ స్కూల్ టీచర్స్ పేరెంట్స్ పెద్ద ఎత్తున పిల్లలు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి ,కోకొండ జగన్, బాలకృష్ణ గౌడ్ ,ముద్దం శ్రీనివాస్ యాదవ్, మొదలగువారు పాల్గొన్నారు

# మేడ్చల్ బిజెపి" బస్తీ బాట"లో ఏనుగు సుదర్శన్ రెడ్డి





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ఏప్రిల్ 13 ( తెలంగాణ పత్రిక )వికసిత భారత్ అభియాన్ లో భాగంగా దేశంలోని అన్ని రాష్ట్రాల్లో వేగవంతమైన అభివృద్ధికి కంకనబద్ధులై పనిచేస్తున్న మోదీ కృషిని తెలంగాణలోని ప్రతి బస్తీకి,పల్లెకు చేరవేసే లక్ష్యంతో బిజెపి నాయకులం కార్యకర్తలందరం పనిచేయబోతున్నామని పేర్కొన్న బిజెపి మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి బిజెపి జవహర్ నగర్ వెస్ట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కమల్బిజెపి జవహర్ నగర్ వెస్ట్ అధ్యక్షులు కమల్ అధ్వర్యంలో బీజేపీ గావ్ ఛలో బస్తీ ఛలో కార్యక్రమంలో భాగంగా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ లోని పెద్ద ఎత్తున బీజేపీ శ్రేణులతో కలిసి వివిధ బస్తీలో ప్రజలను కలిసి కేంద్ర ప్రభుత్వ పథకాలను గూర్చి అవగాహన కల్పించడం జరిగింది...ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న అనేక పథకాలకు పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తున్నారు,ప్రధానమంత్రి గరీబ్ అన్న కళ్యాణ యోజన పథకం ద్వారా 6 కిలోల ఉచిత బియ్యం డబ్బులు కేంద్ర ప్రభుత్వమే చెల్లిస్తున్న ఇక్కడ రాష్ట్ర ప్రభుత్వం ఆ విషయాన్ని దాస్తుంది..మహిళల తమ సొంత కాళ్లపై నిలబడి ఉపాధి పొందేందుకు ఎటువంటి తాకట్టులేని రుణాలను ముద్రా యోజన పథకం ద్వారా అందిస్తున్నారు.మహిళల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టేలా కోట్లాది మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టడం జరిగింది..ఉజ్వల పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్లు.దేశంలో లక్షలాది కిలోమీటర్ల నూతన రైల్వే లైన్లు..పెద్ద ఎత్తున జాతీయ రహదారులు..ఈ విధంగా కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధుల పై ప్రజలకు అవగాహన లేకపోవడం వల్ల మొన్నటి వరకు భారస,ఇప్పుడు కాంగ్రెస్ పార్టీల మోస పూరిత మాటలు నమ్మి ఆయా పార్టీలకు ఓట్లు వేయడం వల్ల ఇంకా పెద్ద ఎత్తున జరగాల్సిన అభివృద్ధి సంక్షేమ పథకాలు అమల్లోకి రావడం లేదు.ఇకనుండి అయిన మార్పు వచ్చి ప్రజలు బిజెపిని ఆదరించాలన్నారు

# అంబేద్కర్ జయంతి సందర్బంగా డాక్టర్ అంబేద్కర్ విగ్రహాన్ని శుభ్రం చేసిన కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి

**- పాల్గొన్న స్థానిక బిజెపి నాయకులు**

సికింద్రాబాద్/కంటోన్మెంట్ ఏప్రిల్ 13 తెలంగాణ పత్రిక: సికింద్రాబాద్ నియోజకవర్గంసీతాఫల్ మండిలోని సికింద్రాబాద్ బిజెపి కన్వీనర్ కందాడి నాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం సీతాఫల్ మండి డివిజన్ లో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహ శుభ్రం(శుద్ధి) కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం కిషన్ రెడ్డి,సికింద్రాబాద్ మహంకాళి జిల్లా అధ్యక్షులు భరత్ గౌడ్, సికింద్రాబాద్ బిజెపి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే మేకల సారంగపాణి,మాజీ మేయర్ బండ కార్తిక రెడ్డి హాజరయ్యారు.అనంతరం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహా ని శుభ్రం చేసి పాలాభిషేకం నిర్వహించి పూలమాలవేసి మహనీయున్నీ స్మరించుకున్నారు.ఈ సందర్భంగా మీడియాతో జి.కిషన్ రెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం డా బీఆర్ అంబేద్కర్ కృషిని, వారసత్వాన్ని గౌరవిస్తూ పలు కార్యక్రమాలను చేపట్టింది.అంబేద్కర్ ఆలోచన విధానాన్ని స్ఫూర్తిగా తీసుకుని ముందుకెళ్తున్నాం. అంబేద్కర్ చిత్రపటాన్ని పార్లమెంట్ సెంట్రల్ హాల్ లో పెట్టడం జరిగింది.డాక్టర్ భారతరత్న అత్యున్నత అంబేద్కర్ జీవితానికి సంబంధించిన 5 ముఖ్యమైన ప్రదేశాలను బిజెపి ప్రభుత్వం 'పంచతీర్థాలు'అని పిలుస్తోంది. వాటిని చారిత్రక, సాంస్కృతిక ప్రాముఖ్యత ఉన్న ప్రదేశాలుగా తీర్చిదిద్దింది.దేశ ప్రజలంతా ఆ ప్రాంతాలను సందర్శించి నివాళులర్పించే విధంగా అభివృద్ధి చేశారు.జన్మభూమి (మవు, మధ్యప్రదేశ్): అంబేద్కర్ జన్మస్థలం, స్మారక చిహ్నంగా అభివృద్ధి చేశారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా బిజెపి ఆధ్వర్యంలో ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తోంది. ఆదివారంబీజేపీ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహాలను శుభ్రం చేసి అలంకరణ చేసే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది.జయంతి ఉత్సవాలను శోభాయమానంగా నిర్వహించుకునేలా అనేక ఏర్పాట్లు చేస్తున్నాం.అంబేద్కర్ తన జీవితాంతం కాంగ్రెస్ తో పోరాటం చేశారు.అంబేద్కర్ ని ఎన్నికల్లో ఓడించేందుకు నెహ్రూ సైతం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ తర్వాత రాజకీయాల్లోకి వచ్చిన అనేకమంది విగ్రహాలను పార్లమెంటులో పెట్టారు. కాంగ్రెస్ హయాంలో అంబేద్కర్‌కు భారతరత్న ఇవ్వలేదు. భారత రాజ్యాంగం రూపకల్పన చేసి, సామాజిక న్యాయ సంస్కరణలకు డాక్టర్ అంబేద్కర్ అసమానమైన కృషి చేసినప్పటికీ, కాంగ్రెస్ ఆయనకు దక్కాల్సిన గుర్తింపును ఇవ్వలేదు.అంబేద్కర్ పట్ల కక్షసాధింపు చర్యలతో ఆయన చివరి శ్వాస వరకు కాంగ్రెస్ పార్టీ వేధించింది.నరేంద్ర మోదీ నేతృత్వంలో అంబేద్కర్ ఆశయ స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం ముందుకెళ్తోంది. ఆ మహనీయుడి ఆశయ సాధన కోసం బిజెపి పునరంకితమై పనిచేస్తుంది.అంబేద్కర్ జయంతి ఉత్సవాలను పండుగ వాతావరణంలో విజయవంతం చేయాలని అన్ని వర్గాల ప్రజలను విజ్ఞప్తి చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన పరమేశ్వర్‌రెడ్డి



**- ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి నిధులు ఇవ్వాలని వినతి,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 13 ( తెలంగాణ పత్రిక )ఉప్పల్ నియోజకవర్గ ఇన్చార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి అభివృద్ధి పనులకు నిధులు ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి ని కోరారు. నియోజకవర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, వాటికి కావాల్సిన నిధుల గురించి వినతి పత్రం అందచేశారు. నియోజకవర్గంలోని చెరువుల అభివృద్ధి, సుందరీకరణ చేపట్టాలని కోరారు. భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పర్చాలన్నారు. అవసరమైన కాలనీలలో సీసీ రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాలను కల్పించాలన్నారు. రాజీవ్ యువ వికాసం పథకం కింద అర్హులైన యువతకు అవకాశం కల్పించి స్వయం ఉపాధి రంగాలలో రాణించేలా ప్రోత్సాహించాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులను, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి పరమేశ్వర్‌రెడ్డి కి సూచించారు. సన్నబియ్యం పథకానికి ప్రజల్లో మంచి స్పందన లభిస్తుందని ఈ సందర్భంగా పరమేశ్వర్‌రెడ్డి సీఎం రేవంత్‌రెడ్డికి వివరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు.

## మానవసేవే మాధవసేవ రవికుమార్ యాదవ్...

శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 13,చలివేంద్రం అంటే కేవలం చల్లటి నీటిని అందించే ప్రదేశం మాత్రమే కాదు,అది మానవత్వానికి, దాతృత్వానికి ప్రతీకుఎండలో అల్లాడుతున్న వారికి చల్లటి నీటిని అందించి, వారి దాహార్తిని తీర్చడం ఒక గొప్ప సేమ శేరిలింగంపల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్,ఈరోజు మియాపూర్ డివిజన్ లో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, ఆర్ కే వై టీ అధ్యక్షులు గుండె గణేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బాటసారుల దహదీర్తి తీర్చడానికి ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని డివిజన్ ముఖ్య నాయకులతో కలిసి ప్రారంభించడం జరిగింది సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరు ఆలోచిస్తూ చలివేంద్రాల ఏర్పాటు చెయ్యాలని సమాజంలో నివసిస్తున్న ప్రతి ఒక్కరి గురించి ఆలోచించే స్ఫూర్తి ప్రతి మనిషిలో కలగాలని రవికుమార్ యాదవ్ సూచిస్తూ,చలివేంద్రం ఏర్పాటు చేసిన నిర్వాహకులను అభినందించారు.అయితే, కొన్నిచోట్ల చలివేంద్రాల నిర్వహణ సరిగా ఉండటం లేదు,పరిశుభ్రత పాటించకపోవడం, తగినంత నీరు అందుబాటులో లేకపోవడం వంటి సమస్యలు కనిపిస్తున్నాయి.కాబట్టి చలివేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు వాటిని క్రమం తప్పకుండా పర్యవేక్షించడం, శుభ్రంగా ఉంచడం కూడా చాలా ముఖ్యమని నిర్వాహకులకు తెలియపరుస్తూ.అంతేకాకుండా ప్రతి ఒక్కరూ తమకు తోచిన విధంగా చలివేంద్రాల ఏర్పాటుకు సహకరించి స్వచ్ఛందంగా సేవ చేయడానికి ముందుకు రావాలని ,ఎండలో అల్లాడుతున్న బాటసారులకు చల్లటి నీటిని అందించి, వారి ముఖాల్లో చిరునవ్వును చూద్దాం. ఇదే నిజమైన "మానవ సేవ" సూచించారుఈ కార్యక్రమంలో నాయకులు నాగుల్ గౌడ్, లక్ష్మణ్ ముదిరాజ్, మనోహర్ గౌడ్, మాణిక్ రావు,రాజేష్ గౌడ్, శ్రీనివాస్, జితేందర్, శివరాజ్ ,ప్రసాద్, రాము, శ్రీనివాస యాదవ్, ముఖేష్ గౌడ్,సురేష్ ముదిరాజ్ ,విజయేందర్, ప్రభాకర్ ,చంద్రకాంత్, ప్రవీణ్,పాపయ్య,చందు,గోపి, మంజుల మొదలగు వారు పాల్గొన్నారు.



## వక్ఫ్ చట్టంలో వక్రబుద్ధులు

కొత్త వక్ఫ్ చట్టంపై దేశవ్యాప్తంగా నిరసన ఎదుర్కొంటున్న నరేంద్ర మోడీ, కేంద్ర ప్రభుత్వం, భారతీయ జనతా పార్టీ దాన్ని ముస్లింల ప్రయోజనాల కోసమే తీసుకువచ్చినట్టు, వ్యతిరేకించే వాళ్ళు కబ్జాదారులకు వత్తాసు పలుకుతున్నట్టు దుష్ప్రచారం ప్రారంభించింది. ఇందుకోసం ఏప్రిల్ 20వ తేదీ నుంచి మే5 వరకు దేశవ్యాప్తంగా విస్తృతమైన ప్రచారం సాగించాలని కూడా నిర్ణయించుకుంది. మీడియాలో దీనిపై విస్తారమైన కథనాలు ఇప్పటికే వదులుతున్నారు. బిజెపి ముఖ్యమంత్రులైన దేవేంద్ర ఫడ్నవిస్ వంటి వారు బిల్లు చట్టం కాకముందే మహారాష్ట్రలో ఇన్ని వేల ఆస్తులు స్వాధీనం చేసుకుంటామని బెదిరింపులకు దిగారు. నిజంగా ఈ చట్టంలో ఏముంది? లాభమా నష్టమా? నిజంగా రాజకీయ విమర్శ ఉద్యమం అవసరమా? లాంటి ప్రశ్నలు

## "బస్తీ బాట " చేపట్టిన బిజెపి నాయకులు

**- అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం పూలతో అలంకరణ**

**- భాగయత్ లో బొప్పన చెరువు కట్ట మైసమ్మ ప్రాంగణంలో స్వచ్ఛభారత్,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 13 ( తెలంగాణ పత్రిక ) భారతీయ జనతా పార్టీ ఉప్పల్ డివిజన్ ఆద్యక్షులు మర్నేని ఫణేంద్ర ఆధ్వర్యంలో బీజేపీ రాష్ట్ర పార్టీ ఆదేశానుసారం జిల్లా పార్టీ సూచన మేరకు బస్తి బాటను నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిధులుగా బీజేపీ రాష్ట్ర నాయకులు బేతి సుభాష్ రెడ్డి మీసాల చంద్రయ్య బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చా నాయకురాలు శిల్ప రెడ్డి,జిల్లా కో కన్వీనర్ పద్మయ్య పాల్గొని డాక్టర్ బాబా సాహెబ్ అంబెద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలదండలతో అలంకరణచేసి నివాళులు అర్పించడం జరిగింది,అనంతరం ఉప్పల్ బాగాయత్ లోని బొపన చెరువు కట్టమైసమ్మ దేవాలయ ప్రాంగణం స్వచ్ భారత్ కార్యక్రమం చేయడం జరిగింది .ఈ సందర్బంగా సుభాష్ రెడ్డి నాయకులతో



కార్యకర్తల తో మాట్లాడుతూ పార్టీ ఇచ్చిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేస్తూ ప్రజలలోకి వేలాలన్నారు,ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు శామీర్పేట్ ధర్మారెడ్డి , బలవంత చారి,తీగ విట్టల్ రావు చోలేటి బ్రహ్మచారి,ఈగ లక్ష్మణ్ పంజాల శ్రవణ్ గౌడ్,సుమన్ శర్మ,పద్మ ఆడెపు రమేష్, గుండె పునిందర్, విజయ్ మధుసూదన్ రెడ్డి,అభిరాం తది తరులు పాల్గొన్నారు .

## హబ్సిగూడా డివిజన్ హరి జన బస్తి - కాకతీయ నగర్ కాలనీ లలో రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ







మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 13 ( తెలంగాణ పత్రిక )భారత రాజ్యాంగ నిర్మాత డా బిఆర్ అంబేద్కర్ ని "అవమానించేలా" పార్లమెంటులో హెూంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ అధిష్టానం పిలుపుతో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్‌లి కార్యక్రమం నేడుఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పిలుపు మేరకు డివిజన్ ఇంచార్జి పసునూరి ప్రకాశ్ రెడ్డి హబ్సిగూడా డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జి విజయ్ కుమార్ మేడ్చల్ - మల్కాజ్గిరి జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు హబ్సిగూడా డివిజన్ , కంది శ్రవణ్ రెడ్డి ఆధ్వర్యంలో హబ్సిగూడా డివిజన్ హరిజన బస్తి కాకతీయ నగర్ లలో రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లోహబ్సిగూడా డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సుధాకర్ రెడ్డి, హబ్సిగూడా డివిజన్ కాంగ్రెస్ చింతల బాబు రావు,నర్సింగ్ రావు, రాజన్న కరిపే పవన్,జవీద్,సాయి, షేక్ షబ్బీర్, గంగాధర్, లక్ష్మీనారాయణ ,రాము,వెంకటేష్, అఖిల్ , చింటూ , శివ లలితా , సురేఖ, జానకి,తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం, పూలాభిషేకం, డప్పు దత్త సాయి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ఏప్రిల్ 13 ( తెలంగాణ పత్రిక)తెలంగాణ బిజెపి రాష్ట్ర శాఖ పిలుపుమేరకు సోమవారం డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆదివారం చిలుకానగర్ డివిజన్ అధ్యక్షులు డప్పు దత్త సాయి ఆధ్వర్యంలో డివిజన్లో అంబేద్కర్ విగ్రహం పరిసర ప్రాంతంలో శుద్ధిచేసి ఆయన విగ్రహానికి పాలభిషేకం, పూలభిషేకం చేయడం జరిగింది,బీజేపీ డివిజన్ అధ్యక్షులు డప్పు దత్త సాయి మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను ముందుకు నడిపించే ఆలోచనలో ఉన్నటువంటి ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ, ఆ



పార్టీలో పని చేయడం గర్వకారణంగా ఉంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గోనె అంజయ్య ,ఆకుల ఆంజనేయులు భారత్ రెడ్డి ,పిట్ల శ్రీనివాస్,కావలి నరసింహ,గుర్రాల మల్లేష్,బొమ్మ రమేష్,కృష్ణ,తెలంగాణ సంపత్, మహిళా మోర్చా నాయకురాలు ప్రభావతి,యువ మోర్చా నాయకులు మడిపడిగా శ్రీనివాస్,పెరుమాళ్ శివ కుమార్,సుమన్ నాయక్,శ్రీనివాస్ చారి,రామ కృష్ణ,తమ్మల సాయి,వంశీ, మనోజ్,రాజు,ప్రవీణ్,తదితరులు పాల్గొనారు

## ఉప్పల్ మినీ శిల్పారామం లో లభించిన సాంస్కృతిక కార్యక్రమాలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 13 ( తెలంగాణ పత్రిక ) ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం నాదరమణీయం కళావాన్యా వేణువు భరతనాట్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి. శేషం రమణ శిష్య బృందం ఫ్లూట్ కచేరి లో గణేశా పంచరత్న, దశావతార అష్టపడి, నామరామాయణం, గోవిందాష్టకం, భజగోవిందం మొదలైన అంశాలను వేణువుపై కళాకారులూ రవికుమార్, కీర్తన, స్వాతి, కృష్ణ, నరేష్, కిషోర్, లాస్యప్రియ, విశాల్, ప్రియా హాసిని మొదలైన వారు పాల్గొన్నారు. కూంరి సృజన వలివేటి కుమారి శ్రీ కీర్తి వలివేటి శిష్య బృందం తో పుష్పాంజలి, నృత్తనాలి, వినాయక కౌతం, బాలకనకమయ చేలా, భో శంభో, అభంగ్ అంశాలను కళాకారులూ ప్రదర్శించి మెప్పించారు.



## దేవులపల్లి రమేశ్ కు సాహిత్య శిల్పి బిరుదు ప్రధానం ...



నంగునూరు, ఏప్రిల్ 13(తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రానికి చెందిన దేవులపల్లి రమేశ్ కు సాహిత్య శిల్పి బిరుదు లభించింది. చిక్కడపల్లిలోని హైదరాబాద్ త్యాగరాయ గాన సభలో ఆదివారం రమేశ్ కు ఈ బిరుదును ప్రధానం చేశారు. రామదాసు సాహితీ కళాసేవా సంస్థ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా సాహిత్య సేవలను అందిస్తున్నందుకు రమేశ్ ఈ బిరుదును అందుకున్నారు. వార్షికోత్సవంలో విశిష్ట అతిథిగా పాల్గొన్న ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ తేజావత్ రామదాసు, ముఖ్య అతిథులు డాక్టర్ రాజగోపాల్, డాక్టర్ రాధా కుసుమ, రామకోటేశ్వరరావు ఈ బిరుదును ప్రధానం చేశారు. ఈ సందర్భంగా దేవులపల్లి రమేశ్ మాట్లాడుతూ తన సాహిత్య సేవలను గుర్తించి సాహిత్య శిల్పి బిరుదు ఇచ్చినందుకు సంతోషంగా ఉందన్నారు. తెలుగు భాషను కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కవులు రామకృష్ణ, చంద్రమౌళి, రవీంద్రబాబు, మేటూరి నారాయణరావు, భీమ శ్రీనివాసరావు, కళాకారులు పాల్గొన్నారు.

## గజ్వేల్ లో ఘనంగా హనుమాన్ శోభాయాత్ర



గజ్వేల్ టౌన్, ఏప్రిల్ 13,(తెలంగాణ పత్రిక): గజ్వేల్ పట్టణ కేంద్రంలో హనుమాన్ జయంతి సందర్భంగా గజ్వేల్ పట్టణంలోని శ్రీ సీతారామ ఉమామహేశ్వర దేవాలయం వద్ద రాజు చీరాల రాసిన హనుమాన్ జయంతి వీర హనుమాన్ విజయ యాత్ర సాంగ్ సిడిని బిఆర్ఎస్ గజ్వేల్ ఇంచార్జి వంటేరు ప్రతాప రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్సీ సంతోష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరికీ ముందుగా హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలుపుతూ ఈ అవకాశం కల్పించిన వారికి ధన్యవాదాలన్నారు. గజ్వేల్ బజరంగ్ దళ్, విశ్వ హిందూ పరిషత్, హైందవ సోదరుల ఆధ్వర్యంలో రామాలయం నుండి ప్రారంభమైన హనుమాన్ విజయ శోభాయాత్ర పుర వీధులు గుండా, సంతోషిమాత ఆలయం వరకు నిర్వహించారు. శోభా యాత్రలో పలువురు మజ్జిగ, మంచి నీరు, పులిహోర పంపిణీ చేశారు. ఈ హనుమన్ విజయ శోభాయాత్ర కార్యక్రమంలో అధిక సంఖ్యలో హైందవ సోదరులు, మహిళా భక్తులు, యువకులు, చిన్నారులు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు. వీర హనుమాన్ విజయ శోభాయాత్ర కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేశారు.

## పూర్వం విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 13.(తెలంగాణ పత్రిక)మండల కేంద్రమైన హత్నూర లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం పూర్వ విద్యార్థుల ఆత్మీయసమ్మేళనం2009-2011 నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ చిన్ననాటి స్నేహితులను కలిసి నందుకుసంతోషంగా ఉందన్నారు చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తుతెచ్చుకున్నారు ఒకరినొకరు ప్రేమ అభిమానాంతో పలకరించుకున్నారు. అనంతరం ప్రిన్సిపాల్ లను శాలువాతో సన్మానించారు. కళాశాల మొదటి బ్యాచ్ ప్రిన్సిపాల్ రసూల్ ప్రస్తుత ప్రిన్సిపాల్ అశోక్ లెక్చరర్స్ బృందం గోవర్ధన్ రవి రాజు శ్రీహరి నాగరాజు జ్యోతి విద్యార్థులందరూ అనిల్ శ్రీనివాస్కృష్ణ బిక్షపతిచంద్రశేఖర్ శ్రీశైలం శ్రీనివాస్ రాందాస్ నరేందర్ అనూష మీనారెడ్డి మౌనిక రెడ్డి సంతోష భాగ్యలక్ష్మి మీనా కుమారి సంతోష్ లక్ష్మి శ్వేత సంతోష స్వప్న జ్యోతి పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొనడం జరిగింది.

## 7వ సీనియర్ రాష్ట్ర స్థాయి రబ్బీ టీం క్రీడాకారులు-జింఖానా గ్రౌండ్ లో పాల్గొంటారు

పాలకుర్తి ఏప్రిల్ 13(తెలంగాణ పత్రిక):ఆదివారంరోజున సికింద్రాబాద్ లోని జింకానా గ్రౌండ్లో జరిగే 7వ రాష్ట్ర స్థాయి రబ్బీ ఛాంపియన్ షిప్ లో పాల్గొంటున్న జనగామ జిల్లా రబ్బీ జట్టు సీనియర్ పురుషుల విభాగం లో బాలబోయిన సందీప్, చిట్యాల రఘు, కొంతం కుమార్, గుగులోత్ తరుణ్, అలవుల మహేష్, బంటు చరణ్, బానోతు వినోద్, అభినేష్, రోహిత్, ఉమేష్, ఆదిత్య, ఓంకార్ మస్తాన్.ఈ క్రీడాకారులు జనగామ జట్టు తరుపున రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటున్నారు.



# రాజ్యాంగాన్ని కాపాడుకునే బాధ్యత కాంగ్రెస్ దే

### 13వ రోజు దిగ్విజయంగా సాగిన రాజ్యాంగా పరిరక్షణ యాత్ర

### చిన్నకోడూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్

చిన్న కోడూర్, ఏప్రిల్, 13,( తెలంగాణ పత్రిక):తమ అధికారా దాహంతో తమ పార్టీకి అనుకూలంగా రాజ్యాంగాన్ని మార్చాలనే కుట్ర చేస్తున్న బీజేపీ పార్టీని గ్రామ స్థాయిలోనే బొందపెట్టాలని పిలుపునిచ్చిన ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున కార్గే,పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,నియోజకవర్గం ఇంచార్జ్ పూజల హరికృష్ణ ఆదేశాల మేరకు జై భీమ్ జై బాపు జై సంవిధాన్ అనే నినాదంతో ప్రారంభమైన రాజ్యాంగ పరిరక్షణ యాత్ర చిన్నకోడూర్ కాంగ్రెస్ పార్టీ మండలఅధ్యక్షుడు మీసం మహేందర్ యాదవ్ ఆధ్వర్యంలో చిన్నకోడూర్ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఈ రోజు తో 13వ రోజు కు చేరుకున్న పాదయాత్ర మైలారం కమ్మర్లపల్లి ఎల్లయ్యపల్లి చేలకలపల్లి అల్లిపూర్ కిష్టాపూర్ గ్రామాలలో పాదయాత్ర దిగ్విజయంగా ముగిసింది గత 13 రోజులుగా చిన్నకోడూరు కోఆర్డినేటర్లుగా వచ్చినటువంటి కాంగ్రెస్ సీనియర్ నాయకులు సాకి ఆనంద్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ షాబుద్దీన్ మరియు ప్రతిరోజు పొద్దున్నుంచి సాయంత్రం వరకు ప్రతి గ్రామానికి, ప్రతి గల్లికి నా వెంట నడిచిన కాంగ్రెస్ సైనికులు వివిధ కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు వికలాంగుల విభాగం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సింగరాల రాజు, మండల పార్టీ ఉపాధ్యక్షులు సందబోయిన పరశురాం, సెక్రటరీ కోరిమిరాజు,ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్, మండల కన్వీనర్ కొమ్ము ప్రశాంత్, కిసాన్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాకాల భూపతిరెడ్డి, ఫిషర్మెన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకట్, మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి మహమ్మద్ యూసఫ్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఉడుత ప్రశాంత్, యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు ఉడుత జయంత్, యూత్ కాంగ్రెస్ మండల మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తిని గణేష్, వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు కాల్వ జగన్,నక్కరాజు, తాళ్లపల్లి



రాజు, మీసం రాజు, గోట్టపర్తి చందు, కొమ్ము ఎల్లయ్య, మెట్ల అజయ్, బర్ల స్వామి, మేడిపల్లి శ్రీకాంత్, చర్లంక రెడ్డి పల్లి వెంకయ్య, కొండి దామోదర్ రెడ్డి, బోల్ల బోయిన నాగరాజ్, కల్లూరి నర్సయ్య, ఏగుర్ల రాములు, మాసం శేషు, పట్నం కనకయ్య,గౌడుగు శేఖర్, నాయకులు నముండ్ల వినోద్,మీసం రాకేష్, ఉడుత వేణు, ఉడుత నాగరాజు,, ఉదుత అరుణ్,అనుపటి విజయ్ కుమార్, ప్రభాకర్ గౌడ్, కనకయ్య, దేవరాయ శేఖర్, దొంతర బోయిన సంపత్, మల్క మహేందర్ రెడ్డి, ఎడ్ల రాజ వర్ధన్ రెడ్డి, చింతల దత్తు, దూది ఎల్లారెడ్డి,బాలెపు రాజిరెడ్డి, మహంకాళి యాదగిరి, జక్కుల నాగరాజు,ఇరుమల్ల ముత్యం, శానకొండ రాజు, ధ్యాగల భూమయ్య, కొర్రి శంకర్, లింగంపల్లి మహేందర్, కప్పర బాపు రెడ్డి,కోలన్ గణేష్, పలమూరు రామచంద్రం, నలువాల తిరుపతి, మేడిపల్లి అనిల్ మందల తిరుపతిరెడ్డి, సలీం, లెంకల భాస్కర్, గోర్రవెల్లి మహేష్,బాబు మియా, బాలెపు రాజిరెడ్డి, కొమ్ము రాజు, నర్సింలు, కనకరాజ్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పెద్ద ఎత్తునపాల్గొన్నారు.

# ఘనంగా గంగమ్మ తల్లి విగ్రహ పతిష్ట

### -వేడుకలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

డోర్నకల్ ఏప్రిల్ 13(తెలంగాణ పత్రిక): మరిపెడ మండలం రాంపురం గ్రామ పాలేరు వాగు ఒడ్డున నూతనంగా నిర్మించిన ఆలయంలో యాదవుల ఆరాధ్య దేవత శ్రీ గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు.అమ్మవారి విగ్రహ పతిష్ట శుక్ర, శని, ఆదివారంతో వేదపండితులు బ్రహ్మశ్రీ అప్పె రవి శంకర్ శర్మ మంత్రోచ్చారణల మధ్య జరిగింది. పూర్ణాహుతి, కుంభాభిషేకం, పంచ దర్శనం, అర్చన, అష్టోత్తర పూజ, నీరాజనం, మంత్రపుష్పం, గ్రామస్య వేద ఆశీర్వచనం, తీర్థ ప్రసాద వితరణ అనంతరం వేద స్వస్తి, నాడిసందానం, ఆవాహిత అంగహోమం, కళాహోమం, కళాకర్షణ న్యాసం, ప్రాణ ప్రతిష్ట, అష్టోత్తరక ద్రవ్య విశేష హోమం నిర్వహించారు.మధ్యాహ్నం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు పెద్ద ఎత్తున మహాఅన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకలకు డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్, జిల్లా గ్రంథాలయ మాజీ



చైర్మన్ గుడిపూడి నవీన్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. గంగమ్మ ఆలయ నిర్మాణంకోసం గ్రామస్తులు, దాతలు తమవంతు సాయం అందించినందుకు ఆలయ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కొమ్ము నరేష్, గాదె అశోక్ రెడ్డి, రామదుగు అచ్చురావు, గుగులోతు వెంకన్న, గుగులోతు రాంబాబు, తేజావత్ రవీందర్, ముఖేష్, రాంపెల్లి రవి, పరశురాములు, పెద్ద గొల్ల అవిలయ్య, సారగొల్ల కోడి శ్రీను, కొమ్ము చంద్రుశేఖర్, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ యాదవ కుల పెద్దలు పాల్గొన్నారు.

# సచివాలయం ఎదుట ఐలమ్మ విగ్రహం ఏర్పాటు చేయాలి

### - త్వరలోనే పాలకుర్తి వేదికగా పాదయాత్ర ప్రారంభిస్తాం-

### టీ టీ ఐ ఎఫ్ ప్రధాన కార్యదర్శి చిట్యాల మంజుల



పాలకుర్తి, ఏప్రిల్ 13(తెలంగాణ పత్రిక):రాష్ట్ర సచివాలయం ఎదుట వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటు చేయాలని తెలంగాణ తల్లి ఐలమ్మ పౌండేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్యాల మంజుల కోరారు. ఆదివారం మండల కేంద్రంలో తెలంగాణ తల్లి ఐలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఐలమ్మ వారసుల తో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మంజుల మాట్లాడుతూ....రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని, చాకలి ఐలమ్మ పేరిట మహిళా విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం అని తెలిపారు. ఐలమ్మ వారసులు కడు దయనీయ స్థితిలో ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్నారని, వారి సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. జనగామ జిల్లాకు అయిలమ్మ పేరు పెట్టాలని, పాలకుర్తి మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ స్మారక పార్కు నిమిత్తం ఐదు ఎకరాల భూమిని కేటాయించాలని కోరారు. ఐలమ్మ కుటుంబ సభ్యులను ఆర్థికంగా ఆదుకోవాలని, ఆ కుటుంబంలోని విద్యావంతులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని, రాజీవ్ యువ వికాసం పథకం కింద బ్యాంకులతో సంబంధం లేకుండా 100 శాతం సబ్సిడీతో రుణాలు అందించాలని కోరారు. ఐలమ్మ రక్త సంబంధీకులకు, నిజమైన వారసులకు మహిళా కమిషన్ సభ్యులుగా అవకాశం కల్పించాలని కోరారు. త్వరలోనే డిమాండ్లపై ఐలమ్మ వారసుడు చిట్యాల జంపయ్య



నేతృత్వంలో పాలకుర్తి కేంద్రంగా రాష్ట్రవ్యాప్త పాదయాత్ర నిర్వహిస్తామని, త్వరలోనే తేదీలు ప్రకటిస్తామని తెలిపారు.కార్యక్రమంలో చాకలి ఐలమ్మ కుటుంబ సభ్యులు చిట్యాల యాకయ్య, రమేష్, సంపత్ ( పిచ్చయ్య), రాజశేఖర్, పంతంగి రాజు, చిట్యాల మంజుల, లింగమ్మ, గట్టమ్మ, వెంకటమ్మ, భారతమ్మ, పుష్పలీల, పద్మ, మంగేశ్వరి, సమ్మక్క, నరసమ్మ, సంధ్యారాణి, భవాని, భాగ్యలక్ష్మి, సువర్ణ, జయమ్మ, ఐలమ్మకు సపర్యలు చేసిన అండాలు కూతురు అంజమ్మ, రఘు, లవ ణ్, శ్రావణ్ ఉన్నారు.

# ప్రతి ఎకరాకు నీరు ఇవ్వాల్సిందే..



జిల్లా సచివాలయం: ఆయకట్టు కింద ఉన్న ప్రతి ఎకరాకు నీరు ఇవ్వాలి. ప్రతి ఇంజినీరు క్షేత్ర స్థాయిలో తిరగాలి. సరఫరా వ్యవహారంలో అన్నదాతలను నష్టపరచాలని చూస్తే ఉపేక్షించే ప్రసక్తే ఉండదు'..అని రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ స్పష్టం చేశారు. అనంత కలెక్టరేట్లో కలెక్టర్ వినోద్కుమార్ అధ్యక్షతన జిల్లా సాగునీటి సలహా మండలి(ఐఏబీ) సమావేశం జరిగింది. తొలుత హెచ్చెల్సీ ఎస్ఈ రాజశేఖర్ నీటి వాటా, ఏయే కాలువకు ఎన్ని టీఎంసీలు కేటాయించారన్న దానిపై వివరించారు. తర్వాత మంత్రి కేశవ్ మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వంలో నీటి ప్రాజెక్టుల నిర్వహణ, మరమ్మతులకు పైసా ఇవ్వలేదు. గత ప్రభుత్వ తప్పిదాలను తప్పు పట్టే మనస్తత్వం కాదు మాది. కొత్త ప్రాజెక్టుల నిర్మాణం దేవుడెరుగు.. ఉన్న ప్రాజెక్టుల నిర్వహణ, మరమ్మతుల కోసం నిధులు సమకూరుస్తామని మంత్రి అన్నారు. ప్రణాళిక ప్రకారం సరఫరా ప్రక్రియ కొనసాగిస్తే చివరి భూములకు నీరు ఇవ్వవచ్చు. రానున్న మూడు మాసాలు అధికారులు కష్టపడాలి. ఇంజినీర్లు అందరూ కలిసి వాట్సప్ గ్రూపు ఏర్పాటు చేసుకుని నీటి నిర్వహణను పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. హెచ్చెల్సీ నీటి నిర్వహణపై దృష్టి సారించి పని చేయాలని మంత్రి కేశవ్ అన్నారు. హంద్రీనీవా, ఇతరాత్ర ప్రాజెక్టులపై లోతుగా చర్చించేందుకు ఈనెల 22, 23న రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు వస్తున్నారు. 22న అనంతలోనే ఉంటారు. అవసరమైతే 23న మరొకసారి చర్చిద్దామన్నారు. రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో నీటి ప్రాధాన్యం బాగా తెలుసు. తన నియోజకవర్గ పరిధిలో పీఏబీఆర్ కుడి కాలువ ఉంది. నీరు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. అన్నదాతలకు అండగా ఉండటానికి అందరూ కృషి చేయాలి. కేంద్ర పథకాల కోసం నిధులు తేవడానికి తాను బాధ్యత తీసుకుంటానన్నారు. జడ్పీ ఛైర్పర్సన్ గిరిజమ్మ, ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, ఎమ్మెల్యేలు కాలవ శ్రీనివాసులు, అమిలినేని సురేంద్రబాబు, గుమ్మనూరు జయరాం, బండారు శ్రావణిశ్రీ, అస్మిత్రెడ్డి, దగ్గుపాటి ప్రసాద్, ఎస్పీ జగదీశ్, డీఆర్ఓ రామకృష్ణారెడ్డి, జలవనరుల శాఖ సీఈ నాగరాజు, ఎస్ఈలు రాజశేఖర్, దేసేనాయక్, విశ్వనాథ్రెడ్డి, ఆర్డీఓలు రాణి సుస్మిత, వసంతబాబు, శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు. శ్రీసత్యసాయి జిల్లా నుంచి మంత్రి సత్యకుమార్ యాదవ్ మినహా తక్కినవారు హాజరు కాలేదు. ఆహ్వానం పంపలేదన్న చర్చ సాగుతోంది. పొరుగున ఉన్న ఆలూరు, పులివెందుల ఎమ్మెల్యేలు, కడప ఎంపీ సైతం గైర్హాజరయ్యారు. ఎన్ని జలాలు వస్తాయి. ఏయే ప్రాంతాలు, జలాశయాలకు ఎన్ని కేటాయించాలి.. వంటి అంశాల ప్రస్తావనే లేదు.

## ఉస్మానియా అరుణతార కామ్రేడ్ జార్జిరెడ్డి గజ్వేల్ లో జార్జిరెడ్డి 53వ వర్ధంతి సభ



ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 13, (తెలంగాణ పత్రిక):ఉస్మానియా అరుణతార కామ్రేడ్ జార్జిరెడ్డి అని పీడీఎస్యు రాష్ట్ర అధ్యక్షుడు ఎస్వి శ్రీకాంత్ అన్నారు. జార్జి రెడ్డి వర్ధంతి వారోత్సవాలలో భాగంగా ఆదివారం గజ్వేల్ బాలుర వసతి గృహంలో వర్ధంతి సభను నిర్వహించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీకాంత్ మాట్లాడుతూ 1970వ సంవత్సరంలో ఉస్మానియా యూనివర్సిటీలో కొనసాగిన ఆధిపత్య భావజాలానికి వ్యతిరేకంగా అట్టడుగు వర్గాల విద్యార్థుల హక్కుల కొరకు జార్జి ఉద్యమించాడని తెలిపారు. క్యాంపస్ విద్యార్థులపై కొనసాగిన ర్యాగింగ్, అఘాయిత్యాలకు వ్యతిరేకంగా బలమైన విద్యార్థి ఉద్యమాలు నిర్వహించి ఉస్మానియా యూనివర్సిటీలో ప్రజాస్వామిక వాతావరణం నెలకొల్పి క్యాంపస్ విద్యార్థి సంఘ ఎన్నికల్లో బిగిపిడికిలి జెండాను ఎగురవేశాడని కొనియాడారు. జార్జిరెడ్డి సమానత్వ సమాజాన్ని కోరుకున్నాడని అందుకు దోపిడీ సమాజాన్ని కూల్చాలనుకున్నాడని దానికి కమ్యూనిజమే సరైన మార్గమని నమ్మి చివరి వరకు ఆ సిద్ధాంత వెలుగులోనే కొనసాగాడని అన్నారు. జార్జి ఎదుగుదలను జీర్ణించుకోలేని మతోన్మాద శక్తులు కిరాయి గుండాలతో హత్య చేయించారని ఆవేదన వ్యక్తం చేశారు. నేడు జార్జి స్ఫూర్తితో పీడీఎస్యు దేశవ్యాప్తంగా విస్తరిస్తున్నదని, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం సమరశీల పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు. జార్జి వర్ధంతి వారోత్సవాలను ఈనెల 10 నుండి 15 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్యు పూర్వ విద్యార్థి నాయకుడు కోట మహేందర్, సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి గ్యార గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నార్సింగి ఏప్రిల్ 13 తెలంగాణ పత్రిక మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రం లోని మహర్షి దయానంద గురుకుల పాఠశాల 2000-2001 సంవత్సరం పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం వనం రిసార్ట్స్లో నిర్వహించగా కార్యక్రమానికి మహర్షి దయానంద గురుకుల వ్యవస్థాపకుడు పండిత్ జీ శ్రీ కేశవ నారాయణ, కరస్పాండెంట్ జయశ్రీ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఆత్మీయంగా పలకరించి వారిని శాలువ లు మెమెంటో లతో సన్మానించారు. ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ దాదాపు 25సం తర్వాత ఇలా అందరినీ కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని, అందరూ జీవితంలో మంచి స్థాయిలో ఉన్నందుకు ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు సత్యనారాయణ, ఉపాధ్యాయులు వేణుగోపాల్, రాజారామ్, నరేందర్ చుంచు శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసిన మాజీ ఎమ్మెల్యే గండ్ర



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 13 (తెలంగాణ పత్రిక): ఏప్రిల్ 27న జరగనున్న బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ భారీ బహిరంగ సభకు జనసేకరణ కార్యక్రమం టేకుమట్ల శాయంపేట మండల ముఖ్య నాయకులతో సమావేశం అయిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి . అనంతరం శాయంపేట మండలం,పెద్దకొడేపాక గ్రామ బిఆర్ఎస్ పార్టీ నూతనంగా ఎన్నికైన గ్రామ కమిటీ సభ్యులను అభినందించి, గ్రామంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ఎండగట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ముంబయి పోలీసుల పేరుతో వైద్యుడికి బెదిరింపు

ధర్మవరం:ముంబయి పోలీసుల పేరుతో ధర్మవరం పట్టణానికి చెందిన వైద్యుడు సూర్యనారాయణరెడ్డిని వాట్సప్ వీడియో కాల్ ద్వారా బెదిరించి రూ. 33 లక్షలు ఖాతాలో జమ చేయించుకున్న ఐదుగురు సైబర్ నేరగాళ్లను ధర్మవరం 1వ పట్టణ పోలీసులు గురువారం అరెస్టు చేశారు. 1వ పట్టణ పోలీసుస్టేషన్లో నిర్వహించిన మీడియా సమావేశంలో నిందితుల అరెస్టు వివరాలను ఎస్పీ వి.రత్న వెల్లడించారు. గతనెల 18వ తేదీన వైద్యుడు సూర్యనారాయణరెడ్డికి ముంబయి పోలీసునంటూ ఒకవ్యక్తి వాట్సప్ వీడియోకాల్ చేశాడు. నరేష్ గోయల్ అనేవ్యక్తి కెనరాబ్యాంకు ద్వారా రూ. 500 కోట్లు అప్పుగా తీసుకున్నాడని, డబ్బులు సంస్థకు వాడకుండా వివిధ ఖాతాల్లో జమ చేశాడని.. అందులో మీ ఖాతా కూడా ఉందని చెప్పాడు. రూ. 20 లక్షలు కమీషన్ తీసుకున్నారంటూ వాట్సప్ వీడియోకాల్లో వైద్యుడిని బెదిరించాడు. రూ. 33 లక్షలు బ్యాంకు ఖాతాలో జమ చేయాలని, లేదంటే అరెస్టు చేసి ముంబయికి తీసుకువెళతామని హెచ్చరించాడు. దీంతో ఆందోళనకు గురైన వైద్యుడు రూ. 20 లక్షలు ఒకసారి, రూ. 13 లక్షలు మరోసారి మొత్తం రూ. 33 లక్షలు సైబర్ నేరగాళ్లు ఇచ్చిన బ్యాంకు ఖాతాకు జమ చేశారు. హైదరాబాద్కు చెందిన మంగమద్దెల ఎంటర్ప్రైజెస్ ప్రైవేటు లిమిటెడ్ పేరుతో ఉన్న ఖాతాలో నిధులు జమయ్యాయి.

# ఏజెన్సీ వైద్య సేవల పై జిల్లా యంత్రాంగం స్పెషల్ ఫోకస్...

**- తీరిన వైద్యుల కొరత, మారుమూల ప్రాంతాలకు విస్తరించిన స్పెషాలిటీ వైద్యసేవలు- పెరిగిన ప్రసవాలు మరియు ఇతర స్పెషాలిటీ సేవలు తీరిన డయాలసిస్ రోగుల పాట్లు...-మందులు మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి - వైద్య విధాన పరిషత్ ఆసుపత్రిలో మెరుగైన సేవలు... - అధికారుల చొరవ పై హర్షం వ్యక్తం చేస్తున్న జిల్లా ప్రజలు.. వేసవి దృష్ట్యా రోగులకు ప్రత్యేక వసతులు... - డి సి హెచ్ ఎస్, సూపెరింటెండెంట్ మరియు ఆస్పత్రి సిబ్బందిని అభినందించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**



భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 13 ఏప్రిల్( తెలంగాణ పత్రిక) భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మరియు అధికారుల సమన్వయంతో వైద్య ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపి మెరుగైన ఫలితాలు సాధిస్తున్నారు. ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులను అప్రమత్తం చేస్తూ సూచనలు ఇస్తూ ప్రోత్సహిస్తూ జిల్లాలోని గిరిజన మరియు పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో కీలకపాత్ర పోషిస్తున్నారు. జిల్లాలో గత సంవత్సరంలో ముఖ్య మంత్రి మరియు మంత్రులు ఆదేశాలు మేరకు వైద్యం పై శ్రద్ధ పెట్టి అధికారులు కొత్త మెరుగులు దిద్దుతున్నారు. వివరలోకి వెళ్తే...

తీరిన స్పెషలిస్ట్ వైద్యుల కొరత :- ప్రసూతి వైద్యులు మరియు స్పెషాలిటీ వైద్యుల కొరత వేధిస్తున్న తరుణంలో అదనపు ప్రోత్సాహాలు ప్రకటించి నియమాకాలు చేపట్టారు తద్వారా మారుమూల ప్రాంతాలైన ఇల్లందు, అశ్వారావుపేట, మణుగూరు, చర్ల మరియు భద్రాచలం వంటి ఆసుపత్రులలో వివిధ నిష్ణాతులైన వైద్యులు అందుబాటులోకి వచ్చారు. గతంలో నెలకు కేవలం 150 నుండి 200 ఉన్న ప్రసవాల సంఖ్య నేడు 538 కి చేరినది, ఎక్కడికక్కడ సుఖప్రసవానికి సంబంధించిన ప్రసూతి వైద్యులు, పిల్లల వైద్యులు, మత్తు వైద్యులు, స్కానింగ్ వైద్యులు, ఆపరేషన్ కు సంబంధించిన పరికరాలు మరియు ఇతర వసతులు అన్నీ ఆసుపత్రులలో కల్పించారు.

తీరిన డయాలసిస్ రోగుల పాట్లు :- గతంలో డయాలసిస్ రోగుల వారి వైద్యం కోసం నెలలు కొద్ది వేచి చూడాల్సిన పరిస్థితి ఉండేది. రోగి చనిపోతే తప్ప ఇతరులకు స్లాట్ దొరికే పరిస్థితి ఉండకపోయేది. అలాంటిది నేడు సుమారు 53 మిషన్లతో 248 మంది సేవలు పొందుతూ 170 ఖాళీలు ఉన్నాయి. కొత్తగూడెం, పాల్వంచ, ఇల్లెందు, మణుగూరు, అశ్వారావుపేట, భద్రాచలం మరియు చర్ల వంటి మారుమూల ప్రాంతంలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయడం వలన గిరిజనులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ప్రజా ప్రతినిధుల సహకారం తో అతి స్వల్ప కాలంలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయడం పట్ల కిడ్నీ రోగుల పాట్లు తప్పించినట్లు అయింది. చర్ల లాంటి మారుమూల గిరిజన ప్రాంతంలో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేయడం అనేది గిరిజనులకు వైద్య సేవలు చేరువ చేయడంలో జిల్లా కలెక్టర్ మరియు స్థానిక శాసనసభ్యుల చిత్తశుద్ధికి నిదర్శనం.

ఇల్లందులో మొదలైన ఫిజియోథెరపీ సేవలు :- ఫిజియోథెరపీ చికిత్స కొరకు రోగులు తమ సొంత ఖర్చులతో ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించే వారు, డాక్టర్ ఉన్నప్పటికీ పరికరాలు లేవని డిసిహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు ద్వారా తెలుసుకున్న స్థానిక శాసన సభ్యులు జిల్లా కలెక్టర్ తో మాట్లాడి జిల్లా స్థాయి నిధులు తో రెండున్నర లక్షలతో ఫిజియోథెరపీ పరికరాలు మంజూరు చేయడం జరిగింది. తద్వారా రోజుకు 15 మంది రోగులు ఫిజియోథెరపీ సేవలు పొందుతున్నారు.

విష జ్వరాలు విజృంభిస్తున్న వేళ తీరిన మందుల కొరత :- విష జ్వరాలు జిల్లాలో విపరీతంగా విజృంభిస్తున్న వేళ జిల్లా కలెక్టర్ , జిల్లా మంత్రుల సమన్వయంతో మందులు మరియు రక్త పరీక్షల కొరకు కావలసిన రీ-ఏజెంట్స్ కొరకు సుమారు 90 లక్షల రూపాయలు మంజూరుచేసి మందుల కొరత తీర్చారు. తద్వారా రోగులపై ఆర్థిక భారం పడకుండా చేశారు.

మొదలవ్వనున్న కొత్త ఆసుపత్రుల భవంతులు :- ఇల్లందులో వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి భవనం ఇటీవలే రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన కాగా త్వరలో అశ్వారావుపేట, బూర్గంపహాడ్ మరియు చర్ల ఆసుపత్రుల భవంతుల శంకుస్థాపనలు



జరగనున్నాయి.

వేసవి దృష్ట్యా రోగులకు ప్రత్యేక వసతులు :- జిల్లాలో ఎండలు మండిపోతున్న వేళ రోగులకు ఇబ్బంది కలగకుండా అన్ని ఆసుపత్రిలో త్రాగునీటి కొరకు ఆర్వో వాటర్ ప్లాంట్, కూల్ వాటర్ ఫ్రీజ్ లు, కారిడార్లలో సరిపడా ఫ్యాన్లు, వార్డులలో కూలర్లు మరియు ఆపరేషన్ వార్డులో ఏసీలు ఏర్పాటు చేసి రోగులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రత్యేక ప్రణాళికలతో ఏర్పాటు చేయడం డి సి హెచ్ ఎస్, సూపెరింటెండెంట్ మరియు ఆస్పత్రి సిబ్బందిని అభినందించిన కలెక్టర్ ఎప్పటికప్పుడు సమస్యలను తమ దృష్టికి తీసుకువచ్చి ప్రణాళికా బద్ధంగా సమస్యల పరిష్కారాల కోసం కృషి చేస్తున్న జిల్లా సమన్వయ అధికారి డాక్టర్ జి. రవిబాబు గారు, వివిధ ఆస్పత్రి సూపెరింటెండెంట్ మరియు అంకిత భావంతో మారుమూల ప్రాంతంలో పని చేస్తున్న వైద్య సిబ్బందిని జిల్లా కలెక్టర్ జితేష్ వి, పాటిల్ అభినందించారు. వైద్య సిబ్బంది మరింత బాధ్యతలతో సేవలు కొనసాగించాలని వారు కోరారు.

## గుల్లం శేషగిరీ,కొలిశెట్టి నరేష్ అడవి బిడ్డలకు నిత్యావసర వస్తువులు వితరణ



తల్లాడ ఏప్రిల్ 13 (తెలంగాణ పత్రిక)తల్లాడ మండల పట్టణ నివాసి గుల్లం శేషగిరి రావు వారి కుమారుడూ అయినా కి,,శే,,కాంతరావు గారి జ్ఞాపకార్థం 1,00000 లక్ష రూపాయల వ్యయంతో త్రాగు నీరు చేతి పంపు నిర్మించిన సంగతీ విధితమే.నేడు 5వ వార్షికోత్సవం సందర్భంగా 50 కేజీలు బియ్యం,15 కేజీలు వంట నూనె,బట్టలు,బెల్లం, సున్నుండలు,పల్లీ పట్టీలు, చాక్లెట్స్,బిస్కెట్స్,పేస్టులు, బ్రెస్ లు, చెప్పులు అందించారు..గ్రామీణ ప్రాథమిక వైద్యులు సామాజిక కార్యకర్త ప్రజా శ్రేయోభిలాషి ఎన్కూర్ నివాసి కోలిశెట్టి నరేష్ ,హ్యాండ్ ఆఫ్ ఓప్, వైద్య బృందానికి బోజన ఖర్చుల నిమిత్తం 5,116, శీతల పానీయాలు, మంచినీళ్లు,అందించి ఔదార్యం చాటుకున్నారు..ఈ కార్యక్రమంలో దాతలు గుల్లం శేషగిరి మరియు నరేష్ కొలిశెట్టి మాట్లాడుతు మీ లాంటి సేవకులకు మా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయి, ఈ పేద అడవి కోయ బిడ్డలకు ఒక్క రూపాయి కూడా తీసుకో కుండా ప్రాథమిక వైద్యం, ఔశదములు అందిస్తున్న అంటూ వివరించారు ఈ కార్యక్రంలో డా, శ్రీనివాస్ యన్ జీ ఓ, నాతరి రంజిత్, సీతా, సైదామ్మ, అబ్దుల్ అబీబ్, చెవుల నరేష్, మున్నిస బేగం, డా, కావేటి రాధా కృష్ణ మూర్తి, ఐతా, మల్లా, కోశయ్య, సమ్మక్క, కేసమ్మ, ఉంగి, బీమ్లా, జోగా, తదితరులు పాల్గొన్నారు..

## ప్రజల ప్రాణాలతో చలగాటమాడుతున్న బి టి పి ఎస్ అధికారులు

**- కమిషన్లకు కక్కుర్తి పడి తడిచినా యాష్ ను పరిమితి మించి లారీల్లో లోడింగ్ చేసి అమ్ముకుంటున్న వైనం.- సామాజిక కార్యకర్త లాయర్ కర్నే రవి**




పినపాక,, ఏప్రిల్ 13(తెలంగాణ పత్రిక) మణుగూరు బి టి పి ఎస్ నుండి యాష్ ను కమిషన్లకు కక్కుర్తి పడి అమ్ముకుంటున్న బిటిపిఎస్ అధికారులు. బి టి పి ఎస్ ప్లాంట్ లో యాష్ ను ఎండబెట్టినంక రవాణా సరఫరా చేయాలా కానీ కమిషన్లకు కకృతి పడే బుర్దయాషును సదుర ప్రాంతాలకి రవాణా చేస్తున్నారని మణుగూరుకు ప్రాంతానికి చెందిన సామాజిక కార్యకర్త లాయర్ కర్నే రవి విలేకరులకు తెలియజేశారు. ఈ సందర్భంగా తాను మాట్లాడుతూ ఈ బూడిద యాష్ వల్ల సదురు ప్రాంతాలకు ట్రాన్స్ఫర్ చేయడం వల్ల బూడిద రోడ్లకు ఇరువైపుల పడి ఎండిన తరువాత బైక్ మీద కార్ల మీద పాదాచారుల మీద దుమ్ము లేచి ఇబ్బంది పడుతున్నారు అంతే కాకుండా వాహనాలు పెద్దాలపై పడి అద్దాలు కనపడకుండా యాక్సిడెంట్ అయ్యే ప్రమాదం ఉంది ఈ బూడిద వల్ల అనారోగ్యానికి గురి అవుతారు ఇదంతా కమిషనర్లకు కక్కుర్తి పడి బి టి పి ఎస్ అధికారులు తమ సొంత సౌలభ్యం కొరకు అమ్ముకుంటున్నారు, ఈ యాష్ వల్ల చాలామందికి శ్వాసకోశ వ్యాధులు వచ్చి ఇబ్బందులకు గురవుతున్నారు. వారి గురించి పట్టించుకునే అధికారులు లేరు ఏ పార్టీ అధికారులు కూడా పట్టించుకోని దాకాల లేదని కర్నే రవి మండిపడ్డారు. ఇప్పటికైనా బీటీపీఎస్ అధికారులు పద్ధతి మార్చుకో పోతే త్వరలోనే హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేస్తానని అన్నారు.

## సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి

### .. రైతు సంఘం నాయకులు నల్లమల వెంకటేశ్వరరావు



తెలంగాణ పత్రిక ప్రతినిధి/ ఖమ్మంసేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని సంయుక్త కిసాన్ మోర్చా నాన్ పొలిటికల్ జాతీయ కార్యవర్గ సభ్యులు, రైతు సంఘం నాయకులు నల్లమల్ల వెంకటేశ్వరరావు అన్నారు.ఆదివారం మండలం పరిధిలోని కోనాయిగూడెం గ్రామంలో సేంద్రియ రైతు అయిన బొమ్మిశెట్టి శ్రీనివాసరావు రైతు ఇంటి దగ్గర విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నల్లమల్ల వెంకటేశ్వరరావు, ఆకుల మూర్తి, కుత్తుంబాక మాధవి మాట్లాడుతూ.. బొమ్మిశెట్టి శ్రీనివాసరావు గత 15 సంవత్సరాలుగా సేంద్రియ వ్యవసాయం చేస్తున్నారని..ఎన్నో రాష్ట్రస్థాయి అవార్డులు,బహుమతులు పొందిరన్నారు పూర్తిగా సేంద్రియ పద్ధతిలోనే వ్యవసాయం చేస్తున్నారని, ప్రస్తుతం కల్తీ, పురుగుమందు అవశేషాలు కలిగిన పదార్థాలు తిని క్యాన్సర్ బారిన పడి ఆసుపత్రి పాలవుతున్న తరుణంలో సేంద్రియ పద్ధతిలో వినియోగం అవగాహన కల్పించడం మంచి పరిణామం అన్నారు. సేంద్రియ వ్యవసాయంలో బొమ్మిశెట్టి శ్రీనివాసరావు ఎన్నో సేవలు అందించటం అభినందనీయమని రైతు నాయకులు కొనియాడారు.ప్రస్తుతం సేంద్రియ వ్యవసాయం చేయటం మరియు మార్కెట్ చేయడం ఎంతో కష్టమని కానీ రైతు బొమ్మశెట్టి శ్రీనివాసరావు నిబంధనతో సేంద్రియ వ్యవసాయం చేస్తున్నారని అలాగే వారి కుటుంబ సభ్యులతో కలిసి ఎంతో కష్టపడి వరి,మొక్కజొన్న ,చెరుకు కూరగాయలు, పండ్లు పండిస్తున్నారన్నారు. అలాగే రైతు సంఘం నాయకులు,కొంతమంది వినియోగదారులు స్వయంగా వారి ఒక్క నివాసం గేదెల ఫామ్, బెల్లం తయారీ ,వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించి సంతృప్తినీ వ్యక్తం చేశారు. ఈ మధ్య కాలంలో వారిపై వస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. నిజ నిజాలు తెలుసుకొని సోషల్ మీడియా వాళ్ళ ప్రచారించాలని అన్నారు.ప్రస్తుతం ఈ రోజుల్లో సేంద్రియ ఉత్పత్తుల వినియోగం పెంచే ఇటువంటి రైతులను ప్రోత్సహించడం భావితరాలకు మరియు వ్యవసాయ రంగానికి ఎంతో మేలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భయ్యా సోమన్న రైతు నాయకులు అగ్రి ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ డైరెక్టర్ ,గ్రామ భారతి ఆర్గనైజర్ కుత్తుంబాక మాధవి, సేంద్రియ రైతు కోయచలక రామారావు, ప్రముఖులు ఆకుల మూర్తి,పలువురు వినియోగదారులు,గ్రామ పెద్దలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 27 న ఛలో వరంగల్ కు కొత్తగూడెం నియోజకవర్గం నుండి వేలాది గా తరులుతాం

### కీలారు నాగేశ్వరరావు, వనమా రాఘువ



కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 13 (తెలంగాణ పత్రిక )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.పాల్వంచ : బిఆర్ఎస్ పార్టీ రజితోత్సవ సభ కు ఈ నెల 27 వ తేదీన ఛలో వరంగల్ కు కొత్తగూడెం నియోజకవర్గం నుండి వనమా వెంకటేశ్వరరావు నాయకత్వం లో వెలాదిగా బిఆర్ఎస్ కార్యకర్తలు తరలి వెళ్లానున్నారని బిఆర్ఎస్ నాయకులు కీలారు నాగేశ్వరరావు, వనమా రాఘువ అన్నారు. ఏప్రిల్ 27 నా ఛలో వరంగల్ సభను పురస్కరించుకుని బిఆర్ఎస్ కొత్తగూడెం నియోజకవర్గం ఇంచార్జీ, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు స్వగృహంలో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం నియోజకవర్గం నుండి పాల్గొన్న ముఖ్య కార్యకర్తలను ఉద్దేశించి కీలారు నాగేశ్వరరావు, వనమా రాఘువ ప్రసంగిస్తు, 27 నా ఛలో వరంగల్ సభను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. సభలో పాల్గొనేందుకు తరలి వెళ్లే కార్యకర్తలకు దశదిశ నిర్దేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ యంపిపిలు బాధవత్ శాంతి, మడివా సరస్వతి, భూక్యా సోనా, కొత్తగూడెం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ వేల్పుల దామోదర్, పాల్వంచ పట్టణ అధ్యక్షుడు మంతపూరి రాజు గౌడ్ సోసైటి ఉపాధ్యక్షుడు కాంపెల్లి కనకేష్, బిఆర్ఎస్వి జిల్లా అధ్యక్షులు సంకుబాపన అనుదీప్, లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షుడు కొట్టి వెంకటేశ్వర్లు, పాల్వంచ మండల అధ్యక్షులు పుసల విశ్వనాథం, మల్లేల శ్రీరాం మూర్తి, మాజీ ఆత్మ కమిటీ ఛైర్మన్ బత్తుల వీరయ్య, సూజాత నగర్ మండల కార్యదర్శి లావుడ్య సత్యనారాయణ, ఉర్దూఘర్ మాజీ ఛైర్మన్ అన్వర్ పాషా, మాజీ కౌన్సిలర్లు అంబుల వేణు, రుక్మాందర్ బండారి, వేముల ప్రసాద్, ముత్యాల ప్రవీణ్, నవతన్, పాల్వంచ పట్టణ మహిళా అధ్యక్షురాలు బట్టు మంజుల, సింధు తపస్వి, మూనీలా, తెలంగాణ ఉద్యమకారుడు యండి. హుస్సేన్, యండి. గౌస్, మల్లేల రవిచంద్ర, డీష్ నాయుడు, దాసరి నాగేశ్వరరావు, భూక్యా వీరన్న, ఆనంద్, నారకట్ల శేఖర్, డాబా శంకర్, కరాటే శ్రీను, కుంటటి శివ, కనుకుంట్ల నిర్మాల, బత్తుల శ్రీనివాస్, సయ్యద్ అహ్మద్, ఆర్కే, తెలంగాణ గిరి, గంద్రాతి మోహన్, పట్టా బాబు, రుక్మాందర్, మేకల నాగబాబు, పాండు రంగారావు, వెంకట నారాయణ, చందు, వీర్రాజు, నీకిల్, మాజీ సర్పంచ్ మోతీ, వాసుమల్ల గౌతం, బోందుగుల శ్రీధర్, దూడల కీరణ్, సురేందర్, ఆవునూరి చంద్రయ్య, కొయ్యడ శ్రీను, తమ్మిశెట్టి అశోక్, బోమ్మిడి రమాకాంత్, ఏనుగుల శ్రీను, సంతోష్ రెడ్డి, పెంటర్ రాజేష్, మాజీ యంపిటిసి దాంమ్లా, 1104 కోటి తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచ పెద్దమ్మ తల్లి కమిటీ చైర్మన్ పదవి స్థానిక గిరిజనులతో భర్తీ చెయ్యాలి

### -సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ఏప్రిల్ 13 తెలంగాణ పత్రిక పాల్వంచ మండలం జగన్నాధపురం గ్రామంలో సేవాలాల్ సేన సమావేశం మండల అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నాయక్ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ పాల్గొన్నారు వారు ఏ సమావేశానికి ఉద్దేశించి మాట్లాడుతూ ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా పెద్దమ్మ తల్లి కమిటీ చైర్మన్ పదవిని గిరిజనేతరులకు ప్రభుత్వ అధికారులు కట్టబెడుతున్నారని అన్నారు గిరిజన ప్రజలకు భారత రాజ్యాంగం కల్పించిన హక్కును కూని చేస్తూ గిరిజనులకు దక్కాల్సిన పెద్దమ్మ తల్లి కమిటీ చైర్మన్ పదవి నీ గిరిజనేతరులకు కట్టబెడుతున్నారని మండిపడ్డారు ఏజెన్సీ చట్టాల ప్రకారం ఏజెన్సీ ప్రాంతాలలో చైర్మన్ పదవులు అన్నీ కూడా గిరిజనులతో భర్తీ చేయాలని ఏజెన్సీ చట్టాలలో ఉన్నప్పటికీ వాటిని ఉల్లంఘిస్తూ కొంతమంది అధికారులు డబ్బుకు లాలూచీపడి గిరిజనులకు దక్కాల్సిన పదవులను గిరిజనేతరులకు అమ్ముకుంటున్నారని అన్నారు ఇలా గిరిజన చట్టాల ద్వారా గిరిజనేతరులు లాభం పొందుతూ గిరిజనులకు అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఏజెన్సీ చట్టాల ను పట్టించుకోవాల్సిన అధికారులు ఎవరూ కూడా నోరు మెదపకపోవడం చాలా బాధాకరమైన విషయమని అన్నారు గిరిజనులకు దక్కాల్సిన పదవిని గిరిజనేతురులకు కట్టబెట్టిన అధికారులపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి అందరిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు1/70 యాక్ట్, పీసా చట్టాలను ఐటీడీఏ పీఓ ఏజెన్సీ ప్రాంతాలలో పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు అగ్రవర్ణాలతో కూడిన పెద్దమ్మ తల్లి ఆలయ కమిటీ చైర్మన్ పదవిని రద్దు చేయాలని అన్నారు ఏజెన్సీ ప్రాంతాలలో గిరిజనులకు దక్కాల్సిన పదవులు అన్నీ కూడా ప్రభుత్వానికి విన్నవించారు లేనియెడల సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం అదేవిధంగా ఐటిడిఏ భద్రాచలం పిఒ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికార ప్రతినిధి బానోతు నాగరాజు నాయక్, కిషన్ నాయక్, పవన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు

## పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా డి మహేష్ కుమార్ గెలుపు



పెబ్బేరు వనపర్తి జిల్లా13 ఏప్రిల్( తెలంగాణ పత్రిక)పెబ్బేరు పట్టణ ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడి కోసం ఆదివారం పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఎన్నికలు నిర్వహించగా 496 ఓట్లు పోలింగ్ కాగా డి. మహేష్ కుమార్ 182 ఓట్లతో గెలిచారు. ఈ నెల 3న ఎన్నికల కోసం 8 మంది అభ్యర్థులు నామినేషన్ వేయగా 5వ తేదీన ఇద్దరు అభ్యర్థులు విత్డ్ర చేసుకున్నారు. దీంతో 6 గురి అభ్యర్థుల మధ్య పోటీ వాతావరణం నెలకొంది. ఎవరికి వారు తోచిన విధంగా ప్రచారం చేసి ఓటర్లను ఆకర్షించే ప్రయత్నాలు చేశారు. చివరగా ఆదివారం జిల్లా ఎన్నికల సంఘం నిర్వాహకులు బాదం వెంకటేష్, బుస్స రమేష్, సింగయ్య శెట్టిల ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల్లో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా దేవర శెట్టి మహేష్ ఎన్నికయ్యారు. పెబ్బేరు పోలీసులు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా భద్రతా చర్యలు చేపట్టారు. పోటీదారులైన ఎస్.రమేశ్ కు మార్కు 150 ఓట్లు, బి. రవి కుమార్ కు 89, బి. విజయుడుకు 38, ఆర్. నవీన్ కుమార్ కు 26, ఎన్. రాజశేఖర్కు 4, నోటాకు 1, చెల్లని ఓటు ఒకటి నమోదయ్యాయి. ఈ సందర్భంగా గెలిచిన అభ్యర్థికి ఎన్నికల నిర్వాహకులు నియామకపత్రం అందజేశారు. పట్టణ ఆర్యవైశ్య సభ్యులంతా కలిసి మహేష్ కుమార్, రాధిక దంపతులను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా డి.మహేష్ కుమార్ మాట్లాడుతూ ఓటు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. చిన్న, పెద్ద అనే తేడా లేకుండా అందరనీ కలుపుకొని వాసవి ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో పెబ్బేరు పట్టణ ఆర్యవైశ్యులు, మహిళలు పాల్గొన్నారు.

## రేగళ్ల మాజీ సర్పంచ్ రామకోటి షష్టిపూర్తి మహోత్సవంలో పాల్గొన్న రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 13 (తెలంగాణ పత్రిక) కొత్తగూడెం-లక్ష్మీదేవి పల్లి మండలం ఉమ్మడి రేగళ్ల పంచాయితీ మాజీ సర్పంచ్ బాదావత్ రామకోటి. షష్టిపూర్తి మహోత్సవము ఆయన మనుమడు, మనుమరాళ్లు బాధావత్ రామకృష్ణ కుమారులు, కుమార్తెల వస్త్రాలంకరణ చెవులు కుట్టించు కార్యక్రమము ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, సతీమణి విమలాదేవి, దంపతులు పాల్గొని రామకోటి దంపతులను శాలువా,బొకేలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాంజలి జ్యువెలరీస్ అధినేత ఎన్.పి నాయుడు,కాంగ్రెస్ నాయకులు సందు ప్రభాకర్, భద్రయ్య నాయుడు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.,

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



గజ్వేల్ టౌన్, ఏప్రిల్ 13, (తెలంగాణ పత్రిక): ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన గూడూరు పోచమ్మ కుటుంబాన్ని ఆదివారం గజ్వేల్ నియోజకవర్గంలోని ఆర్అండ్ఆర్ కాలనీ సింగారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాలి రాములు పరామర్శించారు. మృతురాలి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేసి ధైర్యంగా ఉండాలని సూచించారు. కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గూడూరు పోచమ్మ దశదినకర్మను నిర్వహిస్తున్న సందర్భంగా ఆర్అండ్ఆర్ కాలనీ సింగారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అధ్యక్షులు గాలి రాములు ఐదువేయిల రూపాయలు ఆర్థిక సహాయాన్ని కాలనీ వాసులతో కలిసి మృతుల మృతురాలి భర్త పోచయ్య, కుమారుడు ప్రేందాస్, కూతురు రేష్మలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాములు వెంట గూడూరు స్వామి, కనకయ్య, గాలి అశోక్, శ్రీను తదితరులు ఉన్నారు.

## మాజీ సర్పంచ్ బాదవత్.రామ్ కోటి. షష్టిపూర్తి వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రివర్యులు. వనమా వెంకటేశ్వరరావు.



కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 13 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి మండల పరిధిలోని. ఉమ్మడి రేగళ్ల గ్రామ పంచాయితీ నందు. మాజీ సర్పంచ్,బాదావత్ రామకోటి, షష్టిపూర్తి వేడుకలలో మనుమడు, మనుమరాళ్లు బాధావత్ రామకృష్ణ కుమారులు, కుమార్తెల వస్త్రాలంకరణ వేడుకలలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన, టిఆర్ఎస్ పార్టీ కొత్త నియోజకవర్గ ఇంచార్జ్. మాజీ ఎమ్మెల్యే మంత్రి వనమా వెంకటేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 14న ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని జయప్రదం చేయండి



(తెలంగాణ పత్రిక )ఆర్ సి రిపోర్టర్. కొత్త గూడెం. నియోజకవర్గ ఇన్చార్జి. కొప్పుల రమేష్ మహారాజ్. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండల కేంద్రంలోని. శేషగిరి నగర్ గ్రామపంచాయతీలో. భోజనులలో విద్యావంతుడు ప్రముఖ. జర్నలిస్ట్. తెలంగాణ ఆర్సి రిపోర్టర్. బహుజన వాది. మన కొప్పుల రమేష్. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో పోస్ట్ ఆఫీస్ సెంటర్ లో ఏప్రిల్ 14 జరుగు. 134వ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని. అధికంగా బీసీ ఎస్టీ ఎస్టీ మైనార్టీలు ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూ. ప్రజల అధిక జంగలో పాల్గొని. ఈ యొక్క కార్యక్రమమైన విద్యార్థులు చేయాలని కోరుకుంటున్నా. మీ కొప్పుల రమేష్ మహారాజ్.

## అంగన్వాడి కేంద్రంతోనే పిల్లలకు పౌష్టికాహారం

డోర్నకల్ ఏప్రిల్ 13(తెలంగాణ పత్రిక)మరిపెడ మండలం కుడియా తండ గ్రామపంచాయతీ నందు కుడియ తండా అంగన్వాడి కేంద్రంలో పోషక పక్వాడ్ కార్యక్రమం అంగన్వాడీ టీచర్ కుమ్మరి కుంట్ల జ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి హెల్త్ డిపార్ట్మెంట్ సూపర్వైజర్ సుదర్శన్ హాజరై తల్లులు చిన్నారులకు బాలింతలకు పిల్లల ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పోషకాహారం ఉపయోగాలను వివరించారు. తల్లులకు ప్రీస్కూల్ కార్యక్రమాల గురించి ఆహ్వాన కల్పించి ప్రతి ఒక్క పిల్లల తల్లిదండ్రులు ప్రతిరోజు అంగన్వాడీ కేంద్రానికి పంపించాలని అంగన్వాడి కేంద్రంలో ప్రతిరోజు ఇచ్చే పాలు గుడ్లను సక్రమంగా తీసుకోవాలని బాలింతలు, గర్భిణీలకు, సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ డిపార్ట్మెంట్ సూపర్వైజర్ సుదర్శన్, ఏఎన్ఎం మంజువాణి శ్రీలత ,ఆశ వర్కర్ నసీమ, అంగన్వాడి టీచర్ కుమ్మరి కుంట్ల జ్యోతి,బి పద్మ ,జి శ్రీలత, తల్లులు మౌనిక ,శ్రీదేవి గుగులోతు కవిత, సునీత, సుక్కమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బాధితురాలికి సీఎంఆర్ఎఫ్ చెక్కు అందించిన కాంగ్రెస్ నాయకులు

ఊరుకొండ ఏప్రిల్ 13 (తెలంగాణ పత్రిక) కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అండగా ఉండి, ప్రతి పేదవాడికి వైద్యం అందించడానికి ఎంతో కృషి చేస్తుందని కాంగ్రెస్ నాయకులు అన్నారు. నాగర్ కర్నూలు జిల్లా ఊరుకొండ మండలంలో ఆదివారం మండల కేంద్రానికి చెందిన ధార కోటమ్మ కు రూ. 48,000/- సీఎంఆర్ఎఫ్ చెక్కును స్థానిక నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత ప్రతి పేదవాడికి అండగా ఉండి సహాయ సహకారాలు అందిస్తున్న కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరిస్తున్నారని పేర్కొన్నారు. సీఎంఆర్ఎఫ్ చెక్కు రావడానికి కృషి చేసిన ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఎండి. అరిఫ్, కాంగ్రెస్ యువజన విభాగం మండల అధ్యక్షుడు ఆదినారాయణ నాయకులు రాములు, గోపాల్, రమేష్, హరికృష్ణ, శ్రీశైలం, దయాకర్, రాజు, భాస్కర్ తదితరులు ఉన్నారు

# అంబేద్కర్ అంటే సామాజిక, సాంస్కృతిక, ఆత్మగౌరవ, రాజకీయ, ధర్మ యుద్ధం

### -డా. విశారదన్ మహరాజ్ తెలంగాణ గడ్డపై చేస్తున్న లక్ష కి.మీ "మాభూమి రదయాత్ర" ను విజయవంతం చేయండి-బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ జిల్లా నాయకులు సామ్రాట్ సంజీవన్ మహారాజ్

కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 13 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ మరియు ధర్మ సమాజ్ పార్టీ గౌరవ అధినాయకులు డాక్టర్ విశారదన్ మహారాజ్ మహాసంకల్ప "మా భూమి రథయాత్ర" అంబేద్కర్ జయంతి సందర్భంగా తెలంగాణ వ్యాప్తంగా ఆదిలాబాద్ నుండి ప్రారంభం కానుంది. ఈ మహాసంకల్ప రథయాత్ర "లక్ష" కి.మీ " విజయవంతంగా పూర్తిచేసుకుని హైదరాబాద్ కేంద్రంగా ముగియనుంది. తెలంగాణ పోరాట చరిత్ర అంతా దోపిడికి గురవుతూ 10% లేని పాలకవర్గాల చేతిలో 90% ప్రజల అధికారం, సంపద, ఉపాధి అవకాశాలు బందీగా మారాయి. భూమి, సంపద, అధికారం, విద్య పై శూద్రులకు (90% బిసి ఎస్సి ఎస్టి) హక్కు, అవకాశాలు లేకుండా అగ్రవర్ణాలు చేశారన్నారు. సమాజం దుఃఖ సముద్రంలో రాజకీయ బానిసత్వం చేస్తుందని, ఆత్మ జ్ఞానంతో ఈ విషయాన్ని అర్థం చేసుకుని మన మిత్రువు, శత్రువు ఎవరో స్పష్టత అవసరమని, మన కన్నీటికి పరిష్కారం చట్టసభలతో, రాజ్యాంగ అమలుతో మాత్రమే సాధ్యమవుతుందని తెలియజేశారు. హక్కులు అడుక్కుంటే రావని, ఆత్మగౌరవంతో పోరాడి సాధించుకోవాలని తన జీవిత పర్యంతం పోరాడి సాధించిన ఫలాలు నేటి 100 కోట్ల భారతీయ ప్రజలకు సోపానాలన్నారు. మనకోసం మన తరపున పోరాడిన బుద్ధుడు, ఫూలే, అంబేద్కర్, కాన్సిరాం మార్గాన్ని తెలంగాణ వ్యాప్తంగా ప్రచారం చేస్తూ, రాజ్యాధికార సాధనే ధ్యేయంగా సాగుతున్న ఈ మహా సంకల్ప మా భూమి లక్ష కిలోమీటర్ల రథయాత్రను, బాధితులు పాలకులు కావాలనే రాజ్యాంగ లక్ష్యాలని నెరవేర్చలని, మనం బ్రతికుండగా రాజ్యం సాధించుకోవా లని జిల్లా నాయకులు సామ్రాట్ సంజీవన్ మహారాజ్ పిలుపునిచ్చారు. కొత్తగూడెంలో. అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కొత్తగూడెం కేంద్రంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా ఉత్సవాలు నిర్వహిస్తున్న సందర్భంగా ప్రజాస్వామ్యవాదులు, అంబేద్కర్ లిస్టులు, దళిత మేధావులు, కళాకారులు, అభిమానులు, అన్ని వర్గాల ప్రజలు పాల్గొని. విజయవంతం చేయగలరని. మా యొక్క ఆహ్వానం.



# విద్యార్థుల సమస్యలపై ఎస్ఎఫ్ఐ రాజీలేని పోరాటం !

### ఎస్ఎఫ్ఐ హుస్నాబాద్ కార్యదర్శి లక్ష్మణ్ నాయక్



హుస్నాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 13(తెలంగాణ పత్రిక)భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ ఎఫ్ ఐ)తెలంగాణ రాష్ట్ర 5వ మహాసభలు అభ్యుదయ, ప్రజా ఉద్యమాల గుమ్మం ఖమ్మం నగరంలో 2025 ఏప్రిల్ 25,26,27 వరకు నిర్వహిస్తున్నామని తెలంగాణ ఏర్పడిన తర్వాత తొలిసారి రాష్ట్ర మహాసభలకు ఖమ్మం నగరం వేదిక కాబోతుంది అని ఉమ్మడి రాష్ట్రంలో నాటి విద్యార్థి ఉద్యమాలకు, ప్రధానంగా కరెంటు ఉద్యమంలో విద్యార్థులు పాల్గొనేలా చరిత్రాత్మక పాత్ర పోషించేలా ఖమ్మంలో ఉమ్మడి రాష్ట్ర మహాసభలు 2000 సంవత్సరంలో ఖమ్మంలో జరిగాయఅని ఎస్ఎఫ్ఐ హుస్నాబాద్ మండల కార్యదర్శి లక్ష్మణ్ నాయక్ అన్నారు 25 ఏళ్ల తర్వాత మళ్లీ ఖమ్మం నగరంలో భవిష్యత్ విద్యార్థి ఉద్యమాలను నిర్మాణం చేసేందుకు ఇక్కడ మహాసభలు నిర్వహిస్తున్నాము అని వారు తెలియజేశారు . ఈ మహాసభలకు రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాలు, రాష్ట్ర యూనివర్సిటీలు, సెంట్రల్ యూనివర్సిటీలు నుండి 1000 మంది విద్యార్థి, ప్రతినిధులు వివిధ రంగాలకు చెందిన అతిథులు, పలు రాష్ట్రాల నుండి విద్యార్థి ప్రతినిధులు హాజరవుతున్నారు. దేశంలో 50 లక్షల సభ్యత్వంతో, రాష్ట్రంలో 10 లక్షల సభ్యత్వంతో అతి పెద్ద విద్యార్థి సంఘంగాఎస్ఎఫ్ఐ ఉంది. దేశంలో, రాష్ట్రంలో విద్యారంగలో వస్తున్న పాలసీలు, సమస్యలపై నిరంతరం ఉద్యమిస్తోందనిప్రస్తుత కేంద్ర పాలకులు విద్యను అంగడి సరుకుగా మార్చుతున్నారు. అణగారిన, పేద వర్గాల విద్యార్థులకు విద్యను దూరం చేసే విధానాలు అవలంభిస్తున్నారు. విద్యలోకి మతతత్వ విధానాలను తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నారు. నూతన విద్యా విధానం పేరుతో విద్యారంగాన్ని సమూలంగా మార్చి, కార్పొరేటీకరణ, కషాయికరణ, విద్యా కేంద్రీకరణ చేయాలనే విధానాలను అమలు చేస్తున్నారు. సిలబస్ మార్పులు, మూఢనమ్మకాలను చదువులోకి తెస్తున్నారు. విదేశీ యూనివర్సిటీలను ఆహ్వానిస్తూ మన దేశ విద్యారంగాన్ని విదేశీ శక్తులకు మోకాళ్ళడుతున్నారు. ఈ పలసీలకు వ్యతిరేకంగా అనేక మిలిటెంట్ పోరాటాలను ఎస్ఎఫ్ఐ దేశంలో నడిపింది. విద్యాహక్కు చట్టం అమలు, బడ్జెట్లో విద్యకు 10%, జిడిపిలో 6% నిధులు కేటాయించాలని ఛలో ఢిల్లీ కార్యక్రమాలు నడిపిందని తెలిపారు.

# ఉగాది పురస్కారం అందుకున్న ఎజాస్ అహ్మద్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 13 (తెలంగాణ పత్రిక): విద్యారంగంలో అవిరళ కృషి చేస్తున్న చేతిరాత నిపుణుడు, వ్యాఖ్యాత, న్యూస్ రీడర్ ఎజాస్ అహ్మద్ 2025 ఉగాది పురస్కారం అందుకున్నారు. తెలుగు జర్నలిస్టుల సంఘం ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్ లోని విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో శనివారం జరిగిన వేడుకలో సుప్రీం కోర్టు 48వ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ ఈ ఉగాది పురస్కారాన్ని ఎజాస్ అహ్మద్ కు అందించారు. ఈ పురస్కారం ఆయన సతీసమేతంగా స్వీకరించారు. రూ. 5 వేల నగదు రివార్డుతో పాటు రూ. 20 లక్షల ప్రమాద భీమా సదుపాయం, ప్రశంసాపత్రం అందించి ఘనంగా సన్మానించారు. అనంతరం డాక్టర్ జస్టిస్ ఎన్వీ రమణ మాట్లాడుతూ అప్పట్లో తాను పాత్రికేయ రంగంలో పనిచేసిన అనుభవాలు జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు. విలువలతో కూడిన పాత్రికేయులకు సమాజంలో ఎప్పుడు గౌరవం ఉంటుందన్నారు. పాత్రికేయ రంగంపై ఉన్న అపోహలను తొలగించాల్సిన అవసరము ఉందన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలలో విలువలతో కూడిన ఉత్తమ పాత్రికేయులను ఉగాది పురస్కారాలతో సత్కరించిన తెలుగు జర్నలిస్టుల సంఘం భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేడవరపు రంగ నాయకులు, ప్రముఖ నిర్మాత కంచర్ల అచ్యుతరావు, సమాజ సేవకులు ఏఏబీఎస్ టీఏ దర్బార్ జంపని వ్యవస్థాపకుడు అత నిజాం బాబా, ఈదా స్పందన ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఛైర్మన్ శ్యామూల్ రెడ్డి, అఖండ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు విన్నకోట సురేశ్, ఏపీఆర్డీ ఆర్గనైజేషన్ స్టేట్ కోఆర్డినేటర్ శిల్ప ప్రియాంక, జర్నలిస్టుల సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు పాత్రికేయులు పాల్గొన్నారు.

# నాడు ప్రాణవాయుపై న రామయ్య ధ్యాస! ప్రకృతిలో విలీనమైనవనజీవి శ్వాస!



భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్
13 ఏప్రిల్( తెలంగాణ పత్రిక)

***మొక్కల స్నేహితుడు***
***ప్రకృతి ప్రేమికుడు***
***వన సంరక్షకుడు***
***జీవ వాయుదీక్షకుడు***
***వనజీవి రామయ్య***
***నీ శ్వాస, నీ ధ్యాస,***
***నీ ఆశ, నీ ఆశయం,***

నీ సంకల్పం, నీ ఆకలి దప్పికలు, సర్వం వృక్షమయం వృక్షాలతో నీ పయనం, వృక్షాలు ఉన్నంతవరకు నిలిచి ఉంటుంది నీ నామధేయం, కన్నీరు కారుస్తున్నాయి నువ్వు నాటిన మొక్కలు, మా సంరక్షకుడు ఎక్కడ అని, అనంత లోకాలలో చేరిన నీ ఊపిరి, ప్రాణవాయువై నిరంతరం ప్రసరిస్తూనే ఉంటుంది, నిర్జీవమైన నీ శరీరాన్ని నువ్వు నాటిన మొక్కలు వృక్షాలై రాలిన కర్ర పుల్లలే నిన్ను కౌగిలించుకొని కన్నీరు కారుస్తూ తమలో విలీనం చేసుకుంటూ నీ పార్థివ దేహంతో పాటు అవి కూడా కాలి మరణిస్తున్నా కట్టెలు, నీ రుణము తీర్చుకుంటున్నాయి ఎంత అదృష్టవంతుడివి రామయ్య, ఈ మానవజాతికి లేని విశ్వాసం ఆ కట్టెలకు నీపై ఎంత మక్కువ, ఆ కట్టెలు నీ కట్టెను కాలుస్తూ వాటిలో విలీనం చేసుకుంటుంటే, నిరంతరం నిలిచి ఉంటుంది నీ నామధేయం, ప్రకృతి హరితవనంలో అశ్రునయనాలతో తూముల శ్రీనివాస్

## సుజాతనగర్ మండలంలో అన్న ప్రసన్న కార్యక్రమం విచ్చేసిన మీడియా అకాడమీ యూనియన్ జిల్లా అధ్యక్షుడు దాసరి సాంబశివరావు..



కొత్తగూడెం టౌన్ ఏప్రిల్ 13 ( తెలంగాణ పత్రిక) సుజాతనగర్ మండలం గొల్లగూడెం లోఅన్న ప్రసన్న కార్యక్రమానికి విచ్చేసిన. ముఖ్య అతిథి జిల్లా అధ్యక్షుడు దాసరి సాంబశివరావు, ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్ మరియు ఎమ్మార్పీఎస్ జిల్లా ఉప కార్యదర్శి దాసరి శ్రీనివాస్ నల్ల శ్రీను, ఎమ్మెస్ ఎఫ్ అధ్యక్షుడు దాసరి సారథి, పవన్, తదితరులు . పాల్గొన్న రిపోర్టర్. వాళ్ల.తమ్ముడు దుర్గ ప్రసాద్.. కూతులు. అన్న ప్రసన్న కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించి కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.. ఈ ఫంక్షన్ కి విచ్చేసిన రాజకీయ ప్రముఖులకు పెద్దలకు.. వాళ్ళ కుటుంబాన్ని అందర్నీ దీవించండి...

## పర్యావరణ పరిరక్షకుడు వనజీవి రామయ్య -రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 13 (తెలంగాణ పత్రం) కొత్తగూడెం:- పర్యావరణ పరిరక్షణ ధ్యేయంగా సుమారు కోటి మొక్కలు నాటిన వనజీవి రామయ్య,ధన్యజీవి అని అన్నారు, రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, అన్నారు. పర్యావరణం ను కాపాడేందుకు సుమారు కోటి మొక్కలు నాటి పద్మశ్రీ అవార్డు, పొందిన,దరిపల్లి రామయ్య, ఆకస్మిక మృతి పట్ల,కొత్వాల,సంతాపం తెలిపారు. మెడలో వృక్షో రక్షితి రక్షితః అనే ఆకుపచ్చ బోర్డు కట్టుకొని ప్రకృతి పరిరక్షణకై విశేష ప్రచారం గావించిన,రామయ్య,మృతి ప్రకృతి ప్రేమికులకు,ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు తీరని లోటు అన్నారు.,వనజీవి రామయ్య, ఆశయాలను నేటితరం స్ఫూర్తిగా తీసుకోవాలని,కొత్వాల, అన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## పద్మశ్రీ అవార్డ్ గ్రహీత వనజీవి రామయ్య. పార్థివ దేహానికి పూలమాల వేసి. నివాళు లర్పించిన.తెలంగాణ కుమ్మర సంగమం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ,, నిర్భయ ఆర్గనైజేషన్

### ఫౌండర్ ప్రెసిడెంట్,,న్యాయవాది మల్లెల ఉషారాణి



కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 13 (తెలంగాణ పత్రిక ) ఉమ్మడి ఖమ్మం జిల్లా లో, చిన్న కుగ్రమైన రెడ్డిపల్లి కి చెందిన. పర్యావరణ పరిరక్షణకు పచ్చని చెట్ల ప్రాముఖ్యతని గుర్తెరిగి అతని చిన్ననాటి నుండే దాదాపు 60 సం, నుండి మొక్కలు నాటుతూ మొక్కల ప్రాముఖ్యతను వివరిస్తూ ఎందరినో మొక్కలు నాటేటట్లుగా ప్రోత్సహిస్తూ,, ఖమ్మం జిల్లా లో చిన్న కుగ్రామమైన రెడ్డిపల్లి కి చెందిన వనజీవి రామయ్య, భారతదేశం గర్వించే విధంగా పద్మశ్రీ అవార్డును తెచ్చుకున్న ధన్యజీవి వనజీవి రామయ్య, వారు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారు అతనిని ఆదర్శం గా తీసుకుని ప్రతి ఒక్కరూ తమ తమ పుట్టినరోజులు ,,ప్రత్యేక రోజుల సందర్భంగా ఒక మొక్కను నాటి అతని కోరికను, నెరవేర్చాలని కోరారు ఈ కార్యక్రమం టీజెస్ రాష్ట్ర నాయకులు, మల్లెల రామనాథం, కుమ్మర సంఘం రాష్ట్ర నాయకులు కుదురుపాక నరసయ్య , మల్లెల లక్ష్మీపతి ,,అనిత,, రేణిగుంట్ల రవిచంద్ర , ద రిపల్లి కిరణ్ ,,దరిపల్లి నవీన్, తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్రస్థాయి కథల పోటీలో రాజగోపాలపేట విద్యార్థికి బహుమతి...



నంగునూరు ఏప్రిల్ 13(తెలంగాణ పత్రిక):మాచిరాజు బాల సాహిత్య పీఠం నిర్వహించిన కథలు పోటీలో నంగునూరు మండలం రాజగోపాలపేట ఉన్నత పాఠశాల విద్యార్థిని అక్షయ బహుమతి గెలుచుకుంది. మాచిరాజు సీతారామయ్య, రత్నకుమారి స్మారక బడి పిల్లల కథల- 2025 పోటీని రాష్ట్ర స్థాయిలో మాచిరాజు బాల సాహిత్య పీఠం వ్యవస్థాపకుడు మాచిరాజు కామేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పోటీలో మొత్తం 541 మంది విద్యార్థులు పాల్గొన్నారు. నంగునూరు మండలం రాజగోపాలపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెందిన తొమ్మిదవ తరగతి విద్యార్థిని ఎ.అక్షయ పాఠశాల ఉత్సాహంతో రాసిన సీత కోరిక అనే కథకు ప్రోత్సాహక బహుమతి గెలుచుకుంది. రూ. 300 నగదు బహుమతితో పాటు ఈ కథను జాతీయస్థాయి కథల పోటీకి ఎంపిక చేశారు. బహుమతి పొందిన విద్యార్థిని అక్షయను, కథలు రాసే విధంగా అక్షయను ప్రోత్సహించిన తెలుగు ఉపాధ్యాయురాలు లలితను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టి.కనకయ్య, పాఠశాల సిబ్బంది అభినందించారు.

## సర్జన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



మెదక్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 13. తెలంగాణ పత్రిక)సర్జన ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చికిత్స కోసం వచ్చే పేషెంట్లకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశించారు. ఆదివారం హవేలీ ఘన్పూర్ మండల కేంద్రంలోని సర్జన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంబంధిత వైద్యాధి కారులతో కలిసి జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు అందిస్తున్న తీరును కలెక్టర్ ఆరా తీశారు. ఆసుపత్రిలో వైద్య సేవలు మెరుగుపడాలని రోగుల సంఖ్య పెరగాలని అన్నారు. పేషెంట్లతో మాట్లాడి ఏ విధంగా వైద్య సేవలు అందిస్తున్నారు...? అన్ని వసతులు సక్రమంగా ఉన్నాయా? ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ఆరోగ్య కేంద్రం పరిధిలో ప్రసవాల సంఖ్య పెంచేలా ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. మందులు అన్నీ అందుబాటులో ఉండేలాచూసుకోవాలని లేబర్ రూమ్ లో సదుపాయాలు కల్పించాలని అన్నారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చిన పేషెంట్లకు మెరుగైన, నాణ్యమైన వైద్య సదుపాయాలు అందించాలని కలెక్టర్ సూచించారు. తనిఖీలో కలెక్టర్ వెంట ఆరోగ్య కేంద్రం వైద్యులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# పాలకుర్తి సమ్మక్క సారక్కలు ఎలా ఉన్నారు: సీఎం

## -చెల్లి యశస్విని రెడ్డి బాగున్నవా-అక్క ఝాన్సి రెడ్డి బాగున్నవా

## -అడబిడ్డలపై సీఎం రేవంత్ రెడ్డి ఆత్మీయ పలకరింపు

పాలకుర్తి ఏప్రిల్ 13(తెలంగాణ పత్రిక):పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి సానుకూల స్పందన తొర్రురు మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.50 కోట్లు నిధుల కోసం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అభ్యర్థన.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైదరాబాద్‌లోని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి మరియు నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి. ఈ సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గంలోని అభివృద్ధి ప్రాజెక్టులు, ముఖ్యంగా తొర్రురు మున్సిపాలిటీ అభివృద్ధిపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు..తొర్రురు పట్టణంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ నిధుల ద్వారా రూ.50 కోట్ల మేర నిధులు కేటాయించాలన్న అభ్యర్థనను సీఎంకి వినతించారు.పట్టణంలో రోడ్ల విస్తరణ, డ్రైనేజ్ వ్యవస్థ అభివృద్ధి, వీధిదీపాల స్థాపన, పార్కులు, నీటి సరఫరా మరియు ఇతర మౌలిక అవసరాల కోసం ఈ నిధులు అత్యవసరమని వివరించారు.ఈ అభ్యర్థనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహకరించనున్నట్లు హామీ ఇచ్చారు..సీఎంని కలిసిన వారిలో వరంగల్ మాజీ జడ్పీ చైర్మన్ లకవత్ ధన్వంతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు డా, లక్ష్మీనారాయణ తదితరులు, ఉన్నారు.

# నాన్నకు కన్నీళ్లు ఉన్నాయి.....

## ప్రతి కొడుకు తెలియాల్సిన విషయం



ఎం.గోపాలకృష్ణ రిపోర్టర్ పెబ్బేరు,వనపర్తి జిల్లా ప్రతినిధి 13 తెలంగాణ పత్రిక:నాన్న మనకోసం ఏం చేశాడో ఏం కోల్పోయాడో మనకు తెలియదు.. జీవితాంతం పిల్లల కోసం తపిస్తూ వారి అభివృద్ధి కోసం పాటుపడే వ్యక్తి తండ్రి. తన పిల్లల కోసం జీవితంలో ఎన్నో కోల్పోతాడు తండ్రి. నాన్న మన కోసం ఏం చేశాడో మనకు తెలియదు. ఎన్ని కష్టాలు పడ్డాడో తెలియదు..! ఎందుకంటే నాన్న ఎవరికీ చెప్పడు. పిల్లలకి, భార్యకి అసలు చెప్పడు. అమ్మలా ప్రేమను బయటికి చూపించడం నాన్నకు రాదు. నాన్న ఇంటికి ఎప్పుడో వస్తాడు, వెళ్లిపోతాడు. బిజీగా ఉన్న నాన్న రాత్రి పూట ఇంటికి వచ్చి మంచం మీద ఎదుగుతున్న పిల్లల్ని చూస్తుంటాడు.. ఎప్పుడూ పనేనా..? కాస్త ఇంటి దగ్గర ఉండొచ్చుగా. అని చిరాకు పడుతున్న అమ్మ మాటలు వింటుంటాం పిల్లలు కూడా నాన్నను మిస్ అవుతుంటారు నిజానికి నాన్నను నాన్నే మిస్ అవుతుంటాడు. పెళ్లై, పిల్లలు పుట్టగానే నాన్న జీవితం నాన్న చేతుల్లో ఉండదు. మనందరి కోసం నాన్న రాత్రి, పగలు పనిచేయాలి. చదువులు, సమస్యలు, బంధువులు, పండగలు, బర్త్‌డేలు, ఆసుపత్రులు. వీటన్నింటితో నాన్న నలిగిపోతుంటాడు. ఆయనకు ఆరోగ్య సమస్యలు వస్తుంటాయి. వృద్ధాప్యం వల్ల అని పిల్లలు అనుకుంటారు. వృద్ధాప్యం ఇంకా రాలేదు. మీ కోసం అనుక్షణం కరిగిపోతూ కాలిపోతున్న నాన్నకి లోపల ఆరోగ్యం ఎంత దెబ్బ తింటోందో తెలియదు. నాన్న డాక్టర్‌ను కలిసిన విషయం కూడా మనకు తెలియదు. ఎందుకంటే ఆ రిపోర్ట్‌లు తీసుకుని ఇంటికి రాడు. తన పిల్లలు గొప్ప వాళ్లు అవుతారని నాన్నకు విపరీతమైన నమ్మకం. అందుకే అప్పులు చేసి చదివిస్తాడు. ఆఫీసుకు సెలవు పెట్టి, స్కూల్‌లో పిల్లల సీటు కోసం లైన్‌లో నిల్చుంటాడు. మీరు పరీక్ష రాస్తుంటే బయట రోడ్డు పక్కన ఎండలో నిల్చుని ఉంటాడు. పిల్లలు ఏదో సాధించేస్తారని ఆశ. ఆస్తులు అమ్మేసి కూతురి పెళ్లి ఘనంగా చేస్తాడు. ఎక్కడ, ఎన్ని సంతకాలు పెడతాడో మనకు తెలియదు. కొన్ని వందల సార్లు అమ్మ ఏడ్వడం చూశాం కానీ నాన్న ఏడ్వడం ఎప్పుడైనా చూశారా...? నాన్న కూడా ఏడుస్తాడు. కానీ మీ ముందు ఏడ్వడం ఆయనకు ఇష్టం ఉండదు. ఎక్కడో ఒంటరిగా కూర్చుని ఏడుస్తాడు. పిల్లలు పెద్దయి, ఏదో పని చేసుకునే సమయానికి నాన్న అన్నీ అమ్ముకుని, అంతా ఆరిపోయి, అంతంత ఆరోగ్యంతో మిగిలిపోతాడు. అప్పుడే పిల్లలు నాన్నకు ఎదురు చెప్పడం మొదలు పెడతారు. ఇన్నాళ్లూ వీళ్ల కోసం ఇంత చేశానా..? నేను ఎవరి కోసం బతికాను..? అనే ఆలోచనలు నాన్నకు వస్తాయి. నా కోసం నేను ఏదీ దాచుకోలేదే. అనుకుంటాడు, నిజానికి నేను అనే ఆలోచన అప్పటి వరకు నాన్నకు తెలియదు. ఉన్న రెండు ఎకరాలు నాన్న పోగొట్టాడు అనుకుంటాం. ఎందుకంటే అమ్మ అలాగే చెబుతుంది కాబట్టి. ప్రతి కొడుకు ఏదో ఒక సమయంలో నాన్నను ఏడిపిస్తాడు. నాన్న గుండెల పై తంతాడు. అప్పటికి ఏడ్వడానికి నాన్నకు కన్నీళ్లు కూడా మిగలవు. అవి ఎప్పుడో ఆవిరైపోయుంటాయి. కొడుకు ఎంత మంచివాడు. ప్రయోజకుడైతే తండ్రి అంతే ఎక్కువ బాధ్యతగా సమస్యలు ఎదుర్కొంటాడు. అతడికి ఎంత సక్సెస్ వస్తే. అంత ఎక్కువగా తండ్రిని ఏడిపిస్తాడు. పాజిటివ్ గా ఆలోచించండి ఇది నిజం మీకు కొడుకు పుడితే వాడి స్నేహితుల పేర్లు గుర్తుంటాయి. బర్త్‌డే వస్తే, పిల్లల్ని ఆహ్వానిస్తాం. కానీ, మీ నాన్న స్నేహితులు ఎవరో మీకు తెలియదు. అసలు మీ నాన్న పుట్టిన రోజు కూడా మీకు గుర్తుండదు. ఎందుకంటే మీ పిల్లలే మీ భవిష్యత్తని ఫీల్ అవుతారు. నాన్న మీ భవిష్యత్తు కాదు. కానీ నాన్నకు మీరే భవిష్యత్తు. మీ కోసం రిస్క్ తీసుకోలేక, ధైర్యం సరిపోక మీ నాన్న తన కెరీర్‌ను నాశనం చేసుకున్నాడు. మీ మూలంగానే మీ నాన్నలో ఉన్న ఎనర్జీ పోయింది. ఎక్స్‌ట్రార్డినరీ అవ్వాల్సిన ఎంతో మంది నాన్నలు జీవితంలో తమ పిల్లల కోసం ఆర్డినరీగా మిగిలిపోయారు. అమ్మానాన్నలు బ్రతికున్నంత వరకు బాగా చూసుకోండి. ప్రతీ నాన్నకు నా సెల్యూట్.

# అంకుర కేంద్రం.. ఆలోచనలకు కార్యరూపం




శాస్త్ర సాంకేతిక రంగాల్లో ఉన్నత విద్య అభ్యసిస్తున్న.. ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న యువతకు స్వయం ఉపాధి దిశగా బాటలు వేస్తూ.. వారిలోని ప్రతిభను వెలికితీస్తూ పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దటానికి శ్రీపద్మావతి మహిళా వర్సిటీ టెక్నాలజీ బిజినెస్ ఇంక్యుబేషన్ సెంటర్(టీబీఐ) కృషి చేస్తోంది. చదువు పూర్తి చేసినవారే కాదు.. చదువుతున్న వారూ నూతన ఆలోచనలను కేంద్రానికి తెలిపితే.. నైపుణ్యం కలిగిన సిబ్బంది సహకారంతో ప్రజలకు ఉపయోగపడే సరికొత్త ఉత్పత్తులకు కేంద్రం బాటలు వేస్తోంది. నేషనల్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలెప్‌మెంట్ బోర్డు(ఎన్ఎస్‌టీ ఈడీబీ) ఆధ్వర్యంలో ఇది పని చేస్తుండగా.. డీఎస్టీ, స్టార్టప్ ఇండియా ఆర్థిక సాయం అందిస్తున్నాయి. ఎన్ఎస్‌టీఈడీబీ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా 130 అంకుర (ఇంక్యుబేషన్) కేంద్రాలు ఉండగా.. ఇందులో రాష్ట్రంలోని ప్రభుత్వ యూనివర్సిటీల్లో శ్రీ పద్మావతి మహిళా వర్సిటీలో మాత్రమే అంకుర కేంద్రాన్ని నిర్వహిస్తోంది. దేశంలోని అంకుర కేంద్రం కలిగిన ఏకైక మహిళా వర్సిటీగా పద్మావతి మహిళా వర్సిటీ ఖ్యాతి గడించింది. ఇదీ ప్రక్రియ వర్సిటీలో 2017 నవంబరులో అంకుర కేంద్రం ప్రారంభమైంది. రాష్ట్రంలోనే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి ఆసక్తి ఉన్న వారు తమ ఆలోచనలను, ప్రాజెక్టు పూర్తవడానికి కావాల్సిన నగదును వివరిస్తూ తమ ప్రాజెక్టు ప్రపోజల్స్‌ను వర్సిటీ టీబీఐకి దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తులను పరిశీలించిన అధికారులు స్క్రీనింగ్ కమిటీ ద్వారా ప్రాజెక్టులను ఎంపిక చేసి ఎంపికైన ఇంకుబేటీలకు అడ్మిషన్ లెటర్ ఇస్తారు. వారి ప్రాజెక్టు పూర్తవడానికి కావాల్సిన నగదును డీఎస్టీ, డీబీటీ, ఎంఎస్ఎంఈ, స్టార్టప్ ఇండియా, ఫండింగ్ ఏజెన్సీలలో ఏదో ఒక దాని నుంచి నగదును అందచేస్తారు. ఇప్పటి వరకు టీబీఐలో ఆంధ్రప్రదేశ్, బెంగళూరుతోపాటు ఇతర రాష్ట్రాలకు చెందిన 71 మంది ఇంక్యుబేటీలుగా ఉన్నారు. టీబీఐలో శిక్షణ పొందిన వారిలో 60 మందికి పైగా వ్యాపారవేత్తలుగా రాణిస్తున్నారు. ఇక్కడ ఇన్నోవేషన్, సబ్జెక్టు, నెట్‌వర్క్, పేటెంట్ మార్కెటింగ్‌పై నిపుణులతో తర్ఫీదు ఇస్తారు. ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్(ఐవోటీ), లైఫ్ సైన్స్ అంశాలకు ప్రాధాన్యం ఇస్తారు. ఐవోటీ కింద సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ అండ్ కంప్యూటింగ్ డిజిటల్ ఇమేజ్ అండ్ సిగ్నల్ ప్రాసెసింగ్, బిగ్‌డేటా అనలెటిక్స్, హెల్త్‌కేర్ డివైజెస్ అంశాలకు సంబంధించి ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు తమ ఆలోచనలను టీబీఐకి పంపించాలి.

# బఫర్ జోన్లలో యథేచ్ఛగా స్థిరాస్తి వ్యాపారం



తిరుపతి: చెరువులు, కుంటలు, వాగులు, కాల్వలను చెరబడితే ఎంతటి విలయం ముంచుకొస్తుందో ఇటీవల విజయవాడతోపాటు తెలంగాణా లోని పలు పట్టణాల్లో చూశాం.. వీటిని ఆక్రమిస్తే నీరు వెళ్లే దారి లేక రహదారులపైనే నిల్చిపోయాయి. దీన్ని గుణపాఠంగా తీసుకుని రానున్న రోజుల్లో చెరువులు కబ్జా కాకుండా చూడటంతోపాటు వీటికి ఆనుకుని ఉన్న బఫర్ జోన్లలో ఎటువంటి నిర్మాణాలు చేపట్టకుండా నిరోధించాల్సి ఉంది. వీటిని అరికట్టడంలో రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులు విఫలమవుతున్నారు. చెరువులకు రిజిస్ట్రేషన్లు చేస్తున్నా, నకిలీ రైత్వారీ పట్టాలు సృష్టించి వీటిని కొట్టేసేందుకు యత్నిస్తున్నారు. ఇందుకు కొందరు రెవెన్యూ, సబ్‌రిజిస్ట్రార్లు సహకరిస్తున్నారు. వైకాపా ప్రభుత్వ హయాంలో ఇలా చెరువులను పలువురు ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టారు. ఇప్పటికైనా చెరువులను కాపాడటంతోపాటు బఫర్ జోన్‌ను కాపాడుకుంటే రానున్న రోజుల్లో ముంపును నివారించవచ్చు. భవిష్యత్తులో విపత్తులు సంభవిస్తే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోకుండా ఉండేందుకు చెరువులు, కుంటలు, కాల్వలను ఆనుకుని బఫర్ జోన్లను నిర్ణయిస్తారు. 2017లోనే భవన నిర్మాణ అనుమతులకు సంబంధించి జారీ చేసిన ఉత్తర్వుల్లోనే చెరువుల వద్ద ఏ మేరకు బఫర్ జోన్ ఉండాలనే నిబంధనలు విధించింది. అయితే వైకాపా ప్రభుత్వ హయాంలో నిబంధనలు తుంగలో తొక్కి చెరువుల వద్దనే పెద్ద ఎత్తున నిర్మాణాలు చేపట్టారు. తిరుపతిని ఆనుకుని సర్వే నంబరు 261లో మొత్తం 86.20 ఎకరాల విస్తీర్ణంలో వెంకటాపురం చెరువు ఉంది. కొంత భాగం రహదారి నిర్మాణానికి తీసుకున్నారు. తర్వాత సర్వే నంబరుకు మూడు సబ్‌డివిజన్లు ఇచ్చారు. కొందరు అక్రమార్కులు 261/4 అనే కొత్త సర్వే నంబరును తెచ్చి 6.50 ఎకరాల భూమిని 1975లో మాజీ సైనిక ఉద్యోగులకు ఇచ్చినట్లు నకిలీ పత్రాలు సృష్టించారు. 2010లో భూముల రిజిస్ట్రేషన్ కోసం వెళ్లగా అప్పటి రేణిగుంట సబ్‌రిజిస్ట్రార్ దస్త్రాలను పెండింగ్‌లో ఉంచారు. అనంతరం 2022 అక్టోబరులో ఈ భూమికి రిజిస్ట్రేషన్ చేశారు. తిరుపతి సమీపంలోని మంగళం చెరువులో తొమ్మిది ఎకరాలకు కొందరు నకిలీ రైత్వారీ పట్టాలు సృష్టించారు. సర్వే నంబరు 6లో మొత్తం 75.98 ఎకరాల విస్తీర్ణంలో చెరువు ఉంది. కొందరు ఒక పట్టా ఎస్.ఆర్. నంబరు సత్యవేడు పరిధిలోని పొందుపర్చారు. తిరుపతి పక్కనే ఉన్న కరకంబాడి చెరువు సుమారు 128 ఎకరాల విస్తీర్ణంలో ఉంది. ఇప్పుడు చెరువును ఆనుకుని పెద్ద ఎత్తున స్థిరాస్తి వ్యాపారం చేస్తున్నారు. కనీసం బఫర్ జోన్ లేకుండానే నిర్మాణాలు చేపడుతున్నారు. స్థానిక సంస్థ వెలుపల చెరువుకు వంద మీటర్లు బఫర్ జోన్‌గా నిర్ణయించారు. స్థానిక సంస్థలో అయితే 50 మీటర్ల విస్తీర్ణం వరకు బఫర్ జోన్ కింద వదలాలి.

# రుణాల రీ-షెడ్యూల్ పైనే ఆశలు



జిల్లాలో వరదలు, భారీ వర్షాలకు వ్యవసాయ, ఉద్యాన పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. నష్టపరిహారం కోసం ఎదురుచూస్తున్న రైతులు, బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాల రీ-షెడ్యూలు పైనా ఆశలు పెట్టుకున్నారు. సీఎం చంద్రబాబు పంట రుణాలు రీ-షెడ్యూల్ చేస్తామని భరోసా ఇచ్చారు. దీనికి అనుగుణంగా కలెక్టర్ షాన్‌మోహన్ అధ్యక్షతన జిల్లాస్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశాన్ని నిర్వహించి, రుణాల రీ-షెడ్యూల్‌పై చర్చించారు. పంట సాగు చేసి నష్టపోయిన రైతులు, సీసీఆర్‌సీ కార్డులున్న కౌలు రైతులను రీ-షెడ్యూల్ పరిధిలోకి తీసుకురానున్నారు. జిల్లాలోని కిర్లంపూడి, జగ్గంపేట, సామర్లకోట, పెద్దాపురం, పిఠాపురం, గొల్లప్రోలు, యు.కొత్తపల్లి, పెదపూడి, కాజులూరు మండలాల్లో ఖరీఫ్ పంట రుణం పొందిన రైతులకు రీ-షెడ్యూల్ వర్తింప చేయాలని నిర్ణయించారు. ఈ మండలాల్లో 36,981 ఎకరాల్లో వ్యవసాయ, ఉద్యాన పంటలు ధ్వంసమైనట్లు నిర్ధారించారు. ఇదీ లెక్క: ఈ ఖరీఫ్‌లో ఏప్రిల్ నుంచి సెప్టెంబరు వరకు బ్యాంకులు పంట రుణాలు జారీ చేశాయి. 24,791 మంది రైతులు పంటను నష్టపోగా, వీరికి సుమారు రూ.150కోట్ల మేర రుణాల రీ-షెడ్యూల్ అనవరమని ప్రాథమికంగా గుర్తించారు. బ్యాంకుల బ్రాంచీల వారీగా వివరాలను సేకరిస్తున్నారు. రుణం పొంది, పంట నష్టపోయిన వారి జాబితాను రూపొందించనున్నారు. రైతుకు ఎంతో బాసట..: వ్యవసాయ, ఉద్యాన పంటలకు రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ నిర్ణయించిన మేరకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం ఈ ఆర్థిక సంవత్సరంలో రుణాలు మంజూరు చేశారు. వరికి ఎకరానికి రూ.46వేలు, మొక్కజొన్నకు రూ.45వేలు, పత్తికి విత్తనాలతో కలిపి రూ.1.50లక్షల వరకు రుణం ఇస్తారు. ఉద్యాన పంటల్లో అరటి, బొప్పాయికి రూ.లక్ష వరకు రుణం పొందే అవకాశం ఉంది. దీని ప్రకారం రెండు విభాగాలుగా అమలు చేస్తారు. 33 శాతం కన్నా ఎక్కువ, 50 శాతంపైనా నష్టాలకు దీన్ని వేర్వేరుగా వర్తింప చేస్తారు.

# ఇన్‌ఛార్జుల పాలన.. ఎన్నాళ్లీ వేదన




గాంధీనగర్ : దేశస్థాయిలో తనకంటూ ప్రత్యేకత కలిగిన కాకినాడ జేఎన్‌టీయూకేలో ప్రస్తుతం ఇన్‌ఛార్జిల పాలన కొనసాగుతోంది. దీంతో ప్రగతి పడకేసిందన్నది నిష్ఠురసత్యం. గత ప్రభుత్వ హయాంలో తమకు అనుకూలమైన వారిని డైరెక్టర్లుగా నియమించుకోవడంతో పాటు.. ఇష్టానుసారంగా డైరెక్టరేట్‌లను పుట్టించి మరీ నియామకాలు చేశారన్న ఆరోపణలు ఉన్నాయి. అయితే కూటమి ప్రభుత్వం కొలువుదీరాక వీసీతో పాటు, రిజిస్ట్రార్ రాజీనామాలు చేశారు. అధికారికంగా వీసీ నియామకం జరిగే వరకూ ఇన్‌ఛార్జి వీసీగా మురళీకృష్ణను నియమించగా.. ఆయన సైతం ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్‌తో పాటు, డైరెక్టర్లను నియమించుకున్నారు. విచిత్రం ఏమిటంటే ఏ యూనివర్సిటీలోనూ లేని విధంగా ఇక్కడ ఇన్‌ఛార్జి డైరెక్టర్ల నియామకం జరగడం విశేషం. ఈ పరిస్థితితో స్వతంత్ర నిర్ణయాలు తీసుకోలేక యూనివర్సిటీ అభివృద్ధి, ఇతర పనులు నత్తనడకన సాగుతున్నాయి. వైకాపా హయాంలో జేఎన్‌టీయూకే ఉపకులపతిగా ప్రసాదరాజును నియమించగా, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది రోజులకు ఆయన రాజీనామా చేశారు. దీంతో ఇన్‌ఛార్జి వీసీగా గతంలో ఓడిఎల్, ఓల్ ప్రోగ్రాం డైరెక్టర్‌గా పనిచేస్తున్న కెవిఎస్‌జి.మురళీకృష్ణను నియమించారు. అప్పటి రిజిస్ట్రార్‌గా ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలలకు స్వయం ప్రతిపత్తి హోదా అంశంలో ఆరోపణ ఎదుర్కోవాల్సి రావడంతో ఎల్.సుమలత తన పదవికి రాజీనామా చేయడం తెలిసిందే. ఆమె స్థానంలో ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్‌గా ప్రొఫెసర్ రవీంద్రనాథ్‌ను ఇన్‌ఛార్జి వీసీ నియమించారు. అలాగే జేఎన్‌టీయూ యూసీఈకే ప్రిన్సిపల్ కృష్ణప్రసాద్ స్థానంలో ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్‌గా ఎన్.మోహనరావును, ఇన్‌ఛార్జి వైస్ ప్రిన్సిపల్ అకడమిక్‌గా గణితశాస్త్ర ప్రొఫెసర్ దీక్షితులును, గతంలో మహిళా సాధికారత డైరెక్టర్‌గా ఉన్న స్వరూపారాణిని వైస్ ప్రిన్సిపల్ అడ్మిన్‌గా నియమించారు. బి.బాలకృష్ణను అకడమిక్ అండ్ ప్లానింగ్ ఇన్‌ఛార్జి డైరెక్టర్‌గా నియమించగా.. జి.యేసురత్నాన్ని అకడమిక్, ఆడిట్ ఇన్‌ఛార్జి డైరెక్టర్‌గా నియమించారు. ఎ.స్వర్ణకుమారిని ఫారిన్ యూనివర్సిటీ రిలేషన్స్ ఇన్‌ఛార్జి డైరక్టర్‌గా, ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్‌ఛార్జి డైరెక్టర్‌గా కె.రామును నియమించారు. ఇలా చెప్పుకొంటూపోతే జాబితా చాంతాడును మించిపోతోంది. ఇన్‌ఛార్జిల విధివిధానాలపై స్పష్టత లేకపోవడం మరో సమస్యగా తయారైంది. గత ప్రభుత్వ హయాంలో విశ్వవిద్యాలయాల పాలన వివాదాస్పదం కావడంతో కూటమి ప్రభుత్వం తాత్కాలిక వీసీలకు పట్టం కట్టింది.

# డిజిటలైజేషన్ మరింత ఆలస్యం



దస్తావేజుల డిజిటలైజేషన్ ప్రక్రియ తిరుపతి, చిత్తూరు జిల్లాలోని అన్ని సబ్‌రిజిస్ట్రారు కార్యాలయాల్లో రెండేళ్లుగా సాగుతోంది. వాస్తవానికి ఏడాదిలోగా పనులు పూర్తి చేయాల్సి ఉంది. కొన్ని కార్యాలయాల్లో ఉమ్మడి మద్రాసు నాటి రికార్డులు సైతం ఉన్నాయి. దీంతో ఆలస్యం అవుతు న్నట్లు అధికారులు చెబుతున్నారు. ఈ పాత దస్తావేజుల డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తయితే క్షణాల్లో వివరాలు తెలుసుకునే అవకాశం ఉంటుంది. ఇకపై పాత దస్తావేజుల నకళ్లు సైతం క్షణాల్లో చేతికి వచ్చే అవకాశం ఉంది. చిత్తూరు జిల్లాలో 8 సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలు, తిరుపతి జిల్లాలో 17 కార్యాలయాలున్నాయి. పుత్తూరు, రేణిగుంట, చంద్రగిరి, శ్రీకాళహస్తి, పలమనేరు, చిత్తూరు, సూళ్లూరుపేట, శ్రీకాళహస్తి, నగరి, నాయుడుపేట, గూడూరు తదితర కార్యాలయాల్లో డిజిటలీకరణ పనులు సాగుతూనే ఉన్నాయి. గతంలో పాత దస్తావేజులు కావాలని దరఖాస్తు చేసుకుంటే సబ్‌రిజిస్ట్రారు కార్యాలయంలోని స్ట్రాంగ్ రూంలో భద్రపరిచిన మాన్యువల్ రికార్డులు పరిశీలించి అందించేవారు. వాటిని స్కాన్ చేసి నకళ్లు ఇచ్చేవారు. చెదలు పట్టడం, పేజీలు చినిగిపోవడం వంటి కారణాలతో వాటి నిర్వహణ కష్టతరంగా మారింది. రాబోయే కాలంలో ఇలాంటి సమస్యలు లేకుండా రాష్ట్ర రిజిస్ట్రేషన్ శాఖ పాత దస్తావేజుల డిజిటలీకరణ ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. రిజిస్ట్రేషన్ కార్యాలయంలో బుక్ 1,2,3,4 ఇండెక్స్ 1, 2 పుస్తకాలు వాల్యూమ్స్ రూపంలో ఉంటాయి. బుక్ 1లో పార్టేషన్ డీడ్లు, సేల్ డీడ్లు, తనఖా, గిఫ్ట్‌డీడ్లు ఉంటాయి. బుక్ 2లో తిరస్కరించినవి.. బుక్ 3లో వీలునామాలు, బుక్ 4లో దత్తత స్వీకరణ, పవర్ ఆఫ్ అటార్నీ వంటివి నమోదు చేస్తారు. ఒక్కో వాల్యూమ్‌లో 200 నుంచి 500 పేజీల వరకు ఉంటాయి. పుత్తూరు, తిరుపతి, శ్రీకాళహస్తి, ప్రాంతాల్లో అయితే ఉమ్మడి మద్రాసు రాష్ట్రం ఉన్నప్పటినుంచి కార్యాలయాలు ఉన్నాయి. పుత్తూరులో 1854లోనే సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి రికార్డులు స్కాన్ చేసి ఆన్‌లైన్ చేస్తున్నారు. 1884 నుంచి 1999 వరకూ ఆయా రిజిస్ట్రార్ కార్యాలయంలో జరిగిన రిజిస్ట్రేషన్లు అనుసరించి ఉన్న రికార్డులను ఒక్కో పేజీలో స్కాన్ చేసి డిజిటలైజేషన్ చేస్తారు. ప్రస్తుతం జిల్లాలోని అన్ని రిజిస్ట్రారు కార్యాలయాల్లో అక్కడ ఉన్న రిజిస్ట్రేషన్లను బట్టి సిబ్బందిని నియమించి స్కానింగ్ ప్రక్రియ పూర్తి చేసి ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. స్కానింగ్ చేసిన దస్తావేజులను సిబ్బంది పరిశీలించి ప్రతులను సంవత్సరాల వారీగా ఇండెక్సు రూపొంది స్తున్నారు. సబ్‌రిజిస్ట్రార్లు, జిల్లా రిజిస్ట్రారు, డీఐజీ ఆమోదంతో వాటిని ఆన్‌లైన్లో పొందుపరుస్తారు. మరింత సమయం పట్టే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.

# గుంతల మార్గం..తప్పేనా గండం



కాకినాడ : గత అయిదేళ్ల వైకాపా పాలనలో రహదారుల కనీస మరమ్మతులు చేపట్టలేదు. గుంతలు పూడ్చేందుకు పైసా ఇవ్వలేదు. కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి జిల్లాల్లో ఆర్అండ్‌బీ రహదారులు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈ ఏడాది జులై నుంచి సెప్టెంబరు వరకు కురిసిన భారీ వర్షాలు, వరదలకు పరిస్థితి చెప్పనవసరంలేదు. రోడ్లను బాగుచేసేందుకు కూటమి ప్రభుత్వం సంకల్పించింది. ఆర్అండ్‌బీ కాకినాడ సర్కిల్ కార్యాలయం ప్రతిపాదనలు పంపగా రూ.33.87 కోట్లను రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ(ఎస్‌డీఆర్ఎఫ్) నుంచి విడుదల చేశారు. 522.160 కి.మీ జిల్లా ప్రధాన రహదారులు(ఎండీఆర్), 180 కి.మీ మేర రాష్ట్ర హైవేల మరమ్మతులు చేపడతారు. జులైలో అధికారులు ప్రతిపాదనలు పంపడం.. వర దలు రావడంతో రహదారులు మరింత దెబ్బతిన్నాయి. అప్పట్లో ఇచ్చిన అంచనాల కంటే ప్రస్తుతం మూడు, నాలుగు రెట్లు పెరిగాయి.

# శిథిలావస్థలో పశువైద్యశాలలు!

నస్పూర్ : జిల్లాలో పశువైద్య శాలలు శిథిలావస్థకు చేరాయి. వైద్యుల పోస్టులు భర్తీ చేయకపోవడం, సిబ్బంది, మందుల కొరత వేధిస్తున్నాయి. జిల్లాలో 44 పశువైద్యశాలలు ఉన్నాయి. జిల్లా వ్యాప్తంగా దాదాపు పది లక్షల వివిధ రకాల పాడి సంతతికి వైద్య సేవలు అందించాల్సి ఉంటుంది. ఆవులు, ఎద్దులు, గెదెలు, గొర్రెలు, మేకతో పాటు పెంపుడు కుక్కల తదితర వాటికి వైద్య సేవలు మెరుగు పర్చాల్సిన అవసరం ఉంది. పశువైద్యశాలలు శిథిలావస్థకు చేరి భవనాల పై కప్పుల పెచ్చులు ఊడి పడుతుండడంతో సిబ్బంది ఆందోళన చెందుతున్నారు. జిల్లా వ్యాప్తంగా 44 పశు వైద్యశాలల్లో 15 నుంచి 20 వరకు స్వంత భవనాలు కాగా మిగిలినవి గ్రామపంచాయతీ చెందిన, స్వచ్ఛంద సంస్థల భవనాలల్లో కొనసాగుతున్నాయి. కాసీపేట, దండేపల్లి, తాండూరు, భీమినిలో భవనాలు శిథిలావస్థకు చేరాయి. భవనాల పైకప్పుల పెచ్చులు ఊడిపడిపోతున్నాయి. తాత్కాలిక మరమ్మతులు మినహా శాశ్వతమైన పనులు చేయడంలేదు. పెచ్చులు ఊడి పడిపడుతుండడంతో వి?ధులు నిర్వహించడానికి సిబ్బంది భయపడుతున్నారు. ఇదిలా ఉండగా మిగి లిన ఏరియాల్లోని భవనాలు కూడా వివిధ సమస్యలున్నాయి. మంచి ర్యాల జిల్లా కేంద్రంలోనే పశు వైద్యశాలకు స్వంత భవనం లేకుండా పోయింది. గతంలో ఇక్కడి మార్కెట్ యార్డులో పశు వైద్యశాల ఉండేది.